UNIVERSAL LIBRARY
OU_206139
UNIVERSAL LIBRARY

శ్రీ రస్తు.

శ్రీ గురుభ్యో నమః

స్త్రీపురుషుల కత్యంత పురుషార్థకంబగు

మహాపతివ్రతా మాహాత్మ్యంబను

# స్త్రీభక్తవిజయము

మొదటి భాగము.

---

ఇరువది మహాపతివ్రత కథలుగల

ఈ గ్రంథము.

చంద్రగిరి-చిన్నయ్యనాయునిగారిచే

రచియింపబడి

త. శేషాచలము

పరిష్కరింపబడి

కో. లక్ష్మణమొదలియారువారిచే

చెన్నపురి:

శ్రీవేణుగాన ముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1927

రిజిస్టరుకాపీరైట్.

# విషయసూచిక


1. సునీతిదేవి ప్రభావము.
2. జయప్రదాదేవి ప్రభావము.
3. చంద్రకాంతిదేవి ప్రభావము.
4. [illegible]తిదే[illegible] ప్రభావము.
5. సీ[illegible]దే[illegible] ప్రభావము.
6. [illegible]దేవి ప్రభావము.
7. చారుమతీదేవి ప్రభావము.
8. దేవహూతిదేవి ప్రభావము.
9. అనసూయాదేవి ప్రభావము.
10. అరుంధతీదేవి ప్రభావము.
11. నళినీదేవి ప్రభావము.
12. [illegible]ముద్రాదేవి ప్రభావము.
13. సావిత్రిదేవి ప్రభావము.
14. చంద్రవద[illegible] ప్రభావము.
15 [illegible] ప్రభావము.

[illegible] ప్రభావము.

ప్రభావతీదేవి ప్రభావము.

సుముఖీదేవి ప్రభావము.

[illegible]వేణీదేవి ప్రభావము.

[illegible]మృతవల్లిదేవి ప్రభావము.


శ్రీ భక్తవిజయము విషయసూచిక సంపూర్ణము.

# పీఠిక.

ఇందువలన సమస్తమయినవారలకు తెలియఁజేయు విజ్ఞాపనము యేమనగా:—

తత్పూర్వ మహాకవులచేత వ్రాయఁబడిన యీపతివ్రతకథలు పది కు, ఇందు అనేక కథలు విడిచి వ్రాసియుండిరి. అట్టి పుణ్యస్త్రీల క్కు కథలను కొన్నిటిని ఇందులో జేర్చి సాంగోపాంగముగా యిరువది యమాత్రను యిందులో ముద్రించినారము.

ఇది మొదటిభాగము.

రెండవభాగమున్ను ముద్రింపుచున్నారము.

ఇట్టి పుణ్యస్త్రీల పతివ్రత కథలను చెల్లగునను స్త్రీపురుషుల సత్యుపయుక్తముగాను, అతి పదసోతకముగాను, చదువచదువ భక్తి జ్ఞానము కలుగునట్లుగాను, దుష్టస్త్రీలైనవారు క్రూరమునువదలి ధర్మమవలంబించి నడచునట్లుగాను, పతిభక్తి అధికరించునట్లుగాను, వినడవడికలవిరోదు నడచునట్లుగాను, బుద్ధికుశలతలు మించునట్లుగా నిత్యకృత్యములయందు శౌచులైయుండునట్లుగాను, వారు మితిలేని సోమంబున మగ్నులై మోక్షంబుజేరుటకు తగిన పుణ్యధర్మము బులుగు కథలపూర్వకంబుగా జ్ఞానంబు దెచ్చుకొని నడుచుకొనునట్లు గ్రంథంబున వ్రాసియున్నారము. గావున పతులగువారున్ను, తల్లిదం డ్రులున్ను, మిత్రులున్ను, బాంధవులున్ను, యీగ్రంథంబు కన్నను విన్న వెంబడే కొనిపోయి వారి వారి సుతులకున్ను, కుమార్తెలకున్ను, ద్రడకున్ను, తమకుగల వారందరికిన్ని నొకొక్క ప్రతియిచ్చి వారిం పించి విని పరమానందంబునుంబొంది రెండవభాగంబును వారలచేత ంచి వారల నభివృద్ధిచేయవలయు. అట్లుచేయుటవలన కలుగు ఫలం ంతనియని పలుక ఆదిశేషునికైన తరంబుగాదు. ఇది నిజంబునిజంబు,

ఇందుగల పతివ్రతల నామంబులు.

సునీతి, జయప్రద, చంద్రమతి, దమయంతి, సీతాదేవి, సంధ్యావళీ, చారుమతీ, దేవహూతి, అనసూయా, అరుంధతి, నళిని, లోపాముద్రా, సావిత్రీ, చంద్రవదనా, సుమతీ, సురభీ, ప్రభావతీ, సుముఖీ పుష్పవేణీ, అమృతవల్లి, యిట్టి పుణ్యస్త్రీలు మొదలగు యిరువది పతివ్రతల మాహాత్మ్యములు వ్రాయఁబడినది. వీటి నొక్కొక్కటిని తప్పక చదివి యిందుగల విశేష్య విశేషణములు గమనించుఁడీ. దీనిని అంగీకరించుడీ, కనులగాంచుడీ, బుద్ధికితీయుడు, సారాంశములను దెలియుడీ,యింత కన్నరుచి యొందు లేదను అమృతరసమిదే గనుడీ. గనుడీ.

శ్రీమదఖిల భువనభోమయు విలసితాండాంశ కోటీరవ బృందంబులకు బ్రహ్మాండనాయకుండై లీలామానుషవిగ్రహుండై, సచ్చిదానంద స్వరూపుండై, సర్వాంతర్యామియై, సాకారనిరాకారనిరాభాసుండై బిందునాధమనితుండై, నిరుపమనిరవధిక సుఖసందాయియై, పునర్వృత్తిరహితుండై, బ్రహ్మానందసుఖసముదాయకుండగు భగవంతుని దివ్యచరణారవిందములకు నమస్కరించి వారి యనుగ్రహంబున యీగ్రంథకర్తయగు నేను వ్రాయఁబూనునది యెద్దియనగా:—

కృత త్రేతాద్వాపరయుగంబుల దేవతలు భూలోకమునకు విజయముచేసి మర్త్యులతో కలసి ఆటపాటలయందు దేలుచు వొండొరులు కేళీవిలాసంబుల మీరుచు అన్యోన్యమైత్రులందొలగు ఆహ్లాదంబుననుభవించుచుండిరి. ఇట్లుండగా యుగముబుట్టిన కొన్నిదినంబులకు భూలోకంబునకు దేవతలువచ్చి మఖయము జెందిరాకలుమానిరి.

అట్లుండ నొకనాడు భరతఖండంబున బదరికాశ్రమంబని నిర్మానవఅరణ్యంబులో తపముజేయుచున్న సుశీలమహాముని సన్నిధికేతెంచిన వ్యమామహేశునింగాంచి ప్రియపూర్వకముగా వందనములాచరించి ధూపదీపనైవేద్యములనుపచరించి శ్రాంతులంజేసి వారికుశలములడిగి ఆనందముప్పతిల్లి వుల్లాసమున మగ్నుడైయుండె.

అప్పుడు మునిపత్నియగు సుశీలి మహేశ్వరికి మ్రొక్కిన నాశం
కరి సుశీలింగాంచి ప్రియపూర్వకముగా ఆలింగనముజేసి చిరునగవు లెగ
య పూగొమ్మా! కమ్మనిల్లుని కేని దేలనిగన్నా! సుశీలీ! నీబుద్ధిచిత్త
ముల దృఢమునకు నేనత్యంతసంతుష్టి నందితి ఓపతివ్రతా? నావల్ల వల
యు వరంబు లేవియున్న గోరుమిచ్చెదనని పల్కిన మహేశ్వరింగాంచి
నమస్కరించి ఓతల్లీ! కమ్మనిల్లునికాని కేలం దేలని పల్కితివని వరంబేమి
పతివ్రతలనగా యేమి యీరహస్యములు నాకు వక్కాణింపుమని వేడిన
నాదేవి సుశీలింగాంచి ఓతల్లీ! లోకంబున మనుష్యులు శృంగారాదిచేష్టలకు
లోబడి పుత్రకళత్రులుంబడసి మెలగి పతివ్రతలై దైవభక్తిగలవారలగు
దురు. నీవట్లులేక పుట్టినదిమొదలు యీవరకు కన్నెరికంబుచెడక నేష్ట
లవలంబించక యేమెరుగని పిన్నవలెయుండి ఋషిపత్నియైభర్తకు పరిచ
ర్యలుచేయుచున్న నీమాహాత్మ్యమువలన నన్నింతదూరమురాఁబిల్చితివి
గావున నీకు వలయువరములు కోరుకుంటిగాని మరొండులేదని జెప్పిన
దాక్షాయణింగాంచి ఓతల్లీ! నీయనుగ్రహమున నాపతివల్ల యైశ్వర్య
ములుగలిగియున్నదానను నాకేదియు చింతలేను. నీమనంబు మాత్రము
నాయందుండ కరుణయిమ్ము. యిదే నావరమని జెప్పి అమ్మా! లోకము
న యింతులు సంసారమువదలి యెట్లు పతివ్రతలై చరించుచున్నవారలు
అది నాకు సవిస్తరముగా దెలిపించండని పలికినసుశీలింగాంచి పార్వతీదేవి
యిట్లని జెప్పందొడంగె.

మహాపతివ్రతామాహాత్మ్యంబను స్త్రీభక్తవిజయము

పీఠిక సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీ రామకృష్ణ పరబ్రహ్మణేనమః.

సకల స్త్రీపురుషుల కత్యంత పుణ్యాకరంబగు

మహా పతివ్రతా మాహాత్మ్యంబను

# స్త్రీ భక్తవిజయము.



## ౧ సునీతీదేవి ప్రభావము.

ఓంకారస్వరూపమైన ప్రపంచము చతుస్సముద్రమధ్యమున వెలయు నవఖండములం బ్రసిద్ధి కెక్కిన యీభరతఖండమునందు ఆదియుగం బనెడి త్రేతాయుగమున కమలపురమను పట్టణము నేలుచున్న స్వాయంభువయను యతనిభార్యయగు దశరూపవల్లికి ప్రియవ్రతుడు ఉత్తానపాదుడను యిరువురుజనించిరి. అందు రెండవవాడగుఉత్తానపాదునకు తనరాజ్యభారం బప్పజెప్పి మకుటాభిషిక్తుం జేసి సంసారముఱోసినస్వాయంభువు మనుపత్ని సమేతముగా అరణ్యము ప్రవేశించి తపంబుబూనివిష్ణుప్రనిగని పదవులందు కొనియె. అంత కొంతకాలమునకు ఉత్తానపాదమహారాజు సునీతి సురుచి యను రెండుభార్యలుంబడసి సుఖముగ రాజ్యభారము జేయుచున్నంత పట్టమహిషియగు సునీతి దేవియు సుచిపతియు సుప్రతివ్రతయునై భర్త

పాదమేగతియనియు భర్తనామమే తిరుమంత్రమనియు వారిరూపమే బ్రహ్మస్వరూపమనియు వారిసేవయే దైవమనియు వారికిచేయు నుపచర్యలే త్రికాలసంధ్య జప తప అనుష్ఠానములనియు తన నెమ్మనమున నమ్మిక గట్టిగా నమ్మియుండి సదాకాల ధ్యానమున చేయుచు భర్తను వుపచరించుచు యుండెను. రెండవభార్యయగు సురుచియను రూప యౌవన దాక్షిణ్య భయము లజ్జ మొదలగు గుణములు మారుగా ... యౌవనమున తనభర్తపైబడికిడు నడి కాపురంపు ... మోహింపజేయుచు ... ప్రకృతులంజేలిం చి వేశ్యవలె అన్నిజూపించి మోహపెట్టి తేపి ... హావభావాలు చూపించి అందులో సభామనుపించి తెలుగు బెళుకులవలపించి ... గమకించి భర్తను వశపరచుకొని సునీతియను పతివ్రతను ... త్రిమాడసియుకి దానిపేరెత్త నియక తనకుమారునకు తానుకేచినగిలో నిలుపుకొనియెను. అట్లే ఉత్తానపాదమహారాజున్ను రెండవ భార్యయందు ... కారము దానికివశుడై మోహసాగరమున మునిగి పట్టపుదేవియగు ... ప్రియముమరచి గోయింపుగలవాడై సురుచియందు అత్యంతమోహమువేసుకొనియుండెను. ఇట్లుండగా ... యుండి ... గర్భవతిగాయున్న సునీతి మంచిలగ్నమున శుభదినమున మహూర్తమున నుత్తరకేక్షి ... పుత్రుంగనెను. ఇది విన్న మాత్రంబున సురుచి ... దాక్షిణ్యంబులేక కన్నీరొలుక రాజుసన్నిధిం జేరి ... వెడలగొట్టుమని చెప్పిన మాటలవిన్న రాజు ఆమాటలకుంగీకరించి మంత్రిసింబిలచి సునీతిని నగరికావలవెళ్ళ గొట్టుండని చెప్పినయంతంబున సుబుద్ధియగు మంత్రి మనంబున దిగులొంది కందినమోమున సభాస్థానమునకు విజయంచేసి పట్టమహిషుంగాంచి ఆబిడ్డకు పేరొకటిని నిర్మాణించి అందుకు నివసింపచేసి వలయువాటిని వొసంగి విధవరింబది ఆపెనుమూరాస్చి పుత్రునికి ధ్రువుండని నామంబిడి ప్రత్యేకంబుగా నిలిపెను. అంతసుచీమతియగు నాసునీతి తనపుత్రుని దినదినంబున అతిగారాబమున పెంచుచు అతిభద్రముగ కాపాడుచు తనభర్తను సదా నెంచుచు దిగులొందుచు తానేమారార్చుకొనుచు కొంతకాలంబున యుక్తవయస్సువచ్చిన తనపుత్రునకు విద్యాభ్యాసంబు చేయించి బడికిపంపెను. ఆధ్రువుండతిబుద్ధిమంతుండై దినదినంబున విద్యగ్రహించి పరిశీలుడై చదువుకొనుచున్న బాలురలో నొకడు తండ్రిలేనిబిడ్డ

యని తలమీదమొట్టెను. అదిగాక తక్కినబాలురున్ను విన్నవారున్ను పకపకనవ్వుచు చేతులుతట్టి కెక్కిరించుచు పరిహాసించిన వాటినిగన్న ధృవునిమనం బతిసిగ్గొంది చింతజెంది యుపాధ్యాయులవద్ద పాఠమొప్పగించి సెలవంది తనమందిరంబుజేరి శోకంబుమీరిసొటసొటల సొయ్యిజారి తల్లినిజేరి ననుగన్నతల్లీ నాదరణగల్పవల్లీ ప్రతిదినము తల్లీ నిన్నుమాత్రంబేను చూచుచున్నానేగాని యెన్నడు నాతండ్రి గాననైతిని. వారేడీ? యందుడాగిరి? ఎచ్చోటయున్నవారు? అచ్చెరువొందక నిజంబుగ ఆనతియ్యవలయునమ్మా అని యడిగినకుమారునింగాంచి సునీతి అతిదుఃఖసాగరంబున మునిగి కన్నీరు దొరిగి మనంబుగరిగి పుత్రునాలింగనము చేసి ముద్దిడి ఓరిపుత్రశిఖామణీ! ఇన్నిదినంబు లూరకుండి యెన్నడులేక నేడు నీతండ్రియందు ప్రియముకలిగినట్టి కారణమేమొ నేనెరుగనైనను నీతండ్రి యింక కొద్దిదినంబులలోపల నిచ్చోటికేతెంచును అదివరలో నీవతిబుద్ధిమంతుండవై సుశీలుడవై విద్యలభ్యసించుచుయుండుమప్పాయని నూరార్చిన వినక వాడతిమూర్ఖంబున పట్టువదలక ఓతల్లీ నీవెన్ని నెపంబుల నేమరించినవినను. ఇప్పుడేమాయప్పయుండుచోటు తెప్పున చెప్పవలయు. తండ్రింగానక నామనసు నెమ్మతించదు; ఆహారింబొందదు; దాహంబుతీరదు; ఉత్సాహంబుమీరదు; దుఃఖంబుసమసదు అని వేడిన పుత్రునింగాంచి సునీతి యిట్లని చెప్పందొడంగె.

ఓరీ మచ్చకంట్లునెచ్చ యిచ్చమెచ్చుముచ్చటలుదీర్చిన నాముద్దుపట్టీ! నీతండ్రి బహుదూరమున యున్నాడని యెంచవద్దు. ఇదేనగరిలోపల అంతరిక్షంబున రత్నసోపానంబుపై దివ్యసింహాసనంబునకొలువుండి నవమన్మథాకారుండై తేజరిల్లుచున్న వారేనీతండ్రియని మందలించిన మాటలు విన్నమాత్రంబున ఆనంతోషంబున దేహంబు పిక్కటిల్లి వికాసవదనుండై తల్లింగాంచి పాదంబులపైబడి నమస్కరించి యీక్షణంబున నాతండ్రిగాంచి వచ్చునట్టి ఆశీర్వాదంబు లిమ్మమ్మా మాయమ్మాయని వేడిన పుత్రుంగాంచి అట్లే నీతండ్రింజూచి వత్తువుగాకయని ఆశీర్వచనంబులచే నూరార్చిపంపెను. అంతధృవుం డతిమోదంబున శీఘ్రకామియై నగరిలో ప్రవేశించి సభాస్థలింజేరి సింహాసనాసీనుడై యున్న తండ్రింగాంచి సంతోషముమించిపొంగి నవరత్నసోపానములనుదాటి తనతండ్రివొడిలో గూ

ర్భుండదలంచి సమీపమునపోయినంత తన పినతల్లియగు సురుచి గర్భని బునం దుదయించిన ఉత్తముఁడను తనతమ్ముఁడువాడిలో గూర్చుండబెట్టుకొం పులాలనచేయుచున్న సమయమగు గావునను పినతల్లి సమీపమున యు న్నసమయంబుగావునను రాజు పీఠకన్నెత్తిజూడక అలక్ష్యమైయుండుటను ధ్రువుఁడుగమనింపక తండ్రియనెడిభ్రమచే సమీపించి సింహాసనముబట్టియె క్కుతఱి పిన్నతల్లియగు సురుచిగాంచి వానిని సింహాసన మెక్కనీయక వానిబట్టిత్రోసి ఓరిచిన్నవాడా ధ్రువుడా నీవు నాసవతిగర్భంబునబుట్టినం దుకును పాపియగుటచేతను నవరత్నఖచితమగు యీసింహాసనమెక్కగో రితివేని మేలైనతపంబుపూని సాధు గోబ్రాహ్మణ పూజలుగిని హిరణ్య గోభూదానాది అన్నదానంబుల ప్రదాతృత్వంబుగొని చానడిసత్రాదిమం తపంబులు నిలిపి భూమిన పుణ్యవంతుడని పేరుబూని నాగర్భంబునబుట్టి తివేని అతిసులభంబున యీసింహాసనంబు జెందుట కేమిసందియంబులేదు కాబట్టి నీవుఅరణ్యంబు జేరితపంబుగోరి శ్రేష్టత్వంబుమీరిపుణ్యవంతుడని పొగడచేరి రాపోరాయని మెడబట్టి నెట్టుకత్రోసెను.

అంత ధ్రువుండు జతిచింతాక్రాంతుండై సభాస్థలి ననేకజనంబులకు యెదుట తన్ను మెడబట్టినెట్టిన గొట్టుతనంబున తనకుగల అవమానంబు నకున్ను తండ్రిగారుచూచియు నిందుల కేమి సూచుబలుకక సమ్మతించి యున్నందుకున్ను దుఃఖంబు బధికరించి గొప్పకంఠ ధ్వనితో నిక్కినిక్కియే డ్చుచు తనతల్లివద్ద కేగి తనపినతల్లి బలికిన కాఠిన్యపుమాటల నంతయు జెప్పి తన్ను ఆసనమెక్కనీయక దిగునబడద్రోసిన వాటినంతయు సవిస్త రంబుగా జెప్పి దుఃఖించుచున్న కొమారుని నూరార్చి వానిశోకంబుదీర్చి హితవచనంబులందేర్చి అచ్చోట జరిగిన సమాచారంబెల్ల సావధానము గా నాథులచేవిని సునీతి తనమనంబునగల కష్టములను పుత్రునికిజూపక ఓరిపుత్రకా ధ్రువా యింతమాత్రపు అల్పసుఖంబులకాశ జెందితివాయిం తకన్న మేలైనసుఖంబులులేవా యీసుఖంబులు కరువా యిదికల్పతరు వాయిదెంతవరవా లేకబరువా యీసుఖంబులుకొద్దిదినంబులేకాని యె న్నడుండవు మనలగాపాడవు మన వెంబడిరావు తుదకేమిలేవు కాబట్టిజెప్పె దనువినుము పుత్రశిఖామణి ఒరిముక్తచింతామణి యీదేశు ప్రపంచము నెడు అండాండబ్రహ్మాండంబులను అనంతకోటి అండస్వరూపముల కా

ధారవస్తువై యుండునదియేదియో దాని యక్షకిన్నరకింపురుష గరుడ గాంధర్వ సిద్ధవిద్యాధరాప్సరాది ముప్పదిముక్కోటిదేవతలున్ను నలువదినాల్గు వేలఋషులున్ను యింకా ననేకదివ్యజ్ఞానతపోధనులున్ను వారి వారి మనోవాక్కాయములకు అందక యుండు మేలగుపదవి యనుభవించుట యీమానుష్యజన్మమునకు ఫలముగాదా. అట్లుండ అల్పసుఖంబనెడి సింహాసనంబు గోరుటేమిఫలము నాముద్దులయ్యా వద్దురాయని సంతృప్తునిగావించి యికకొద్ది దినములలో నీతాతగారనుభవించెడుపదవి నీకబ్బుచున్నది భయపడనలదు యిందుకై వ్యసనంబువలదువలదని జెప్పిన తల్లింగాంచి ఓయమ్మా నీవుచెప్పుచున్న పదవియెందున్నది అందుకైనవాగవరు యెవరిచేకలుగును యెట్లుగవలయును వాటిని చెందెడి మార్గమెట్లో వాటినెల్లనాకానతీయు మమ్మాయని కాళ్ళపైబడి నమస్కరించి వేడుకొన్న పుత్రునింగాంచి సునీతి యారహస్యంబునెల్ల వివరంబుగ జెప్పిన మాత్రంబున ధ్రువుండతిసంతుష్టాంతరంగుండై పురంబువిడిచి అరణ్యంబుజేరి ముళ్ళచేతను రాళ్లచేతను గాలిచేతను యెండచేతను కొట్టుబడి పవనము భ్రమింగి ఆకులుదిని నీళ్లుత్రాగి మంచులోడాగి గుహాలడిగి ఆకలిచేయునిగి మనసుకరిగి భక్తిచెలగి నారదులపాదంబుల కెరగి వారి వుపదేశంబుమీరి వనంబు జేరి దానంబుగోరి తపంబుపూరి శ్రీమన్నారాయణునిచేరి ప్రార్థించిన వారరుదగు వరంబులియ్య అందుకొని తన పట్టణంబుజేరి తల్లినిగని నమస్కరించి తానుగొనివచ్చిన వివరంబులను వివరించి మచ్చికతో తానుండల్లియు నెమ్మదిగ యున్నంత ఋషిశ్రేష్టుడగు నారద మహర్షి వుత్తానపాదమహర్షి వద్దంజేరి ధ్రువునిసన్మానంబులును వాడుజెందిన వరమాహాత్మ్యంబులను జెప్పినవిని రాజు అతిసంతుష్టాంతరంగుడై తన మొదటిభార్యయగు సునీతిని తనపుత్రుడగు ధ్రువునిరప్పించి నగరిలో యెప్పటియట్ల యుంచుకొని సుఖాసీనుండై కొద్దిదినంబులకు ధ్రువునికి పట్టాభిషేకంబు గావించి రాజ్యంబొప్పచెప్పి వుత్తానపాదమహారాజున్ను తన పట్టమహిషియగు సునీతియు యిరువరులు గూడి అరణ్యంబుచేరి ఘోరతపంబుమీరి మోక్షంబులం దేరిరి.

సునీతిదేవిప్రభావము ముగిసెను.

శ్రీరస్తు.

# స్త్రీభక్తవిజయము.



## ౧. జయప్రదాదేవి ప్రభావము.

ఈ సకలవిద్యా ప్రఖ్యాత సౌజన్య సుగుణంబులు దేలిన రెండవ యుగంబున విశాలనగరపాలితుండై సోమదత్తమహారాజని పేరువహించిరి పంకజవల్లి యను ఉత్తమపత్నీసమేతుండై రాజ్యంబు జేయుచుండ నాపత్నియగు పంకజవల్లి భర్తయం దనురాగంబు మీఱి భర్తయే దైవమని నిశ్చయించి భర్తపాదములకు నమస్కరించి యేమరుపాటులేక భర్తకార్యంబు లతిజాగ్రతగా నొనరించి సదా ధ్యానించి మనసాపూజించి మించి యెన్నికతో నిశ్చలభక్తి గలిగియుండెను. ఆసోమదత్తమహారాజు మనునీతిదప్పక ఘనంబగు రాజ్యంబుపూని సత్యమును భయంబుగొని పుణ్యమున కెదురొడ్డని అతిజాగరూకుడై రాజ్యంబు చేయుచుండ ధనకనక వస్తువాహనాది అష్టయిశ్వర్యంబులు గలిగియు సంతానములేమిచే చింతనొంది భార్యాదోడ్కొని వింతారణ్యంబు ప్రవేశించి మునుల పొంత జేరి శిశ్రూషలు జేసి దినంబులు గడుపుచుండిరి. అంత కొంతకాలంబునకు రాజున్ను రాజ్ఞియు చేయువుపచర్యలకు సంతోషించి పుత్రకామేష్టియాగము గావించి అందుదయించిన అవిర్భాగంబును పాయస

మును పంకజవల్లికొసంగి ఓరాజా నీవుకోరివచ్చినసంతానము నీకుఫలిం
చునుగాక నీవు నీభార్యసమేతుడవై రాజ్యంబు జేరి సుఖంబుననుండుము
పొమ్మనిచెప్పిన మునిపుంగవులకు నృపుండు తనభార్యయు సాష్టాం
గనమస్కారములుచేసిసెలవంది తనరాజ్యంబుచేరి యెప్పటియట్లరాజ్య
భారంబుచేయుచున్నంత కొంతకాలమునకు సౌభాగ్యవతియగు పంకజ
వల్లి జంటబిడ్డలగనెను ఆమాత్రమున రాజువిని సంతుష్టాంతరంగుడై ఆ
నందముప్పతిల్ల యిరుకరములు చతురస్రములై శరీరము పిక్కటిల్ల పు
ణ్యాహవాచనాదికృత్య మనుష్టించి బ్రాహ్మణోత్తముల రావించి మంచి
లగ్నమున మించిన దానముల వంచనలేక గోభూహిరణ్యముల భూదేవ
తలకొసంగి తృప్తిజేసి జాతకనిర్ణయములు జేయుచున్న సమయమున
యేవారి అనుగ్రహమున యీపుత్రులు జన్మించిరో అట్టిమహర్షులేతెంచిన
విని రాజెదుర్కొనితోడితెచ్చి షోడశోపచారమున నుపచర్యములుమిం
చి ఆశీర్వచనములనుండనిచ్చి భూమిపైబడి సాష్టాంగనమస్కారము జేసిన
రాజుంగాంచి ఆశీర్వచనముల దృష్టిజేసి ఓరాజా తమపుత్రులనిరువురను
స్వర్ణపల్లెరంబున గొని తెమ్మని యాజ్ఞాపించిన నతం డతిజాగ్రతతో
భయభక్తితో సేవకుల మూకలతో తద్దయు ప్రీతితో తన హస్తములతో
గొనివచ్చి మునులముందిడిన నమ్మహర్షులు అతిసంతోషమున అందు
గల మొగశిశువునకు ఆశీర్వచనములుకూరి అక్షింతలుమెత్తి వారిశిశువు
పైమీరి తేరినమనవమున ఓ సుమతీంద్రా సుమతీంద్రా యని ముమ్మారు
బిలచి ప్రసిద్ధముగ నామంబిడిరి. అత్యానందభరితులైన అమ్మహర్షులు
పల్లెరమునగల ఆశిశువునుగని ఓజయప్రదాదేవి యని ముమ్మారుబిలచి
నామము ప్రసిద్ధిగావించి సూనములు ప్రవహించి రాజునకు హెచ్చరిం
చి జాగ్రతలు గలిగించి వారతి సంతోషము మించి మంచి పండువెన్నె
లతీరు ప్రకాశించి రాజుచే సెలవడసి తమ నివాసంబులగు అరణ్యావా
సము జేరిరి.

అంత సోమదత్తమహారాజు తన బిడ్డలను దినక్రమమున గారా
బముతో శుక్లపక్షచంద్రునిమాడ్కి వృద్ధిబొందింపుచు అధిక సొంపు
తో బెంచుచు బహుప్రియమున గాపాడుచు విద్యలం గఱపించుచు నీతు
లు దెలిపించుచు సత్యములు మొలిపించుచువచ్చుచుండెను. ఇట్లుండ జయ

ప్రదాదేవి కన్యాపర్వంబగు వయసుమీఱి యౌవ్వనప్రాయమున చేరెనని తనభార్యజెప్ప విని రాజతిశీఘ్రమున కన్యకాపురంబొందు నిర్ణయించి అందు దాసీజనములును కోజసమూహములును నుగుడంపజేసి అతిలంతరిత్యములు అందుంగాపించి తనపుత్రికను అందునునిచియుండ, నాకన్యారత్నమగు జయప్రదాదేవి అతిప్రత్సాహమున దాసీజనములతో ఆట్లాడుకొనుచు విచ్చలవిడిగా సంచరించుచుండ నొక్కనాడు తనసఖీజనములతో పుద్యానవనమున పండువెన్నెలనాడి వొండదోరులు ఆడియాడి గీతములుపాడిపాడి గంతులువేడికోడినకీరములు దస్సులవాడి ముగుసుగూడి పొదరిండ్లజేరి వృక్షములమీఱి నిడుంగోరి సూనములజేర వాసనలపూరి శృంగారములమీరదేర వొక్కచో కూర్చొని యింపగు మాటలుమాటాడుచున్నంతనొకదాసీ చమత్కారవల్లి యను నుత్తామవల్లి అల్లి కనొని తల్లియాని నిలచి యీభూమండలమున యేబదియారుదేశముల కధిపతియగురాజులలో అతిచమత్కారపరాక్రమసంపన్నవంతులు ఉండు ప్రతిష్ఠానపురమునేలుచక్రవర్తియగు పురూరవచక్రవర్తికిగల యోగ్యత నురెవరికైనం గలదా లేనేలేదు. అదెట్లనగా, రూపమున మన్మధుండై తేజమునసూర్యుండై బలమున హిమవంతుండై ధైర్యమున మేరువై శాంతమునసముద్రుండై ఐశ్వర్యమున కుబేరుడై దానమున అతిదాతయై అలంకారమున విష్ణువై కోపమునశంకరుండై ప్రత్సాహసాహసధైర్యబుద్ధిశక్తిపరాక్రమములు అవలంబించి తనకేదియు సమానములేక శుద్ధబ్రహ్మస్వరూపుండై వెలుగుచున్నాడు. అతనికిసమానమగు చక్రవర్తులుయీభూలోకమున లేరని చెప్పినవిని జయప్రదాదేవి అతిసయాన దాసికిలిగి మనముప్పతిల్లి కించుకపిక్కటిల్లి సోకముడిత్తరి ముదపొర్ల పురూరవచక్రవర్తిని వివాహముగావింప నిశ్చికగొని యిష్టకామ్యములుదీర్చుకొనుట కాతండే ఆధారమని అతడే భర్తగావలయునని యిష్టదైవమునను మనసా పూజలు చేయుచు సదాప్రార్థింపుచు రేపగళ్లువర్ణించుచు మదనోద్రేకమున దేహమువాడి సూక్ష్మమైనపిక్కటించనగాత్రముతో కన్యామఠమున నూనియైయుండెను.

ఇట్లుండ నొకనాడు దాదులతోనొక్కతె మాసిగా యున్న జయప్రదనుగని అమ్మా రమ్మా నెమ్మనమునంగల మర్మము లేమిసీవై సాక్షకం

తమునిక్క యెన్నికలోదక్క మిక్కిలి చిక్కియుండుటగాంచి మేమతి బతి మాలియు మాటపలుకక యుండుటగాంచి భయముపొంది రాజుగారికిన్ని రాజ్ఞికిన్ని దెలుపుటేయుత్తమమని వేగమునజని ఓరాజాధిరాజా రాజ మార్తాండమహారాజా తమపుత్త్రి యగు జయప్రదాదేవి మాదాసీజన ములతో గూడి యిన్నిదినములు సుఖమున ఆడుచుపాడుచు నెమ్మదిగ యుండి యిప్పుడు మౌనంబవలంబించి యెవ్వరితో మాటలాడక అన్న ము జెందక యేమియుదోచక తా నేచప్పరించుక నొక్కింతమాయిసోక ఖి న్నంబై యున్నయది యని పలికిన వచనములువిని రాజుగారిగుండె చెదరి తనపత్నియగు జనకజవల్లికిం దెలియజేసిన ఆబిడ్డ అతివేగమున కన్యాపు రము ప్రవేశించి ముద్దులపట్టి యగు తమ్మాయను బిలచి కృశించియున్న గాతుంగాంచి సూచకములు గుర్తెరిగి మనస్థావస్థ దగిలి యిట్లున్నద నిదెలిసి తనభర్త్రచెంతజేరి కొమార్తెకు గలకష్టమును దెలిపించి శీఘ్రము న వివాహము ప్రయత్నించుమని మందలించిన వచనములవిని సభాస్థాన ముచేరి మంత్రింబిలిచి యేబదియారుదేశాధిపతులు వచ్చిచేరునట్లు స్వ యంవరము చాటించుమనెను. అంత నామంత్రివర్యుండు స్వయంవరము నిశ్చయించి విశాలనగరపాలితుండగు సోమదత్తమహారాజు కొమార్తె యగు జయప్రదాదేవి కుసుమధామం బొందినకరముతో కొలువుమం టపముజేరి తానువరించినవారికి పుష్పదామము మెడ వేసి పాణిగ్రహ ణముచేసికొనగోరుచున్నయదిగావున రాజాధిరాజులగు రాజసార్వభౌ ములగు తాము తమయిష్టజనకుటుంబసమేతముగ విజయముచేయవల యునని ప్రార్థనాపూర్వకముగా పత్రికలు వ్రాయించి అంపుసోమదత్త మహారాజు తమ ముద్రికనుబెట్టి దేశములకుచాటింప ఆయాదేశపురా జులున్ను తమయిష్టజనములును రథగజతురగపదాదులను చతురంగబ లముతో సన్నాహ మురళీనాదములతో భూరికాహళ ఘోషములతో భేరీమృదంగాది ధ్వనులతో ధణాధణాధణయనుఝణత్కారములతో ఘళఘ ళఘళయనురథావేగముతో ధిమిధిమిధిమి యను అశ్వగతితో భంభం మను జయజయధ్వనులతో వచ్చిచేరిరి. అట్టి పురూరవచక్రవర్త్తి తనప రివారములతో సింహనాదముమీర పరాక్రమము నలుదిక్కులుపారధ ర్త్మనీతులు దగ్గరరారమ్మని వీరశూరత్వమింపార శుభముచేకూర ఖ్యాతి

భువిమీఁదవచ్చి నొకచోటందిగియుండి మరునాఁడుదయమున రాజాధిరా
జులందరు తమతమ అనుష్ఠానములు దీర్చుకొని యిష్టమృష్టాన్నములంది
సుగంధపరిమళములంది ఆభరణములు బూంది ధనుర్బాణముల జెంది
పురూరవచక్రవర్తి మొదలుగాఁగల రాజశ్రేష్ఠులందరు స్వయంవర మంట
పమునకు విజయముచేసిరి. అంత సోమదత్తమహారాజు తనకొమార్తెయ
గు జయప్రదాదేవిని దాదులవెంబడి రప్పించి గారవించి స్వయంవరమం
టపమున నిలిపి తమపుత్రికా నీమనసునఁగల సందేహములు యీసభయం
దుఁగల రాజశేఖరుల ముందుబలికి నాటికి సమాధానములంది నీమనసు
నెమ్మదిగొనుమనఁనంతలో జయప్రదాదేవి దోడబుట్టగు సుమతీంద్రమహా
రాజు లేచి యేబదియారు దేశాధిపతులనుజూచి ఆనందముమించి ఓరాజ
శిఖామణులా మహాధాతలా మహానుభావులా పరాక్రమశాలులా అతి
ధీరులా నేనిపుడు నొకప్రశ్న అడుగఁబూనెదను. అందుకు బదులుత్తర
మిచ్చువారెవరో వారికి నాసహోదరియగు జయప్రదాదేవి నామము
వైచి పాణిగ్రహణ మహోత్సవము గావించుకొనునని బలికిన పలు
కులువిన్న సభవారందరు అట్టిబలుకుమున నాతండతిప్రోత్సాహమున ధైర్య
ముగొని ఓసహోరాజసార్వభౌములా వినుండు జెప్పెదను. ఈప్రపంచము
లోపల శ్రేష్ఠత్వము పొందియు మహానుభావులను ఖ్యాతి వహించిన
తలిదండ్రుల మంత్రభేదములచేత మొగది ఆడదిగాను ఆడది మొగదిగా
జనించినభేదములు వొండొకటి భేదముమాసి వంశవృద్ధి జేసి గొప్పఖ్యా
తియు శీలమునువహించిన ఆమొగదే ఆడదై గర్భమునఁనుద్భవించి దినక్ర
మమున వృద్ధిజెంది సత్యశౌచ ధర్మశీలత్వములునుసకలశాస్త్రాగమపరి
శీలతయు గోబ్రాహ్మణదేవాలయ పత్తనముల రక్షణార్థియు మహాపరా
క్రమశుద్ధ వీరావీరభుజబల ప్రతాపశాలియు సకల దిగ్విజయశాలియు
నేమండలాధిపతియై పడుచేగావలనని తపముబూనిరాజ్యాధికారమునసలు
పుచు సకలరాజులకున్ను చక్రవర్తియైఅతివీరులకువీరుండై యుండు శూ
రుండెవఁడో అట్టిపరాక్రమముగల చక్రవర్తికి నాసహోదరిహస్తములు
బట్టుమని జెప్పిన విని రాజులందరు మూగలువలెఖిన్నులై శిరముల నేలవం
చుకొనుచు మారుపలుకక యున్నారు. అంత పురూరవచక్రవర్తి సకల
రాజశ్రేష్ఠులను గాంచి ధైర్యమెగయ గంభీర్యమున తనవంశపూర్వావృ

త్తాంతములనెల్ల ఆయత్తముగ చిత్తము నొత్తుకొని వృత్తములకుముందు అందరికి దెలియునట్లు తనసచ్చరిత్రమును నీతియును సత్యశౌచములను గౌరవములను వసిష్ఠాదిగురుజన అనుగ్రహమును హరిహరాది దైవకృపాతిశయములను సూర్యచంద్ర వంశాను క్రమప్రకారంబును తనతలిదండ్రుల పారంపర్యము తనలోగల అభిప్రాయములును సవిస్తారముగా విస్తరించినంత వినుచున్న రాజులందరుఅతిశయించియుండుతఱి జయప్రదాదేవి కుసుమదామము వైచిన హస్తములతో మందగమనయై రాజులెల్ల ఆశ్చర్యమునమునుగునట్లుతటాలున వెళ్ళి మండలాధిపతియగు పురూరవచక్రవర్తిసమీపము జేరి తనచేతయున్న కుసుమమాలికను వారిమెడలో వైచెనప్పుడు అంతరిక్షమున దేవతలు పూవువర్షములు గురియ భేరీకాహళ మృదంగాదివాద్యము లెగయ చిత్రసేనసమేతమున రంభాది మేనకలు నాట్యములుసలుప కిన్నరాదిపురుషులుపాడ గాంధర్వాదియక్షులు కైవారములుచెప్ప యింద్రాదులు ఆనందింప నారదాదిమునులు ఆశీర్వచనము అక్షతలు తలంబ్రాలుబోయ ఆదిశేషుడు మొదలుగాగల దేవాదిదేవతలు మొక్కుచువాక్కున పురూరవచక్రవర్తి జయప్రదాదేవికిభర్తయని చంద్రసూర్యులు అరుంధతిని సాక్షిభూతముజేసి మంగళాశాసనంబులుజేసి సరిదంపతులని వారికివారే తగుదురని అతియామోదము చెంది దీర్ఘాయువులని బ్రహ్మను యెన్నికగొని తమతమనివాసములంజని సుఖంబుండిరి.

అదిమొదలు జయప్రదాదేవి తన భర్తకు పూడిగములుచేయుటే మిక్కుటముగ పూజయని అతనికి యతిజాగ్రతగా నుపచర్యలు జేయుచు దైవముగా నెంచుచు భక్తి విశ్వాసములు నుంచుచు వారి మాటలను నిరీక్షించుచు అతని తిరువడితామరల నమస్కరించుచు యిదేకైవల్యమని స్థిరముగ నెంచుచు వారి తిరునామమే యాశ్వరమంత్రమని పఠించుచు సదాకాలము విరక్తిలేసి చిత్తవృత్తిగలిగి భయభక్తివిశ్వాసముల దేలుచుండెను. ఇట్లుండ భార్యయందు పురూరవచక్రవర్తి అతిప్రియుండై సంతుష్టిగలిగియుండ శనిమాయచే ధనకనకవస్తువాహన భూనగరములనువిడచి తనభార్య బిడ్డలతో అర్ధరాత్రమున తన్నగరమువిడిచి విపినముజేరి నారాత్రంతయు నడచి సూర్యోదయమున తమసమూహమున పుష్పవాటికగల నొకకొలనుగాంచి రేయంతయునడిచిన శ్రమ నివా

రణమునకై యచోటవిశ్రమించి కొంతసేపటికి లేచి ఆతటాకమున స్నాన
ముజేసి శివపూజలందీర్చి తనభార్యాబిడ్డలంగాంచి వీరికష్టమును నేనుజూ
చునట్లు నానుదుట వ్రాసియున్నాఁడో శివశివాయని పంచాక్షరీమంత్ర
మును ధ్యానించుచు లేచి అతిచింతాక్రాంతుండై చెరియొకబిడ్డను యె
త్తుకొని అచ్చోటగల అతిశయములను బిడ్డలకును భార్యలకును జూపుచు
వాటి వివరముల జెప్పుచు గమనశ్రమ దెలియనీయక ఉత్సాహపరచుచు
వచ్చునపుడు మెట్టకభూములను దాటి వనభూములుగాంచి అందుధాన్య
ము బాగాయుండుటనుగని మనము జీవించుటకు తగుప్రదేశంబనితలం
చి పోవుచున్నవారు మధ్యాహ్నసమయమున సూర్యుడు ఘుశించుటయు డి
చినందున యెన్నడు నడువనేరనివారు గనుక రేయంతయు నడిచినకష్ట
ముగనుక సూర్యదీప్తిత్యము గనుక నిద్రలేనివారు గనుక ఆకలిగొన్న
వారుగనుక బడలికవారుగనుక నడువశక్తిలేక నోటమాటరాక కండ్లుచీ
కటిపోక వాళ్లు గడగడవణుక మార్గమునందే మూర్ఛజెంది నేలంబడిరి. అం
త యిరువురు శిశువులు నిడుగొంతుకలిగి నీడనుకోరక మరి యేడ్వ
చుండ పొరుగునపోవుచున్న పరికొత్తవాండ్లలో పెద్దవాడగు ఆనందుడను
వాడు ఈఘోషములనువిని యిదేమి ఆశ్చర్యము మార్గమొకటియుండ
పరిమొక దారినిగని శిశువులు అరచుచున్నవి అదేమో తెలియచేసుపో
యిచూచిరండని తనపనివాండ్రకు ఉత్తరవిచ్చెను. అందు కొకడు వేగిర
మునపరుగెత్తి వారింగాంచి ఆ విచారమును తప్పిచేకొని ఆయాసపడి గమన
శ్రమముచేతను మూర్ఛిల్లినారని చెప్పిన విని ఆనందుడు మొదలుగాగల
వారలకు గొనివచ్చిన అన్నమును యెత్తుకపోయి వారలకునిచ్చి దప్పి
తీర్చి నెమ్మదిపరచి మీరెవ్వరని వారి కులశీల వార్తలనడుగ తల
బెట్టెను.

ఓపుత్తమపురుషా దివ్యాంగవేషా నిన్నుజూచి నామనసతిచంచ
లము జెందుచున్నది. నీవెవ్వడవు నీవూరెద్ది యెందుండి వచ్చుచున్నా
వు ఇప్పుడెందేగెదవు జెప్పుమని అతివినయంబున నడిగిన ఆనందునిచూచి
రాజచక్రవర్తి మాన్యుఖుండై హీనస్వరమున యిట్లని చెప్పందొడంగె.
ఓ అయ్యా నేను పురూరవ చక్రవర్తి కొలువున లెక్కవ్రాసెడి గణ
కుండను నారాజురాజ్యంబువోడి దినములుతప్పినగాని యెందైనను జీవిం

చవచ్చునని యూరువెడలి యిట్లువచ్చితిని. నాకీడు యీశ్వరుఁడు నిర్ణయించి యున్నాఁడో తెలియ లేదని చింతాసముద్రమున మునిఁగి దీని వార్తలాడఁగనిన ఆనందుఁడు ఓయయ్యా మేము దరము కూలివాండ్లము మాకుఁగలవాటిలో కించిత్తు తమకు సహాయము చేయఁగల వారము గావున మాకువలయు లెక్కలువ్రాసి మాచెంతన జీవించి యుండుమని పలికిన పలుకులువిని రాజు యతిసంతుష్టుండై ఆ ప్రకారమే చేయుడీ అట్లే యుండెదనని యొప్పుకొనెను. అంత వారందరు యేకీభవించి నొకచీరెను వస్త్రమును గొనివచ్చి యిరువురకు ఇచ్చి నొకపంచకట్టించి అందువీరల వాసముండునట్లుచేసి అన్నవస్త్రములకు కొదవలేక యతిప్రియంబున కాపాడుచు వచ్చుచుండిరి. ఇట్లుండ ఆనందుఁడు మొదలుగాఁగల కూలివారందరున్ను తమయందు ప్రీతిముగా యుండుటనుబట్టి తన భార్యతో ముందలించుచు ఈశ్వరుని నిర్ణయంబని నిశ్చయించి తన భార్యకు ధర్మార్థకామమోక్షములను జ్ఞానవైరాగ్యంబులను దెలుపుచు ఈశ్వరధ్యానము చేయుచుండెను. పతివ్రతయగు జయప్రదాదేవి తనపతివల్లగలిగిన కష్టంబులను దారిద్ర్యములను గమనించక పతియేదైవమని యెంచినతెలంపుమారక మిక్కిలి ప్రియముగలదై యెక్కువ పరిచర్యలుచేయుచు చిక్కులు మాన్పుకొనుచు ధ్యానించుచు పతికి భయపడుచు మునుకన్న యెక్కువగా పూజాదులు చేయుచు సత్యశౌచములమీరుచు పతిపాదములొత్తుచు శిశువులను గాపాడుచు భర్తనుగాంచి సంతోషించుచు అన్యచిత్తముల మరచుచు పతియందే మనము నిలుపుచు వారికి సంతోషముగలుగునట్లు అతిప్రియముతో నడుచుకొనుచుండెను.

ఇట్లుండ సోమపురియను పట్టణమున ననకోటి నారాయణుఁడను పేరువహించిన శెట్టియొకండు అతిసంపన్నవంతుండై యుండెను. అట్టివాని ఐశ్వర్యము దినక్రమముగ తరుగుచువచ్చుచుండెను. అందుచే వాడతిచింతాక్రాంతుండై పండితులరావించి తనకుఁగల అవస్థలను వారితోజెప్పి అందుకు తగుపాటి చికిత్స తెలుపుమని ప్రార్థించెను. పండితులు ధర్మశాస్త్రములను పరిశీలించి గోపాలముండవకులపట్టి ఐశ్వర్యపెట్టి ఖ్యాతిగల జగజెట్టి శాస్త్రముల జెప్పియుండునట్లు తాము ముప్పదిరెండుధర్మముల నక్రమముగా జేసినేని మీభండారమున కొరతలేని ఐశ్వర్యము చేరుచుగ

డును. మెన్నడు తరుక్కువగా నేరదని చెప్పినవిని శెట్టిగారు ఆమేరకే అన్న ధర్మములు సరిపురిగా జేసి దివ్యమగు తటాకమొండు నియమించుటకై ఆపట్టణమునగల కూలివాండ్రకందరికి పెద్దవాడగు ఆనందుడనువాని రప్పించి వారి ఆనందా ఈచోట నొక గొప్పకొలను త్రవ్వవలయునని దిట్టము జేసెను అంతట ఆనందుడు మొదలుగాగల కూలివాండ్రందరుగూడి కొలను త్రవ్వనారంభించిరి. ఇట్లు ప్రతిదినము ఉదయాది మొదలు సంధ్యవరకు కూలిచేసి శెట్టిగారివద్ద వారివారికూలిని పుచ్చుకొనునప్పుడు ఆనందుడు శెట్టిగారినిజూచి ఓస్వామీ ధర్మచింతామణీ పుణ్యకార్యధీమణీ దయాశిఖామణీ తాము మాకందరికి బత్యమిచ్చి మమ్ములగాపాడుట కుద్యుక్తులైతిరి. అట్లే కర్షకమునకు నొకపాలు రోజున్నుయిచ్చి రక్షించవలయునని ప్రార్థించియడిగిన నా శెట్టి అందుకువొప్పి కర్షకుని ఒక భాగము ప్రతిరోజున్ను యిచ్చుచుండెను. ఇట్లుకొన్నిదినములు జరుగుచుండ నొకనాడు శెట్టిగారు కూలివాండ్రనుజూచి మీరికమీద కూలి తీయుటకు రావనిలేదు. మీయింటయుండు ఆడవాండ్రను పంపుడీ వారిచేతికిచ్చి పంపెదనని ఆజ్ఞాపించెను. అట్లువారు సాయంసమయమున రాకకై తమ ఆడవాండ్రను పంపుచుండిరి. ఆ శెట్టిగారు ఆయాడువాండ్ర చేతికి భత్యము లిచ్చుచుండెను. ఇట్లిచ్చుచున్న శెట్టిగారికి ధర్మచింతనగల చిత్తముమాయాపిశాచి మహాత్మ్యమున దుర్మార్గమైన బుద్ధిబూని విపరీతముచేకొని ఆ ఆడవాండ్రనుగని మీకర్షకుని భార్య యెవరనిఅడిగిన వారు యిదిగో నిలుచున్న ఈబిడ్డ నతని భార్యయని జెప్పిరంత శెట్టిగారు నాబిడ్డలనుజూచి సంతోషించి నాపతివ్రతయొక్క యోగ్యతను గుర్తెరుగక పరులభార్య తల్లియనిదలచక శనిమహాత్మ్యమువలన మతిగిన శెట్టిగారు నాపుణ్యవతినిజూచి అతి ఆహ్లాదముతో ఆహా ఇంతటియింతి భూలోకమునందుగలదే ఇది మనుష్యశరీరమేనా ఇట్లు ఇంతటిరూపముగలిగి యున్నదాయనితలంచి కురులంగాంచి జోహారు తుమ్మెదల దొంతియగు నీలాద్రియో నిష్కళంక పరిపూర్ణమగు అర్ధచంద్రుడో లేకయిదినుదురో సర్వలోకమోహితుండగు నవమన్మథుని చేతి ధనుస్సో లేక యిదినోసరో తటాకమునబట్టి మహిమను చేతడస్సి హిమధామునికిరణములచే కొన్నారునీలోత్పలములో లేక కండ్లో ఆనందమొందించుతిలపుష్పమో లేకనాసికయో నిమ్నోన్నతమగు హేమపల

కరమో లేక యిదికపోలమో దీపాంతరమున అపరూపముగ మొలచెడు పగడమో ఇదిఅధరమో యిదేటిగళమో శాంతకుంభపు రోజాపువ్వుమో అమరితకలశమో పూబంతియోయని పలువిధముల తనలో తాను వితర్కించుచు చెలువమీరి నలువ తెలివిగొని ఈపొలతిని సృజించిన విధమెట్లో రంభాదిదేవతలు దీనికిసమముగు సురాకారకారు వారు లేరు లేరు దీనిగన్న తలిదండ్రు లెంత పుణ్యవంతులో వాండ్ల భాగ్యమే భాగ్యము. ఐనను వారు యింతటి రూపలావణ్యవమోవతియగు యింతిని దరిద్రుడగు కర్ణికునికిచ్చి వివాహముగావించినారే వారికిబుద్ధిహీనతముగాబోలు. ఈచిన్నది అదృష్టమున తగిలి దారిద్ర్యము అనుభవించుచున్నది. ఇట్టియింతి నావశమున నుండెనేని దీనిదారిద్ర్యముతొలగి అతి సుఖమున నుండునని తలంచి దానితో నొకమాటవాట్లాడి జూచెదము. అందుకు లోబడకుంటే అవల యెట్లయోచించి అందుకు తగుయుపాయము వెదకెదమని యుండెను. అంత ప్రతిరోజున్ను కూలివాండ్ర భార్యలువచ్చి రోజుభత్యము తీసుకపోవుక్రమమున నాటిదినము ఈపతివ్రతయగు జయప్రదాదేవి పోనందుచే శెట్టిగారు కూలి ఆడవాండ్రనుగాంచి మీకర్ణికుని భార్యయేది యెందుకు కూలికిరాలేదని యడుగగా వారు యేమో రాలేదని చెప్పి వారివారిబత్యఖర్చునుదీసుకొని కర్ణికునియింటికి వచ్చి మేమందరము బత్యముదీసుకొని వెళ్లుచున్నాము నీవు పోయి నీభత్యము తీసుకపొమ్మని చెప్పి వారివారి యిండ్లకేగిరి.

అంత శెట్టిగారు తనకర్ణికునిబిలచి కూలిమాత్రము రెండవఅంకణములో కుమర్చిబెట్టుండని చెప్పి రహస్యముగా నొకమాట మందలించెను. అదేమనగా కర్ణికునిభార్యవచ్చి బత్యమడుగగా శెట్టిగారు రెండవఅంకణమున నీకూలిబెట్టియున్నారు నీవుపోయి యెత్తుకొమ్మని చెప్పి అదిలోనికిరాగానే కవాటమునుబిగించి వేయుండని రహస్యముగ జెప్పి శెట్టిగారు వెళ్లిరి. ఇచ్చట యిట్లుండ చక్రవర్తి తనభార్యనుగాంచి ఓసఖి కూలివాండ్ల భార్యలందరు శెట్టిగారిచే నివ్వబడిన బత్యములను పొడిసింపుకొని తమతమ యిండ్లకేగుచున్నారు గావున నీవు త్వరలోచని మనకు రావలయు బత్యములను రాబట్టుకొని వేగిరమ్మని సెలవిచ్చిన సఖీరత్నము భర్తమాటను జవదాటని శుచీమతి గనుక ఆజ్ఞచొప్పున శెట్టిగారి వాకిటనిలచి అచ్చోట

యున్న పరివారములనుజూచి మాకూలి యిప్పించుడన వారు శెట్టిగారు రెండవటంకణాసున మీబత్యమును పంచియున్నారు పొమ్మనుచని తమబత్యమును నెత్తుకపోఁజూచి చెప్పిన నాబిడ్డ కొంతతడవు చింతించి హాహా పుణ్యపురుషా మహాత్ముగా పాడైతే తండ్రీ ఆదరించుదేవరా నాకొసంగుబత్యము అంకణమున గొంచుచు పెట్టియుంచితే యెత్తుకపోలేనా పొమ్మన యేల యుండిపోవలెను కొంతతడవు యోచించి మాగోలు నిచనిన భర్త యేమనికోపించునో ఆకలిచే బిడ్డ లెట్లుతపింతురో యని పతిమాటల కట్టుబడిన పతివ్రత జయప్రద పొమ్మనుచని ఆకణముదాటి రెండవకట్టడమున ప్రవేశించి బత్యములగు ధాన్యము లెందునుంచియున్నదో యని చూచుచున్నంత శెట్టిగారి భృత్యులు తాళములున కవాటమును బిగించి వెళ్ళిరి. తలుపు శబ్దమువిన్న నాయువతీరత్నము గుండెలదర శరీరము గడగడవణంకదిగులొంది పతివ్రతము పోవునని శౌచము జెందినిస్సృహయుండి హరిహరి ప్రాణనాథా రావా ననుగావవా నాపాలిట లేవా యని పలువిధముల చింతింపుచు నాయింటను నెవరులేక యుండుటనుగాంచి యంతయొకగదిలో ప్రవేశించి కవాటములబిగించుకొని ఖాలిగాయున్న నొకపెద్దపెట్టియను వీక్షించి యిదేమిమోసము మనల మంచితనమున పొమ్మనబొమ్మని తలుపులకు తాళము బెట్టిరే మన ఖర్మమేమని చెప్పవచ్చునుయివన్నియు శనిమహాత్మ్యమున వచ్చెడుచేటుగాని మరొండుగాదని తలంచినా పెట్టియను దెరచి పతిపాదములనుదలచి నాపెట్టియందిగి ఓ చైతన్యదైవమా నాయందు యింత పక్షమా సుతులయందు పుట్టదర్మమా పతినెడబాయుట న్యాయమా యింత చరమా నీకిది అసూయతనమా వినంగోదగదు. కలిమాయచేగలవెన్ని చేసినను వ్రతభంగము కానీయక జేసి జయప్రద పతివ్రతయను ధ్వజము గాపాడి రక్షించుముస్వామీ యిదిగో ఈ పెట్టెలో దిగియున్నాను. ఇప్పుడు ఈ పెట్టియలో నేనుండువరకు ఆకలిలేకను దప్పిలేకను అగ్నిచేగాలకను నీళ్ళచేదడువకను మృగములచే బాగలకను ఆయుధములచే భేదించకను క్రిములచే శిథిలములుగాకను శాశ్వతముగానుండి నా భర్తవచ్చి తెరుచునందాక ఈపెట్టియ యెవరిచే దెరువశక్తిలేక నుండవలెనని తనపాతివ్రత్యమును ముందిడి ప్రమాణము నుమ్మాగుబెట్టి పెట్టియపై మూతను మూసుకొనెనని జెప్పినమాత్రమున నాజయప్రదాదేవి శౌచవ్రతములకు భయముజెందినధర్మ

దేవతయగు సరస్వతీదేవి ముందునిలచి నాబిడ్డపలుకులకు లోబడి అల్లెబిగియబట్టుకొని జీవామృతమాత్రమును ఆపెట్టెయుపై చల్లి మూతబిగించి ఈబిడ్డపత్ని చేమాత్రము దెరువశక్యముగుగాకయని సత్యముజేసి చనెను. ఆవల నవకోటినారాయణశెట్టిగారు అతిశ్రమమునవచ్చి తనపరిజనములమెచ్చి సంతోషమునను నిలిపి వారిరండుడీయని బిలచి అంగణవాకిలి దెరచి చేడియనువలచి అతివేగిరమునడచి లోపలప్రవేశించి అందుము పెట్టెగానక శెట్టిగారు ఆశ్చర్యమునొంది సేవకులజూచి అగడిలోగల పెట్టెయలోనుండునేమో చూడుడీయని తెరువ నుద్యుక్తులై తెరువలేక ఇదేమివింత తాళములేని ఈపెట్టె బిగించుటకు యేమికారణమూ తెలియలేదని యోచించుచున్న సేవకులజూచి సెట్టిగారు కోపించి వారి ఈపెట్టెను దెరువనియక యేదోయుక్తులుపన్ని బిగియపట్టుకొనియున్నదని చెప్పిన గొడ్డండ్రచేబట్టుకొట్టుండిన వారుచెరియొకగొడ్డలెత్తుకొనివానిహరితో కొలదికొట్టిరిగాని నూగింజప్రమాణమైనను నాపెట్టెయుపగులకపోయెను. అంత సెట్టిగారు మనసున కొంత దిగులుగలిగి కూలివాండ్రకర్షకులువచ్చి అడిగితే మనమేమిచెప్పవచ్చునని తపించుచు నాపెట్టెను బైటకుతీసుకొనిపోయి బైటదెప్పించిచూడగా నాపెట్టెయుపై గొడ్డలిచేగొట్టినగాయంబేమాత్రముకనబడకుండునయిదేమో విచిత్రముగయున్నది శీఘ్రముగను మీరు ఈపెట్టెను అగడిలోయుంచి అగ్నిబెట్టితగలబెట్టుండని యాజ్ఞాపించి కూలివాండ్రనుగాని యెవరైననువచ్చి అడిగితేని ఈఅగడిలోకర్షకుని కూలియుంచియుంటిమి. అందుప్రవేశించి ఆచిన్నది బత్యము నెత్తుకపోయెను. అప్పుడు ఆగదితగలబడినది మాకుందెలియదు యిప్పుడునీళ్లచే తడుపవచ్చితిమియని చెప్పుడు భద్రము భద్రమని ఆజ్ఞచేసినిలుచుండెను. అంతలో ఆగదిభగ్గునమండి ప్రక్కన మరొకగదియుకాలి బొగ్గులై నేలతోనేల సమమయ్యెనేగాని నాపెట్టెమునుపటియట్లు చిరంజీవితమైయుండెను. అధికభయముతో శెట్టిగారు కాళ్ళుచేతులుగడగడవణక నోట తడిలేక ధారలుధారలుగా చెమటలుగార కండ్లుచీకటులుగ్రమ్మమనస్సున దిగులుసొమ్మ వొళ్ళుదెలియక తడతడ వొడలుసోల చేతులు నలుపుకొనుచు యిక యేమిచేయబోవుచున్నాను పిండ్లలో యెవరైనావచ్చి అడిగితే నేనేమిచెప్పబోవుచున్నాను. ఈపెట్టెయలో యీబిడ్డవుండునది నిజమే మనయందు నేరమువాటిల్లునది నిజమే. మనము చేయుకార్యముల

ధర్మమే యిదెల్ల అన్యాయమేయని దెలిసి ఉప్పారిరాజు మనల నేమిచే
యునో యెంతటిఆజ్ఞ నిచ్చునో యేమివిధించునో యిదేమి మనమూరకుం
డక యిల్లుతగలబెట్టుకొని ద్రవ్యముపోగొట్టుకొని శరీరము కష్టపడుకొని
మనస్సున చింతలునింపుకొని బాసిసెగాండ్రను వేడుకొని యిట్టిఅవస్థపడు
టకంటె ఈ పెట్టెను తీసుకపోయి పెద్దరాతిబండ నొకటికట్టి నడిసముద్ర
మున పారవైచుటే న్యాయమనిదలంచి పెట్టియనుయెత్తించుకొని అండ
మానుద్వీపములకు చనెను ఓడను దీసుకపోయి యోడపై ఎక్కించి
దానుంగూర్చుండి ఓడపోవుచున్నసమయమున కొంతదూరముగని ఈ పెట్టియ
ను నీళ్ళలో త్రోయుటకు ప్రయత్నించెను. అప్పుడు పెట్టెలోనున్న జను
ప్రదాదేవి కొంతతడవు యోజించి మనలను ఈసముద్రమునకు పారవైచితే
మనమేమిచేయగలుగుచున్నాము. మనభర్తకెట్లుదెలుసును కాబట్టి ఈ పెట్టె
లో మాట్లాడి తప్పించుకొనవలెననిదలచి ఓసెట్టిగారు తాము జేసియున్న
ఆలోచనలతో నేమి ప్రయోజనము నిష్ప్రయోజనము ఇంతేచే మీకే
మియు ఫలములేదు. ఇప్పుడు ఈ పెట్టెను తెరచుటకు నవసిల్ల కాంసెర
ను. ఈనీరు వేసినను నిక్కచే తడవను చెమ్మగిలను చెరులంటను నేమియు
చెడుపురాదు నేనొకట్టి చెప్పెదవినుము నాకొక వ్రతముగలదు ఆవ్రతము
పూర్తియగుటకు పదున్నరసంవత్సరమున్నది ఆవెనుక ఈపెట్టె తనంతటదె
రుచుకొనును అంతవరలో ఈపెట్టెనుగాపాడుము అని జెప్పినమాటనువిని
శెట్టిగారు తనలో యిదేమి ఆశ్చర్యము పదున్నరసంవత్సరము అన్నపా
నాదులు లేక నేవిధమున జీవించియుండగలుగుచున్నది. ఐనను చూతా
మని శెట్టిగారు అండమానుద్వీపములకు వెళ్లి అచట పెట్టెనుదింపుకొని
యొక యంతఃపురముకట్టించి అందులో యీ పెట్టెనునుంచి దానికి సమీప
మున తానున్ను అతిజాగరూకుడై కాచుకొనియుండెను.

ఇట్లుండ నచ్చోట చక్రవర్తికి యనేకములు దుష్కారణములు
గలిగి కూలితేబోయిన తన భార్య రానందున బిడ్డలను చేతబట్టుకొని శెట్టి
గారి బజారముచేరి కూలివాండ్రనుచూచి ఓఅయ్యలారా! కూలికుంచ
ములకై వచ్చిన నాభార్యం గాంచితిరాయని అడిగిన, వారతిధైర్యముగ
ఓరీ! నీభార్య కుంచములు గొనుటకు అగడిలో ప్రవేశించెను. ఆమాత్ర
మున గడికి అగ్గితగిలి భగ్గున మండిపోయెను. మాకింతే తెలుసునుగాని,

ఆవల నీ భార్యను గాంచితే మోతిమసి పల్కిన పలుకులు విని చింతాక్రాంతుండై శిశువులం గాంచి దిగులొంది మనసు గుంది కుందిన మోహముతో చీకాకుమైతో నడలిన నడలంతో అతిచింతతో నేమి దెలియక యాపురము విడిచి విపినములు దగిలి నెత్తురుమిగిలి శనిమాయచే కట్టుబడ్డ నా చక్రవర్తి ఆభాసమూర్తియై అల్పమూర్తియై దుఃఖస్వరూపమూర్తియై చనుచున్న సమయమున దట్టముగ మేఘములు క్రమ్ముకొని మెరుపుల జిమ్ముకొని ఉరుములపమిడుకొని నెమ్మితలేక తపించుచు భాగ్యముదలంచుచు శిశువులగాంచుచు దైవంబును ధ్యానించుచు విధిని దూరుచు నొంటరియై నేగుచున్న తఱి శిలయొకటి ప్రవహించుటనుగాంచి దాని దాపునకై పుత్రులతో నొకని అచ్చోటనున్న తీరపుదిక్కునకిట్టి ఒక బిడ్డను చేతనెత్తుకొని ఆయెటందిగి నీరులాగుచు యావలియొడ్డు జేరి తీరపుదిక్కుం గట్టిగాబట్టి మార్గముఖుండై యేటందిగి నీదుచు వచ్చుచున్న సమయమున పైనెల్లువ వచ్చి నారాజును గొట్టుకపోయెను. ఆవల కొంతదూరమున పోయినపిదప పసులకాపరులు పురీశునుగాంచి యెనతో ప్రవాహమున నీదుచున్నాడని దయగలవారై వచ్చి తమచేతనున్న కోలలచే సాయము తగ్గితమున లాఘవముగా ఒడ్డుకొనవలెనని చెప్పి దరిజేర్చుకొని వారిని ఉపచరించి తమ చోటికి వెంటబెట్టుకొని పోయి తమ చేతనయినంతమట్టుకు అన్నవస్త్రములిచ్చి కాపాడుచుండిరి.

ఇట్లుండ నేటికావలనున్న తానొక తీరముతో కట్టుబడ్డ శిశువులను చెండియను గొల్లవాడు [illegible] యతిప్రియముగవచ్చి కట్టియున్న శిశువులకట్టువదలించి వట్టిదారమునకట్టి సొమ్మెంత సము జేసి ముద్దులుబెట్టి చట్టితోయున్న పాలు త్రావించి చెట్టుక్రింద గూర్చుండబెట్టుకొని యాసంతోషమున బిడ్డలంగాంచుచు హా దైవమా నాయదృష్టఫలమా సూర్యచంద్రులవలె ఇరువురుండుట నా నోమా నాకు లకష్టము లొనగూర్చిన నాయిష్టదైవమునకు గొప్పపూజలిడుదునని నుత్తమమని యెంచి యాపుత్రయుగము చెంగి సంతోషము నిండగి ఇరువురను భుజములపైనెక్కించుకొని తనగృహముజేరి యతిగారాభమున పెంచుచుండెను. అచ్చోట చక్రవర్తిని గొనిపోయిన గొల్లలు మేకలమందలో యావత్తును పంచి వాండ్లు పొలాలనైయున్న పానాదులు వీరికొసంగి కాలము గడుపుచుండ, ఇంత దురవస్థలం జెందు

యున్న నారాజునకు శనిమాయ విడవక యీకష్టముచాలక దయలేక తపింపజేయుచున్న సూర్యపుత్రుండు వానిమాయచే నాదేవపురిపాలకుండగు దేవరాజుభార్య ధరించుకొన్న యాభరణముల బంగారుపెట్టెను యెత్తుకవచ్చి నాచక్రవర్తి నిద్రించుసమయమును గని తలవైపున నునిచిపోయెను. అంత నగలశోధకులు వచ్చిచూచి యీబంగారుపెట్టె యీగొల్లవానికి యెటులగలిగెను. ఎచ్చటనో దొంగిలించుకొని వచ్చియున్నాడని దలంచి నాచక్రవర్తినికట్టి పెట్టియనెత్తుకొని నాపురాధిశునియెదుట నిలువగా వాడుతనభార్య నగలపెట్టియయని దెలిసికొని తలవర్లరప్పించి వీనినికాళ్లు చేతులు గీయుండని యాజ్ఞాపించెను. తలవరులు వాతనిదీసుకపోయి నాతని కాళ్లుచేతులు దీసివేసిరి. అంత నాచక్రవర్తి బాధలకోర్వలేక తపించుచు పొరలుచున్న సమయమున సరస్వతీదేవి గగనమున నేగుచున్నప్పుడు యీతనికంఠధ్వనివిని తటాలునవచ్చి దయదలంచిమచ్చికతో నచ్చోటవిచ్చేసి నాచక్రవర్తిని దెలిసికొని శనిమాయనుగొని నాతనికి తగుపాటిమాటలచే హితంబులుచెప్పి నరుకుగాయములను మాయముగామాన్పి అప్పటన్పటికి అమృతపానమిచ్చి యేగుచుండెను.

ఇట్లుండ నాపురంబున కాపైయున్న దేశికశెట్టియనునతడువిని నారాజును యెత్తుకొనిపోయి తనగృహంబునయుంచుకొని నతిగారాబమున కాపాడుచువచ్చుచుండెను. కొన్నిదినంబులకు ఉపరిష్టియనేమహర్షి అచ్చోటికేతెంచి నాచక్రవర్తిగారి క్షేమములను సవిస్తరంబుగావిని నతిచింతాక్రాంతుండై ఇక నీవు క్షేమమునుగలిగి ఆలుబిడ్డలసమేతముగా రాజ్యాభిషిక్తుండవుగాక యని ఆశీర్వచనంబుచెప్పి చెంగియనుగొల్లదానింటికేగి శిష్యుల నిటుపురగాంచి వారినినూరాక్ష్సి విలువిద్యలు మొదలగు వాటినెల్ల గఱిపి వారలను ప్రవీణులుగాజేసి అందమానదద్వీపమునకేగి అచ్చోట పెట్టియ నునిచి కాపైయున్న శెట్టిగారినిగాంచి క్షేమములువిని పురూరవచక్రవర్తింగల దురవస్థలెల్లం జెప్పగా పెట్టియందు యున్న జయప్రదాదేవి మనంబున దిగులొంది శరీరము గడగడవణక మైసోల చెమట గ్రాల పెట్టియందు తపించుచు హా దైవమా! ఇక నేనేమిచేయుదానను. నా ప్రాణము లెట్లుండబోవుచున్నది. నాభర్తను యెప్పుడుగాంచబోవుచున్నదాన నని దుఃఖించి కాళ్ళుచేతులుపోయినను గొదవగాదు. ప్రాణములు

మాత్రము గట్టిగాయుంటే చాలును. నాపతిని నేనాదరించుకొనెదనని తనలోతాను తీర్మానించుకొని సమయము యెదురుచూచుకొనియుండెను. అంతి నామహార్షి శెట్టిగారినిచూచి నామొగుడియగు చక్రవర్తియు వారిబిడ్డలు భార్యలు మొదలగువారందరు సుఖభవించియుండుటకు సమయము శీఘ్రమునవాటిల్లును. వారు మునుపటియట్లు రాజ్యంబు జెంది సుఖంబనుభవింతురుగాక యని తన నివాసంబు జేరె. తరువాత దేవపురమున శెట్టియింటయున్న పురూరవచక్రవర్తి యొకనాడు మంచి నిశీధసమయంబున పండువెన్నెలలో మేడయందు పరుపుపై కువళించి ఆనందము మించి వీణచేవహించి పాడదొడంగెను. అట్లతిశృంగారముగ పాడునప్పుడు నాపురి రాజపుత్రికయగు పుష్పపాంచాలియను కన్యాశిరోమణి మేడపైనశయించి నిదురరాక పొరలుచున్నసమయమున నాచక్రవర్తి పాడుచున్న గానములనువిని అతిఆశ్చర్యమునుజెంది కొంతతడవు గానముశ్రవణముచెట్టి మనసుగట్టలేక శెట్టినమోమునకు సఖులను తట్టిలేపి నిపుడుపాడుచున్న నాపుణ్యపురుషుండెవడు నతడేనాభర్త నతనినే పాణిగ్రహణము చేసుకొందునుగాని ఇతరులనొల్లను శీఘ్రమునపోయి చూచిరండనియంపిన వారేగినలుప్రక్కలుచూడగా శెట్టివారియింట వృబ్బరియుండున్నవాడని తెలిసివచ్చి ఓయమ్మా మనయింట ఆభరణములుదొంగలించి కాళ్ళుచేతులు దీనుబద్దమొండివాడని చెప్పె విని చాలాతడవు యోచించి ఇదేటివింత యింతగాయకునకు దొంగతనంబబ్బునాయుండదు అదేటికారణమోయెరుగము. ఐనను కొనవగాదు నాతండేనాభర్తయని నిశ్చయించుకొని మదనోద్రేకమై తహతహంబుల పొరయుచుండ సఖిజనములు రాజుగారివద్ద జేరితమకొమార్తె కామోద్దీపితయై వివాహంబు గోరియున్నదని చెప్పినవినిరాజు నారాజులరావించి ఉచితాసనములనియమించి పుత్రికకు మంగళస్నానములు గావించి సభాస్థలికి రప్పించి రాజులనుజూపించి పుష్పమాల చేతికందించి నీయభిప్రాయముగనుపించు మెడవైచిరమ్మా మాయమ్మా ముద్దులపట్టీ యనిగారాబముగుమాటల చెప్పి బంపె. అంతటనాబిడ్డ కోపంబుకొని తండ్రింగాంచి ఓఅయ్యా! ఈఅయ్యలను నేనుండే యెరుగుదును నాకో మునువు గానంబునపాడినవారలు వీరేగాని అవశ్యములేదు నేను కోరియున్నగాయకుండే నాభర్తగాని

ఇతరులుగారు అట్టిమహానుభావుండిచ్చోటయుండ నేని నాతనికీ యీపుష్పదామము మెడవైచి పాణిగ్రహణము చేసుకొందును. ఇచ్చోట గానలేనే అగుపడలేనే అని తనయిష్టదైవమునుదలంచి చేతనున్న ధామమును గిరగిర ద్రిప్పి గగనమార్గమున మొగవేసి శిరముపై చేతులుముకుళించి దైవమును ప్రార్థించి వొందమనసు గావించి పండుగానవలెనని మెంచియున్న పుష్పపాంచాలియిష్టపురారవము నాకు సుగంధామము గిరగిరందిరిగి మాలకూర్చుకొనియున్న పురూరవచక్రవర్తి కంఠంబునంబడెను. అంత నాచిన్నది సమీపముచేరి నామె నాభర్తయని భయభక్తివినయములతో నమస్కరించుచు నిలుచున్నకొమార్తెంగాంచి తలితండ్రులుచాలా దుఃఖితులై మొండివానికి భార్యవైతిదేయని యిట్టి కర్మమాయనివిలపించెదు వారలనువసిష్ఠుండుగాంచి వారిని నూరార్చుచున్నంత పుష్పపాంచాలి తలిదండ్రులకు మ్రొక్కినేనాతనిదక్కి యితరులన తనకు చిన్నమాటలు రాక మేమీయూరలేక మీగృహంబులనిరాక మానంబుపోక కాటిలో మిన్నక సంచరించుచున్నామని జెప్పి తానుధరించుకొనియున్న వస్త్రములను ఆభరణములనుదీసి నాగశ్రేంట బెట్టి పాతచీర గొంటిధరించుకొని తనభర్తనుయెత్తుకొని అరణ్యముచేరి సరస్వతిదేవినిగని పూజించి ఆశీర్వచనంబులంది భర్తయే దైవమని దలంచి వానికిగల స్నపచర్యలుజేయుచుపతివ్రతయై దినములు గడుపుచుండెను.

ఇట్లుండుటను గాంచిన సరస్వతీదేవి శిల్పులచే నొకనగరికట్టించి అందు వీరిని నివసింపజేసి సుఖంబుండుమనిచనియె నంత కొంతకాలమునకు శనీశ్వరుండు దయగలవాండై ఆహా! ఇంతటికష్టంబులునాటిల్లియు సత్యశౌచంబులు మానడేయని ఆశ్చర్యంబంది విముక్తుం జేయదలంచి కాకంబుపై నెక్కి నచ్చోటునిత్షించి వచ్చుచుండ మనుక్రొంటి నక్కరతో ప్రక్కన పార్వతింగొని వృషభారూఢుండై రాగికలుముల చెలిని చంకబెట్టుకొని పులుగునెక్కి మిన్నుపైవచ్చెడు వెన్నుడును అచ్చోటజేరి నాచక్రవర్తికి ఆశీర్వచనంబులుకూరి విముక్తంబులుమీరి పుష్పంబులువారివానిపై పూరిక చరణాదులలో రారమ్మనిజేరి రాజ్యాభిషిక్తుం గాకమ్మనిగోరి వారివారి నివాసంబులకుం జనిరి. అంత నాచక్రవర్తికి మనుపటియట్లు మేలగు శృంగారంబును కాళ్ళుచేతు లలంకారంబును తమప్రకా

కంబును భుజబలపరాక్రమంబును మీఱిమీఱివచ్చెను. అదిగాంచి పుష్ప పాంచాలి మనస్సున నిలువనిసంతోషముగలిగి వికాసవదనయై తన తలిదండ్రులరావించి తన భర్తంజూపించిన వారుభయముజెంది అతిశౌర్యుండని దిగులొందిరి రూపయౌవనసంపన్నుండని మనసునసిగ్గందిసంతోషమున వెలుగొందిరి అచ్చోటనే యొకపట్టణంబుంగాంచి దైవికపురియని నామంబిడి నాతనికి దైవీకమహారాజని సవినయమున నామకరణముగావించి వారేగి నంత నారాజు మనునీతిపారంగతుడై రాజ్యభారము చేయుచున్నంత తన పూర్వమంత్రియగు మతిధీరుఁడు అనేక రాజ్యములు దిరిగి యెందుగానక తన చక్రవర్తి యిందున్నాడని దెలిసి యెప్పటియట్లు వానిం గలసిమెలఁగుచు రాజునకు మును పట్లె మంత్రిగా యుండెను. అంత గొల్లపాపయగు చెంగి తాను చాకుచున్న బాలు రిరువురకు యుక్తమగు వయసువచ్చెను. వీరలను యెచ్చోటనైన దగు నుద్యోగం బనుగ్రహింప నిశ్చయించి దైవీకపురమున కొచ్చి తనపుత్రులను నౌకరులగ యుంచుకొనుమని రాజును వేడుకొనగా వారట్లే యొప్పుకొని తన నగరిలో నాయిరువురు బాలురకును కొలువిచ్చి యుంచుకొనెను.

ఇట్లుండ అందమానుద్వీపంబున యున్న నవకోటినారాయణశెట్టికి ఏవిధ ఉపాయములచేత తత్తరపడుచుండ నవీనముగ దైవవశముచే మాహాత్మ్యముగల దైవీకపురియనుపట్టణంబొకటుగలదు అందుగల రాజతినీతిమంతుండై దైవబలము గలిగి రోగులకును కరచరణహీనులను విముక్తులంజేసి వలయుకోరంబుల పూర్తిచేయుచుండెనని విని అతివేగంబున పెట్టియ నెత్తుకొని దైవీకపురముచేరి పెట్టియను దెరుపించుకొని వచ్చెదనని దలంచి నాపురికి దెచ్చి రాజసన్నిధానమున నుంచి ఆపెట్టియలో యున్న చిన్నదాని రూపురేఖాతిశయములను వర్ణించి పెట్టియదెరువ శక్యము గాదని చెప్పగా రాజతివిస్మయంబంది నుపాయంబులున్నయు దైవశక్యము లేక యున్న రాజుగారు మనసున సరస్వతీదేవిని ప్రార్థించి నిలుచున్నంత యాసరస్వతీదేవి అక్షణంబున రాజును వీక్షించి ఓ క్షితిపతీ! సత్యశౌచశీలవ్రతయు పతివ్రతయు నగు నీపత్ని జయాప్రదాదేవి మానంబుకాడి గట్టి ప్రాణములు బిగబట్టి యీపెట్టియలో ముట్టికొనియున్నది దాని పాతివ్రతాధర్మంబున యొరులచే దెరువనీక అగ్నిచే గాలక నీటిచే

చెడక క్రియుఁ జేనంటక ఆయుధంబులచే జీలకయుండునట్టి శాపంబుగట్టి ప్రాణప్రదాతగు నీహస్తంబు పుట్టినమాత్రంబున దెరువవలయునని చెప్పిన నాసత్యవచనంబులా భిన్నంబులుగావు. కావున ఓ రాజా! నీహస్తంబున్నో తాళిత వేసి పెట్టెదెరువఁబడి నీభార్యం గాంతువని జెప్పిన మాత్రంబున తత్కాలమున తెరువఁబడి దేదీప్యమానమై వెలుపలం వెలుగొంది తన భర్తపాదములపైఁబడి నమస్కరించి నిలుచున్నంత సరస్వతీదేవి రాజుంగాంచి ఓసార్వభౌమా! అగ్నికి సమానమైన శుచీవతి యగు జయప్రదాగౌరీ సుఖంబున నుండును. ఇల్లటిలో నీసమయంబున కొలువై యుండు ఇరువురుభార్యలుగ నిశ్చయింతురు వారిని అంగీకరించుకొనుమాయని ఆశీర్వచనంబులు జేసి అంతర్ధానమై చనెను. అంత రాజతిసంతుష్టాంతరంగుండై భార్యద్వయంబుని సుపుత్రులంజేరి మంత్రిసమేతుండై పుష్పకాంచాలని వెంటబెట్టుకొని ముదుపట్లో తన రాజ్యమునుపొంది చిరకాలము రాజ్యభారము జేయుచు అలపిసోని సుఖంబంది విష్ణుసాయుజ్యంబుజెందెను. కావున యువతులు తమపతులను దైవముగాదలంచి వారికెదురొక్కనాటి ప్రతికూలంబులే జేయుచు హితంబులుబలుకుచు గౌరవములుజూపుచుయుండు పతివ్రతలకు సాటియని యొప్పంగవలయు.

జయప్రదాదేవి ప్రభావము ముగిసెను.

శ్రీరస్తు.

మహాపతివ్రతామాహాత్మ్యంబను

# శ్రీ భక్త విజయము.

## ౩. చంద్రమతిదేవి ప్రభావము.

పూర్వకాలంబున అయోధ్యాపురంబును పాలించుచుండిన హరిశ్చంద్రుడని సూర్యవంశపు రాజొక్కడుగలడు. అతను ధర్మరాజ్యపరిపా

లకుంచును, సత్యభాషాధురంధరుఁడునై యుండుటవలన భగవంతుండు మెచ్చి తనసుదర్శనమును చక్రములు బంపగా నాచక్ర మతనిపాలనకు లోబడిన దేశంబులందంతయు సంచరించి దుష్టజనమర్దనంబును శిష్టపరిపాలనంబును సేయుచుండగా నారాజు అట్టివిచారము లేక రాజ్యమేలుచుండెను. అట్టిసత్యసంధుఁడగు హరిశ్చంద్రునకు చంద్రమతి యనునొక భార్య గలదు. ఆచంద్రమతికి లోహితాస్యుఁడను కుమారు డొకడుగలఁడు. అట్లుండగా స్వర్గలోకంబున నొక్కనాఁడు దేవేంద్రుఁడు సభకొలువుండి నారద వసిష్ఠ విశ్వామిత్రాది మహర్షులం బిలిపించి యర్ఘ్యపాద్యాది విధులం బూజించి యుచితాసనముల గూర్చుండబెట్టి యంతట లేచి కరకమలంబులు ముకుళించి మహాత్ములారా! భూలోకంబునంగలవారిలో నెవ్వరైనసత్యముదప్పనిపుణ్యాత్ములుగలరాయని యడిగెను. నడుగగా వసిష్ఠమహర్షి యంతట లేచి దేవా! అయోధ్యాపురంబున హరిశ్చంద్రుఁడను నొక సూర్యవంశపురాజు కలడని పలికె నంత విశ్వామిత్రమహర్షి లేచి హేదేవప్రభో! హరిశ్చంద్రు డట్టివాఁడు కాఁడు. కేవలమతఁడు మనుష్యమాత్రుం డగుటవలన నబద్ధమాడకుండునే ఇదివట్టిమాటవాస్తవముగా నతడబద్ధమాడువాఁడేయని దృఢముగా నుత్తరంబొసంగె. నాక్షణంబున వసిష్ఠుండుకోపోద్దీపితమానసుండై లేచి ఓవిశ్వామిత్రా! ఏమిపలికితివి. ఔరా. హరిశ్చంద్రమహారాజు చక్రవర్తి యాయట్టివాఁడు. బాగుబాగు. నతఁడెంతమాత్రము నట్టివాఁడుకాఁడు. నతఁడు సత్యముదప్పక నీతిపరుఁడై రాజ్యమంత పరిపాలించుచుండు వారగుటవలన నతనికి (సత్యభాషా హరిశ్చంద్రుఁడు) యను త్రిలోకప్రశస్తంబగు పేరుకలిగెనని చెప్పగా విశ్వామిత్రుం డంతట లేచి యోవసిష్ఠా! చూఁడుము. నేనెట్టులైన వానిబొంకించెద నట్లు బొంకింపక బోదునేని నేనీశ్వరునిగూర్చి ఘోరతపంబు గావించిన యాతపఃఫలము నాతనికిచ్చి పదునాలుగు మన్వంతరములవఱకు నాతని దేవేంద్రపీఠంబునం గూర్చుండబెట్టి స్వర్గలోకంబేలింతునని పంతమాడె. అంతట వసిష్ఠుండు లేచినివట్టిహరిశ్చంద్రునినోట నబద్ధమాడించితివేని తత్క్షణంబున నా జెంజములద్రెంచి పారవైచి తల బోడిజేయించుకొని దేహమంతయు బొగ్గుపూసికొని గాడిదపై గూర్చుండి లోకులందరు ఛీఛీయనునట్లు దక్షిణాభిముఖుండై పోయెదనని ప్రతిజ్ఞ పెట్టి తమతమ నెలవులకుంబోయిరి. అంత

విశ్వామిత్రుండు కొన్ని దినంబులకు నొకానొక యాగంబు చేయం బూనిన వానివలె తంత్రము బన్ని హరిశ్చంద్రు డున్న యెడకుం బోయి దీవించి యతనిచే సత్కారంబు వడసి యో రాజా! నీవు సత్యసంధుండవనియు ధర్మాత్ముండవనియు నిన్నుం జూడవచ్చితి. నీవలన నాకొకసహాయము కావలసివచ్చితి. అదేమనగా నే విశ్వరూపణముగా నొకయాగంబు గావింపదలంచితి నట్టి యాగార్థమై మానవుం డేనుగుపై నెక్కి యొకరత్నంబు చేబట్టి యంతరిక్షమున విసరివేయ నంతపొడవుపోవునో యంతద్రవ్యము నాకిచ్చితివేని నయ్యాగంబు నెరవేర్చు నని పల్కె.

అంత నా హరిశ్చంద్రుండు దేవా! మీ వంటి మహాత్ములడిగిన దానం బిచ్చి కృతార్థుండగుటకంటె మఱియొక పుణ్యము గలదే. మీ వంటి మహనీయుల దర్శనమాత్రంబున బవిత్రుండ నైతి. జన్మసఫలంబయ్యె. మీ యభిమతార్థంబు సల్పెదనని మహోత్సాహంబునం బల్కె. అప్పుడు విశ్వామిత్రుండు రాజా! మీ వంటి దాతలు మాబోటి జడదారులను గలుగుట మాతపఃఫలంబు. ఇప్పుడు నాకట్టి ద్రవ్యము తోడనక్కఱ లేదు. పనిపడినప్పుడు కొనిపోయెదనని నా నిశ్చయించి తన యాశ్రమంబునకుం బోయె. పోయి తనశిష్యులలో బాల్యంబును, మూర్తస్వభావంబును, గపటాత్ముండునైన నక్షత్రకుని బిలిచి ఓశిష్యా! ఈక్షణంబున హరిశ్చంద్రమహారాజగు చక్రవర్తి యొద్దకుం జనిదీనిం జెప్పి యాగనిమిత్తమై నాకిచ్చెద నన్న ద్రవ్యము నేనడిగి తెమ్మనినట్లు వానికిం జెప్పి ద్రవ్యము గొనితెమ్మని పంపె. అంత నా శిష్యుండట్లె రాజున్న యెడకుంబోయి యాగార్థమిచ్చెదనన్న ద్రవ్యముం గొని దెచ్చుటకై తన్నుం బనిపించినట్లు ఎఱింగింప నతండు సంతోషహృదయుండై ఈక్షణంబున బొక్కసంబున నున్న ద్రవ్యంబును దెప్పించి విశ్వామిత్రుం డడిగిన ద్రవ్యముకంటె పొడవగు కుప్పంబోసి దేవా! ఇదే గైకొనుడని పల్కె. పల్కగా నారా హరిశ్చంద్రా! మంచివాడవు. యాద్రవ్యము మా కిచ్చెదనన్న ధనమునకు వడ్డీయాయె మూలధనంబిచ్చెదవేని గైకొందు. లేనిచో యివ్వలేనని చెప్పుము నే నరిగి యతనికి విన్నవించెద నని చెప్పగా, మరల తనయధీనంబగు వస్తువాహనాభరణాదిసంపదల నమ్మి తొల్లిటికంటె నిబ్బడిగా నిచ్చి ఇవ్వగా నదియు వడ్డీకి డయ్యె నని పలికె.

అంత నమ్మహారాజు రాజ్యంబువిడిచి ధర్మపత్నియగు చంద్రమతీదేవిం దోడ్కొని పుత్త్రుండగు లోహితాస్యునితో నక్షత్రునితో కాశీపట్టణంబునకుంజని విశాలాక్షీసహితుండగు విశ్వనాథునిం దర్శించి యాదేవుని సన్నిధానంబున చంద్రమతీ దేవిని నిలిపి యెల్లవారు వినునట్లు గొప్పకంఠధ్వనితో వినుడో జనులారా! ఈ యిలవియుంపుకాంతనా ప్రాణకాంత. దీని పేరు చంద్రమతియందురు. విశ్వామిత్రమహర్షికి నేనిచ్చెదనన్న యాగార్థంబు కొఱకవనడినెను. అందువలన నీ తొయ్యలినమ్మెద. నట్టిద్రవ్యమిచ్చి దీనిం గొనువార లెవ్వరయిన నుందు రేని వచ్చి కొనుండో పుణ్యశీలులారా యని పలుమరు బల్కసాగె. నట్లు బలుకుచుండ నా పట్టణంబున ననేకదినములుగ మిక్కిలి పసలితనముచేగడుల గానక జెవులు వినబడక క్రిందుమీదుబడుచు కొసలిడబడిన వడకతో నుండు కాలకౌశికుండను బ్రాహ్మణుం డొక్కడు ఈవార్త విని అట్టిటోటికివచ్చి చిన్నపాటనుండి పీడుగలమోపి ధూర్తానంబులం గొని తిరిపెములెత్తి అక్కడక్కడ కడుపుగూళ్ళంగుడిచి బ్రహ్మస్థంబని పిలచినమాత్రంబున నిదురగోయని పేరింబులెత్తుచు గొరకులకెల్ల పెచ్చునిచ్చుచు తప్పుపత్రంబులంబుట్టింపుచు కల్లసాక్ష్యంబులాడుచు సంపాదించినద్రవ్యములంతయు మేరుపర్వతమునకంటె మిక్కిలిపొడవుగ నెవ్వరికిందెలియనిచోటందాచి ఇల్లిల్లును అంగడియంగడిని తిరిగి భిక్షమెత్తినధాన్యము మొదలగుపదార్థంబుల ముడిచికొన్నమూటల వీపున వ్రేలాడగా పొగాకునోడంగూడిన తమ్ములము ధారధారలుగా బొల్లుకారి గొంటిమీదంబడుచుండగా మిక్కిలిమలినంబును దుర్గంధమునొలయు యెల్లవారలు నతని ముఖములనిడ్చుచు జందెంబును బొటికి పాలైచుచు చింపిపుట్టంబునీడ్చి పటాపంచలుగా బాలైచుచు నపహాసింపుచుండగా యెటుచూచిన తుద మొదలు లేని చిరుగుకలం గట్టినట్లుతో చిన్నచిన్నగాహరిశ్చంద్రుని సమీపంబునకువచ్చి యోరాజా! నీవడిగినంతద్రవ్యము నేనిచ్చెదను. ఈచంద్రమతిని నాకిమ్మని నడిగెను ననగా యతం డాశ్చర్యపడి యౌరా, ధర్మజ్ఞ దేశస్థులగు రాజాధిరాజులే కొనలేనివారై యూరకుండగా (ఈబడుగు బాపడొక్కడ విశ్వామిత్రుని ధనమొక్కడ) ఇంతయుసలివాడయ్యెను కలుచవింగొని యెడలెరుంగక యున్నతుండై ఇట్లుపలుకుచు

న్నాడనియెంచి ఛీఛీ చింపికోకం గట్టిన బాపడా తెలియక ప్రేలెదవు త్వరంబునఁ బొమ్ము. నక్కయెక్కడ నాగలోకమెక్కడ యని యాసడించుచుండగా నక్షత్రకుండు కనుల నిప్పులురాలగా కోపావేశంబున నాహరిశ్చంద్రుంగని యోరీ యెవ్వడవైననేమి మాకిచ్చెదనన్న ద్రవ్యము పరిపూర్తిగ నెవ్వఁడిచ్చునో యట్టివాని కప్పవలసినవాఁడవే కావున నిప్పుడతనికిచ్చి ద్రవ్యంబుగొని యెదవా లేక నన్నుం బొమ్మనెదవా యని పౌరుషంబుగ పలుకఁగా నాహరిశ్చంద్రుండు దైవచిత్రం బెట్టిదో నేనెరుంగనని డోలాయమానమానసుండై యాబ్రాహ్మణాభిప్రాయంబున కొడంబడి యతనిచే ద్రవ్యంబుగొని నక్షత్రకునికిచ్చి చంద్రమతీ దేవిని నతనిపాలుచేసెను.

అంతనక్షత్రకుం డాద్రవ్యమును మావడ్డికి సరిదూఁగెనని పలికె. పలుకనంత నాపట్టణంబున నున్న ప్రేతభూమికధీశుండగు వీరబాహునకుఁ దన్నమ్ముడువోయి యాకొలవడిన ద్రవ్యంబును పరిసమాప్తినొందించి యట్టినక్షత్రకునికిచ్చి యతని వెడలనంపె. నిట్లుండగా నచ్చట చంద్రమతీదేవి కాలకౌశికవిప్రునితో నతనియింటికింజని సేవకవృత్తితో నాబ్రాహ్మణపత్నియగు కలహకంఠి చెప్పినపనులం జేయును దన పతివ్రతామహిమవలనఁ గుమారుండగు లోహితాస్యునితో నాకలిదప్పులు లేనివారై యాహా పుణ్యవశంబున బ్రాహ్మణోపచారంబు గలిగెగదా యని యానందించునట్టి భార్యాభర్తలును నొక్కకెయ్యనుండగా నారిపాదంబులం బిసుకుచు నెట్టియధమకార్యంబులం జెప్పిన నాపనులం జేయుచుఁ బొద్దుపుచ్చుచుండెను. అట్లుండగా నొకనాఁ డయ్యమకుమారుండగు లోహితాస్యుండు ఆయూరి బ్రాహ్మణబాలురతోఁగూడి సంధ్యాకాలంబున నడవికింబోయి సమిత్కుశఫలాదులంగోయుచుండఁగా నొకపాముకఱచి నాడు మృతుఁడయ్యె. నంత విప్రబాలురవలన చంద్రమతీదేవి యావృత్తాంతంబు విని హాపుత్రా! దైవము నీకిట్టి మరణంబు బొందించెనా యని శోకంబున మూర్ఛిల్లి తక్షణంబున తెలివినొంది నావధూవరులంగని మ్రొక్కి పుణ్యాత్ములారా నాగర్భపుత్రుఁడగు లోహితాస్యుండు విప్రబాలకులతోఁడ వనంబునకుంజనియె. నచట సర్పదష్టుండై మృతినొందెనని వింటి. మీరాయనుగ్రహమున సెలవిచ్చితిరేని నిముషమాత్రంబున నచటికిఁబోయిజూచి మరలివచ్చెదనని ప్రార్థింపగ, వారు ఓసి తొత్తా! యయారకమైన గుమారుండు

చచ్చెనని నేలియేడ్పు గేడ్చుచు వగలుజేసెదవు. ఛీమాయదారీ ఇట్టిబొం
కులుబొంకి తిన్నగా బాఱిపోజాలెదవేమో, నిమిషంబైన నిన్ను వదలము.
అట్లుపోదలచితి వేని ఇంట్లోగలపనులన్నియుదీర్చి మేముపవ్వళించి నిదురిం
చుసమయంబునబోయి మేల్కొనునంతలో రమ్ము అని సెలవిచ్చిరి. అట్లు
సెలవివ్వగానే చంద్రమతి తనుతెల్లంగదీర్చివారునిద్రించుచుండు వేళ నర్ధరా
త్రంబున కటికచీకటిలో నయ్యోడవికింజని పుత్రుంగని శోకంబునంబొగిలి
హాపుత్రా! నన్నువిడిచిపోతివేయని ప్రలాపించుచు నాకళేబరంబు నెత్తు
కొని రుద్రభూమికిం జని యొక్కచోటబెట్టి హాపుత్రాపుత్రాయను శోకవా
క్యారవంబుల ప్రేతభూమిగలదిమ్మరి యచ్చటచ్చట గాలుచున్న ప్రేతం
బుల చితులలోనుండి కొఱకొక్కకాష్ఠముగ పోగుచేసి యట్టికాష్ఠంబుల
పై పుత్రునిందహింప బుద్ధిపట్టక చేతు లిట్టట్టులల్లాడుచు మొట్టకేలకు
నిప్పుబెట్టు నవసరంబున నట్టిప్రేతభూమిగాంచుచుండు వీరబాహువు
ఆశోకవాక్యారవంబువిని లేచి లేడిపైనురుకు శార్దూలంబువలె గుప్పించి
దాకి యబలా ఈయర్ధరాత్రంబున కటికచీకటిలో భూతప్రేత పిశాచఢా
కినీ మొదలగు గ్రహంబులచేనతిభయంకరంబగు నిశ్మశానంబున గొంచ
మైన భయములేక సాహసంబునవచ్చితివి. నిప్రాణనాథుండెవ్వడు. యీ
శవంబెక్కడిది. ఇచ్చటనాయొడయుండగు వీరదాను సేవకుండనై యుం
డువాడ. హరిశ్చంద్రుండను పేరొక్కన్నవాడ. నాయనుమతిలేక యీప్రే
తభూమియందు హరిహరాదులైనం జొరనోల్లరు.

అట్లుండగా యోహాసీ వెంతసాహసివి. ఛీ యీకళేబరంబు నెత్తుకొ
నిపొమ్ము. మానిర్ణయప్రకారము శవమొక్కటికి మాడప్రకారము మె
వ్వరైన నియకుండిరేని యట్టివారింజేర్చనోల్లము కావున, నొక్కమాడ
నిచ్చితివేని ఈడబెట్టిగాల్పుము లేనియెడల బొమ్ము అని యీకళేబరమును
కాళ్ళందొలంగద్రోయు నెడ నాచంద్రమతి మహాపుణ్యాత్మకా! చతుస్స
ముద్రవేలావలయితంబగు భూమండలము నేకచక్రముగ పరిపాలించు
హరిశ్చంద్రుని కులకాంతను. నాపేరు చంద్రమతి. యీబాలుండు నా
పుత్రుండు. విశ్వామిత్రమహర్షి యాగనిమిత్తము యిచ్చెదనన్న ద్రవ్య
ముకొఱకై కాలకౌశికుండను బ్రాహ్మణునకు నన్నమ్మగానే నావిప్రు
నింట దాసీవృత్తివి చెప్పినపనులం జేయుచుండుదు. ఈపుత్రుండు సంధ్యా

కాలమున గొందరు విప్రబాలురతోడంగూడి యడవికింజని సర్పదష్టు
డై మృతిబొందెను. నొక్కండైన లేనిదాన గావున పుణ్యాత్మకా నాయం
దనుగ్రహించి శవమును గాల్పనిమ్ము అని వేడ అట్లు వేడగా వీరబా
హుండు ఓభామా నిన్నేలు విప్రునైన వేడికొమ్ము. నీ మాంగళసూత్రంబు
నైన నమ్ముకొనుము అని పల్కగానే ఆహా యితండే నాప్రాణనాథుండు
యితడు తక్క తక్కిన నా రెవరును నా మాంగళ్యసూత్రము నెరుంగజాలరని
యెరింగి హా ప్రాణేశ్వరా! నన్ను గటాక్షింపుము సుమీ. నాథ నాహరిశ్చం
ద్రుం ఓకాంతా స్వామిద్రోహము జేయుటకంటె పాతకము మ
రియొక్కటి లేదు. నాయెజమానుండగు వీరదాసునాజ్ఞ జవదాటువాడం
గాను ఇంక జాగుచేయవలదు ప్రేతము నెత్తుకొనిపొమ్ము పొమ్మని తీవ్ర
పరచగా నాదేవి యట్టిపుత్రు నెత్తుకొని నావిశ్వామిత్రుని వగచుచు కాల
కౌశికునికడకు వచ్చుచుండగా మార్గమున విశ్వామిత్రుని మాయవలన
నొకదొంగ కాశీరాజుపుత్రుని జంపి యాభరణములనెల్లంగొనిపోవు
చు చంద్రమతింగాంచి తల్లీ నీవేల యేడ్చెదవు నీకీటువంటి దురవస్థవచ్చు
టకుం గారణంబేమని యడిగి యావృత్తాంతంబంతయు నెఱింగి అమ్మా
వగవకుమని ప్రియవచనముల నూరార్చి యాసొమ్ములన్నియు ఆమెయొ
డిలోగట్టి తటాలున నదృశ్యుండయ్యె.

అట్లుండగా నా పుడమిఱేని పుత్రమరణము విని శోకాకులితచి
త్తుఁడై నాపుత్రుం జంపినవాఁ డెవఁడో వానిఁబట్టి తెండని తలవరుల కాజ్ఞా
పించె నంత తలవరులు పట్టణమెల్ల వెతకివచ్చుచు మార్గమున నొంటిగా
బోవు నీచంద్రమతింగనిరి. ఆసమయమున పుత్రఘాతకుండగు చోరుం
డును యాతలవరులంగలసి ఇదే దొంగ దీనిం బట్టుకొనుడని తర్జనగర్జన
ముల నామెకొంగున నుండినున్న సొమ్ములు లాగి యాహా పుత్రఘాతకీ యెంతపని
చేసితివని యాదేవిని రాజునెదుట గొనిపోయి నిలువంబెట్టిరి. యారాజు
యిట్టి ఘాతకుంగొనిపోయి వీరబాహునకు నప్పగించి శిరచ్ఛేదనము జేయుం
డని యానతిచ్చె. అంత నాతలవరు లాపుణ్యవతింగొనిచని వీరబాహు
వశగతం జేసి రాజాజ్ఞ నెరింగించిరి. వీరబాహుండు తనయొడయుండగు వీర
దాసుని కీవృత్తాంతం బెఱింగించి యతనిచే సెలవంది యాదేవినిం శిరచ్ఛేద
న మొనరించు స్థలమునకు నిల్పి మొలనున్న ఖడ్గమును చిప్పనబెరిగి యొక్క

ప్రేటు వేసె వేటు నది యాపతివ్రతయొక్క పాతివ్రత్యమహిమవలన నొక పుష్పమాలికయై వెలసె. మఱల వాడిమిగల యాకత్తిని బిరబిరం ద్రిప్పి రెండవమారు నొక ప్రేటు వేయబోవు నవసరమున విశ్వామిత్రుండడ్డపడి యుతనిచేతనున్న కత్తిం బట్టుకొని హాహా హరిశ్చంద్రా చాలుచాలు నిమగతనము సూర్యవంశమున బుట్టిన రాజులయొక్క చేతులా యివి. స్త్రీలజంపుటయు శూరత్వమేనా. స్త్రీవధ పంచమహాపాతకములలో నొకటియని నెఱుంగవే. ఇప్పటికైనను నామాటవినుము. జగన్మోహనవిగ్రహములం బోలిచక్కదనముగల నాపుత్రికారత్నముల నీకిచ్చి వివాహము చేయించెద మెప్పటివలెనె సమస్తవిభవములతో నీరాజ్యము నీచే నేలించెద. నామాటవిని నిలుపుమనగానే విశ్వామిత్రా ఖడ్గము విడిచి మాట్లాడుము. మహనీయులగు ఋషులకిట్టి కాలమున మాతోడం బనియేల స్వామీ మావొడయుండగు వీరదాసునాజ్ఞ జవదాటినడచుట మహాఘోరవనరకమండ్రు. నాకు మీకూతుండ్రుబనిలేదు. గీతాంద్రుంబని వేదు. పొండుపొండనిపల్కె నంత విశ్వామిత్రుండును దనయత్నమేమియు నెఱవేరకుండుటవలన ఖడ్గమును వదలి నిశ్చేష్టితుండై నిలిచె. అంతట హరిశ్చంద్రుండు ఔరా ఇదేమి చిత్రము, మొదటవేసిన ప్రేటు సతీకంఠమున పుష్పహారమైనిలచె. రెండవమారు తలద్రుంపంబోవుసమయమున విశ్వామిత్రుండడ్డగించె. ఇటుల రెండవపర్యాయమును నిష్ఫలమగుట కారణం బేనెఱుంగ. నాపూర్వజన్మపాపమో లేక సత్యమేమైనం దప్పితినో లేక సధర్మకార్యము లేమైనం జేసితినో లేక హరిశ్చంద్రుండగానో ఈయువతి చంద్రమతియు కాదో లేక ఇదేమైన గలయో యని మిక్కిలి విచారము నొంగి ధైర్యమవలంబించి హే విశ్వనాథా ఈమాటు వేసినప్రేటుతోడ నీసద్మమున శిరచ్ఛేదంబైనగావలయు నొండె నేనైన నసిఖడ్గమున శిరచ్ఛేదము గావించుకొని చచ్చుటకొండె యని తెగువబూని ఖడ్గమును విసరివేయంబోవుసమయమున నీచంద్రమతి పాతివ్రత్యప్రభావమునకు మెచ్చి శ్రీవిశాలాక్షీసహితుండగు విశ్వనాథుండు వృషభవాహనారూఢుండై హరిశ్చంద్రునిముందు నిలచి హరిశ్చంద్రా నిలువు నిలువుము. ఈ చంద్రమతీదేవి పాతివ్రత్యమహిమకును నీసత్యమహిమకును నేమెచ్చితి నని యువ్వధూవరుల నంటినమాత్రమున వారలు తొల్లింటివలె దివ్యదేహులై వెలసిరి. తత్క్షణమున మృ

తుండైన లోహితాస్యుని బ్రతికించి యనేక వరముల నిచ్చి యంతర్ధానమై చనిరి.

అంత విశ్వామిత్రుండా హరిశ్చంద్రుం గాంచి యోపుణ్యాత్మకా నీవు నిత్యవ్రతుండవగుదువో కావో, నీమనోనిశ్చయము తెలియంగగోరి నిన్ను పలుబాధలం బెట్టితి. నీవే సత్యభాషాహరిశ్చంద్రుండవు. ఈ మాటసత్యము సత్యము. నేనజ్ఞానకృత్యమున నిన్నింత గాసిపెట్టితిని. మహాపాపుడను క్రూరాత్ముండను గావున నాతప్పు క్షమించుమని వేడగానే మునీంద్రా నీవుమాకు జేసినయపకారము నుపకారమయ్యె. నీయనుగ్రహమున నిర్గుణుండును నిరామయుండును పరంజ్యోతియు సచ్చిదానంద స్వరూపుండు నగు పరబ్రహ్మమును కన్నుల కఱవు దీరం గంటి నింతకంటె భాగ్యం బెద్దియని నిర్మలహృదయుండై శాంతవచనముల నమ్మునీంద్రుం గనుంగొని పలికి సాష్టాంగవందనం బాచరించిన యంత నమ్మునియు నతని లేవనెత్తి యనేకవిధముల దీవించి తనతపోబలమునం దర్ధఫలం బతనికిచ్చి దేవేంద్రసింహాసనమునం దర్ధపీఠమున గూర్చుండ బెట్టి పదునాలుగుమన్వంతరములవఱకు నితనిచే స్వర్గలోకము నేలించి పిదప విశాలాక్షీసహిత శ్రీ విశ్వనాథ పాదారవిందములం దైక్యముగునట్లు చేసెనని చెప్పె. గావున యువతులు తమపతులను దైవముగా దలచి వారి కెదురాడక నుచితమును జేయుచు హితములు బల్కుచు జూపుచుయుండుటె పతివ్రతలకు సూటియని తెలియంగవలయును.

చంద్రమతీదేవి ప్రభావము ముగిసెను.

శ్రీ ర స్తు.

# శ్రీ భక్త విజయము.



## ౪. దమయంతిదేవి ప్రభావము.

నిషధ దేశము నేలు వీరసేనమహారాజు కుమారుండగు నళమహారాజొక్కఁడుకలఁడు. అతఁడు విదర్భ దేశాధీశుండగు భీమసేన మహారాజు కుమార్తెయగు దమయంతిని వివాహము చేసుకొనెను. ఆమె వివాహ కాలమునకు పూర్వము ఆమె చక్కఁదనమునకు ఇంద్ర, అగ్ని, యమ, వరుణులు మెచ్చి మోహాపరవశులై దానిఁ దాము పెండ్లియాడవలయునను తలంపున నానళుండున్న మేడకువచ్చి వానిఁగని నళా! విదర్భదేశాధీశుండగు భీమసేనమహారాజపుత్రికిఁ బాణిగ్రహణంబని సకలదేశాధీశులకుం జాటింపగా విని మేము వచ్చితిమి. మానవులలో నీవంటి ధర్మచింతాతత్పరుండును, నుపకారగుణముగలవాఁడును లేఁడు. గనుక నీవీక్షణమున నా దమయంతియున్న యెడకుంబోయి మాప్రభావముల వేర్వేఱ నెఱింగించి ఆ యింతి మమ్మేలాగుననైన వరియించునట్లు చేసితివేని నీకుం దొడ్డపుణ్యమగునని పల్కిరి.

అంత నళుండు దమయంతియున్న యంతఃపురమునకుంజని వారి ప్రభావములం జెప్పి వారి యభిప్రాయములనుం దెలుపగా నామె విని

యీరాజేంద్రా హంసచే నీగుణములను పరాక్రమమును విని నీయందే నామనస్సునిలిపి నిన్నే నేపతిగావరించితినని మనోనిశ్చయము చేసి యుండగా, పరపురుషగమనమునకై దూతభావము వహించి సంధానముజేయవచ్చితివి సరి ధర్మమా పంచభూతముల సాక్షిగా బుద్ధిపూర్వకముగాను మొదట యెవ్వని వరియింపవలెనని యట్టివాడే దైవసమానుడగుభర్త అట్టివానివిడిచి యితరుడెంతటి పురుషుండైన రూపలావణ్యసౌందర్యాతిశయ ధనకనకవస్తువాహనములు గలవాడైనను వానింగోరుట నరకహేతువు కావున నిన్నే వరింతునని వచ్చె నాతని నానసుంపు విఫలమనోరథుండై మఱలనాదిక్పాలురున్న చోటికివచ్చి వారికి దమయంతీదేవి మనోద్దేశ్యమును వాస్తవముగా చెప్పి నట్లుచెప్పిన నంతటవారింగో రాజా అట్టిదమయంతి పాతివ్రత్యమాహాత్మ్యమునకై రాజులందరు వత్తురుమేము నలువురమును ఆసమయమున వత్తుము యింతేవరని వరించునోజూతము నీసత్యభాషణములకై మేము సంతోషించితిమనిపలికి యదృశ్యులై యంతి వారు నలుగురును నళమహారాజునలె ప్రచ్ఛన్న వేషములంబొంది యట్టిరాజులం గూడి వచ్చి నళమహారాజుచెంతగూర్చుండిరి.

అంతట భీమసేనుండు తనపుత్రికయగు దమయంతిని దోడ్కొనియట్టిసభకువచ్చి యామెసఖులచే యారాజాధిరాజుల నొక్కొక్కనిగ చూపించి వారివారి గుణాతిశయములను నామధేయములను వేర్వేర నెఱింగింపజేసె యంతట నామెనుయెదుటరాగా నచ్చట నలుంబోలి యేవురుండిరి. అట్టివారల నట్టివారలని యాదమయంతీదేవికి యెఱిగింపసమర్థులుగాక నిశ్చేష్టితులై మనంబు తపతపమగుచు చెలులూరకనిలిచి యుండిరి. అంతట దమయంతీదేవి యావిచిత్రమునుగని దేవులారా నాచిన్ననాటనుండి నళమహారాజునే పతిగా మనోనిశ్చయమొనర్చుకొన్నదానను తక్కినవారెట్టివారైన నొల్లమిూర. నిమిషులు, నిర్జరులు, అమరులు, శతాశ్వమేధము లొనర్చిన పుణ్యాత్ముల కాపట్టు స్వర్గనరకములనందుండి క్షుత్పిపాసలులేక వివిధభోగములననుభవించుచు దేవతలై యుండి మాంసచర్మరక్తమేదో మజ్జాస్థులను మలమూత్రములంగూడ దేహధారలును, ప్రారబ్ధము, ఆగామి, సంచితములను నీమూడుకర్మలచే గూడి

యుండువారు మానవకన్యకల వరింపఁగోరుట ధర్మమా మీపాదారవిం
దములంగొల్చి కృతార్థత్వము సామాన్యులగు మాకొఁటి సఖ్యముచితం
బె కావున నాయుంగు కరుణించి మీమీ నిజరూపములందాల్చి త్రిలో
కపూజ్యుండగు నళునకు నన్ను బట్టపుదేవింగావించి నన్నేలరేయని
సాష్టాంగవందనం బాచరింపగా నా దేవులు దమయంతీదేవి సద్గుణముల
కును ధర్మమార్గమునకును మనోదృఢమునకును మెచ్చి తమ తొంటి
రూపములందాల్చి ప్రత్యక్షమైనిలిచిరి.

అంత నాదమయంతీదేవి నళమహారాజుం గాంచి లజ్జావరవశత్వ
మున తలవాంచి యల్లన సమీపించి మృదుపాణి సుమదామముంగొని
యతని కంఠమ్మునవైచె. నంతే నాదిక్పాలురు వధూవరుల సద్గుణాతిశయ
ములకు మెచ్చి వారల దీవించి తమతమనివాసములకుంబోయిరి. ఆవె
నుక దమయంతీదేవి " నాన్యంభర్తృపినాదైవం స్త్రీణాంజన్మ సుజన్మ
సు" అను స్మృతివచనప్రకారము పతిని దైవసమానముగ భావించి
త్రికరణశుద్ధిగా నతని పూజింపుచు సర్వకర్మముల ఫలముంగోరక
జేయుచు సర్వము బతికర్పణము గావించుచు శాంతశమదమాది
గుణముల కాటపట్టయి షోడశోపచారముల నతని మనస్సునకు సం
తోషము బుట్టింపుచు అతఁడు తనతో ప్రియభాషణము లాడుసమ
యమున నతనింగని కరకమలములు ముకుళించి దేవా పరమాత్మ
లక్షణమును, జననమరణశోక మోహాద్యుత్పాదనము లనియెడు వారి
కోశములందనిలి, సంసారసాగరమునంబడి మునుగుచు దేలుచు దరిజేరు
నుపాయంబెఱుంగక యరిషడ్వర్గములచే అహంకార మమకారములవల
యు నీజీవునకు యెవ్విధమున విముక్తిమార్గమబ్బునో అట్టిలక్షణమును
జెప్పవే యనిప్రార్థింపగా నతండిట్లనియె.

వినుమో ప్రాణనాయకీ! ఇతరమైన వస్తువుచే చూడగూడనిది
యు వినజాలనిదియునై యేదియున్నదో అదియే పరబ్రహ్మము. అదియే
పరమాత్మయునగు. అట్టి పరమాత్ముండానందస్వరూపుండు. అఖండబో
ధగలవాడు. చిత్ప్రకాశుండునై సర్వదేహములయందు క్షేత్రజ్ఞుండయి
ప్రవర్తించును. మేఘము లేప్రకారమున నాకాశమునంటవో అట్లు ఆ
మా క్షేత్రధర్మములయిన సంసారదుఃఖములు క్షేత్రజ్ఞుండగు పరమా

త్మునియందుంటివు, నిశ్శేషముగా ప్రపంచమనెడి దుఃఖములు నశించుట
వలన సర్వప్రపంచమును ఆనందరూపముగాను ప్రపంచమనియెడి అ
జ్ఞానము నశించుటవలన సర్వప్రపంచమును సత్యమగు బ్రహ్మముగాను
తెలుసుకొను మృత్తికవలనం గలిగెడు ఘటంబులన్నియు నెట్లు మృత్తి
కాస్వరూపంబులుగా నేయుండునో అట్లు బ్రహ్మమందు దోచెడు ప్రపం
చంబంతయు బ్రహ్మస్వరూపమే యగును గనుక ఈ ప్రపంచంబంతయు
అఖండంబగు పరమాత్మస్వరూపంబని యెఱుంగుము ప్రపంచవ్యవహా
రంబంతయు గలయనియు, సర్వము బ్రహ్మమయంబనియు జ్ఞానులగు
వారు మనోనిశ్చయము జేసి విముక్తిబొందుదురు. జననము, మరణము,
గమనము, ఆగమనము, పుణ్యపాపములు, దుఃఖములు మొదలగునవి
యన్నియు పరమార్థంబున లేవు ఈసర్వంబును బ్రహ్మవేత్తలకు బ్రహ్మ
స్వరూపముగానే తోచును, మఱియును జన్మ మృత్యు సుఖదుఃఖంబులు
లేనిదియు, జాతినీతికులగోత్రంబులు లేనిదియు, చిత్తుయందు నివర్తనావ
రూపమున వర్తించెడి యీ జగమునకు కారణమగు యే పరమపదము
కలదో అదియే పరమాత్మ, ఇక జీవన్ముక్తిలక్షణంబెఱింగింతు వినుము
సకలజన్మంబులందును ధర్మార్థాచరణకారణంబైన మానవజన్మంబతి
దుర్లభము అదియును శతవర్ష పరిమితంబైన జీవితకాలంబు నియమితం
బై యుండు అందు సగము అంధకారబంధురంబై రాత్రికాలంబున నిద్రా
ది వ్యవహారంబులచేత నిరర్థకంబై, కడకు చిక్కిన యేబదిసంవత్స
రములందు బాల్య యౌవన కౌమార కైశోర వయోవిశేషంబులచేత
వింశతిహాయనంబులుగడచు, కడమ ముప్పదియబ్దంబులు నింద్రియంబుల
చేతబట్టువడి దురవగాహంబైన కామ క్రోధ లోభ మోహ మదమత్స
రంబులను పాశంబులం గట్టువడి విడివడ సమర్థుండు గానేరక ప్రాణంబు
లకంటె మధురాయమానంబై తృష్ణకులలోబడి భృత్యాతిసత్కారఫణిక్ష
గ్నంబులం ప్రాణహానిరైన నంగీకరించి పదార్థంబుల జేర్చుచు, రహ
స్యసంభోగచాతుర్య సౌందర్యాదివిశేషంబుల ధైర్యవల్లికాపవిత్రంబులైన
కళత్రంబులను మధురాలాపంబులుగలిగి నసులైన శిశువులను వినయ
వివేక విద్యాలంకారులైన కుమారులను భ్రాతలను, జననీజనకులను
బంధువులను ధనకనకవస్తువాహన సుందరంబులైన మందిరంబులును;

బంధులను, పశుభృత్యనికరంబులను వంశపరంపరాయత్తంబులయిన విత్తంబులను వర్జింపలేక, సంసారంబు నిర్జింప నుపాయంబు గానక తంతువర్గంబున నిర్గమద్వారశూన్యంబైన మందిరంబుఁజేరి చిక్కుపడి వెడలినచ్చునుపాయంబు దెలియక తగులుపడు పురుగుచందంబున గృహస్థుండు స్వయంకృతకర్మబద్ధుండై నిజకుటుంబ పోషణంబుకొఱకై బుద్ధిపూర్వకంబుగ నధర్మార్జనంబుసేయుచు, నాయది నీయది యను భిన్నభావంబున నజ్ఞానాంధకారంబున బ్రవేశించు కావున కౌమారసమయమందుండియే జ్ఞానోపార్జనంబుసేయుచు నిష్కాములై సర్వకర్మంబులు పరమేశ్వరార్పణంబు సేయుచు సదా భగవన్నామ స్మరణసేయుచుండవలయు. దుఃఖంబులుకోరకయే యెట్లు సంప్రాప్తం బగునట్టుల సుఖంబులు కాలానుసారంబులై లబ్ధంబులగు. కావున వృథా ప్రయాసంబున నాయువును వ్రయము చేయందగదు సచ్చిదానందస్వరూపుండగు పరమాత్ముని ధ్యానంబున మోక్షము సిద్ధించు అట్టి పరబ్రహ్మము సర్వాంతర్యామి సర్వప్రాణులకు నాత్మేశ్వరుండు ముముక్షుండగు దేహికి దేహావసానపర్యంతము భగవన్నామస్మరణ సేయుచుండుటయే మోక్షమార్గమునకు హేతువనిం దెలిపె. అంత నా దమయంతి జీవాత్మకుం బరమాత్మకుంగల తారతమ్యంబు లెఱింగి యాహా ప్రాణేశ్వరా! ఇట్టి మహాత్త్వం బెఱింగించిన నీవే నాపాలిటిపరబ్రహ్మంబవు అని పల్కి సర్వకాలసర్వావస్థలయందును భర్తృపాదారవిందంబులం ద్రికరణశుద్ధిగా పూజింపుచుండె అట్లుండగా కొన్నాళ్ళకువెనుక శనేశ్వరుని మహిమవలన రాజ్యమును ధనకనవస్తువాహనాది సంపత్తునుం బోగొట్టుకొని సతీపతులు నడవులపాలైచని పలుకష్టములంబడుచుండ యొకనాడు మిక్కిలి యాకలికోర్వలేక నా యరణ్యమున గొన్ని పక్షులు తమసమీపమున వ్రాలియుండగా నలుండాగువ్వలంబట్టి భక్షించి యాకలి దీర్చుకొందమని తనయొంటనున్న వస్త్రంబును విడదీసి పక్షులపై వేయగా నవి మాయాశకుంతంబులగుటవలన నా పుట్టంబుతోడ నంతరిక్షమున కెగిరిపోయెను అంతట నలుండు వస్త్రహీనుండై మిక్కిలి విచారములొందుచుండగా నాదమయంతీదేవి యాక్షణమున తనకోకనగ మువనిపైగప్పి యతనికి ధయిర్యము దెలుపుచుండె.

అట్లుండగా నొకనాడు నలుండా దమయంతీదేవింజూచి యో మానినీ! కంటకపాషాణములచేనుండు నీ యరణ్యప్రదేశమున నాతోడ నీవు నడచిరానేరవు ముందు పోనుపోను దుష్టమృగములచే నతి భయంకరములగు మార్గములుండు మిక్కిలి పొడవగు పర్వతముల నెక్క రానేరవు నదీప్రవాహములంగడచి రానేరవు కావున అబలా! నిన్నుగొనిపోయి నీ పుట్టింట విడిచివచ్చెద. నచ్చట సుఖముగనుండుము. నాతోడ నిడుములబడజాలవని పల్కగా నాపుణ్యవతి హే ప్రాణనాథా! మంచిమాటంటివి పురుషులు నిష్టంబగునప్పుడు శ్రమజెందునప్పుడు ఆకలి దప్పిగొన్నప్పుడును వారి దుఃఖమునుబోగొట్టి ధయిర్యమిచ్చునది ప్రాణకాంతలైయుండగా కటకటా ప్రాణేశ్వరా! నిన్నొంటిగా నీయడవుల పాలుపుచ్చి నేనుమాత్రము సుఖమనుభవించుట ధర్మమా మన కష్టముడుగువరకు మనమిద్దరము విశర్భకుండజనియుందము రమ్మని ప్రార్థించె మానిని నట్లుప్రార్థింపగా నలుండా యింతింజూచి చతుస్సముద్రవేలావలయమైన ఈ భూమండలమంతయు నేకచక్రముగా నేలి కలిమి హీనుండనైన నేనిప్పుడేవిధమున నట్టివారిచెంత మోముం బెట్టుకొని యుందు పూర్వజన్మసంచితమగు నీకష్టము ననుభవించుటయొండె లేక ప్రాణపరిత్యాగము చేయుటయొండె యనంబలికి యంత నా దమయంతీదేవి కష్టములంగని సహింపలేక ఆ యామ నిద్రించుచుండగా తనపై గప్పుకొన్న కోక సగము జింపి తన మనమున దీని వంచించి యెటుగకపారిపోవుదు నేని నిదురనుండి మేల్కాని నన్నుం గాననికతమున దుఃఖించుచు తిన్నతిన్నగా పుట్టింటికిబోయిచేరి సుఖమున నుండునని నిశ్చయించి యానగము పుట్టముతోడ నా దమయంతీదేవిని విడచి పారిపోయెను.

అంత దమయంతీదేవి నిదురనుండిలేచి ప్రాణేశ్వరుంగానక దుఃఖించుచు హా దైవమా! యనిఅయ్యరణ్యమున గ్రుమ్మరుచుండగా విషానలముగ్రక్కుచు నతి భయంకరాకారమగు నొక పెనుబాము యాదేవింబట్టి మ్రింగుచుండె నట్టి తరుణమున నొక్క యెఱుకువాడడ్డపడి పాముంద్రుంచి యాదేవింగాపాడె. అట్లుకాపాడి యామెంజూచి భామా! ఇట్టిభయంకరమగు యడవిప్రదేశమున యొంటరివై యేలయిట్లు

శ్రమపడుచుం జనియెదవు ఇచ్చటనుంపు వారిఁగలకెల్ల నేనధిపుండను. ధనకనకవస్తువాహనాదుల నాకెట్టిఁగొరతలేదని విభవములనుంపువా డను. నన్ను పతిగాఁజేకొని నాతోడఁగమ్మని హితవుగ మోహపరవ శుడై పలికె. పలుకగా అన్నా, నేననాథను నీకుం జెలియలిసమానురా లను. నన్ను బామునోటినుండి రక్షించితివి నీకుమేలుగాక. ఇట్టి పలు కుట నీకధర్మము పాపాత్ముని తిరస్కారమున నా మొగముం గని బలికె. నంత వాడు కామపరవశుండై యాదేవిని బలాత్కారమున నంటఁబోవు నవసరమున నామె భర్తృపదారవిందములం దలంచి తన పాతివ్రత్యమహిమం జేసి వానిశపించినమాత్రమున వాడు భస్మీభూతుం డై నశించెను. అంతట నచటనుండి కొందరు వర్తకుల సహాయమున సుబాహుపురమునకు బోయిచేరి యారాజమాతయగు సునందాదేవి చెంత సైరంధ్రీవేషమునుండి యాసునందం జూచి తల్లీ నేనుచ్ఛిష్టము లంగుడువ, కట్టుపుట్టమునువిప్ప, ఎప్పుడు నిరాహారనై శరీరసుఖాలంకా రములనుగోరక నీవు చెప్పినపనుల జేయుచు భర్తృపదారవింద ధ్యాన ముసేయుచు కాలక్షేపముసేయుదాన. నీకభిమతమేని యింటనుందు. కాదేని యెటకైనం బోదునని పల్కె నంతనారాజమాత దమయంతినిఁ గని తల్లీనీమోముఁజూచినమాత్రాన అష్టయిశ్వర్యములకు నాధారమగు శోభనరేఖ తాండవింపుచున్నది. నీవు నాయెడనున్న జాలునని పల్కగా నాదేవి యచ్చట తన పాతివ్రత్య మహిమవలన యన్నాహారములు వర్జించి కొన్నాళ్ళచటనుండె అంతట తన పుట్టింటనుండి సుదేవుండను బ్రాహ్మణుండొక్కరుండు కొందరు విప్రులతోడ స్వస్తిపుణ్యాహవచన మునకై వచ్చినవేషమున నాదేవి నన్వేషించుటకై యారాజమందిర మున ప్రవేశించి దమయంతింగాంచి యాక్షణమున యచటనుండితరలి విదర్భకుం జని భీమసేనునకు దమయంతీ వర్తమాన మెఱింగించె. నంత నాభీమసేనుండు సుబాహుపురమునుండి దమయంతి స్వగృ హమునకు దోడ్కొని చనియె

అట్లుండగా కొన్నిదినములకు కనుక పర్ణాదుడను బ్రాహ్మణుని వలన నలమహారాజు అయోధ్యాపురమును పాలించుచుండు ఋతు పర్ణునియెడ అశ్వశిక్షకుండును వంటలవాడునై మరుగుజ్జు వేషమునం

గొలుచుచుండుటయెఱిగి భీమసేనమహారాజు పిమ్మట దమయంతీదేవికి ద్వితీయస్వయంవరమని నానాదేశపు రాజులకుం జాటించితిమి. నకుజాటింపుమని భీమసేనుఁడానతిచ్చెనని ఋతుపర్ణున కెఱుగ జేయుమంటిమేని యిచ్చటికి ఋతుపర్ణుండు వచ్చు. అతనితో నళుండునువచ్చునని తన మనమునను ద్దేశించి సుదేవుండను భూసురునివలన స్వయంవరమునుం జాటింపించె. ఋతుపర్ణమహారాజును వచ్చె. వానితో నళుండును వచ్చె. దమయంతీదేవి నళుండును వచ్చియుండుట నూహచే యెఱింగి తత్క్షణమున కేశినియనుదాసి నొక్కతెం బిలిచి నళుండున్నజాడ నెఱింగి రమ్మని పంపె. పంపగా నది నళుండున్న వంటయింటికిం బోయి యతనిం గాంచి యతఁడు వంట చేయు లక్షణము నెఱింగి మరలివచ్చి దమయంతింగాంచి, అమ్మా, నళమహారాజును కనులపండువుగ జూచితి. బాహుకుండను నామమున అతఁడు వంటచేయు నేర్పు నేమందును. ఆహా! నిమిషమాత్రమున భోజన పదార్థములనెల్ల నాయత్తపఱచె. ఇతఁడు కేవల మనుష్యమాత్రుఁడే. అతఁడే నిషధపతియగు నళుండు. సందేహములేదని పల్కె. అంత నాదమయంతి తనపుత్రులను దాసిచేనిచ్చి వీరింగొనిపోయి నళునకుఁజూపుమనె ననగా నదియును అట్లు బిడ్డలంగొని నళుని వంటకుంజని యో బాహుకా, నీవెవ్వఁడవు? నీవారలెవ్వరు? తెలుపుమని యడిగె. నట్లడుగగా నతం డీబిడ్డల నెత్తుకొని ముద్దాడి తన మనముననున్న చిక్కుతలంపులు పరులకు వినవచ్చునట్లు తలచితలచి యేడ్చి మూర్ఛాక్రాంతుండై వెంటనే మూర్ఛం దెలిసి ఆబిడ్డల దానిచేనిచ్చి యింక నిచ్చటనుండతగదు. నాతీవారలీయెడకు రాతగదు. తత్క్షణమున గదలిపొమ్మని తొందరించసాగె. నప్పుడా కేశిని యతనిం గని బాహుకా, యీబిడ్డల నెత్తుకొని దుఃఖించినమాత్రమున నాకుంజాలిపుట్టె. కత యేమని యడుగగా నతం డోతల్లీ, నేను పూర్వము మంచిస్థితిలోనుండి శనిమహాత్మ్యమున ఆలిని బిడ్డలనువిడిచి వారొకత్రోవయు నేనొకత్రోవయునై ఋతుపర్ణమహారాజు చెంత నిట్లు సేవకుండనై యుందు. నాబిడ్డలును యీబిడ్డలవలెనుండుటంబట్టి వీరి నెత్తుకొని దుఃఖించితి నని పల్కె. అంత నా కేశిని దమయంతి యున్న యెడకుంబోయి ఈవర్తమానమంతయు సవిస్తరముగా దెలిపె. తెలుపగానే యతండే నాప్రాణనాథుడు. అతండే నిషధపురము నేలు

నళుండు. నందియు నేమియు లేదని తన మనమున నిశ్చయించి యా
దమయంతీదేవి మరల నా కేశినిజూచి ప్రాణసఖి, నానిమిత్తమై మాటి
మాటికి మరల నివచటికింజని యతండు వచనంబొనర్చిన భోజనపదా
ర్థములు గొంత నడిగి తెమ్మనిపంపె. పంపగా నది మరల యయ్యెడ
కుంజని యట్టిపదార్థము లతని యడిగికొని తెచ్చె.

అంత దమయంతీదేవి వాటిచవిగొని, ఇంక ననుమానింపనేల
యని తలిదండ్రుల కవ్వర్తమానమంతయు తార్కాణముగా నెఱింగించి
తండ్రి యనుమతమున దనయొద్దకు బాహుకుని రావించి యతనింగని
ఆహా! సూర్యవంశమునబుట్టిన రాజును నీతిపరులనియు, సత్యసంధులని
యు, క్షత్రియధర్మ మేనురని గారనియు త్రిలోకములయందు ప్రశస్తములై
యుండు. కలివంశమున నెంతకష్టమునగూడినను యిట్లు ఆలుబిడ్డల
నెడబాసి భూతప్రేతపిశాచ శాకిని ఢాకినీ మొదలగు క్రూరగ్రహము
లచే నతిభయంకరమగు యడవిప్రదేశమున యగ్నిసాక్షిగ గట్టుకొన్న
పెండ్లామును నిదురింబుచ్చి యర్థరాత్రికాలమున గాఢముగ నిదుర
పోవు సమయ మెఱింగి దానిపైనున్న కోక సగముజింపుకొని యనా
థంజేసి పాఱిపోవువారుం గలరే అని కట్టలుకం బెక్కుతలంపులు తన
మనమున నెట్టుకొన మిగుల వగలంజెందు పలుకులంబలుకుచు కన్నీ
రుమున్నీరుగా గార్చుచుండె.

అట్లుండు దమయంతింగని నళుండును తనమనమునసున్నవిచార
మును దాప నలవిగాక త్త్వరపాటున నాదమయంతింగని హా ప్రాణే
శ్వరీ! యని పెక్కులగు తలంపుల కంఠము శోషింప నేడువదొడగె. అట్టి
నళమహారాజుంగని దమయంతీదేవియు హా ప్రాణేశ్వరా! యని యేడువ
సాగె. అట్లుభయులు నన్యోన్య వ్యసనాక్రాంతులై కొంతసేపటికి వ్యసన
ముడిగించి పరస్పరము భావలోకములనుండి యంతనళుండాయింతింగని
దమయంతీ! సతిపతు లెట్టిబాములంబడినను ప్రాణనాథు డుండునట్టిసతికి
పునస్స్వయంవరమని చాటింతురే. ఇట్టి వాక్యమాడినమాత్రమునం బా
ప హేతువుగాదే. ధర్మమార్గము నగునేయని యడిగె. నట్లడుగునంత
నాదమయంతియు ప్రాణనాథా! ద్వితీయస్వయంపరమని చాటించితి మేని

బాహుకుం డిమ్మెడకువచ్చె. వానితోడ రథసారథ్య మొనరించుచు నీవును యీయెడకువత్తువని నిన్ను రప్పించుటకై యిట్లు కావించితిమి కాని వేఱుకాదని కరకిసలయముల ప్రాణేశ్వరు పాదపద్మముల నంటి భాష్పజలములం దత్పాదప్రక్షాళనము సేయుచుండగా నంతరిక్షమున నుండి వాయుభట్టారకుం డానలుంగని ఓ రాజా ఈ దమయంతీదేవి ఏక భర్తృవ్రత పరమ పతివ్రత సూర్యుండును చంద్రుండును నేనును మూడుసంవత్సరం బొక్కటిగాచితిమి. ఈ మాట నిక్కము. దీనియం దెట్టి కలుషము బొనంగదనిపల్కెగానే నలుండాక్షణమున కర్కోట కుండు తన కభిమంత్రించి యిచ్చిన కరాటమును తెఱచి దానియున్న వస్త్రమును గట్టినమాత్రమున తొల్లిటి నళమహారాజుంబోలి దివ్యతేజ మున వెలింగె. అయ్యిరువురకు నన్యోన్య విరహాపరితాపముతోడ నశ రీర మలినమువాసె. పరస్పరానురాగములో నభూషణ విశేషములం విలసిల్లె అంత చంద్రునితోడంగూడిన రాత్రియుంబోలె ప్రకాశించు చున్న యీ దమయంతీదేవింగని భీమసేనుండు సంతసిల్లి పురమును అష్టశోభనము లలంకరింపజేసె. అట్టి మహోత్సవమున ఋతుపర్ణుడు నళునొద్దకువచ్చి భూపాలా! నిన్ను నళుండని నేనెఱుంగక అశ్వశిక్షకుం గాదలచి నీకర్మములుం జేయించితి. నీవి క్షమింపుమని నళమహారా జుచే సెలవంది యయోధ్యకుంజనియె

అంతనళుండు విదర్భపురమున నొక్కమాసముండి దమయంతీ దేవి నయ్యెడనునిచి భీమసేను ననుమతమున రథగజ తురగ పదాతు లంగొని నిషధ దేశమునకుంజని జూదమునం దన్నునోడించి రాజ్యము గొన్న పుష్కరమహారాజుతో మరల జూదంబాడి యతని నోడించి సకలమహీరాజ్యముంగైకొని పుష్కరులంబై రాజ్యముతోనుండె. అంత భీమసేను ననుమతము పడసి దమయంతీదేవి పుత్రులతోడ లక్ష్మీ మహిమయు, పాతివ్రతమహిమయు నెలుగుచుండ ప్రాణేశ్వరుండగు నళునియొద్దకువచ్చె. అట్టిదమయంతింగూడి నళుండు నిత్యలక్ష్మీవిభ వుండై రాజ్యము చేసి ప్రాణావసానకాలమున దమయంతితో పరబ్రహ్మ నందసుఖమునందె గావున యింతులు తమతమపతులను దైవముగా

దలంచి వారికెదుర్కొనక యుచితముగఁజేయుచు హితములు బల్కుచు గౌరవములు జూపుచునుండుటే పతివ్రతలకు సూటియని యెఱుంగవలయు.

దమయంతీదేవి ప్రభావము ముగిసెను.

శ్రీరస్తు.

మహాపతివ్రతామాహాత్మ్యంబను

# స్త్రీభక్తవిజయము.



## ౫. సీతాదేవిప్రభావము.

అనేకదినములక్రిందట అయోధ్యానగరము నేలుచుండిన దశరథుండను సూర్యవంశపురాజొక్కఁడు గలడు. అతనికి ధీరోదాత్తనాయకుండును, భగవదంశసంభూతుండు నగు శ్రీరాముండను నొకకుమారుఁడుగలడు. అతనికి మిథిలాపురమును పాలించుచుండిన జనకమహారాజపుత్రియు సర్వశోభనలక్షణగుణసంపన్నయునగుసీతాదేవియను భార్య కలదు. ఆమె తనపతిని పరబ్రహ్మస్వరూపునిగా నెంచి ప్రతిదిన ముదయమున ముహూర్తమాత్రమునకు మునుపులేచి భర్తృపదారవింద ధ్యానము సేయుచు జలకమాడి పరిశుద్ధమగు మడుపుంగట్టి శుచియై

యుత్తమాంగములకు మ్రొక్కుడి వారిచే దీవెనలంది యింటఁగల పాచిపను
లెల్ల తీర్చి దేవపూజాగృహము చక్కఁజేసి భగవదారాధనమునకై
వలయు పత్రపుష్ప ఫలాది పదాది పదార్థములనెల్ల నాయత్తపరచి,
యంత వంటశాలకుం బోయి వంటవాండ్రతో తనభర్త మనోభీష్టమగు
భోజనపదార్థముల నాయత్తపఱుప నియమించి, అతిథి అభ్యాగతులం
బూజించి వారికి ఆతిథ్య మొసంగి భర్త మొదలగువారల ప్రియవచన
ముల నన్నము పెట్టి వారు కుడిచినంతం బతిభుక్తాన్నపదార్థశేషము దా
నుం గుడిచి సాధుజనములకు చింతామణివంటిదై అతిథి యభ్యాగతుల
కు కల్పవృక్షమువంటిదై, బంధుజనములకు కామధేనువువంటిదియై,
యుత్తమాంగములకు ముంగొంగు బంగారువంటిదై, పతికి ప్రాణమువంటి
దై, పరమపతివ్రతాశ్రేష్ఠయునై మెలఁగుచు నొక్కనాఁడు ప్రాణనా
థుండు సంతోషహృదయుండై యుండు తఱుణంబెఱింగి చెంతం జని కర
కమలముల ముకుళించి వినయ భయభక్తులతో నతనిం గని మ్రొక్కి,
దేవా, జీవాత్మకుం బరమాత్మకుంగల తారతమ్యమును, వాటిసంయో
గవియోగములును, కామక్రోధలోభ మోహ మదమత్సరములును,
దూషణభూషణ తిరస్కారములుం బరమాత్మకు లేని చందంబున అ
హంకార మమకారముల సంసారదవానలమునంబడి పరితపించు నీజీవు
నకు విముక్తిఁబొందు నుపాయమును సవిస్తరముగ నా కెఱింగించి
న్నుఁ గృతార్థురాలిం జేయవే యని మృదుమధురవచన రచనామృత
బిందుసందోహము లొలుకం బ్రార్థించె. ఆ కాంత వచనామృతమున
నతనిమనమును బీజం బంతలోనంత నానుడువడి మొలకయై తరుణవృ
క్షమై, చిగురై, మొగ్గయై, పూవై, కాయయై, పండునై నంత ప్రాణే
శ్వరిం గని యిట్లనియె.

వినవే గుణభూషణి! "అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్యనారా
యణస్థితః" అను శ్రుతివచనప్రకారము పరమాత్ముండు ప్రకృతిరూ
పమునంబడసి అవిద్యావిలసితములగు పృథివ్యాప్ తేజో వాయురాకాశ
ములనియెడి పంచభూతములం గూడి పంచవింశతి తత్త్వములతోడం
గూడి లింగదేహియగు, అట్టిదేహమున పరమాత్మ సహస్రశిరములును,
సహస్రనేత్రములును, సహస్రపాదములునుం గలిగె. అంగుష్ఠమాత్ర

పురుషుండై అహంబ్రహ్మాస్మియను ప్రణవనాదమున నుప్పొంగుచుండు పరమాత్ముండు లింగ దేహమునందు నేని జీవాత్మయనియు, సాకారుండనియును, అవిద్యాసంబంధమగు ప్రకృతినివిడచి విద్యాస్వరూపమున నుండునేని పరమాత్మయనియు నిరాకారుండని జెప్పబడును. అట్టి పరమాత్మ అవిద్యా విద్యలను నాయకీ నాయక భావములం గల్పించుకొని లింగశరీరుండై యందు నాయకస్వరూపకుండగు పరమాత్ముండై తాను యట్టి దేహమున నాయకీస్వరూపయగు జీవాత్మయై యట్టిజీవునకు కార్యకారణ హేతుభూతములగు బాధ్యబాధకత్వములం గల్పించి సూత్రకారకునిచేత జంత్రపుబొమ్మకైవడి యాజీవునిం గర్మయోగముల ద్రిప్పుచుండు నంతవరకు నట్టిపరబ్రహ్మమునకు సంయోగము ప్రకృతి సంబంధమగు లింగ దేహముం బాసినేని యట్టి జీవాత్మయగు నాయకితోటి వియోగమునుం గలుగునని యెఱుంగుము. కుమ్మరిచే నిర్మితంబయిన ఘటంబెట్లు విచ్ఛిన్నంబయ్యేనేని మఱల నెట్లుతగవో అట్లు పృథివి, అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశమనియెడు పంచభూతాత్మికమగు లింగశరీరమునుం బాసి విద్యం గ్రాహించనేని యాజీవునకు వియోగంబనియు దెలియుము మఱియుం జెప్పెద వినుము. పద్మాక్షీ సచ్చిదానందస్వరూపుండగు భగవంతుడు, యవిద్యాసంబంధమగు ప్రకృతిం గైకొని రాజస తామస సాత్వికములను మూడు గుణములంగూడియుండు అట్టి రాజసమున నహంకారములును, తామసమున కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యములును, సాత్వికమున శమదమాది గుణములుంబుట్టె అట్టి సాత్వికగుణమే నిరామయ, నిష్కళంక, నిరంజన, నిరాకార, నిర్గుణ, నిరాకాశ, అఖండ జ్యోతిస్వరూపుండగు సచ్చిదానంద బ్రహ్మము అట్టి బ్రహ్మము ప్రణవాకారుండై అహంబ్రహ్మాస్మియను నాదమున నుల్లసిల్లుచుండు. అదియే ప్రణవనాదమని చెప్పబడును. కావున త్రిగుణప్రధానమగు సాత్వికగుణము గైకొని యమము, నియమ, ఆసన ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన, ధారణ, తపములను నష్టాంగయోగము నవలంబించితి తాను నేను అను భేదభావమువిడచి అరిషడ్వర్గములనంటక పంచేంద్రియ వ్యాపారమును మరచి మన, బుద్ధి, చిత్తము, అహంకారము అను అంతఃకరణ చతు

శ్రుతియుక్తులచే అహంబ్రహ్మాస్మియను పరబ్రహ్మమునం దైక్యపరచునేని తాను నిర్వికారుండగు శుద్ధబ్రహ్మంబగు. అట్టి బ్రహ్మము విద్యయనంబడు. విద్యయనగా జ్ఞానము. అవిద్యయనగా అజ్ఞానము. దీనినే మాయయందురు. సూర్యకిరణములు సూర్యునితోడ నెవ్విధమున నైక్యమై కనుబడకపోవునో అట్లు పరమాత్మతోటి జీవాత్మ లయించునేని యట్టి జీవాత్మకు పంకమునందు కుమ్మరపురుగు నట్లు ఆపంకంబంటదో అట్లు కర్మయోగములంటవు కావున మృగాక్షీ, ధనకనకవస్తువాహన పశుపుత్రమిత్రకళత్రములు మొదలగువాటిని సంసారబంధములని తోచు నీటిబుగ్గలనియు, నస్థిరములనియు, క్షణభంగురములనియు నెఱింగి నిర్మలహృదయముల భగవధ్యానము జేయుదురేని, అట్టివారికి జీవన్ముక్తి గలుగునని పరమార్థోపదేశము జేసె. అట్టి పరమార్థోపదేశము వడసి యా సీతాదేవి మనోవాక్కాయకర్మములను త్రికరణశుద్ధిగా షోడశోపచారముల పతిపూజనముగావించియాతనికి మనఃప్రియముసేయుచు రేయింబగళ్లు భర్తపదారవింద భజనముసేయుచు పతివ్రతామణియై యుండె అట్లుండగా కొన్నాళ్ళకు వెనుక తన భర్తయగు రామునకు తన సవతితల్లియగు కైక పతియగు దశరథునిచే గొన్న వరమునకుం దగినఫలమును బొందుటకై దశరథుని బ్రార్థింపగా నతండు అట్టికైక పుత్రుడగు భరతునకుపట్టముగట్టి తన్ను వనవాసమునకు బొమ్మనిపల్కగా సోదరుండగు లక్ష్మణసహితుండై వనమునకుం బోవలచె.

అట్టి సమయమున నాసీతాదేవి పతినిగాంచి దేవా రాజ్యలక్ష్మీ విభవములం బాసి, ధనకనకవస్తువాహనాది సంపదలం బాసి నీవు అడవులపాలై చని పడరానిపాట్లం బడుచుండగా నేనుమాత్ర మింట నుండి సుఖం బెట్లనుభవింతును. పతినెడబాసియుండు క్షణము యుత్తమస్త్రీలకు యొక్క మహాకల్పంబై యుండు. నాథు నెడబాసియుండు స్త్రీ యనాథ. పురుషుండింటలేకుండిన నట్టిగృహము రుద్రభూమికిసమానంబగు. పురుషుండింట లేని శృంగారమును పీనుగను శృంగారించినట్లగు. పతినివిడచి తిన్న యన్నమును గోమాంసభక్షణమగు త్రావిన నీరును శ్వానమూత్రంబగు. కావున ప్రాణనాథా, ప్రాణేశ్వరుండగు నిన్నెడబాసి నిమిషమాత్రమైన నే నెడబాసియుండ నొల్లను నన్నుం

దోడ్కొని పోమ్మని మిక్కిలి దీనాలాపముల నతని పదారవిందముల పైబడి ప్రార్థింపగా నతం డంగీకరించె అంత అట్టి రామలక్ష్మణులం గూడి దివ్యవస్త్రాభరణాద్యలంకారముల విడచి నారచీరలగట్టి వనమునకుం జనె.

అట్లుచని మహానియులగు ఋషుల దర్శించి వారిచే శ్రుతిస్మృతి పురాణేతిహాసధర్మముల వినుచు, పుణ్యనదీనదములం గ్రుంకులిడుచు, పుణ్యక్షేత్రములం బుణ్యాశ్రమముల నివసించి, అహోరాత్రములు పతిభక్తి నేమరక కాలయాపనం బొనర్చుచుండె. అట్లుండగా నొక్క నా డట్టి యరణ్యమున లంకాధీశుండగు రావణాసురుండు యా సీతాదేవిపై మోహముగొని చెరబట్టుకొని పోవందలంచి మారీచుండను రాక్షసుని మాయామృగముగా గావించి వీరున్నయెడకుం బంపె. అట్లు బంపగా నామృగము బంగారులేడిపిల్ల వారిచేరువ చిందులుద్రొక్కుచుముందు వెనుకకు గుప్పించి దాటుచు మిక్కిలివినోదములంగల్పించుచుండగా అట్టి మృగమునుంగని సీతాదేవి లక్ష్మణా, దీని గంటివే. ఇది మిక్కిలి ముచ్చటగ వచ్చుచున్నది దీని నాకెటులనైనం బట్టియిమ్మని వేడె నటుల వేడుచుండ లక్ష్మణుండామృగముం బట్టబోయె అది పట్టుబడక చాలాదూరము పారిచనె. దాని వెన్నంటి లక్ష్మణుండునుంబోయె. అంత నమ్మాయామృగం బొక్కయెడ ఆ లక్ష్మణా యని నేలంబడి ప్రాణములవిడిచె అట్టిసమయమున సీతయొంటరిపాటుననుండె

అంత రావణాసురుండా సీతంబట్టి తన రథముననిడుకొని లంకానగరమునకుం గొనిపోయి శృంగారవనమునందును నొక యశోకవృక్షము క్రింద విడచి రాక్షసస్త్రీలంగొందఱ నయ్యెడ గావలింబెట్టి మాయోపాయులగు మఱికొందఱ రాక్షసస్త్రీలంబిలచి యట్టి సీతాదేవిని సామభేద దాన దండోపాయములం బోధించి ఆ యింతికి నాపై వలపుబుట్టునట్లు చేయుండని నియమించె. వారలు ఆదేవినిజుట్టుకొని పలువిధముల బోధించుచుండగా, యామె యట్టివారిం గని పుణ్యవతులారా! మీ రేల యట్టి యపసిలిపల్కులం బల్కెదరు "స్త్రీణాం భర్తృ వినా దైవం నాన్యం జన్మసుజన్మసు" అని పెద్దలు చెప్పుదురు. స్త్రీలకు భర్తయే దేవుడు. అట్టి మగనిం బాసి పరపురుషగమనంబొనర్చు స్త్రీలు మహారౌరవనరక

మునబడుదురు. పరస్త్రీ పరపురుషగమనములును, జూదమాడుట
యు, కల్లుద్రావుటయు, దొంగిలించుటయు, అబద్ధమాడుటయు నను
నివి యైదును పంచమహాపాతకములని చెప్పుదురు. కావున మీరేల
వృథామాటలచే పాపము నాశీకట్టుకొనెదరు. చాలుచాలు మీపొత్తు
లిక చాలింపుమని వారలం దిరస్కరించుచు వనవాసము జేసివచ్చిన
నాటనుండి నిరాహారయై నీటనైనం ద్రావక ధైర్యమును విడువక రా
త్రింబగలు భర్తృపదారవిందముల ధ్యానముసేయుచు, తనలో దాన
ట్లనుకొనె. హా ప్రాణనాథా, నీవే యేకపత్నీవ్రతుడవై యుంటివేని నేనే నిత్య
పతివ్రతనగుదునేని నీకో దండంబె క్షేమంబై యుండెనేని శీఘ్రకాల
మున నిచ్చటికి కరుణించి పంచమహాపాతకుండగు యీ రావణా
సురుని పదికంఠములం గసికసి నీబాణములం ద్రుంచి నాచెరం బాపి
నన్నుం గొనిపోవుదుగాకయని నిశ్చయపరచుకొనియుండె.

అట్లుండగా కొన్నిదినములలో సుగ్రీవాంజనేయాది వానర బల
మునందనకు సహాయముగ గొని లంకాపురికేగి పాపాత్ముండగు రావ
ణాసురుని జంపి భర్తృవియోగదుఃఖమున మిక్కిలి కృశించియున్న
సీతాదేవిం దోడ్కొని అయోధ్యానగరమునకు వచ్చి, అంత సీతం
గాంచి యోసుగుణభూషణీ, నీవు పతివ్రతాశిరోమణివై యుంటివి
త్రిలోకప్రశస్తము. నేను నిక్కము దెలియుదును. అయినను లోకులం
దఱు రావణాసురుడు చెరబెట్టినట్టియున భార్యను మరల నింటం
దెచ్చి పెట్టుకొన్నాడని నన్ను నిందింతురు గాన నాకట్టినింద కలుగకుండు
నట్లు నీవగ్నిగుండమునంబడి వెడలిరమ్మని పల్కె.

అంత నా దేవి తత్క్షణమున నగ్నిగుండమునంబడి యంచాగ్ని మ
ధ్యమున సుకుమారమగు దేహము కొంచమైనం గందక మేనిపైనుం
బనుమాత్రమైన దగ్ధముగాక క్రొంగ్రొత్తలగు దివ్యవస్త్రాభరణమాల్యా
నులేపనములం దగి యగ్నిగుండమునందుండి జగన్మోహిని దేవత
యగుచ వెడలివచ్చినది. అంత నాదేవిపై దేవతలు పుష్పవాన
లం గురియించిరి. దేవదుందుభులు మ్రోసిరి. రంభ యూర్వశి మేనక
తిలోత్తమ మొదలుగాగల వేల్పునెలయోండ్రు వేణువీణామృదంగాది
వాద్యవిశేషములు మనోహరముగ నాడిరి, మహనీయులగు వారి జన

హృదయములు బండె. లోకులందరు నా దేవింగని మెచ్చిరి. పిమ్మట రాముండా సీతా దేవింగూడి పట్టాభిషేకమహోత్సవము గావించుకొని సమస్తభోగభాగ్యము లనుభవింపుచు సుఖముననుండె. అట్లుండి ప్రాణావసానకాలమున సచ్చిదానంద స్వరూపుండగు పరబ్రహ్మమునందైక్యంబయ్యెనని చెప్పె. గావున యింతులు తమ పతులను దైవము దలచి వారికెదురాడనక వుచితములే చేయుచు హితములు బలుకుచు గారవములుజూపుచు నుండుటే పతివ్రతలకు నూటియని యెఱుంగవలెను.

సీతాదేవి ప్రభావము ముగిసెను.

శ్రీరస్తు.

మహాపతివ్రతామాహాత్మ్యంబను

# స్త్రీభక్తవిజయము.



## ౬. సంధ్యావళీదేవి ప్రభావము.

సత్యశౌచగుణశీలుండై మాళవదేశము నేలుచున్న స్వదేశమహారాజునకు సుగుణవ్రతయగు మంగళవతియను భార్యంగూడి సంధ్యా

వళియను పుత్రికంబడసి సపుత్రికను దినదినము అతిగారాభమున నారీ రత్నంబన నుతికెక్కబడిన ఖ్యాతింగూడి ముక్కువతో పెంచుచుండెను. నాబిడ్డకు యుక్తవయసు వచ్చినంతనే సమ్మహారాజు అత్యంతగారవమగు నగరు నిర్మాణించి కన్యకామందిరమును నిర్మాణించి సకూర్చతో నియమించి సఖీజనములు సేవించు దాసీజనములనుండనిచ్చి అతి జాగ్రతలు హెచ్చరించినచ్చుచుండెను. ఆ పురమున గల స్త్రీలందరు ఈ బిడ్డను జూచినవారు మాత్రమున సంభ్రమమునవచ్చి దిగ్భ్రమనుజెంది ఓహో, యి దేవకూపము. యి దేవితేజము. యి దెక్కడిదయున్న ఇదేమి వింత. ఈ పాప దేవలోకమున జనించక ఈ భూలోకమున జనించిన కారణమేమో యిదిగంధర్వో, యింద్రాణి యిందొచ్చెనో, లేక పార్వతి యిటుల జనించినదో, లక్ష్మీదేవి ఈ అవతారమున యిమ్మహారాజుకు జనించినదో, వనదేవతనో, జగన్మోహిని రూపమునో నానావిధములదలంచుచు విస్మయంబందునట్టి నానావిద్యావళి శాంత శమదమగుణములు గలిగి విగుణములు తొల్గి అక్కలిక్క వేదశాస్త్ర పురాణేతిహాసముల తేటగలిగి మహాశీలవతియై దాసులతో ఆటలాడుచున్నంత నాక్కడు స్వదేశమహారాజు తన మంత్రులను రావించి ఓమంత్రులారా, భూలోకమునగల రాజపుత్రులలో నెవడు తలిదండ్రులయందు విశ్వాసకుడును, గురునియందు భక్తియు. దేవునిబూజించుటయు, అతిథి అభ్యాగతులను బూజించుటయు, ఆదరించుటయు, బంధుజనపోషకుండును, సకలశాస్త్రపురాణేతిహాసముల సమర్థుడును, సకల ధర్మములకు పరతంత్రుడై, భగవదర్పణముచేయువాడును, సదా సాధుసంగముండును నగు పుణ్యవంతుండైన రాజపుత్రునకు నాపుత్రికనిచ్చి వివాహముచేయ యిచ్ఛయున్నది. గనుక అట్టిపుత్రుం డెందున్నాడు. నాకానతియ్యుడన చతుర్విధోపాయులగు మంత్రులలో ప్రథమమంత్రి రాజుగారినిచూచి నమస్కరించి ఓ సార్వభౌమా, తాము మందలించినరీతి, రాజపుత్రిని ఎందు తేగాని నెమ్మది గొనియుండ పోవెదరు. అయినను, ఈ భూలోకమున విదర్భదేశాధిపతియగు, సగరమహారాజు కొమారుడైన రుక్మాంగద మహారాజను సుపుత్రుడు. మీ కోరిక ప్రకారము యెల్లవిధముల తనయుల్లము రంజిల్లజేయు వల్లభుండు. అట్టివాడు

తిమకు అల్లుడయ్యేనేని తన రాజ్యమునకు ఆపదలు వాటిల్లునా; పరులకా
ర్యములు చెల్లునా; కష్టములు కొల్లలగునా; చప్పట్లు మెండగునా; తిప్పట
లుమాని భండారమున చేప్పరా; నిద్రవ్యములు తప్పులుగా చేరవే; అట్టి
వానిగై కొనవే యని బలికి రాజుగారికి నమస్కరించి నే నట్టికార్యము
నకు నొడంబడనలయు ప్రయత్నములు చేబూనెదను నాకాజ్ఞ యివ్వం
డని వృత్తగపుపొంది నెమ్మదిజెంది చిత్రరేఖను రావించి రాజపుత్రియగు
సంధ్యావళిని జూపించి దానిరూపును పటమున వ్రాయించి భటులచేతి
కందించి ఓరీ భటులారా, యీ పటమును జాగ్రత్త లెలుమీర విదర్భకు
పోగిరని సభకు జేరి రాజుగారిచేత కందించడని నెప్పు చేతికి పటమునిచ్చి
బంపగా వారలీ జాగ్రత్తతో మెండువిశ్వాసముతో నిండు భయముతో
హుటాహుటి నడలతో విదర్భ కేతెంచి కావలివారలు సభలో
నిలచి రాజుగారికి నమస్కరించి ఓ రాజాధిరాజసార్వభౌమా! పరాక్ర
మశీలా! మన్నరాజానుధాలా! సూర్యతాభిరామా! ఈపటము గొను
మా! దీపగనుమా యని చేతికందించగా రాజతి ప్రీతుండై పటముగల
హస్తుండై యాశ్చర్యమున గలసి యిట్టిరూపుగల దేయని తెలిసి సంతోష
మునగలసి కుమారునిపై జ్ఞాపకమునడసి పటమును తనకుమారుడగు
రుక్మాంగదునివద్ద పంపగా రుక్మాంగదుడు మున్నుగొని అట్టి చెట్టువలె
నిలచి కటకటా ఈ రాచపట్టిని మొట్టమొదటను లేక యిట్టి రూప
ముకట్టుపరచిన జగత్సృష్టికి యెంతతెలిపని సృష్టించుని నిష్టూరమ్ములతో
నూరాచి కఠినమనసునోర్వలేక నాకెద తెలుపు మాటలు రాక మరుశర
మేయిసో మూర్ఛిల్లి కొంతసేపటికి తెలివిగలిగి ఇక్కలికి తోలుకా
రుకుమోల్కకనో ఈ చలి చిలుకకొక్కరెనో నాగునిములుకో రతిచేతి
చిలుకో ఈ జవరాలు కరువుపు రాలు కోమలాలు కోటిపరాలు జేయునే
అహాహా, అదేటిభోటి కుచములు కుంభములకు సాటి యిది యింతులకు
మేటి నెల తేనికిదేటి ఇట్టిదాని చేపరింప అట్టిదినమ్ము గాగవింపపట్టినపద్దు చెల్లిం
ప పట్టమునందునా గానమునింప తలిదండ్రులు సోంపులునింప లోకములు
దయింపసందియములుగలగా లేనులేనని విరహానలమునదగిలి నిద్రలు
మాని యిమురములు వ్రణమునగొని తాంబుడిగొని తపాతపాల వెతలగొ
ని శయ్యపైగొని సంధ్యావళి ధ్యానముగొని సదా మన్మథావేశముగొని

కృశించుచున్నాడని సేవకులచే దెలిసికొన్న సగరమహారాజు పురోహితులరావించి తన పుత్రుని యుద్దేశము ఎరిగించి మంచిముహూర్తము నియమించి మాళవ దేశమునకు జాబులు లిఖయించి తలంపులు దెలిపించి మంచివార్త విన్నవించి ముహూర్తపత్రికల గమనించి శీఘ్రమున రండని యాజ్ఞాపించిన వాగతిభయభక్తుడై అతివేగమున మాళవ దేశముజేరి స్వదేశమహారాజునుగోరి సన్నిధి గ్రమ్మకొన్న మనముతో కమ్మనియ్యగా నారాజు విచ్చిచూచి మచ్చికతో మనసు మెచ్చి వచ్చినవారిని ఆదరించి మంచిమృష్టాన్నపానాదుల బుజ్జగించి వాజ్జలం బిలచి మజ్జనములగుసైన్యమును సంగీతవాద్యమేళతాళభూరికాహళాది శుభ వాద్యముల ఆర్భాటముతో రథగజతురగసమూహములతో పుర పౌరాణిక పరివారముతో బయలుదేరి సంధ్యావళి వివాహమహోత్సవము నెరవేర్చుకొనవచ్చెనను శీఘ్రమున ఆయత్తపరచుమనిన వాగతిప్రియమున అతిత్వరలో కావలయు ద్రవ్యములు సామగ్రులు సమకూర్చి విదర్భదేశముచేరి సంతోషముమీరి కల్యాణమంటపము దూరి ముహూర్తముగోరి మంగళవాద్యములు పూరి పెండ్లోరులు చేరి దంపతులకు మంగళస్నానమును గావించి మంచికుసుమములు చేమించి తలంబ్రాలు బెట్టించి మహోత్సవము గావించి విందు లారగించి ప్రముఖులై అల్లుని వెంటబెట్టుకొని తన మాళవ దేశముచేరి కొన్ని దినములందు వుంచుకొని శీధనములనిచ్చి మచ్చికతో విదర్భకంపించెను.

అట్లు పంపబడ్డ నారుక్మాంగదుడు అత్తమామలవద్ద సెలవొంది దండుదళములతో అతి అలంకారముతో ఆనందగాంభముతో విదర్భ దేశముజేరి తలిదండ్రులకు మ్రొక్కి మర్యాద లెక్కించి మంచిభార్యతో మించిన సంతోషముతో ధనకనకవస్తువాహన రథగజతురగపదాదులతో భార్యాసమేతుండై, సామ్రాజ్యలక్ష్మీసమేతుండై మను నీతిమంతుండై సగరునికి ప్రియపుత్రుండై పౌరులకు హితుండై సుఖం బనుభవించుచుండెను.

కట్టిగ అట్టి రుక్మాంగదుని పత్ని యగు సంధ్యావళి మగడే దైవమని నకు చుచు, మగనినామమే తిరుమంత్రమని దలచుచు మగనిసేవలో భటులను, మగనిగారవించుచు అతనికి హితములబలుకుచు పూజకువల

యువాటినన్ని పుష్పములున్ను పూజపాత్రలున్ను, ఆయత్తపరచుచు పతిమాట జవదాటక సహనమునుచు నిత్యసేవలుజేయుచు అత్తమామలకు వెరగుపడుచు వంటశాలికేగి తాను భర్తకు హితమగు పదార్థములను యత్తమామలకు వలయు భక్ష్యములును,లక్ష్యముంచిచేయునట్లు వంటవాడ్లకుత్తరవొసంగి అన్నివిషయములను బుద్ధియును అతి జాగ్రతగలదయై అత్తమామలకును అతిథి అభ్యాగతులకు అన్నములిడి భర్త నొసంగినవెనుక మిగిలిన శేషాన్నము తాను భుజించి పెద్దలవల్ల ఆశీర్వచనములుపొంది అత్తమామలచే ఖ్యాతిజెందుమగనిచే విశ్వాసములందివచ్చుచున్న కొంతకాలమునకు అవల అత్తమామలు స్వర్గము పొందిరి. అంత రుక్మాంగదుడు శుచిమంతుడై తానా కార్యము నుచితముగా జరిపించి తన విదర్భదేశమునకు దానేరాజై మకుటము దాల్చి మనునీతి తొలగనీయక ఇంపుతో సవరింపుచు పురజనులపై ప్రియము మిన్నగ ప్రజాపాలనము జేయుచు వచ్చుచుండె. ఇట్లు జరుగుచున్న భర్తకు సంధ్యావళి మనువున్న అధికముగా ఉపచర్యల చేయుచు మచ్చిక తెచ్చింపుచు వచ్చుచున్న యెన్నిక గొన్నదై తొంబది తొమ్మిదికన్నెలను పాణగ్రహణము చేసికొనెను. ఇట్టి మహోత్సవమునకు సంధ్యావళి ముందుండి యతివిమర్శగా జరిపి భర్త మనసునకు సంకటములేక నెమ్మదిగొన్నదాయెను.

అట్లున్న పట్టమహిషి మనసురచితొంబదితొమ్మిది ఇంతులలోనంతుష్టిజెందుచు కంతుని కేళి విహారించుచు వంతముచే మించి విచ్చలవిడియుండెను. అటులున్న భర్తకు కాలముతప్పక స్నానములు తెచ్చుచు పూజాపాత్రలు శుద్ధపరచి పూజాగృహము పరిశుద్ధిచేసి ఆయత్తపరచుచు భర్తరాకకెదురుచూచుచు వారిని స్నానసంధ్యల దేలించుచు హితముపలుకుచు ఇష్టాన్నములిడుచు శేషములంది తాను భుజింపుచు పతిస్మరణజేయుచు గతినీవేయని నమ్ముచు యతిభక్తియుంచి దినము తప్పక జరుగుచుండె.

అట్లున్న భార్యంగాంచి ఓ నారీరత్నమా! పతివ్రతాశిఖామణీ! నామమునీదే నీయంతటిదాన నేనెందు గాన లోకములోన యు అని భార్యంజూచి సంతోషించి రారమ్మని బుజ్జగించి ఆదరిం-

మనస్సుగలవాఁడై తొంబదితొమ్మిది స్త్రీలనుబిలిచి వాండ్లకు వలయు నట్టికార్యము లొంగను నియమించెను. అదేమనగా, భటులచే శృంగారమగు నందనవనం బొంకనుండజేసి అందు కావలివాండ్రను పారాలు వేయించి బొండుమల్లియలు, నిండుగోజాలు, పండు సంపెంగలు, దిండుపూపొదళ్లు, సురపొన్నలు, జాజిచామంతులు, కేదంగి, గొజ్జంగి మొదలగు ప్రసూనవృక్షములును, వటపిట నారికేళాది గొప్పవృక్షములు యిందీవరములిచ్చు పుండరీకములును వనముల నింపజేసి పూజార్హమునకై వలయు పత్రములు నేత్రానందముగా బెచ్చియున్నట్లు యీ తొంబదితొమ్మిది స్త్రీలకు ఆజ్ఞాపించి తాను మునుపటియట్లు పట్టపుహింపితో సుఖంబందియుండె. అట్టి వనమునుజూచిన సరులు మునులు యింద్రాదులు భ్రమలుజెంది అత్యాశ్చర్యమున గాంచి ఆశలు గొనియుందురు. అప్పుడు జానాలమహర్షి యావనమునకు అత్యానందమునుజూచి అందులో ప్రవేశించి పర్ణశాల గావించి నివసించి తపము గావించుచుండెను.

అట్లిమ్మహర్షి తపముజేసుకొని నిశ్చింతగాయున్న కొన్నిదినములకు ఆవల అమరలోకమున యప్సరసలు భూలోకమునకేతెంచి యీ వనములోని పుష్పములు ఈశ్వరారాధనకై గొనిపోయి ఇంద్రుని వశమిచ్చి తిరిగి వారలు తృప్తిజెందియున్నవారలు యిట్లుల ప్రతిదినమును గొనిపోవుచుండ యావనములోని పుష్పములు దినదినే తరుగుచుండెను. అది తెలిసి రాజస్త్రీలు దిగులుగొని యేమిచేయుదమని భయమునచని రాజుగారిని నమస్కరించి మనవనములోని పుష్పములు దినదినము తగ్గుచున్నయది. ఆపుష్పములు కొనిపోవువారెవరో తెలియలేమని చెప్పినమాత్రమున మకరాంగదమహారాజు కోపాగ్నిపితుడై తలవరులను వనచరులను కావలివాండ్లను రావించి దినదినము వనములలోని కుసుమములు దొంగలపాలగుటను మీరు గుర్తెరుఁగక యశ్రద్ధగాయున్నవారలు కాబోలు ఇక మూడురోజులలో నా చోరులను కనిపట్టి కట్టిగొట్టి తేకపోతిరేని మీకు తగుపాటి దండన విధింతును. తప్పిదమునకు పాత్రులగుదురు. జాగ్రతగాపోయి తీసుకొనుండని ఆజ్ఞాపించిన నా భటులు భయము నొందినవారై ఆహారనిద్రలుమాని వొకరికొకరు పా

రాలిచ్చుకొని యతి వుషాయుతో పొదరిండ్లడాగి వృక్షముల మరిగి నీళ్ళలో మునిగి తోటంతయుదిరిగి యపుష్పపూచిన పుష్పములు గానకపోవుటను దెలిసి దొంగను వెతకివెతకిగానక రోసి వేసారి సడలిరి.

ఇటుల రేయింబగలు కాచియు దొంగను గనుపట్టలేక యచ్చోట తపముచేయుచున్న జాబాలమహర్షిం గాంచి యితడే నా పుష్పములు గొనిపోవువాడు అతను చేయునది తపము యితనికి పుష్పముతో పనియేమున్నది యవశ్యములేదు ఐనా క్షుద్బాధకై భుజించుచున్నాడేమో తెలిసినదిగాదు. ఎందుకైన ఈతని రాజుగారి ముందు నిలిపితిమేని మనలయందు నేరములేక తప్పించుకొనవచ్చునని నిశ్చయించి నమ్మహర్షిని గారాబముతో రాజసముఖము శేర్చిరి. అట్లేగుదెంచిన నమ్మహర్షింగాంచి రుక్మాంగదుడు సింహాసనమువిడిచి లేచి యర్ఘ్యపాద్యాది పూజలిచ్చి ఆసనమున నుండనిచ్చి కుశలముల విచారించి ప్రసూనములు గొనిపోవు దొంగలను దెలిపించి చేతులునోడ్చి నిలుచున్న రుక్మాంగదరాజుం గాంచి మందహాసవదనుండై యరవిందముల వాతెరం దెరచి ఓ రాజశేఖరా రిపుభీకరా యతిపుదారా సుందరాకారా నీరామములో యున్న యరవిందాది మల్లికలు యుల్లమర యల్లమర యింతులు పంతముచే యిందీవరాక్షులు పూజార్థమై గొనిపోవుచున్నవారలు నీ పుణ్యావశము మెట్టిదో నీభాగ్యమున యింద్రులకు భోగ్యమై ఆగ్రహించుకొని నిన్ను కొనియాడుచున్నవారలట్టిపెఅదృష్టంబెవరికియబ్బునని చెప్పినమాటలు విన్న రాజు చాలాసంతోషించి నమస్కరించి దేవా, యట్టిపుణ్యవంతులగు దేవతలను నేనుజూచి యానందింపగోరుచున్నవాడను గావున వారలనాకెనుమంతచూపవలయునని వేడిన నమ్మహర్షి సంతోషించి నీవనములో యేటిపుచ్చ విత్తనములు తోటంతయు చల్లి విస్తరింపజేసితివేని వారల నీకు జూపగలనని చెప్పి ఎప్పటియట్ల తపసునకు వెళ్లెను.

అంత నారాజు యేటిపుచ్చ విత్తనములుచల్లించి యవి మొలకలెత్తగానేదాని స్పర్శదగిలినమాత్రమున నా యప్సరసలు పైకెగయ నేరక యచ్చోట తపించుచుండగా నమ్మహర్షి రాజుగారిని రప్పించి దివ్యజ్ఞానములిప్పించి యందువలన వాండ్లను జూపించి వారిదర్శనము చేకొన్న రాజు వారలతో మాట్లాడి యెవరని దెలిసి ఈ యమరులు మర

లోకమునకరుగ న్యాయములరసి ఏకాదశీవ్రతఫలము దత్తంబుగావించి ఆవ్రతమహాత్మ్యంబు తానెంచి మంచిదని లోకంబున చాటింప తాను తనతో చేరినరాజులున్ను, జనంబులున్ను, వ్రతంబునమిన్నుచు, శతవర్షములు జీవించుచు, మితములేని వైకుంఠపదవులందుచు, అకాలమరణంబులు లేక సుఖమునుండిరి యిట్లుండ యమపురంబు దిన దినంబున క్షీణాగతింజెంది యముడు దిగులొంది వృద్ధ్యాగంబుగాని యాహా, యింతటిపనిపూని మనకు అధికారంబులేనికాలంబువాటిల్లనేయని ఎంచి మహిషంబు నెక్కి మైజిక్కి చింతకుదక్కి నలుదిక్కులు నిక్కి నిక్కి సత్యలోకమునకేగి బ్రహ్మనుడాసిశిరముపై చేతులుజేర్చి ఓజగత్సృష్టి కర్తా! శారదాభర్తా! సంసారవిరక్తా! నన్ను బ్రోవవే నా చింతలు మాన్పవే నాకొలువు నిలువలేవేయని ప్రార్థించి మొనుట నిలువంబడి ఓ తండ్రీ, భూలోకంబున విదర్భదేశాధిపతియగు రుక్మాంగదుడు ఈ దేవతవలన యేకాదశీమహాత్మ్యంబు తెరిగి ఆక్రమంబు ననుష్ఠించుచు అకాలమృత్యువులందక శతవర్షంబులుపొందక స్వర్గంబునందు నున్న వారలు నాపురం బెవరున్ను అందిచూడరైరి నేనేమి చేయువాఁడను. నాకొలువు చాలించుకొనెదనని చెప్పిన యమునిమాటలు విని విరించి యమునిఁ నూరార్చి నీవు యూరకపోయి జేయుము. వాని తపము బోగొట్టి నీపురంబు గట్టిపంపెదనని జెప్పి యమునిబంపి సింహాసనాసీనుండై అమృతకలశమెత్తి చేతనిడుకొని యక్ష కిన్నర గరుడ గాంధర్వాదిసురులు అసురులు నరులు తపోధనులు మొదలగు రాజశ్రేష్ఠులందరు వ్యామోహముమీరి కట్టినమనసునకారి తపంబులేనారి నేమంబులుజారి నాకీరత్నమునే జేరియుండునట్లు నమోసుంకరియగు లావణ్యవతియగు నొకజగన్మోహిని నిర్మాణించి నీవు మందరగిరి యందున శృంగారవనమున నవరత్న తూగుటుయ్యాలలో నపినా గానమున విన్నాణంబు గొనియుందువు యన నాసౌందర్య మోహిని అట్లె భూలోకమే తెంచి తూగుటుయ్యాలపై విహరించి వీణచేమించి మంచి గీతంబులుగావించి రాజు నెదుర్కొంచియుండెను. ఒక్కనాడు రుక్మాంగద మహారాజు పురజనులు మృగంబుల బాధకోర్వలేక రాజుగారితో విన్నవింపగా వారు మృగవేటకై జని విపినమునదగిలినానావిధమృగంబులను

చంపి నాశముగావించి యెందును నొకజంతువులేకచేసి గాలియున్నసమయమున బ్రహ్మదేవునిచే నిర్మాణించి విడువబడ్డ నొక మాయాజింక అచ్చోటికొచ్చి రాజుగారియెదుట నిలువగానే రాజుగారు దానిజూచి మోహించి యాహా దీనియేవిధమునైన పట్టికట్టి మన ప్రదేశమునకుగొని గారాబమున పెంచుచుండ నెంచినవాడై బాణమునుసంధించివిడువగ నామాయలేడి పరుగులిడి చెట్లమాటునగూడి రాజుకెదుటనిలవబడి నృత్యములాడి విలిచెడు నాయేణమునుజూచి రాజు తిరిమితిరిమి బహుదూరము పోయిపోయి సైన్యములు దిశలుమారి తానొంటరియై వనమునందగిలి బడలి యెండకోర్వక తాపంబు హెచ్చుక చెమటలుపోక గుఱ్ఱమువిడచి మఱ్ఱిచెట్టుక్రింద పరుండి నిద్రించెను.

అట్టి సమయమున నిర్వాణాసనయుతుల మలయమారుతము వెడలినప్పుడు పుష్పములమీదబడి నీళ్ళలోదిగి చల్లనిగాలితోపీచుచుండ మునమంచి సువాసనయు యింపుసొప్పతిల్లునట్లు గుప్పుగుప్పని వచ్చుచున్న తావుల పీనాఘ్రాణించి ఆహా యిదేటిగాలి నిర్మానుష్యంబైన యీ అరణ్యంబు యీలాటిగాలియేడ తెమ్మెరలుగానౌ యేదో నారీరత్నముండునుకాబోలు ఓహో యిదేటిగానము వీణాగాన మోహనపటి పలుకుచున్నది దాని జాడ పలయునని తలంచి ఆచోటువదలి మెల్లన గదలి సిరిదరిజేరి కంఠధ్వనివిని విస్మయుంబంది మెల్లమెల్లన నప్పల్లవపాణియెదుటంనిలవంబడి దాని రూపురేఖలంజూచి ఆహా యిదేటి చందము యిదెంతటి యందము మతిపోవంతవిందగాని ఆనందమున మునిగి మనసుకరగి శ్రమనతొలగి విరహము చెలగి యిది యింద్రాణియో సచీమతియో వనదేవతనో రంభనో మిన్నుదిగి చంద్రుడు యీ అన్నవ ముఖమునయున్నాడే యిది ముఖమా గాదుగాదు అలచంద్రుడుడే అను దేంద్రుని చేతివిల్లుయేమారి యీభామామణి నొసటనుంచియున్నాడే యిదినొసలేనా యిది కనుబొమ్మలు ముద్దులచెలగి వద్దికతో గాంచెడి అద్దము లోగాదు యిది కపోలములే పూవిపసంపెంగ దీనినాసారూపమైయున్న యది యదిసంపెగనా యిదేనాసికయేయందుమీరిన గంధు కెమ్మోదలా నుకరంపములా ప్రిహించనెసె పన్మృతాధరమో యిది అధరమే వజ్రము లశారుతీరి గన్పట్టుచున్నవే యిదివజ్రములా రదనములే యీ నళినికి

గల శంఖవల్లిఁబోలినగళమో దీనివర్ణింప నావల్లగాదరమో కుంభి కుంభం బులఁబోలిన కుచకుంభము లన్యాకుంభములో బంగారు కుండలో పళపళని ప్రకాశించు మించుతీగ సోగనిశరీరంబు బంగారుతీగెనోవన జమ్ముగరాజును జయించినజఘనమో యిది నడుమేనా తొండంబులో లేక యిది శాపుతేరా నాళంబులోఁగూడిన అరవిందమో లేక యిది కరతలమో శృంగారమైమెసెను రంభాస్తంభంబులో యిది తొడలేనా యని చాలా వితర్కింపుచు వలపు సొప్పుచు మైసోకను తపించుచు ఏదియుఁ దోచక శక్తిఁ గానిఁ గోరుగుకొనుచుయున్న రాజుంగాంచి మోహిని సంతోషించియు డ రుక్మాంగదమహారాజని తెలిసి యిప్పుడు మనమోహంబున దగిలియున్నాడని నిశ్చయించుకొని లక్ష్యంబుంచక వీణవాయించుక యుండెను

అంతట రాజు కామోద్రిక్తుండై నోర్వని తాపము గలవాడై సమీపంబుజేరి ఓయిందువదనా! కుందరదనా! శృంగారసదనా! గజగమనా! సురతానందనా! నివెవ్వరివు? నెచటనుండివచ్చితివి? యీనిర్మానుష్య యరణ్యంబున నేమిపని? నిన్నేమి పిలిచెదరు? యెద్దియో నాదుముద్దుగుమ్మా నాకు తెలియపరచుమని వేడ నారాజునుగాంచి ఓరాజా! నేనుసురనుగాను అసురనుగాను; యీ వనమున యుండు వనదేతను గాను; నేనుబ్రహ్మ నిర్మాణంబునబుట్టి బ్రహ్మపుత్రిని. నాపేరు జగన్మోహనాంగి. నేనుండునది బ్రహ్మలోకంబు. నాకెందుండగిన భర్తలేక యీభరతఖండంబున కేతెంచి యీవనాంతమున నిలచి త్రిలోకసుందరుండైన రాచభర్తను వీక్షించి దైవభక్తిని మించియున్నదానను గావున ఏకాదశీవ్రత పవిత్రుండనైన భూపతి నాకిచ్చనేని నేనాతని వివాహంబుజేసికొని సుఖంబున యుండుదానవని మోహిని చెప్పినమాటనువిన్న రాజు అతిసంతోషమున నాయింతింగాంచి ఓమదవతీ! యి దేవిదర్భ దేశాధిపుడను. నాపేరు రుక్మాంగదుడ. నేచేయునది ఏకాదశీవ్రతంబు నాపూజవిష్ణుపూజ నాకొడంబరమునది మనునీతి దానిమునుకొని అతిథి అభ్యాగతులను పూజించిబీదలనుగారవించి పురజనులనాదరించి సత్యంబునేతలచి రాజ్యంబు నడిపించుచున్నాడను నేనేను రారమ్ము నాముద్దుగుమ్మాయని దానిహస్తంబు ముట్టబోయిన అది కినమనస్సుతో ఓరాజపట్టీ! అట్టియుండుము ముట్ట

బోకుము. నాపట్టువినుము. నివట్లుంచుమవేని నేనరికట్టి వివాహముగట్టిగా పెట్టుకొందునని చెప్పగా నారాజు కామపీడితుడై ఓ మదవతీ! యిదిగో సతిగ నిను జేరితి బల్కు మారీతిజరిగెద యని బలికిన బల్కుల విని యక్కలికి దేవమయమని పలికి ఓరాజా, నాకొక ప్రతిజ్ఞగలదు దేవతగా వ్రతశీలుండైన నీకు నాకోరిక ప్రకారంబున తప్పు జరుగవలయు నాకు వలసినప్పుడు వరంబొందువేడెదను అందుకొడంబడి పుండరీకాక్షుని పాదంబులెరుగ ప్రమాణంబు చేసి యియ్యవలయు. అట్లుచేసి నాయాజ్ఞను దాసియుంచువేని సందియంబులేక చిందులువొందక గావించుకొనెద యని వచింపగా విని రాజు ముందువెనుక గమనించక దాని మోసపుబలుకులు దెలియక అట్లె భగవంతుని పాదంబుల కెరుకగా నీవు కోరినపుడు నీ కోర్కెయగు వరమిచ్చెదయని ప్రమాణ మొసంగెను. అట్లు గైకొన్న మోహిని గాంధర్వవివాహంబు గావించుకొని సురతక్రీడల దేలుచు చాళీతులమీరుచు వనంబులవిశ్రమించుచు మందగతులనడచుచు మనోండారులు చేతులూచుకొనుచు వనశాఖంబులాగగింపుచు నెలమేల్లవిహరింపుచు తలగ్రిడింపుచు సంతోషంబున నుప్పతిల్లుచుయుండిరి.

అట్లు తనకు వశమైన మోహినింగాంచి ఓనారీరత్నమా! మనమీయరణ్యంబునయుండుట బాగుగాదు మనరాజ్యంబునకేగెదము రమ్మని యాగుమ్మను వెంబడించుకొని తనపురంబుచేరగానే సంధ్యావళి గాంచి సంతసించి తనకొమారుడగు ధర్మాంగదునిబిలిచి ఓసరీ అన్నా! పినతల్లియగు మోహినీవల్లికిన్ని మీ తండ్రిగారికిన్ని వివాహ మహోత్సవంబు చేయవలసియున్నది గనుక వలయు సామగ్రులున్న ద్రవ్యంబులను ఆయత్తపరచి ఏబదియైదు దేశాధిపతుల కుత్తరంబులవ్రాసి ముహూర్తంబు నిశ్చయపరచి పురోహితుల రావించి పంపుడన నాసుపుత్రుండు కులపురోహితుల రావించి ముహూర్తంబు నిశ్చయించి సిబ్బందులకెచ్చరించి వలయుసామగ్రులాగ్రహించి సైన్యంబుల రావించి యేబదియైదు రాజులకు తెలిపించి పత్రికల లిఖితముజేసి బంపెను నట్టి ముహూర్తసమయము సంధ్యావళి తనసవతికి మంగళస్నానముల గావించి ఆభరణాము లలంకరించి వస్త్రమునుగట్టించి పుష్పములనుబెట్టించి నట్టి రాజు గారిని చేయించి కళ్యాణమంటపమున నిలిపించి క్రమము తప్పక

హోమాదిక్రమములు చేయించి భూరి కాహళ సాగస్వరాది వాయిద్య
ములఘోషించి ధిమిధిమి యను ఆర్భాట [illegible] భూసురులాశీర్వదింప
మునులు దీవింప దాసీజనంబులు నాట్యములు సలుప నుగుడిమగుడి
మహారాజులు కట్టియములు [illegible] కన్యా [illegible] హస్తమునే మోహిని
కంఠమున మాంగల్యము ధరింప మింట దేవదుందుభి మ్రోయింప యిం
ద్రాదులు పుష్పవానలు కురిపింప రాజాంగనలు వధూవరులం జూచి
ఆనందింప అతిమోదమున [illegible] దీర్చి అంతఃపు
రము వేరొండమర్చి [illegible] మోహినినిచ్చి తాను సంతసించి పూర్వం
దాగముంబోలెనె యిష్టసఖులతో [illegible] కాలము జంటలుగా
నక ఏమరుపాటులేక [illegible] అతిప్రియమున మెలగుచుండిరి.

ఇట్లుండ రుక్మాంగద మహారాజు పుత్రుండగు ధర్మాంగదుడు
రాజ్యభారము గైకొని మానుషిని [illegible] ధర్మపరిపాలన చేకొని
యున్నకాలము మొప్పటివలెనే ఏకాదశీవ్రతమాచుష్ఠానదినమునకు ముందు
నగరిచుట్టు చేరి [illegible] వారకు [illegible] తలవరులను పిలచి తం
డోరా వేయించుడని వారును నటిభక్తి [illegible] ముగా రా
జాజ్ఞగైకొని గజముపై [illegible] తో
పూర్వ మేగుచు [illegible] యేకాదశి [illegible] యూరికి వె
లుపలంతయు చాటించుచుండెను. అట్టిసమయమున రుక్మాంగద మహారాజు
మోహావేశముగొన్న మోహిని [illegible] నుండుటను వల
యు చిహ్నములచే దానిసశోసిరము [illegible] ఏకాదశీద్వాదశీ
యనువివరములకు [illegible] హరిహరీ యని
దానివిడిచి నేలపైబడి [illegible] మూర్ఛనొందెను. ఆసమయమున తెలిసిన మోహిని [illegible] యీ
తని వంచించవలయునని తలంచి దగ్గర [illegible] కట్టిగ ఆలింగనము జేసి
ఓస్వామీ! నేనే [illegible] న్యాయమా యని
చెయిబట్టిలాగెను అంత రాజు [illegible] జూచి [illegible] నాయుందు
కరుణించి నాతపంబులొ [illegible] నన్నును [illegible] సవరించి
యుంచుమని వేసుకొన్న రాజుపైబడి గట్టిగ చేతులు జేర్చి రాగమ్మని
యీడ్చి నన్ను శయ్యపై జేర్చి [illegible] నన్ను దూరార్చి ఆవల

వ్రతముగూర్చి తపముచేయుమని వేడగా రాజు వొల్లక యుల్లమునఁగోప
మల్లికొని పల్లవాధరిని జూచి మూఁడు దినంబులు నీముఖము నేజూడ
నొల్లనని చెప్పగా నామోహనకృత్యము మోహిని రాజునుజూచి ఓరాజా
సత్యశౌచ శిఖామణి నే చెప్పినట్లు వినెదనని చెప్పి యిప్పుడు యిట్టి తప్పి
బ్బులాడుచున్నావే యిదిన్యాయముగాం నాకిచ్చిన ప్రమాణప్రకారము
నాకువలయు వరంబు లిప్పుడు ఇమ్మనియుండగా అట్లేని కేదికావలయు
నన్నను వాటినొసంగెదను నేడుమాన నాయింతి చింతజేరి ఓకాంతుడా,
నన్ను గంతుకేళి నేలింప నాకుయిష్టపరము యిమ్ము యిమ్మా యని
యడిగిన నారాజుజూచి ఓసీ, నీవు నన్ను మదనకేళిగూడు వరమునప్ప
మడిగితివేని తీర్చనిచ్చెదను యింతమాత్రము ఒనగూడదని బల్కిన
బల్కులువిని అక్కల్కి యేమియుందోచక ఈరాజు మోసపోడని తెలిసి
యొద్దియుపాయమని కొంతతడవు నాలోచించి ఓ రాజా! నీవు మను
నీతిననుసరించి సత్యశౌచముల గమనించి విష్ణుపూజల మించి వ్రత
ముల పరిశీలించి పెద్దలపోషించి ప్రజలననుసరించి మాట తప్పనివానికి
నాయందు జేసిన ప్రతిజ్ఞ మరచి మాదు బల్కుట న్యాయమా
యని మందలించిన యామాటయానను గాంచి ఓసి, నట్ల క్రీడ నలుపు
టలుమాని తక్కినవాటికి నొడంబడెదనని చెప్పిన వినక నావ్రత భం
గముచేయ నీకు న్యాయమా ఓరాజా యెంతటి వ్రతము, ఆడినమాట
తప్పక జరుగుటొన్న సత్యవ్రతముకంటె యొక్కడు వ్రత మెందున్నదే
వాక్తదప్పినవానివ్రతమెంత పరిశుద్ధమైనను నిష్ప్రయోజనమని తెలియ
లేవే నీవెరుంగని న్యాయములు గలవే రమ్ము రమ్ము శయ్యపై కొమ్మకొమ్మని
నమ్మిన మోహముతో లాగిన మోహినింగాంచి ఛీ ఛీ విడువుము నన్నం
టబోకుమని కసరి చేతులువిసరి ఆతురమునక్రోసిచాతురముతో లచ్చి
మగనింగూడి ప్రార్థింపదొడంగిన రాజుంగాంచి ఓరాజా, ఇదేటివింత.
యెంతపనికొడంబడితివి నాకొసంగిన ప్రమాణమునకు బదులేదైన నా
కొసంగితివేని యూరకుండెదను లేక మగుడి నిన్నుగూడెదనని చెప్పిన
నక్కామినింగాంచి నీకువలయువాటిది యెట్టిదైనను నడుగుము యిప్పుడే
నొసగెదనని చెప్పిన నది నాయభిప్రాయమునకు బదులుగా నీ కొమా
రుని శిరస్సిచ్చితేగాని విడువను. అటుల నిచ్చితివేని నాప్రతిజ్ఞకు సరికట్టు

కొనిపోయెనని చెప్పినపల్కులు రాజు చెవులకు ములుకులై ఆహా ఇదెంతటినిర్దయురాలు, నాకుగలవాడు నొకడు. వాడు అతి నీతిమంతుడునై పరోపకార కారుణ్యాదిగుణశీలుడు. అట్టివాని శిరము నేనెలయివ్వగలవాడనని దిగులొంది ముఖముకంది చింతలోగుంది యూరకుండెను.

దశమిమంటపమున రాజులందఱు చేతెంచి పురోహితులు మించి గాయకులు వెలసించి వేదవిప్రులు మొగడించి సంతసమందమందమై సుక్షాంగదమహారాజును మొగముజూచిజూచి చాలేమిని ధర్మాంగదుడు అంతఃపురముచేరి తనతల్లి నిజగన్మోహిని నవలోకించి కాలతామసమగుచున్నదని మొగముజూచుచున్నవారలు గావున నీవుశీఘ్రమునచని మజ్జనకుడు రానికారణము లరసిరమ్మమ్మయమ్మాయని నమస్కరించిపలికిన పలుకులువిని నాముద్దుగుమ్మ నెమ్మదిగొన్న మనంబుతో సవతి యింటికేగి పతినింగాంచి అచ్చట జరిగినవృత్తాంతమెల్లవిని చింతలు గైకొని తనసవతింగని ఓయువతీ పతి మాటమీఱుటగాదని తెలివిపొందిన నీతిమతీ నీకిదేమిటిమతి దుర్మదవతి సుగుణవై వెలయుమని చెప్పినసంధ్యావళి పలుకులువిని నేనేమి యట్టి దురాకృతమైన కార్యములకు నొడంబడి వారిమాటలను జవదాటలేను. నాకిచ్చియున్నవరములను మచ్చికతో వేడితినిగాని మరేమిలేదు. అట్టివరమిప్పుడిచ్చుటకు పాలుమారి నామీద ఋణముపెట్టి మారాడకయున్నారు. వినుమమ్మా మును హరిశ్చంద్రుడు పుత్రునివిడచి భార్యను నొకలకొప్పగించి తా నరణ్యము విహరించి వీరబాహునకు వూడిగము లొనరించి పలుకష్టముల చెందిన కారణమేమి సత్యమనెడిశౌచము తప్పరానిదియు యిక్ష్వాకువంశమునకు గానిదము పోరాదనియు క్షత్రియులశౌర్యము విడువరాదనియు ఖ్యాతియగు ధ్వజము నేలపడరాదనియు వారలు చెప్పినమాట తప్పక జరిగిరి. అట్టి కులమున అవతరించినవారిటుల జరుగకయుండినేని అపఖ్యాతిజెంది గౌరవహానిపొందియుందురు. ఇది వారికి తెలియపరచుమమ్మాయని మోహిని జెప్పిన వచనంబులువిని తన యంతఃపురముచేరెను.

అటులవచ్చిన తల్లింగాంచి నచ్చోటవృత్తాంతమెల్ల దెలిసితల్లితో పినతల్లి గృహమునకేతెంచి ఆమెకు నమస్కరించి తండ్రికి వందనంబిడి అయ్యా, మననెయ్యము విడువరాదయ్యా చయ్యనతెమ్ము నాశిరము

నిమ్ము వ్రతముగై కొమ్ము. అని స్వర్గమని చెప్పిన పుత్రునివచనములువిని దిగులుబడి యేమియు దోచకయున్న తండ్రింగాంచి ఓపితా, ఇదేటివెత. ఇది కులమునకు రోత మాకు మాన తాపముత్తాతయగు శిబిచక్రవర్తి పావురమునకై కేటకానికి తన శరీరమునందలి మాంసమును ఇవ్వలేదా అటులచేసి సూర్యవంశమున సత్యమను పేరు ధ్వజమును నిలిపి కాలము గడిపిరి. మానమటులచేయక పెను దీయుట కాదా నాతండ్రీ, నాపిన తల్లిగారికొసంగిన వాగ్దత్తమురీతి జరిపింపవలయు తండ్రికిగల అభిప్రాయమునేపూర్తిచేయుటకు పాలిత తమకుపుత్రుడై జనించినందున నాకేమి గౌరవము మహాపుణ్యకాలమగు ఈవకాదశిపుణ్యదినసమున నాశిరము నిచ్చి నాపినతల్లిని మెప్పించుటచేత మనకులముల గౌరవమున్ను కీర్తియు భూనభోంతరములువెలయు నాకున్ను యెక్కువైన పదవిగలుగును కావున తండ్రీ నాపలుకుల నాలకించి నాశిరము ద్రుంచి నాపినతల్లినిగౌరవించి తమసత్యపలుకులు నిలిపించి ఖ్యాతులు మొలిపించి నీతులు చల్లించి సుశీలవ్రతమును గమనించుమడీయని బలికిన పుత్రుంగాంచి దుఃఖముపో నిచ్చి ధైర్యమవలంబించి చే ఖడ్గమువహించి తనభార్యయగు సంధ్యావళినిబిలని ఝుడియకు పట్టుడి సత్యముగట్టుడి మోహమువట్టుడీ యని దీన వచనములుబలికిన తోక్కులుకి ఝుడియని తనపుత్రుని భద్రముగా గట్టిపట్టుగా పట్టుకొనియె ఇంతలో నా సుకుమారుని మహారాజు ఖడ్గంబుచే వానిశిరము తెగవ్రేయగా శిరము తెగలేక పుష్పదామ మొండు తటాలునపడెను అదిచూచి విస్మయముగొని నారల రాజు రెండవతూరి తలగొట్టనారంభించె నామాత్రమున ఆకాశమున అశరీరివలె సచ్చిదానందనిర్మలస్వరూప గోపదయాళభక్తరక్షకుండేతెంచి ఓరాజా, విడువుము విడువుము నీవుచేయుకార్యములు సమాహాత్మ్యము గంటిమిగంటిమి నీవు మహాసత్యవ్రతుండవు నిభార్య అతిసుగుణముగల పతివ్రతయు కులభూషణియునగు శుభ్రవతియు మేగదప్పని నీపుత్రుండును యుత్తముండు మీరుచేయువ్రతములు మెండుగ యిట్టిదిచూచుట మాకన్నులకు పండు అని తెలిపి ఇదిగోవచ్చుచున్నరత్నఖచితమగు రథముపైనెక్కి వైకుంఠము జేరి సుఖించనయు మహాను యాజ్ఞాపించినప్రకారమున రథమునెక్కి గరుడవాహనునిదర్శించి వైకుంఠమును జేరిరి. నిరతిశయానందమగునిత్య

పదవులంది సుఖంబున దీర్ఘాయుష్మంతులై యుండిరి. గావున లోకము లోన ఇంతులు పతులమాట మీరక వారికి హితవుగా జరుగుచు ఉపచర్యలచేయుచు సదా పతిభక్తిగలిగి దైవముగాభావింప పతివ్రతయను నామమునవహించి లోకులు భూషింప జాలుగువారలై నా సంధ్యావళివొందిన ఖ్యాతియు గౌరవమును విష్ణుసామ్రాజ్యపదవియు జెందుదురు.

సంధ్యావళీ దేవి ప్రభావము ముగిసెను.

---

శ్రీరస్తు.

మహాపతివ్రతామాహాత్మ్యంబను

# స్త్రీ భక్త విజయము.



## ౨. చారుమతీదేవి ప్రభావము.

ఆదికాలమున భూలోకమునందు ప్రసిద్ధికెక్కిన శోణపురమను పట్టణమున వేదాగమనములంది వేదవిప్రుండని పేరువహించి మంచి గుణశీలములనుచెందినకౌండిన్యుండను భూసురుండుండెను. అట్టివుత్తమ బ్రాహ్మణునికి చిత్తశుద్ధియు, నిత్యసేవయు, నిర్మలమతియు, పతివ్రత

యునగు చారుమతియను ధర్మపత్ని గలదు. ఆయింతి ప్రతిదినము ను వుదయముననలేచి శౌచములుదీర్చి స్నానసంధ్యాదులుదీర్చి మగనిగూర్చి పూజలీడేర్చి పాదపద్మముల జేర్చి తనకన్నులొత్తుకొని ఉత్తమ నూమలకు చందనమిడి మంగళములుగొని మంగళహారతిని వంటకముల చేకొని తయారైయుంచుకొని ఉత్తమామునకు మగనికి వుపచర్యలు చేసుకొని వారిచే మంచి విశ్వాసమునుగొని నాయూరంతయు ప్రసిద్ధిజెందుకొని నిండుకాపురము జేసుకొని మంచివిద్యకొని భర్తను పోషించుకొని అతనిని సదా పూజించుకొని మనసు నెమ్మదిగొని సమ్మిన వేడ్కతో బహుకాలము గడుపుచుండెను.

ఇట్టి మహాపతివ్రతయు సుజనమిత్రయు గుణపాత్రయు భర్త పాదప్రీతియునగు చారుమతీదేవి నొక్కనాడు గృహకృత్యములుదీర్చి భర్తను శయ్యపై జేర్చి సురతక్రీడలీడేర్చి తాను నిద్రించుచున్న సమయమున తత్స్వప్నమున వైకుంఠవాసియగు విష్ణుదేవుని భార్యయైన లక్ష్మీదేవి వరలక్ష్మీస్వరూపము దాల్చి యెదుటనిల్చి ఓయమ్మా, మదవతి కులవతి యీలక్ష్మి తెలిసి నీవంటియింతి యెందును గానరాదే. నీపతివ్రతా మహాత్మ్యమును నామనసు నెమ్మదిగొని యింటికి వచ్చితి నన్నుగనుమా, నాపేరువినుమా, నాపలుకులు గైకొనుమా, వినుమా - అని చెప్పనొడంగెను. ఓచారుమతీ, యేను యక్షకిన్నర కింపురుష గరుడగాంధర్వాది దేవతలును, బ్రహ్మాదిమునులును పూజించు సాక్షాత్ వైకుంఠవాసుని సుపత్నియైన వరలక్ష్మి ననుదానను. నిన్ను మెచ్చి యింటికి వచ్చి వలయు వరముల నిచ్చి మచ్చికలు మెచ్చి ముజ్జగములఖ్యాతి వెలసిల్లుదువుగాక గావున ఓచారుమతీ, నీకేదివరము గావలయును నీకిసినోరుముతీరక చేరువై యొసంగెదనని చెప్పినమాత్రమున చారుమతీదేవి లక్ష్మీదేవిం గాంచి మంచి తామరపుష్పములకు నమస్కరించి మనోపుష్పములు సమర్పించి అంగీకరించి శిరమువహించి ఓ దేవి, నాపుణ్యవశమున తొలిజన్మఫలమున గానరాని నీపాదకమలములు నే ప్రత్యక్షముగ కలలోగాంచితిని. ఇంతటిభాగ్యమిచ్చిన నాకు యింతకన్న వేరొండువలయునే, నాకిది చాలునే, నాతపము పండేరనే, నానోముఫలించెనే, నాపుణ్యము సమకూరెనే, యింద్రాదిమునులు గానరాని నీ రూపస్వరూపములును ప్రత్యక్ష

మునగంటినే, నీపలుకులువింటినే, నిన్నుంగైకొంటినే, నీసేనకొంటినే, ఇంతటిపుణ్యఫలం బేదిగల్గును నాయదృష్టము మంచిదికాబోలుగావున ఓ అమ్మా నెన్నునిగునమ్మా పూగొనమ్మా యిమ్మనవణియందు ప్రియము నిచ్చి యిమ్మహి మెచ్చ యిచ్చతో వచ్చి ననుమెచ్చి దర్శనమిచ్చినదే చాలుచాలు అయినను నిన్ను నాయందనుగ్రహించి యిట్లె నాపట్లయెడ బాయక తడబాయక నేనొడంబడ వేడునప్పుడెల్ల నోపల్లవాధరీ మెల్లన వచ్చి నిక్కపుచల్లి దర్శనమిచ్చి యేగుచుండవలయు. ఇదేవరము నాకో సంగతివేవి పరమపవిత్రనైయుండుమని చెప్పిన చారుమతీదేవిం గాంచి వరలక్ష్మిదేవి సంతోషించి నీపట్లవిడనాడని విశ్వాసమును ఆదరణయు కృపయు దయయుగలిగియున్నదానను నీభక్తివిశ్వాసములు నాయుల్లమును చల్లగచేయుచున్నవిగావున నీయందు సదాకాలము నేనువసించి నీదుసిరులవార్పించి మంచిదిచేయ నుద్దేశించియున్నాను గావున నేజెప్పెడిదానినివినుము. నీవట్లు జేయుమదేమనగా, భాద్రపదమాసమునవచ్చు పౌర్ణమీ ముందు శుక్రవారందినముదయముననలేచి స్నానసంధ్యలదీర్చి మడుగులమర్చుకొని యిల్లుశుద్ధిచేసి వాకిళ్లుకడిగి ముగ్గులుంచి నాలుగుకంబములు నిలిపి పచ్చవిడియాకులు గిప్ప మామిడితోరణములుగట్టి రంభాస్తంభములుబెట్టి యిక్షుఖండములుగట్టి వెండిపీటలో పచ్చబియ్యాముతో మంచి ముగ్గులువేయించి శుద్ధముగుపేనునుంచి ఆపై అరటాకునుంచి పచ్చబియ్యము పడి నొక్కటిగాయుంచి దానిపై హస్తముతో జపించి పంచకోణముచేసి భక్తినిడాసి కలశముబెట్టి అందులో స్వర్ణముతోనైనను రజతముచేనైనను తామ్రముతోనైనను నానవెండిప్రతిమనొకటి చేయించి ఆకలశములోనుంచి అందుపై మామిడిచిగుళ్ళను, మేడిచిగురులు, మోదుగవేళ్ళను, వటపత్రములును, రాగిచిగుళ్ళనుబెట్టిఆమధ్య నారికేళముంచి కుంకుమాక్షతలుబెట్టి పసుపు బూసి పువ్వులు జుట్టి నల్లగాజులు నల్లపూసలు చెవ్వాకు మువ్వలుంచి దినుసుకు తొమ్మిదివంతున ఫలహారములనుజేసి అవ్వోచటసమర్చి భోజనములు పదార్థములును పిండివంటలును పచ్చళ్ళు పాయసములును అప్పళములు నిప్పట్లు జేసియుంచి అట్టిఫలములు తొమ్మిదివంతున నియమించి నూలిపోగులు తొమ్మిదివంతున గుణించి తొమ్మిదిముళ్లు బెట్టించి పసుపుచాయబట్టించి

కలశమున కెదుటబెట్టించి కస్తూరి ధూపదీప నైవేద్యములతో తాం బూలాది షోడశోపచారములు గావించి సూత్రము నుధరించి బ్రాహ్మణోత్తముల పూజించి వారలచే ఆశీర్వచనములంది ఆరాధించి పండు ఫలహారముల వృత్తి సువిప్రులకు అర్ఘమిచ్చి తాంబూలదక్షిణ లొసంగి ప్రదక్షిణములుగావించి మిగిలినవారికి బంధుమిత్రులకొసంగి నీవు కుశల మునకెదుట నా రేయి నిలుచుండి నా మొస్సిగ గూడియుండువేని ధన కనక వస్తువాహానాది ఆభోగములు గలిగి పుత్రులను వడసి ఎన్నరాని భాగ్యవతివై మిన్నచుందువని చెప్పి మంచివరము లొసగి అంతర్ధానమై నావరలక్ష్మీదేవి యేగెను

అంత నా చారుమతి నిద్రబట్టి ఎప్పుడు సూర్యోదయమగునోయని మెదురుచూచుచు తెల్లవారగానే లేచి మగనిదగ్గర జేరి అత్తమామల జేరి తన బంధువులతో స్వప్నమందు తానుగన్న కలను వివరముగా వారలతో చెప్పి సంతోషించగ వారతివిస్మయంబంది ఆహా, ఈచారు మతి అదృష్టవశమున స్వప్నమందు కోర్కెలు ఎట్టివారికి గలుగని యిట్టి వర మనుష్ఠించుమని జెప్పినోయిన వరలక్ష్మికియింతటి యిష్టురాలోయని వారందరులు తమలో తాము పొగడుచు దీని పుణ్యమే పుణ్యమని ఎంచుచు అత్తమామలు సంతోషించుచు మిగుల నుప్పొంగుచు నుండ, తమ పురోహితులరావించి గంధాక్షతలిచ్చి భాద్రపద పౌర్ణమి ముందు వచ్చెడి శుక్రవారమెప్పుడని యడుగ వారు రేపు రాబోయెడి శుక్ర వారమేయని నుడివిరి వినుచ వారలువిని ఆనందించి చారుమతి మగని వుత్తరవుపొంది అత్తమామలననుసరించి బంధుమిత్రుల రావించి వల యుసామగ్రులు తెప్పించి పండ్లుకోయించి వరలక్ష్మీదేవిని స్థాపించి వరుస క్రమముగ షోడశోపచారములతో పూజించి తోరణములు గట్టుకొని బ్రాహ్మణపూజలు జేసి దక్షిణ తాంబూలాదులొసంగి పండు ఫలహార ముల బంధువులకు మిత్రులకునుయిచ్చి మగని సంతుష్టిగావించి అత్త మామల మెప్పించి మిగిలిన శేషములతో నను భుజించి సుఖించుచుండెను.

ఇట్లు నతిభయభక్తివినయములతో చేసినపూజ లందికొన్న వర లక్ష్మి ఈచారుమతీదేవి కొరకు ఆకాంక్షగలదియైదానికరుణాకటాక్ష వీక్షణ్యమును ఈచారుమతిపై కొంతచల్లగానే నాచారుమతియింట

బంగారు పళ్ళెరంబులును బంగారుగిన్నెలును బంగారుబిందెలును వెండితో వంటపాత్రలును రత్నములు చెక్కిన పూజాపాత్రలును, మణులు పొదిగిన పూజామంటపములును, పగడస్తంబంబులును, మకరతోరణములును ప్రకాశమానంబులై వెలుగ ఎందుజూచిన రత్నంబులు రాసులు రాసులుగా యుండుటయు, బంగారు టంకములు బారిగా యుండుటయు మేడపై మేడలును, వస్త్రములపై వస్త్రములు, గజతురగసమూహములును, దాసీజనంబులును, సేవకులును, అనేకములుగా గలిగి యెన్నరాని ఐశ్వర్యమున మిన్నుగను తన్ను గనవచ్చిన అన్యులకు క్రన్నన సొమ్ములిచ్చి ఆదరించుటయు అతిథి అభ్యాగతులకు వలయు ఇచ్ఛాభోజనంబులిడుటయు, యుక్తగుపాత్రులకు బీదలనాదరించుటయు వసతుల చేయించుటయు, పెండ్లిండ్లొనర్చుటయు, సత్రములు కట్టించుటయు, చావడీలు నిర్మించుటయు, చలిపందిళ్ళు పెట్టించుటయు, అన్నదానము చేయుటయు, వేదాధ్యయనమును పోషించుటయు జీర్ణాలయముల నుద్ధరించుటయు, దేవాలయములను ప్రతిష్ఠలు చేయించుటయు, గోబ్రాహ్మణుల నాదరించుటయు, శిశువులకు పాలిప్పించుటయు మొదలగు దానముల నుదారత్వముగలిగి ప్రతిదినమున్ను శ్రీలక్ష్మీదేవిని ధ్యానించుచు పతిభక్తిగలిగి భర్తను పూజించుచును అత్తమామల నాదరించుచు యున్న యట్టి పుణ్యవతికి మెచ్చుకొని శ్రీదేవి పుత్రులను పుత్రికలను బడసి యెన్నరాని సంసారము సాగించి సంపత్తిసమేతురాలుగా చిరకాలము జీవించియుండి తుదకు అఖండమైన విష్ణుసాయుజ్యమునొంది ఆ పుణ్యవతి తనను భర్తతోగూడి మరుజన్మములేక నుండెను గావున లోకమున స్త్రీలు తమతమ భర్తలే దైవమని దలచి పుణ్యకార్యములు చేసి సత్యవ్రతములు గలిగి పాతివ్రత్యము దెలిసి నడచుటచే యీ పుణ్యవతిపొందిన ఐశ్వర్యములుపొంది మహాచారపదవులంది వీరిపుణ్యమున మగడున్నపై సాయుజ్యముజెంది యెన్నరాని సుఖంబుననుందురని గౌతమ గార్గేయ శుకశౌనక గౌరకనారద పౌండ్రీక పరాశర వాల్మీకి వసిష్ఠాదులు వక్కాణించియున్నవారలుగావున దీనిజదివి వినిపించిన పుణ్యపురుషులు తమ భార్యలకు యిందుగల రీతిని విన్నవించి వారల హితవుపరచం గోరెదము. అట్టి పుణ్యవంతులగు యువతీరత్నములు మునులమాటలుదప్పక మను

నీతిజారక సోమరితనములేక పతిభక్తి మీరక అత్తమామల మీరక నుండి పతిభక్తియు దైవపూజయుగల్గి చరింపవలయును.

చారుమతీదేవి ప్రభావము ముగిసెను.

శ్రీరస్తు.

మహాపతివ్రతామాహాత్మ్యంబను

# స్త్రీభక్తవిజయము.



## ౮. దేవహూతీదేవి ప్రభావము.

కృతయుగంబున త్రిమూర్తులలో నొకడగు బ్రహ్మదేవుని యను మతంబున ప్రజలను సృష్టిజేయుటకొరకై కర్దముఁడను మునిశ్రేష్ఠుడొక్కఁడు సరస్వతీనదీతీరంబున బదివేల దివ్యసంవత్సరములు తపము గావించె నట్టితపఃప్రభావంబున నాగర్దముండు స్వాయంభువ మనువు కూతురగు దేవహూతిని వివాహము జేసికొనెను. అంతట యా దేవహూతీదేవి పరమేశ్వరునకుం బార్వతీదేవి ఉపచారము జేయునటుల త్రికరణశుద్ధిగా పతియే దైవంబనిభావించి ఉపచారముసేయుచు నతనికి బ్రియము బుట్టునట్లు మృదుమధుర వాక్యంబుల బలుకుచు నతనిమాటల

కర్దమాడక, కామ క్రోధ లోభ మోహ మదమాత్సర్యములను నారు గుణములం జేరక శమదమాది సుగుణంబులచే నెప్పుడు తన ప్రాణనాథుని కనుకూలంబుగ నడచుచుండెను.

ఇట్లు అహోరాత్రములు పతికి నుపచారంబు చేయుచు పతిని పరబ్రహ్మస్వరూపంబుగ ధ్యానించుటవలన మిక్కిలి కృశించి శరీరమునందు కాంతిహీనమైనను దృఢము లేక బలహీనముగా నుండుటచే నట్టి భార్యం జూచి మిక్కిలి జాలిం బొంది కరుణారసాంచితాత్ముఁడై యోసతీ, పతి నగు నన్ను దైవసమానముగా భావించి రేయింబవలు త్రికరణశుద్ధిగా బూజించుచును తదేకధ్యానంబున నుండుటవలన మిక్కిలి బడలితివి. నిర్మలమగు మనస్తోడం గూడిన నీభక్తికి నేను సంతోషించితిని నీకైంకర్యంబున సార్థకంబయ్యె. గావున నిష్టమైన వరంబు లిచ్చెద కోరుమని కర్దమునకు పల్కగా నా దేవా, కామక్రోధాదులం గూడి క్షణభంగురంబగు నీదేహంబు గ్రహించి సంసారమునం బడి జననమృత్తిఁబొందు నుపాయమెఱుంగక విశేషమాన్యుఁడై నేను నీవు నాయది నీయది యను భేదభావంబుఁబొంది నానావిధంబుల వలయు నీజీవుండు నెట్టి మహాత్ముని భజనంబున పునరావృత్తిరహితంబగు బ్రహ్మానంద పదవిం బొందునో యే పుణ్యపురుషుని సాక్షాత్కారోపదేశంబను దావాగ్నివలన నీషణత్రయంబులను యడవుల దహించుచునో యేపుణ్యపురుషుని పదారవిందములు దర్శించినమాత్రంబున భవబంధంబు లెడబాయునో యెవ్వాఁడు సచ్చిదానంద స్వరూపుఁడో ఎవ్వాఁడనంతుఁడో యట్టి పరబ్రహ్మంబు నాకడుపునం బుట్టునట్లు వరంబిమ్మని దేవహూతి వేఁడె.

ఇట్లు వేఁడగా నాకర్దముఁడు నట్టిపతివ్రతాశిరోమణింగని కాంతా, నీవిట్టి విజ్ఞానస్వరంబగు వరంబుఁగోరితివి. ఈ ప్రశ్నంబు వినుటవలన నాకును శ్రవణానందంబయ్యె. బ్రహ్మాదులకైన నలవిగాని సత్ఫలంబులఁ గోరితివి. అట్లే కొన్నిదినంబులలో నిగమగోచరుండును, ప్రణవస్వరూపుఁడు నగు భగవంతుండు నీకుం బుత్రుండై పుట్టు. నతనివలన దత్త్వోపదేశంబులవిని సాయుజ్యపదవిం బొందెదవని వరంబిచ్చె నంత నా దేవహూతి దేవికి ప్రణవస్వరూపుండును, నాదబిందుకళాతీతుండును నిరపతీసుఖదాయకుండునగు విష్ణువు కపిలుడనునామధేయంబుతో బుట్టె.

నట్టి పుత్రుని పరబ్రహ్మంబని యెఱింగి సాష్టాంగదండప్రణామం బాచ
రించి యనేకవిధంబులం బొగడి యతనితో దేవహూతి యిట్లనియె.

దేవా, నీకు దండ్రియు నాకుం బ్రాణేశ్వరుండు నగు కర్దమప్రజా
పతిచే తత్త్వలక్షణం బెఱింగి జరామరణవర్జితంబును భవభయ నివార
ణంబునగు కైవల్యపదవిం జేరునట్లు నాకొక్క వరం బిచ్చె గాన నట్టితత్త్వ
లక్షణంబు వేఱు వేఱు నెఱింగించి కృతార్థురాలుం జేయుమని ప్రార్థింప
గా నా కపిలుండు తల్లీ బుద్ధికి గోచరంబగునట్లు విన్నవించెద సావధా
నవై వినుమని యిట్లు చెప్పందొడంగె.

ఆత్మ యాత్మస్వరూపం బెఱింగింతు వినుము. పరంజ్యోతియు
ననాదియు నగు పురుషుండు పరమాత్మస్వరూపుండు, గుణరహితుండు
ప్రకృతిగుణవిలక్షణుండు, ప్రత్యక్స్వరూపుండు, స్వయంప్రకాశుండు,
నట్టి యాత్మ ప్రకృతింబడసి మాయాస్వరూపం బగు నీ ప్రపంచముతో
నెప్పుడు సంయోగంబునొందు నప్పుడు గుణత్రయాత్మకుండగు. వాడే
జీవాత్ముడనంబడు నట్టి జీవుండు పృథివ్యప్తేజోవాయురాకాశంబులని
యెడు పంచభూతంబులంగూడి దేహియై సంసారబద్ధుండై పరతంత్రుం
డునై తనకుదాను వర్తింపనోపనది కోటియు లేక పరిభ్రమించు
చునుండు. కర్తృత్వంబులు ప్రకృతివిలక్షణుండైన పురుషుని జీవనియు
నెఱుంగవలదు. జీవుని దేహతత్త్వం బెఱింగింతు వినుము: తల్లీ, త్వక్కు
చక్షువు, శ్రోత్రము, జిహ్వ, ఘ్రాణము అను జ్ఞానేంద్రియములైదు
ను, వాక్పాణి పాదపాయూపస్థలనెడు కర్మేంద్రియములైదును, ప్రాణా
పానవ్యానోదాన సమానంబులను వాయువులైదును, శబ్ద స్పర్శ రూప
రసగంధంబులను విషయంబులైదును, మనసు, బుద్ధి, చిత్త, అహంకార
ములను నంతఃకరణములు నాలుగుంగూడి యిరువదినాలుగు తత్త్వంబు
లనంబడును. ఈశ్వరుండు సత్త్వగుణప్రధానంబైన మాయతోడఁగూడి
తమోగుణప్రధానంబగు మాయను వీక్షించెను. తమోగుణప్రధానంబై
మాయతోడంగూడిన చైతన్యంబువలన సాత్త్విక రాజస తామసంబులను
త్రిగుణాత్మకంబగు నాకాశంబుపుట్టె. అట్టి యాకాశవిశిష్టచైతన్యంబు
వలన త్రిగుణాత్మకంబగు వాయువుపుట్టె. ఆ వాయువిశిష్టచైతన్యంబు
వలన త్రిగుణాత్మకంబగు తేజస్సు పుట్టె. తేజోవిశిష్ట చైతన్యంబువలన

త్రిగుణాత్మకంబగు జలంబుపుట్టె జలవిశిష్ట చైతన్యమువలన త్రిగుణాత్మకంబగు పృథివిపుట్టె నివి పంచీకృతభూతంబులనియును, సూక్ష్మభూతంబులనియును, తన్మాత్రలనియును చెప్పబడును. త్రిగుణాత్మకంబులగు సూక్ష్మభూతములందు ఆకాశముయొక్క సాత్వికాంశమువలన శ్రోత్రేంద్రియంబులును, వాయువుయొక్క సాత్వికాంశమువలన త్వగింద్రియంబును, తేజస్సుయొక్క సాత్వికాంశమువలన చక్షురింద్రియంబును, బలముయొక్క సాత్వికాంశమువలన జిహ్వేంద్రియంబును భూమియొక్క సాత్వికాంశమువలన ఘ్రాణేంద్రియంబును బుట్టెను. యీ పంచభూతములయొక్క సాత్వికాంశసమిష్టివలన నంతఃకరణంబు పుట్టె యది వృత్తిభేదంబుచేత మనోబుద్ధి చిత్తాహంకారములాయెను. ఇందు మనస్సు చిత్తంబునుంగూడి యొక్కటియగు బుద్ధియు నహంకారమునుంగూడి యొక్కటియగును ఇవి నే సగుణబ్రహ్మసంస్థానంబని చెప్పంబడును. అనాత్మవాటియును ఇరువదియైన తత్వంబును జెప్పెద వినుము.

కాలంబను వానినే పంచవింశతత్వంబని చెప్పబడును. దీనిని గొందరు పురుషనామ్యుండైన ఈశ్వరుని కాలపౌరుషంబును కాలంబని యందురు అందు నహంకారమోహితుండై ప్రకృతినొందు జీవుంకు భయంబెందు ప్రకృతిగుణసామ్యమువలన వర్తించి నిర్విశేషుండగు భగవంతుని చేష్టావిశేషంబు దేనివలనంబుట్టునో యదే కాలంబని చెప్పంబడును అదియు జీవరాసులకంతర్గతమై యుండునప్పుడు పురుషుండనియును, వానిబహిర్గతంబై యుండునప్పుడు కాలంబనియును చెప్పుదురు, దీనినే నిర్గుణబ్రహ్మసంసారమనియందురని పల్క నంత నా దేవహూతి దేవా భక్తియోగమును నెఱింగింపుమని వేడగా కపిలుం డిట్లనియె.

తల్లీ వినుము సతికి పతియనువాడే పరమాత్ముండు. అట్టి మగని చరణారవిందములను హృదయమునసనిల్పి నిర్మలమతులై శాంతశమదమాదిసద్గుణములంగూడి మహనీయులగు యోగిజనమువలన పాతివ్రత్యప్రభావమును శ్రవణానందముగ వినుము, సట్టి పతికిజేయు నుపచారకర్మములవలన గలుగునట్టిఫలంబును మరింగోరక సర్వము భర్తృప్రీతియనిభావించి నిష్కామనయై యెవతె చరించునో అట్టిస్త్రీ యణిమాద్యష్టవిభూతులంగూడి యప్రమేయమును సదానందవిభవము నగు కైవ


ల్యపదవింబొందుదు అనన్యమతి యుంజెప్పెద వినుము. చుట్టములు దొంగలు సుతులు మిత్రులు సతీపతులు సంసారకారణభూతములు ధనము లస్థిరములు దేహము లతిచలనములు జనము తృణభంగురము, ఇతరులు కార్యార్థులు కావున నెట్టివారును నిహలోకసుఖము శాశ్వతము గాదని యెఱింగి సదా భగవద్ధ్యానము సేయుచున్న కర్మఫలములం గోరక యుండవలయును. ఇట్లుండువానికి కైవల్యము యఱచేతి వుసిరికాయవంటిది యగునని యని చెప్పగానే నాదేవహూతి పుత్రుంగని దేవా, నా పూర్వజన్మవశమున బ్రహ్మస్వరూపుడగు నిన్ను పుత్రునిగని నీ దివ్యపదారవింద దర్శనము జేసితిని. అంతేగాక నీచే జరామరణ వర్జితమగు నాత్మతత్త్వమును, దేహతత్త్వమును, భక్తియోగమును, పాతివ్రత్య ప్రభావమును శ్రవణానందముగ వింటిని. మోక్షోపాయమునుం గంటినని యనేకవిధముల బ్రార్థించి భక్తిశ్రద్ధలతో పతిభక్తిం జరిపి యిహలోకమున నలవిగాని సంపద లనుభవించి తదనంతరము చిచ్ఛక్తిస్వరూపమగు పరబ్రహ్మమునం దైక్యమయ్యె. కావున నోసత్యభామా, పతులం బరమాత్మస్వరూపముగా భావించి త్రికరణశుద్ధిగా బూజింపుము, సంగరాగములు విడచి యరిషడ్వర్గములం గూడక, నీషణాత్రయములు విడచి శాంతిశమదమాది సద్గుణములం బడసియుందువేని నీ పతులందరు నీకు వశ్యులై యుండుటయేగాక సమస్తవిభవము లందున తూగి సద్గతిం బొందగలవని చెప్పెను. గావున ఇంతులు తమపతులను దైవముగాందలంచి వారికెదురాడక వుచితములే సేయుచు హితములుబల్కుచు గౌరవములు జూపుచు యుండుటే పతివ్రతలకు ముఖ్యమని యెఱుంగవలెను.

దేవహూతిదేవి ప్రభావము ముగిసెను.

శ్రీరస్తు.

మహాపతివ్రతామాహాత్మ్యంబను

# స్త్రీభక్తవిజయము.



## ౧. అనుసూయాదేవి ప్రభావము.

పూర్వకాలమున సప్తఋషులలో నొక్కడగు అత్రిమహాముని త్రిమూర్తులును యత్యాశ్చర్యమునుం బొందునట్లు అనేకదినములు తపము గావించి అన్నియాశ్రమములలో గృహస్థాశ్రమమే శ్రేష్ఠమనిన్ని అట్టి యాశ్రమము సకలధర్మముల కనుకూలమయినదని దలంచి సుగుణవతియును మిక్కిలి సౌందర్యముగలదియునగు అనుసూయ యను కన్యకను వివాహము జేసుకొనెను. అంతట నాయనుసూయాదేవి తనపతిని దైవసమానునిగా భావించి ప్రతిదిన ముదయమునలేచి భర్తపదారవిందముల ధ్యానముసేయుచు తీర్థమాడి పరిశుద్ధమగు వలువంగట్టి, వస్త్రాభరణాద్యలంకారముల నెప్పుడుంగోరక శరీర పోషణమును నపేక్షింపక శుచిర్భూతురాలై మనోవాక్కాయకర్మములను త్రికరణశుద్ధిగా పతిపదారవిందములం బూజించి మగడు లేవగానే అతని అనుమతి వడసి వంటశాలకుంబోయి పతికనుకూలమగు పదార్థముల వంట నియమించి అతిథి అభ్యాగతులం భర్తవిశేష

మునం బూజించుచు ప్రాణనాథుని మాటల కడ్డంబాడక రాత్రిం బగలు నతనిమనస్సునకు ప్రియము బుట్టునట్లు నుపచారంబానర్చు చుండగా నా యత్రిమహాఋషి మిక్కిలి సంతోషించి అనసూయా దేవింగని ప్రాణకాంతా! నీ నిర్మలహృదయమునం జేయు నుపచార ములకు నేను మిక్కిలి సంతోషించితిని నీకిష్టం బెయ్యది దాని నెఱిం గించితివేని యిచ్చెదనని బల్కగా నా పతివ్రత మగనింగని దేవా, దేనివలన పాతివ్రత్యప్రభావంబును, మంచికీర్తియు, నెట్టివారికి నంద రాని మోక్షపదవియుంగల్గునో అట్టిదానిం దెలియజేయుమని ప్రార్థించెను.

అంత నతను సంతోషించి యిట్లు చెప్పదొడంగెను. భగవం తుం డాత్మాకారుండు ఆత్మాకారుండగా ప్రత్యేకరూపమున లింగ శరీరమును బొంది యట్టిశరీరమునందు పరమాత్మయం డగు ఆత్మ తనతోటి జీవాత్మ [illegible] జీవాత్మ నెప్పుడు సంతోషింపజే యుచుండుననగా పరమాత్మ తనకుతానే యెప్పుడును బ్రహ్మానంద ముతో నుండును. స్త్రీలు [illegible] భర్తలే ఆత్మారాములని యంటివా రు గనుక యట్టిభర్తలకు సర్వకాల సర్వావస్థలయందును ప్రేమపూర్వకముగ నెంచి త్రికరణశుద్ధిగా పూజించుచు నెప్పుడు ఆత్మ నిరాకారుండుగను, జీవాత్మ సాకారుండును నగుచున్నవో అట్లు నన్నె సాకారునిగాను, ఆ పరబ్రహ్మస్వరూపుని పరమాత్మని నిరాకారునిగాను భావించుచుండు వేని నీకు త్రిమూర్తులును, పంచభూతములును, సూర్యచంద్రాదులు మొదలుగాంగలవారును మహాత్మ్యమునకు భయపడుచుందురు ఈ లోకము నీకు కరతలామలకము వంటిది యని చెప్పి యామెకు తత్త్వోపదేశము జే యగా నయ్యుపదేశముం బడసి పతిని పరమాత్మస్వరూపముగ ధ్యానిం చుచుండెను. ఇట్లుండగా బ్రహ్మవిష్ణు మహేశ్వరులు లోకనాథులు వాణీ లక్ష్మీ గౌరీ సహితులై మరాళ గరుడ వృషభ వాహనారూఢులై మహా మేరు పర్వతమునకుం బోవుచుండి అది మహాఋషియాశ్రమము సమీ పించగానే నీమిూదుగా పోజాలక నావాహనము లచ్చటయుద్ధుపడి నిలచె. అటుల పోజాలకనుండుటకు కారణం బేమని త్రిమూర్తులు నాశ్చర్య పడుచుండంగా గరుత్మంతుం డప్పుడు స్వామీ! యిది యెవ్వతె [illegible]

పతివ్రతాశిరోమణియుండు యాశ్రమముగా కనబడుచున్నది. అందుచే తనే మేము పోలేనివారమైయున్నాము.

ఇట్టి పతివ్రతభావమునంగలుగు నగ్నిశిఖలు జాజ్వల్యమానమై బ్రహ్మాండకటాహముదరకు వ్యాపించుచున్నవని చెప్పెను. చెప్పగా నంత నా మువ్వురుమూర్తులు మరలి తమనెలవులకుం బోయిరేరి కొన్నాళ్ళకువెనుక వారు అహా పతివ్రతాప్రభావములు యిట్లుండునాయని ఆశ్చర్యపడి మధ్యాహ్నకాలమందు త్రిమూర్తులు నొక్కటిగాగూడి ఆయాశ్రమమునకుంబోయి యామెనుభంగపరచదలచిరి. అట్లువచ్చిన త్రిమూర్తులం గని అత్రిమహర్షి నమస్కరించి యర్ఘ్యపాద్యాది విధులంబూజించి యనేకవిధములం బొగడి దేవులారా ఈదినము సుదినమయ్యె. నాయాశ్రమమును బుణ్యక్షేత్రమయ్యె. నాకు జన్మపావనమయ్యె. మీరిచ్చటనిలచి యీయింటంగల కొలది భుజించి పొండని ప్రార్థించెను. వారును సమ్మతించిరి. వెంటనే యతని భార్యనుంబిలిచి ఓయీ సుగుణభూషణీ త్రిమూర్తులొక్కటంగూడివచ్చి యిట్టి మధ్యాహ్నకాలమున అతిథులై నిలచిరి. కావున షడ్రసోపేతమగు పదార్థములతో నన్నమును వేగిరముగా సిద్ధపరుపుమని చెప్పెను చెప్పగానా యనసూయ శ్రద్ధాభక్తులతో భోజనపదార్థముల నాయత్తముచేసి నిమిషమాత్రమున పతికెరింగించె. నంత యత్రిమహర్షి త్రిమూర్తులను యుచితాసనములం గూర్చుండనియోగించి తానును వారలతోడంగూర్చుండి భార్యను వడ్డించుమని పలికెను. అట్టిసమయమున నా బ్రహ్మవిష్ణు మహేశ్వరు లతనిజూచి మునీంద్రా నీభార్య వివస్త్రయై వడ్డించనేని మేము భుజింతుము లేనియెడల భుజియింపనొల్లమనిరి. తత్క్షణ మతండు భార్యతో వస్త్రహీనాంగముతో వడ్డించుమనియె నంత నా పతివ్రత పతి యనుమతిచొప్పున నట్లె దినుసులతో భోజనపదార్థముల చేతనెత్తుకొనివచ్చి నిర్మలచిత్తమున పంచాక్షరీమంత్రము నొక్కసారి తలచినమాత్రమున నామంత్రప్రధానమువల్ల త్రిమూర్తులు చిన్నబిడ్డలై కావుకావుమని యేడవసాగిరి.

అప్పుడమ్మహాముని యిట్టి చిత్రముగని చోద్యపడుచుండగా దేవా నీముప్పూరు నన్ను మానభంగముచేయ నెంచివచ్చిన వారలేగాని

మనయింట గుడువవచ్చినవారలు కారు వారు కృత్రిమ స్వభావముతో నన్ను పరీక్షింపవచ్చిన వారైనందున వారిట్లు పరబ్రహ్మనుమతమున తమకు తామే బిడ్డలైరి. కావున ప్రాణనాథా దీనికై యాశ్చర్యము పడనేలయని తత్క్షణమున నాశిశువుల నెత్తుకొని యువ్వెబెట్టి యువ్వెరపాపలకు మూఁడుజోలలంగల్పించి వారినందు పరుండబెట్టి జోలపాటలంబాడుచు నిద్రపుచ్చి పిమ్మట మగనికి నన్నంబిడి తానునుం గుడిచె. యిట్లుండగా త్రిమూర్తులభార్యలగు సరస్వతీ, లక్ష్మి పార్వతీదేవి వీళ్ళ ముప్వురున్ను అయ్యో ప్రాణేశ్వరు లిట్టి మధ్యాహ్నకాలమున నత్రిమహాముని యాశ్రమమునకుం బోయివచ్చెదనని చెప్పిపోయిన వారలు యింకను రారైరి. కారణంబేమో మునిపత్నియగు అనసూయాదేవి పాతివ్రత్యమహిమవలన వీరేమైరో, అన్నము నారగింపక నాకంటం జనిరేయని మిక్కిలి విచారగ్రస్తులై యేమియుందోచక గాలిబాటన వ్రేలు నేలవ్రాయుచు చంద్రశేఖరా యీదిన మెవరిమోముజూచితిమో మేమేమిపాపము జేసితిమో యిట్లు పతివిరహమునం బరితపింపవలసివచ్చె యిక నేమిశేయమని డోలాయమానమానసులై యుత్తరోడండ్రగు లక్ష్మి సరస్వతులు పార్వతీదేవి భవనమునకువచ్చి తల్లీ నూమలగు యిట్టి మిడిమిడినెండగాచు మట్టమధ్యాహ్నమున అన్నము నిరయినంగుడువక యిదోవచ్చెదమని చెప్పి అత్రిమహాముని యాశ్రమమునకుంబోయిరి. గావున నిన్ను విచారించితిమేని యవ్వర్తమానము తెలుసుకొనవచ్చునని వచ్చితిమనగానే పార్వతీదేవియు వారలంగనిమీనవలెనే నేనును విచారపడెదను. అతండింక రాకుంచుటకు గారణంబేమో యెరుగనని తత్క్షణమున నొకచెలికత్తెనుబిలచి యోసి విట్టిసమయమున నొక దొడ్డనుపకారము సేయవలయు నదేమన నతివేగముగ నత్రిమహాముని యాశ్రమమునకుం జని యచ్చట త్రిమూర్తులేమిచేయుచున్నారో యేమైరో ఆసంగతి నెరిగి శీఘ్రకాలమున రమ్ము పొమ్ము నిమేలుమేముమరువమని చెప్పగానే నా దేవతాస్త్రీ తటాలున మారువేషముబూని అత్రిమహాముని యాశ్రమమునకుంబోయె.

అట్లుపోగానే అనసూయాదేవి పాతివ్రత్య మహిమవలన ఈ దేవతాస్త్రీయొక్క మాయారూపము మారి తన నిజరూపముకలిగె నంత

నాపతివ్రత ఈమగువంజూచి అమ్మా నీవెవ్వతెవు? ఎచ్చోటనుండి వచ్చితివి? నీవచ్చినకార్యము దెలుపుమనగా యాదేవతాస్త్రీ యామెకునమస్కరించి తల్లీ, నేను త్రిమూర్తుల మహిమ్మలకు సరస్వతీ లక్ష్మీ శర్వాణులు తమపతులు వర్తమానం బెరింగిరమ్మని నన్నుపంపగా వచ్చినదాన నేను పార్వతీదేవి చెలికత్తియను, కావున వారల వర్తమానము దెలియంజేసి మిన్న వేగబంపుమాయని ప్రార్థించెను. నంత నాయన సూయ అమ్మా యిటురమ్ము త్రిమూర్తులుగా నిచ్చటికి వచ్చి నాకు మానభంగము జేయందలచినవారైనందున వారుతముక్కపటస్వభావమునతమకు తామే బిడ్డలైరి ఆబిడ్డలనెత్తి బువ్వపెట్టి యుయ్యేలలంబరుండబెట్టి నిద్రబుచ్చితి సుఖముగ నిద్రించెదరు. వచ్చిచూడుమనగానే నా దేవకన్నియ అత్యాశ్చర్యపడి నీ పాతివ్రత్యమహిమ ఇంతగొప్పదా యని యాశ్చర్యపడి తత్క్షణమున నా పతివ్రత సెలవుబుచ్చుకొని యచటనుండి కదలి తనయుమనోవేగమున త్రిమూర్తుల భార్యలచెంతకువచ్చి యీవర్తమానంబంతయు తాత్పర్యముగా నెరింగించె. నంత నాముగ్గురు దేవతలు యీ మాటవిన్నమాత్రమున క్రూరగ్రహము సోకినవారిచందమున పెనుగాలివలనం గలుగు చుండు వృక్షమువలెం గదలుచు పతివిరహానలమునం బరితపించి ఓ లాయమా నామానసుపై దైవమా మమ్మిట్లనాథలం జేసితివేయని దైవము దూరుచు తత్క్షణమునం గదలి యాదేవతలు ముగ్గురు నత్రిమహాముని యాశ్రమమునకుంబోయిరి. పోగానే యాపతివ్రతాశిరోమణి వారలంగని నమస్కరించి యర్ఘ్య పాద్యాదివిధులం బూజించి యుచితాసనములంగూర్చుండ నియోగించి తల్లులారా, మీదర్శనమాత్రమున నా భవబంధము యీడేరె ఈదినము సుదినంబయ్యె నాజన్మము సుకృతముబొందె. నానోముపండె నావంశముద్ధరించెనని యనేకవిధములబొగడి మీరిచ్చటికివచ్చిన కారణంబేమి యెరింగింపుడనగానే వారు ముగ్గురు నాపతివ్రతామణికి సాష్టాంగముగా నమస్కరించి తల్లీ, నీపాతివ్రత్యమహిమంగానియాడ మాకు నలవియే తల్లి, నీవంటి మహాపతివ్రతముజూచుభాగ్యము మాకునేడుగలిగె. మానోముఫలించె. జన్మపావనమయ్యెనని పలువిధములం బ్రార్థించె యంత నమ్మా మాభర్తల వర్తమానం బెరింగించి కరుణింపవే యనివేడగా నాదేవి తల్లులారా, వారు

ముమ్మూర్తులు కపటస్వభావమున నిచటికివచ్చి నన్ను మానభంగము చేయదలచినందున తమకృత్రిమభావమున తమకుతామె చిన్నబిడ్డలయిరి.

అంత నాబిడ్డల కన్నముపెట్టి యిదే జోలలంబండబెట్టి యూచితి నిద్రించుచుండెవరు వచ్చిచూచుమని చెప్పెను. చెప్పగా నీముగ్గురు నా ముగ్గురు బిడ్డలంగని ఆశ్చర్యపడి విషాదగ్రస్తులై యేమిచేయుటకుం దోచక అనసూయాదేవింగని తల్లి, నీమహాత్మ్యము తెలియంజాలక మా మగలు సాపరాధులై యిట్లయిరి అట్టి తప్పులను క్షమియించి మాభర్తలను మాకుం దయసేయవేయని ప్రార్థించిరి.

అట్లు ప్రార్థింపగా ఆమె మనసుకరిగి యిదెపట్టుడని యా శిశువులను జోలలనుండి వారియొడులం బెట్టె అట్లుపెట్టగా తల్లి, యిట్టి బిడ్డలను మేమేలాగున గొనిపోదుము వీరల మెప్పటిరాగానించి నీకృపాకటాక్షమున మాకుం దయసేయవేయని ప్రార్థించిరి అంత నా పతివ్రతాశిరోమణి భూతదయాపశ్చాత్తాపమును బొంది పంచాక్షరపంజరమునకు జిలుకయగు పరబ్రహ్మము నొక్కపరి అహంబ్రహ్మాస్మి యని ధ్యానించినమాత్రమున నాబిడ్డలు మునుపటివలె త్రిమూర్తులై వెలసిరి. లట్లువెలసి అనసూయాదేవి పాదమునపయింబడి మ్రొక్కి తల్లి నీమహాత్మ్యము నెరుంగంజాలక నిన్ను మానభంగము చేయందలంచి వచ్చితిమి. మాతప్పులనెంచి నీ కృపాకటాక్షమున మమ్ముం గానవేయని పలువిధముల వేడి తల్లి, యుత్తమురాలును పతివ్రతాశిరోమణి యగు నీగర్భమునమేము ముమ్మూర్తము బిడ్డలై పుట్టునట్లు మాకు వరము లొసంగవేయని వేడిరి. అప్పుడా దేవి త్రిమూర్తులారా, నా భాగ్యవశమున మిమ్ముగంటి నా కింతకంటెమించిన సుకృతము వేరొకటియున్నదే. కావున మీవంటివారు నాగర్భమందు పుట్టుటకంటె సాంమ్రాజ్యపదవి లేదు లేదు. అట్లే పుట్టుదురుగాకయని ఆనతిచ్చె. అంత నా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు తమభార్యలతోడ అనసూయాదేవికి నమస్కరించి ఆమెచేత సెలవంది తమతమ వాసస్థలమునకుంబోయి

అంతట గొన్నిదినములకు ఆమె గర్భమందు బ్రహ్మ చంద్రుడుగాను, విష్ణువే దత్తాత్రేయుడుగాను, మహేశ్వరుడు దూర్వాసుడుగాను పుట్టిరి. కాబట్టి సత్యభామా, పతియే దైవమని భావించి త్రికరణశు

ద్ధిగా నట్టిపతిని షోడశోపచారముల బూజించుచు సదా భర్తృపదారవిందధ్యానము సేయుచుందువేని యీ లోకము నీకు కరతలామలకము వంటిదియగు. త్రిమూర్తులను నీవు తలచినమాత్రమున ప్రత్యక్షమగుదురు. ఇహలోకమునందునలేని భోగభాగ్యము లనుభవించి గడకు పరబ్రహ్మానందాబ్ధిలో నోలలాడుచుందువు. అనగా యింతులు తమ పతులను దైవముగాదలచి వారికెదురాడక యుచితములే చేయుచు హితములు బల్కుచు గౌరవములుజూపుచు యుండుటే పతివ్రతలకు సూటియని యెఱుంగవలయు.

అనసూయాదేవి ప్రభావము ముగిసెను.

శ్రీరస్తు.

మహాపతివ్రతామాహాత్మ్యంబను

# శ్రీ భక్తవిజయము.



## ౧౦. అరుంధతిదేవి ప్రభావము.

పూర్వకాలమున దేవపురోహితుండును ఋషులకెల్ల శ్రేష్ఠుండు నగు వసిష్ఠుండను నొక్క మహాఋషిగలడు, అతని వివాహాపేక్షగల

వాడై తనకెవ్వతె భార్యయగునోయని యనేకదినములు తనమనమున డోలాయమానంబగు చింతాక్రాంతుడై యుండి ఋషిశ్రేష్టుండగు మతంగ మహామునికి యొకకుమార్తె గలదనియు నట్టి కన్యారత్నమునకు దగినవరుని వెతుకుచున్నారనియు విని యొక్కనాడు వసిష్ఠమహాముని యాశ్రమమునకుంజనియె. నంత మతంగమహాముని యావసిష్ఠుని యర్ఘ్యపాద్యాదివిధులం బూజించి మునీంద్రా, మీపాదధూళి సోకినమాత్రమున నాయాశ్రమము పుణ్యక్షేత్రంబయ్యె. ఈదినము సుదినంబయ్యె. మీరిచ్చటికి రాగతంబెట్టిదియో ఆనతిండని యంజలిబద్ధుండై నిలచి యడిగె. అడుగగా వసిష్ఠుండు ఓమునికులచంద్రా, నేను వసిష్ఠుడను. దేవపురోహితుడను. బ్రహ్మచర్యాశ్రమవాసుండను కావున తమ ఆశ్రమమునం గన్యకామణియున్నదని నెఱింగి యిచటవచ్చితి నాకట్టి కన్యనిచ్చి వివాహంబొనర్చిన మీకు సుకృతంబగునని ప్రార్థించె. నంత మాతంగుడు వసిష్ఠుంజూచి సంతోషించి యతని వయోరూపలావణ్య శుభలక్షణములకున్ను, సకల పరిపూర్ణత్వమునకున్ను మెచ్చి అరుంధతియను పేరనుఱగునట్టి తన పుత్రికారత్నము నతనికిచ్చి వివాహంబొనర్చి వివాహముకాగానే వసిష్ఠమహర్షి కొన్నిదినము లత్తవారింటనుండి పిమ్మట తన అత్తమామల సెలవుపుచ్చుకొని తన భార్యతోటి తన ఆశ్రమమునకు వచ్చిచేరెను.

అంత అరుంధతీ తనపతిని పరబ్రహ్మ స్వరూపునిగా భావించి మనోవాక్కాయకర్మేంద్రియముల నతని షోడశోపచారముల తృప్తిచేయుచు రేయింబవలు భర్తృపదారవింద ధ్యానముచేతనే ప్రొద్దుపుచ్చుచుండె. అట్లుండు కులకాంతంజూచి మిక్కిలి సంతోషించి తనమనమున నంతఃకరణం బంతకంతకుం గొనసాగగా ఓ సుగుణభూషణీ, నీభక్తికి సంతోషించితి. అమూల్యంబగు వస్త్రములో నవరత్నమయములగు దివ్యభూషణములో, బంగారమో, వివిధోపభోగములో లేక ఏకేమికావలయునో అడుగు మిచ్చెదనని ప్రేమాతిశయం బంతకంతకినుమడింపగా మృదుమధురభాషణములను చారుండై పలికె. పలుకగా నమ్మహాపతివ్రత ప్రాణనాధుంజూచి దేవా, యిహలోకమునంగలుగు ధనకనకవస్తువాహనములును, పుత్రమిత్రబాంధవాదులును, క్షణాభం

గురములగు మెరుపుతీగెలవంటివి. యిట్టి వివిధోపభోగముల నపేక్షించువారెప్పుడు నరకముపాలవుదురుగాక యెన్నిజన్మములకైనను సుకృతముపడయనేరరు. కావున దేవా, ఈజీవునకు ముక్తికలుగు నుపాయమును, నాకనన్యభక్తుడను ధర్మమార్గమునందు వర్తిల్లు నుపాయమును, పాతివ్రత్యాభిమానం బతిశయిలు నుపాయమును నాకుం జెప్పవే యని ప్రార్థించె. నట్లు ప్రార్థించు వల్లాకిం జూచి యతం డిట్లని చెప్ప నారంభించె. వినవే ప్రాణనాయకీ, పరమాత్ముండగు భగవంతుడు సర్వజ్ఞుడు పురాణపురుషుడు సూక్ష్మమైన అణువుకంటె సూక్ష్మరూపము గలవాడు. సమస్తచరాచరములకు కర్మఫలమునిచ్చువాడు చింతింప నశక్యమయినరూపముగలవాడు. సూర్యుని తేజస్సువంటి తేజోరూపము గలవాడు. అజ్ఞానలక్షణమైన అంధకారముకంటె పరుడు. అట్టి పరమాత్ముడు శిష్టపరిపాలనకొరకును, దుష్టనిగ్రహముం జేయుటకొరకును, ధర్మసంరక్షణము జేయుటకొరకును ప్రతియుగమునందు అవతరించుచున్నాడు. యెవ్వరైతే పరమాత్ముని దివ్యజన్మమును కర్మమును యథార్థముగా తెలుసుకొనుచున్నారో అట్టివారు దేహముచాలించినపిదప పునర్జన్మము నెంతమాత్రమును బొందరు. పరమాత్మునియందే ఐక్యమగుచున్నారు.

కామము క్రోధము లోభము మోహము మదము మాత్సర్యమను నీ ఆరుగుణములను వదలిపెట్టిన పరబ్రహ్మమునందే మనస్సును లీనము జేసినవారై జ్ఞానయోగముచేతం బరిశుద్ధులై ఫలాపేక్షం బొందక యెవరు తన్ను గూర్చి భజింపుచున్నారో అట్టివారికి పరమపదవి కరతలామలకమువంటిది. గుణభూషణీ, కర్మ పలానిదనియు, నిషిద్ధకర్మ పలానిదనియు, కర్మాభావము పలానిదనియు నెరుంగవలయును. ఈకర్మ ఆకర్మనికర్మలయొక్క యథార్థస్థితి తెలిసికొను టావశ్యము. కర్మమునందు కర్మాభావమును యెవరు తెలుసుకొనుచున్నారో మనుష్యులలో శ్రేష్ఠులు. వారే యోగులు వారే సమస్త ఉత్కృష్టమగు కర్మలంజేసినవారు. యెవరికర్మలు కామసంకల్పములు లేనివో, యెవరికర్మలు జ్ఞానమనే అగ్నిచేత దహింపబడుచున్నవో అట్టివారే పుణ్యాత్ములనంబడుదురు కర్మఫలాపేక్షను విడచి నిత్యతృప్తుడై విషయప్రవృత్తిలేనివాడు కర్మమందు ప్రవేశించినవాడైనా అట్టివాడు కర్మజేసిన ఫల

మును బొందఁబోఁడు. కోరికలంగోరక చిత్తస్వాధీనముగలిగి, సమస్తవిష యములయం దభిమానము విడచి తనకు కోరికి దొరికిన లాభమాత్రము చేతనే సంతోషించి ద్వంద్వగుణములకులోబడక మాత్సరము విడచి సిరి అసిద్ధియను నీరెంటియందు సముఁడై కర్మము జేసినవాడు కర్మబద్ధుడు కాడు ఫలాపేక్ష లేనివాఁడై ముక్తుఁడై జ్ఞానమందు స్థిరబుద్ధిగలవాఁడై భగవత్ప్రీతిగా జేయువానియొక్క కర్మవలనిపాపము నిశ్శేషముగా నశించుచున్నది. పూజాపాత్రము బ్రహ్మమె, పూజాద్రవ్యము బ్రహ్మమె, తదారాధన పదార్థము బ్రహ్మమె, పూజసేయుకర్తయు బ్రహ్మమె. బ్రహ్మకర్మ సమాధిచేత బొందదగినఫలమును బ్రహ్మమేయని భావించవలయు జ్ఞానములేనివాడును, భగవద్ధ్యానమున శ్రద్ధలేనివాఁడును, సత్కర్మలయందు సంశయము బొందువాడును, ఇహపరసుఖములను బొందక చెడిపోవును. యోగముచేత కర్మలవిడచినవారి జ్ఞానముచేత సంశయవిముక్తులై దృఢమయిన మనస్సుగలవారికి కర్మలు బంధింపవు కనుక యోసాధ్వీ, నీమనమునంగలుగుసంశయమను మత్తగజకుంభములను అజ్ఞానమనే ఖడ్గముచే చెండాడి యోగము నవలంబించితివేని పరబ్రహ్మానందాంబుధిలో నోలలాడుచుందువు నారీమణీ, కర్మయోగమనియు, జ్ఞానయోగమనియు, యోగములు రెండువిధములు కర్మయోగము చేయువాడు చిత్తశుద్ధిగలిగి, మనస్సును స్వాధీనమందుంచి ఇంద్రియముల జయించి సమస్తభూతములు దానుగానుభావించి కర్మలుచేసి నాకర్మల చేత బంధింపబడదు బ్రహ్మజ్ఞాని కండ్లతో జూచుచు, చెవులతో వినుచు, జిహ్వచేత భజింపుచు, కాళ్ళతో నడుచుచు, నిద్రించుచు, శ్వాస నిశ్వాసములు విడుచుచు, మాటలాడుచు, మూత్రపురీషముల విసర్జించుచు, విషయములను అంగీకరించుచు, కనులుమూయుచు, తెరచుచు, సర్వేంద్రియములునుఇంద్రియవిషయములందు ప్రవర్తించుచున్నవేకానిపరబ్రహ్మమైన తాను యేమియు జేయలేదని చిత్తశుద్ధికలిగి తలచును. యెవరు సర్వకర్మలను బ్రహ్మార్పణముజేసి అశక్తివిడచి అనుష్టింపుచున్నారో అట్టివారు తామరాకులోనీళ్లుఅంటనిరీతిగా పాపము నేమాత్రముంబొందరు. ఫలాపేక్ష విడచి కర్మలు జేయువారు పారమార్థికమైనచిత్తశాంతిని బొందుచున్నారు. యోగికానివాడు కామప్రేరేపణచేత కర్మములుచేసి పాప

బద్ధుడగుచున్నాడు భగవంతుడు కర్తృత్వమునైనను, కర్మలనైనను, బుట్టించలేడు. కర్మఫలసంబంధమును గలుగజేయలేడు. ఇవియన్నియు ప్రకృతివల్ల గలిగినవి. జ్ఞానయోగులు సర్వమును పరబ్రహ్మంబను యెఱుకచే పాపములనశింపజేసి, అట్టిబ్రహ్మమునందే బుద్ధిగలిగి శుద్ధబ్రహ్మస్వరూపులై అట్టిబ్రహ్మమునందే యునికిగలవారై, అందే పుత్కృష్టమైన పదవియని నిశ్చయించినవారై, పునరావృత్తిరహితమైన మోక్షమును బొందుచున్నారు. భామామణీ! లోకంబునంగల సతులు తమభర్తలనట్టిపరబ్రహ్మంబుగా నెంచి నరక హేతువునకు పుట్టిల్లగు కామ్యఫలాపేక్షతో కర్మలంజేయక నిష్కాములై విహితోపచారంబుల పూజింపుచు అట్టిభర్తల మనస్సునకు సంతోషముగ మెలగిరేని, అట్టి యుత్తమస్త్రీలు పతివ్రతాప్రభావంబున నతిశయించియుండుటయేగాక యెట్టిబాధలంబడక స్వచ్ఛందమరణంబున భగవత్పాదారవిందములయందైక్యమగుచున్నారు అనిపల్కె. పల్కగానే యరుంధతీదేవి పులకాంకిత శరీరము యగుచు పరబ్రహ్మం బిట్టిదేయని తనలోతాను ఆశ్చర్యంబును బ్రహ్మానందంబునుం బొంది పతిని పరమాత్మస్వరూపునిగా నారాధించుచుండెను.

ఇట్లుండగా నొక్కనాడు నారదమహర్షి త్రిలోకంబులంగల పతివ్రతలలో యుత్తమపతివ్రత యెవ్వతెయో తెలుసుకొందమనుతలంపున శెనగలంత కొండరాళ్లు యొక్కమూని కెమూటగట్టుకొని వైకుంఠమునకుబోయి లక్ష్మీనారాయణులంగని నమస్కరించి అనేకవిధంబులంబొగడి వారిచే ప్రతిసత్కారంబు వడసి అంజలీబద్ధుండయి యుండె నట్లుండగా నాదంపతులు ఓయినారదా విశేషవర్తమానంబు లేవియైనంగలవేయని చెప్పుమని పల్కిరి. పలుకగా అతడు యీరాళ్ళను వారికిజూపి దాని శెనగలవలె యిచ్చినయెడల తానుభుజించెదనని చెప్పె. నంత నావిష్ణువుచోద్యపడి యూరకుండె. లక్ష్మీదేవిమునీంద్రుంజూచి నారదా! ఎట్టివారైనను రాళ్ళను శెనగలవేచగలరా! యొకవేళ వేచినను అది శెనగలవునా యిది యెక్కడిమాట నాచేతగానేరదనిబల్కె. అంత నారదుండారాళ్ల మూటగట్టుకొని కైలాసంబునకుంబోయి పార్వతీదేవింగని నమస్కరించి యామెచే ప్రత్యుత్థానాభినందనమంది యంతట యారాళ్లను ఆమెకు చూపితల్లీ! నేటిరోజు నేనుచూచిన శెనగలనుతినవలెనని ఆశబడితి గనుక

నీరాళ్ళువేచి శెనగలంజేసి యిచ్చితివేని కమ్మగా నాయాసదీర గరగరన మలి తినెదను. అని చెప్పగా నాపార్వతి యాశ్చర్యపడి ముక్కుమీద వ్రేలు పెట్టుకొనియో రా! ఇదెక్కడవింత మాటన రాదా రాళ్లనెవరైనను శెనగల నగా వేచి యిత్తురా నల్లనెక్కు వలికెక్కు అగునా నిపట్ల సంతనా రాళ్లనత ను ముక్కల మూటగట్టుకొని యాదుర్గాదేవిచే సెలవంది సత్యలోకంబునకుంబోయెను బోయి సరస్వతీదేవింగని నమస్కరించి యామెచే యర్ఘ్యపాద్యాదివిధులం బ్రకటిత సత్కారంబువడసి విస్మితయై రాళ్లమూటవిప్పి యామెకు చూపి ఓ యమ్మా! నేను యెన్నిదినంబులనుండియో వేచిన శెనగలను కమ్మగా నాయాశదీర కరకరనమలి తినవలెనని ఆశపడియున్నాను నాభ్రతుకెప్పుడు త్రిలోకములయందు రాత్రిపగలు నిద్రాహారములును లేక సంచారము చేయుటచేతనే సరిపోవుచున్నది పరమాత్ముండొక్కడుతప్ప తక్కినవారెవరును నాదిక్కులేనివాడను నాయగసాట్ల నేమనిజెప్పుదు. యీదేహమస్థిరము. ప్రాణమోక్షణాభంగురము యెట్టివారికైనం దమ జీవితకాలంబున దేనినైనదిన నాశపడి రేని అట్టిపదార్థంబులు తినితీర్చుటచే మంచిదిలేనియెడల ప్రాణసానకాలంబున నయితెను అట్టిపదార్థంబు మీదనే బుద్ధికలిగి భగవత్పాదారవింద ధ్యానంబును మరిపించుచు అందువలన నట్టివాడు యిహపరలోక సుఖంబులకుజెడి పునర్జన్మంబున నట్టివస్తువై పుట్టునుతల్లీ! కొండరాళ్ళను శెనగలుగా నాకువేచియిమ్మా. సర్మమునదక్కగాతినెదనులనివేడె. అంతనాసరస్వతీదేవిముసిముసినగని దేవా మంచియుపకారముగోరితి యెక్కడనైన సూర్యుండుచంద్రుడగునాచంద్రుడుసూర్యుడగునా! రాళ్ళెక్కడనైన చిటపట శెనగలవలెవేగునా అథవా వేగినను శెనగలగునా యిదెక్కడిమాటయనిచెప్ప అంతనాతపసితల్లి లక్ష్మీదేవియు యీరాళ్ళను శెనగలుగా వేచలేననిపలికె పార్వతియునట్లెసెలవిచ్చె నీవునట్లంటి మీముగ్గురు లోకమునకుతల్లులు అన్నిభూతదయాపశ్చాత్తాపమును పారమార్థిక స్వభావమును గలవారనియు ముగ్గురువేడితి మీనంటివారేచేతకాదన్నప్పుడు మరియెవని నేవేడబోదును యెవరు వేచియివ్వగలరు. కొనకరినననేల నాయదృష్టమిట్టులుండె. యీ శెనగలునాకుప్రాప్తిలేదు. అట్టికుఱకొరతతో కృశించి దేహమును చాలించవలసినవాడను యామెయెదుట నగలమాటలనాడి యంతహా

దైవమాయని లేచి యాసరస్వతీదేవిచే సెలవంది ఋషిశ్రేష్ఠుండును మహనీయుండునగు వసిష్ఠమహర్షి యాశ్రమంబునకువచ్చె.

రాగానే వసిష్ఠమహర్షి భార్యాసహితుండై యతనికిసాష్టాంగ దండప్రణామంబులాచరించి అర్ఘ్యపాద్యాది విధులచే బూజించి మునీంద్రా! మీరు నాయాశ్రమంబునకు వచ్చుటంజేసి యీదినము సుదినంబయ్యె. యియ్యాశ్రమంబు పుణ్యస్థలంబయ్యె. మాకుజన్మరహితంబయ్యె. మీరిచ్చటికివిచ్చేయుటకు గారణంబేమి సెలవిండనుటయునిసుడిగిరి అడుగగానతండుఓపుణ్యాత్ములారా! నామనోవ్యధను యేమని చెప్పుదును (నళినీదళగతజలమతితరలంతద్వజ్జీవిత మతిశయచపలం) యనునట్లు అనేకరాత్రిములు మూడులోకములు దిరిగితిరిగి అలసియలసి గుర్రుడునీళ్ళనై నద్రావుటకుతీరకనాకాలమంతయుంగడపితిఅవయవములు దినదినము మిక్కిలిబలహీనుడయియున్నాను. ఎప్పుడోయేవేళనో నాప్రాణంగుటుకుమనిపోబోవుచున్నది యెన్నాళ్లు బ్రతికినను చావుతప్పదు. నాదేహస్థితి నానాటికి మిక్కిలిబలహీనచేకృశించినది యేచెట్టుక్రిందనో ప్రాణమునువిడచిపెట్టబోవుచున్నాను. యికనేను బ్రతుకననిమిక్కిలివిచారపడినవానివలెదీనాలాపంబులాడుచు తనచెరగునంగట్టినరాళ్ల నయ్యెడవిప్పి చూపించియో పుణ్యాత్ములారా! వీనిని సెనగలువలె వేచియిచ్చితిరేని నాయాకలితీర కడుపునిండ ముక్కలమోయును మీపుణ్యమువల్ల తినుచున్నాను అనిపల్కపలుకగానే వసిష్ఠమహాఋషి యాకొండరాళ్ళుజూచి యబ్బురపడియేమియుబలుకనేరక మిన్నుపైబడినట్లూరకుండె. అంతనయ్యరుంధతీదేవిమునీంద్రా! మీవంటిమహనీయులయనుగ్రహంబు నాకుగలిగియుండ సాధింపరానికార్య మొకటియైనంగలదే యిదుగో మీయిష్టప్రకారముగా కాలించి యిచ్చెదనని భక్తిచెలంగించి యతనిచేయనుమతిబొందితత్క్షణంబునవాకొండరాళ్ళంగైకొని పతిచరణారవిందంబులం డెందంబునను దీనిర్మలచిత్తంబునపంచాక్షరిమంత్రమునొక్కతేపస్మరించి మంగళమునంబోసి చిటపట బొట్టులువిరియవేచి మునివరా యిదే తెచ్చితినని మృదుమధురాలాపంబులనతనిమున్నిడె ఆప్పుడుమునివరుడుప్పొంగినిధిగన్న పేదవోలె బ్రహ్మానందభరితాంతరంగుండై యామెపతివ్రతాప్రభావంబునకు నాశ్చర్యపడి యనేకవిధంబులంబొగడి యాసెనగలనొడంగట్టుకొని తల్లీ నేనుయిక

బోయివచ్చెదనని యామెచే ననుమతింబడసి అచ్చటనుండి తరలి కైలాసంబునకు వైకుంఠమునకును సత్యలోకంబునకు వరుసంజని యా త్రిమూర్తులకును వారిభార్యలకును యీకొండరాళ్ళ సెనగలంజూపె. చూచినంతట నాయాదంపతులు హాశ్చర్యపడి ఔరా భూలోకంబున నింతటిపతివ్రతా శిరోమణులుంగలరా అట్టి పతివ్రతాప్రభావం బెట్టిదిరా, పరబ్రహ్మంబే యట్టియరుంధతీస్వరూపంబున నుండునేమో, అట్లుకాదేని యట్టియలవిగానికార్యంబుసాధింప నెవ్వరివల్లనగు ఈపదునాలుగుభువనంబులసాధింపరానికార్యంబు సాధించుట కట్టిపరమాత్ముడొక్కడుతప్ప తక్కినవారెవరును శక్తులుకారు. అట్లుండగా యాపుణ్యవతిని శుద్ధబ్రహ్మంబనితలంపనెంతమాత్రముసందేహము లేదు అట్టిమహాత్మురాలిదర్శనంబుచేసినజన్మపావనంబగుయామెమహత్వంబుగి తమతమవాహనంబులనెక్కి కదలి మునిశ్రేష్ఠుండగు వసిష్ఠమహాముని యాశ్రమంబునకు వచ్చియతనిచే సత్కృతివడసి యుచితాసనములంగూర్చుండె. అంతట వసిష్ఠుండు కులకాంతయగు అరుంధతింబిలచి ప్రియురాలా! మన పూర్వజన్మపుణ్యవశంబున తమకు తామే మనపై విశ్వాసముగలిగి బ్రహ్మవిష్ణు మహేశ్వరులు మనయాశ్రమంబునకువచ్చిరి. శీఘ్రంబునవచ్చి నమస్కరింపుమని చెప్పె మహామేరుశిఖరంబే తనయింటకొరిగినట్లు మహాసంతోషముతో వచ్చిత్రిమూర్తులకు నమస్కరించి అంజలీబద్ధురాలై నిలచియుండె.

అట్లు నిలచియుండు అరుంధతీదేవింగని లేచి యాముువ్వగల దంపతులు యామె పాదారవిందంబులకు మ్రొక్కి తల్లీ! నీపతివ్రతా ప్రభావంబు నేమని కొనియాడ నేర్తుము. ఆహా ముల్లోకంబుల నెవరిచేతనుంగాని యీకొండరాళ్ళను సెనగలుగా వేచితివి నీదర్శనం బొనర్చిన మాత్రంబున మాంకు జన్మరహితంబయ్యె నీ మహత్వంబు గొనియాడ త్రిమూర్తులగు మాకే తరంబుగాకయుండ యిక నెవరితరమగును అని పెక్కువిధంబుల బొగడి అమ్మా! ఈదినము మొదలు సేవించి నీపదారవిందంబున ధ్యానంబు సేయువారలు దుర్భిక్షంబులుబాసి ఆయుర్వృద్ధియు గలిగియుందురు. అదియునుంగాక పుణ్యలోకంబునుంబొందుదురు. మరియు నిన్నెవ్వరేని దంపతులు వివాహకాలంబున పూజించి మ్రొక్కెరేని అట్టివారు యిహలోకమున అష్టయిశ్వర్యంబులదులదూగి పిమ్మటపుణ్య

లోకంబులబోదురు. అని యామెకు వరంబులొసంగి యామెచేభిక్షంబు
గొని సంప్రీతమనస్కులై యంత నమ్మునికులకంపములచే సెలవుపుచ్చు
కొని అయ్యెడనుండి కదలి తమతమ నెలవులకుం బోయిచేరిరి

కావున సత్యభామా నీవునుఅట్టిఅరుంధతీదేవివలె పతినేదైవంబని
భావించి త్రికరణశుద్ధిగా నతనికిఁ ననేకవిధంబుల నుపచరించి యతనిమ
నస్సుకు సంతోషముఁబుట్టింతువేని లోకంబుననీకసాధ్యంబైనది యొక్క
టియు లేదు. పరబ్రహ్మానందపదవినొసంగఁ బట్టుకొన్న బంగారమువంటిది
పతివ్రతాప్రభావంబుగూర్చియొక్క యితిహాసముకలదు చెప్పెద వినుము
పూర్వకాలంబున బృహద్దుండను నొకమహర్షి కలఁడు అతనిభార్య సరస
యను పేరుగలమహాపతివ్రత ఆమె త్రిలోకంబులుమెచ్చునట్లుపతినిపర
బ్రహ్మంబుగభావించి నిర్మలమైనచిత్తంబుతో నతని ననేకవిధంబులం
బూజించుచు అతనిమాటకడ్డంబాడక మనసుకు సంతోషముబుట్టునట్లు
మెలఁగుచు సదా భర్తృపాదారవిందధ్యానంబుననే ప్రొద్దుపుచ్చుచుండె.

అటుండ నొకనాఁడు యోగపురుషుండొకఁడువచ్చి యతనిచే య
ర్ఘ్యపాద్యాదివిధులంబూజలంది యంత నాబృహద్దుఁజూచి యట్టియా
శ్రమంబునకు చుట్టుప్రక్కలపడియామడదూరంబులో నెక్కడను లేనట్టి
తేనెయరటిపండ్లు తనకుఁ గావలయు నని యడిగె అడిగినంత నతండేమియు
దోచక మిన్నుమన్నుంజూచుచు ఔరా! యిట్టిమహాత్ముండు కోరిననా
పదార్థంబును దెచ్చియివ్వలేనినాతపఃప్రభావంబుండి యేమిలేక నేమియు
నితనలోదానవితర్కించుకొనుచుమిక్కిలివిచారంబునుంబొందగా తత్క్ష
ణంబున నతనిభార్య యావర్తమానంబునువిని ప్రాణేశా! చింతపడవలదు
అని భర్తననుమతిపడసి పంచాక్షరీమంత్రరాజంబు నొక్కసారి స్మరించిన
మాత్రంబున నాఫలంబు లుత్పన్నంబులయ్యె. నంత నట్టిఫలంబులం గైకొ
ని వినయభయభక్తులతో నతనికిచ్చె. ఆమునీశ్వరుండంత నాఫలంబులం
జూచి యానందించి యామె ప్రభావంబునకు మెచ్చి దంపతుల నాశీర్వ
దించి యథేచ్ఛంజనియె.

కావున వదినా మిక్కిలిబుద్ధిశాలివగు నీకువిశేషము చెప్పవలెనే,
పతిపూజనంబువలనంబువలనంగలుగు మహాత్మ్యంబు యిటువంటిది అని
చెప్పగానాసత్యభామమిక్కిలిసంతోషించి తల్లీనాపుణ్యవశంబుననట్టిమ

హాపతివ్రతాప్రభావమును శ్రవణానందంబుగ వింటి. యీదినంబు సుదినంబుగ గంటి, మేలుబోగొంటి నాభవబంధంబులం బోగొట్టుకొంటి నీవంటిపుణ్యాత్మురాలి మహాత్మ్యంబునువర్ణింప నావంటిమూఢులా కలవియె అనగా యింతులు తమపతులను దైవంబుగాదలచి వారికెదురాడనక వుచితంబులేజేయుచు హితంబులుబల్కుచు గారవంబులుజూపుచు యుండుటే పతివ్రతలకు నూటియని యెఱుగవలయు.

అరుంధతీదేవిప్రభావము - ముగిసెను.

శ్రీరస్తు.

మహాపతివ్రతామాహాత్మ్యంబను

# స్త్రీభక్తవిజయము.



## ౧౧. నళినీదేవిప్రభావము.

మూడవయుగమగు ద్వాపరయుగంబునఆదియందునెందుబాగడొందునుందరంబగు దేశాధీశుడైననళుండనువాడుఅపారనీతిమంతుడైవెతలుమాని హితవులుచేయుచు ప్రజలనుగాపాడుచుండు నట్టి నళునకు

నళినియును సుప్రసిద్ధిగలిగియుండెను. ఆబిడ్డ సాముద్రికాశాస్త్రంబున
చెప్పియున్నరీతిని రూపసుందరయౌవనాదిగుణంబులను సరిజేర్చ నొక్క
టిముద్దగా యీయువిదను విరచించి సర్వమునుంచి యలసంపించెకాబోలు
అని యెన్నదగినదై వెలయుచుండెను. ఇట్టిసగుణయాబిడ్డ తల్లిదండ్రుల
చే అతిగారాబంబున పెంచబడుచు శుక్లపక్షచంద్రునివలె దినక్రమంబున
వర్ధిల్లి యుక్తవయస్కురాలై యొప్పుచుండెను. సీతాపుత్రీవంటి మహిమారిన
మతిగలదై నాయువతి సుగుణశోభితయై నందముచ్చటంబు వారెల్ల అంతః
పురంబున ఆనందభరితయై యుండెను.

అట్లుండ రాజాధిరాజులకు రాజపుత్రులు యీబిడ్డకుగలబుద్ధియు
కుశలతయు రూపరేఖలును ప్రతిశీలతయుగమనించిదానిపాణిగ్రహణంబు
ను గోరినవారలనేకులయ్యును వారివారిఅభిప్రాయంబులను దానితండ్రి
యగు నళునికి దెలిపిన రాజపుత్రులంగాంచి ఓరాజశిఖామణులారా! నా
బిడ్డయగు నళిని తాను తనయభిప్రాయమగు పతినివలయుననియేకాలం
బున గోరుచున్నదో అప్పుడు దానికై వలయు ప్రయత్నంబులచే నెరవేర్చ
దురుగాని యీమధ్య నేనైన ప్రవేశించను మీరుకోరియు ఫలంబులేదనిచె
ప్పినమాటలువిని రాజపుత్రులుసిగ్గుచే దిఙ్ముఖమువాడి తమతమనెలవులు
చేరిరి. ఇట్లుకొంతకాలము వెళ్ళగా, నాయింతి కంతుకేళిని హరింపగోరి
దాదులనుజేరి నేను పతినిగోరియున్నానని నాతండ్రిగారికి దెలిపించిరం
డని పనిచిన వారలతిభయభక్తి వినయంబులతో రాజసభకేతెంచి నమ
స్కరించి నళినికిగల విరహతాపంబంతయును దెలిపిన నారాజతిసంతసంబంది
మంత్రిప్రధానసామంతులంగూడియాలోచించి తగువరుండెందున్నాడని
అరయుచుండుసమయమున, యొక్క నాడుసంధ్యావందనజపతపానుష్ఠాన
సంప్రీతుండై దండకమండలుపూని యోగపట్టెచేకొని మేనెల్లవిభూతిబూసి
కొనిరుద్రాక్షసరులనిడుకొని జపమాలకరంబులందిడుకొని వ్యాఘ్రచర్మధ
రుండై సాక్షాత్ శంకరునివలె ప్రకాశమానుండై వెలయుచు మెత్తనితా
మరకల్గినపాదంబులభూమిపైనిడుచు నళరాజసభకేతెంచె. నంతనారా
జెదుర్కొనిపోయి షోడశోపచారంబులపూజించి అర్ఘ్యపాద్యాదుల అం
గీకరించి రాజువెంబడి యుచితాసనముపైగూర్చుండ నియమించి మా
త్కాల్యమహామునింగాంచి నమస్కరించి అంజలీబద్ధుడై ఓస్వామీ! మా

న్నదు దానిమీపాదకమలంబేమి కారణంబున యీభూమికివచ్చెను. నా రాజ్యంబు సఫలంబయ్యెను నాజన్మంబు సాఫల్యమాయెను మాకులం బుపవిత్రమాయెను మాకింత ఫలమెన్నడబ్బినదిలేదు యిదినుంచిదినంబు నాకెంతభాగ్యంబు అని హెచ్చును ప్రత్యుత్సాహంబుననుప్పొంగుచుచరణం బు పూజలందమ్ముచు నమ్మహామునిం గాంచి ఓస్వామీ, తమరాకేమి కారణం బానతియ్యుమని పలువిధంబుల వేడుకొనుచున్నరాజుంగాంచిన మహర్షి ఓరాజాధిరాజా సత్యశౌచగుణాదిరిపుభీకరసమాజవున్నతనరో జా యేనువచ్చినకార్యంబేదియునులేదు అతిస్వల్పంబుఅదినీచేనయ్యెట్టి ది పరోపకారియునగు నీవల్లకాకపోదేను యితరులవల్లనగునా అట్టినిస్వా ధీనమగు స్వల్పకార్యంబును నానగూర్చెదనని యొల్కినమాత్రంబున నాకోరికతీర్చేను నేనుధన్యుండగుదును అని చెప్పినమాటలువిని రాజు యేమియుదోచక సందేహంబుగలవాడై యితనికోరికెలేదన్న యీమహా నికి యెంత కోపంబువాటిల్లునో మనకేమిశాపంబులభించునో యేమగు నోయనియెంచి అట్టి తమఆజ్ఞచొప్పున జరిగెదను కోరికదెలిపించండన నామహాత్ముల్యమహాముని రాజుంగాంచి ఓరాజా! నేను బహుకాలంబు అరణ్యంబుల ప్రవేశించి ఈశ్వరునిదలచి ధ్యానంబుమించియుంటినిగాని మరొండులేదు. అట్టికృత్యయంబులకును సమకూర్చినట్టి వివేకవతియు గుణశౌచంబుగల యువతిచెంతలేక చింతగొని యిందు యేతెంచితిగాని మరొండులేదు. గావున ఓరాజా! నీకొమార్తెయగు నళినీయను చిన్న దాని నాకిచ్చి కన్యాదానపరుండయి ఖ్యాతిహెచ్చిమము దంపతులుగా యొనర్చియుండుమని అడిగిన నమ్మునింగాంచి హేస్వామీ! తమ యి ష్టప్రకారమిచ్చుటకేమి ఆక్షేపణలేదు తాము నాసుదతియందు అంతః పురంబు ప్రవేశించి తమఅభిప్రాయంబు దానికి తెలిపించి దాని అభిప్రా యంబుతాముదెలుసుకొని దానిచేతముద్దుటుంగరంబు తాముగ్రహించి యిటకుదెత్తురేనియాక్షణంబున నకన్నియనిచ్చి వివాహంబుగావించె దనిచెప్పె. అట్లెగాని మ్మునిసత్తము అంతఃపురంబుగని చనునెడ నాతండు అఘోరరూపంబుగలవాడగుటంజేసి తన్ను వరించదను తీర్మానంబుగా న్నవాడయి కొంతదడవు యోచించి మన్మధునితలంచి వాని జేరినమా త్రంబున యెదుట నిలువంబడెను. నమ్మునినామన్మధునిచూచి సంతో

మించి ఓరీ మన్మథా! నీవు నాయందు దయగలవాడై నాకునీవు కొంత యుపకారంబుచేయుము అదేమనగా; నేనుసన్యాశిని, తపోవరుడను, యిహసుఖంబు తెలియనివాడను నీనాయములో జిక్కనివాడను, యిప్పుడు ఈ అంతఃపురంబులోయుండు నట్టియుపకన్యను వివాహంబుచేసుకొన నిశ్చయించి యున్నవాడను నేను యిప్పుడుండు రూపంబును అచ్చటికేగి దానివరియించితినేని అది నన్ను వరియించదు నాకోర్కెలీడేరదు. కావున కొంతసేపటికి నీరూపురేఖావిలాసంబుల నాకిచ్చినన్నంపు దువేని నీపురూపంబున పాణిగ్రహణముం దీఘనత జెందెదను అది నన్నువరించి నాకు సుసుధామంబువైచి ముద్దుటుంగరముంగొనువరకు దయచేయుమని మన్మథుని ప్రార్థించ వాడు సమ్మతించి రూపురేఖావిలాసంబులను నమర్పించి యొప్పజెప్పిదాను శాప్పైయుండెనంతనమ్మహర్షి అంతఃపురంబులోజని రాజసుతంగాంచి ఓనారీరత్నమా! నన్నుగనుమా గైకొనుమా నీపాణినిమ్మా యనినిలిచిన మునీశుంగాంచి నాకన్యారత్నంబు విస్మయంబందిఆహాయిదేటిఅందంబు యెంతటిచందంబుయితనునవమన్మథాకారుడై యున్నాడేయిట్టిరూపవంతుడు పతియగుటతొల్లినోముఫలమనిదలంచి మునిపుంగవుం గాంచి తామెవరు? యెందుకిటువచ్చితిరని యడిగిన నయ్యింతింగాంచి ఓయువతీ! నిన్నువివాహము జేసికొన నెన్నికగొనియుందువచ్చితినినీతండ్రిసమ్మతి దెలిసి నిన్నొడంబడచినిచేతిముద్దుటుంగరముగొనివచ్చితివేని నీకు నాసుతనుయిచ్చి వివాహంబుగావించెదనని చెప్పిపంపిరి. కావునయిచ్చోటికేతెంచితినిఅని చెప్పినమునీశునిమాటలువినిచిరునగవుతో మనసుప్పొంగ రవికెపిక్కటిల్ల మెల్లమెల్లన తనచేతిముద్దుటుంగరముతీసితలవంచినేలవీక్షింపుచు ముసిముసినగవుతో నమ్మునీశునిచేతికివ్వగా నాతండతిప్రియంబున నుంగరంబునంగరంబున నంది అంతఃపురంబువిడిచిబైటవచ్చి మన్మథునిజేరి వానిరూపురేఖావిలాసంబునను వానికి నొప్పజెప్పి తానుమునుపటియట్లమదియయు నిజస్వరూపంబుదాల్చిరాజుగారి కొలువుమంటపంబుజేరి రాజుంజేరి కరంబుమీరి వుంగరంబునిడిరి. అంత నారాజు ముద్దుటుంగరంబుగైకొనితనకొమార్తెచేతియుంగరమని తెలిసి యేమియుందోచక కొంతసడవు యోచించితనకొమార్తనురావించి ఓ ముద్దులపట్టీ నీచేతిముద్దుటుంగరంబుపంపినయీముదుసలవానికినీవు

భార్యయగుదువని తలంచవైతివి నాకు జెప్పిజగుగరాని మనకులంబునకు హానివలవదు గావున నీతని వివాహంబుగావించుట కేలతామసమనియడిగిన తండ్రింగాంచి ఓతండ్రీ! నాచేతియుంగరంబు గొనివచ్చినయతండు యితడుగాడే అతని రూపురేఖావిలాససౌందర్యంబు లెంతో వారికివీరికి చాలా వ్యత్యాసంబున్నది నామొగుటనుంచి నన్నుగోరినయతండీతండు గాడు యిదేమో మోసమని చెప్పిన కొమార్తెను జూచి అమ్మా మునుపు వచ్చి అడిగినవారువీరే యిప్పుడు అచ్చోటికివచ్చియుంగరంబుగొని వచ్చినవారువీరేగాని వేరెవరురాలేదు గాన అడిగినప్పురాదు. నీవు వారిని వివాహంబు జేసుకొనుమమ్మా యని చెప్పెను.

అంత నానళిని కొంతతడవు యోచించి దిగులొంది మనసుకంది చింతనొందుచు తలవ్రాలుదూరుచు దైవంబునునిందించుచు కర్మంబునెంచుచు అర్చుచు నిట్టూర్పులిడుచు కఠినమనసుతో అక్కటా దైవమాయని పేర్చుచు వెతలు మించిమించి తనకుతానే సహించి యిదివిధించివ్రాతయనిదెలిసి తన నోముఫలమనిఅరసి తండ్రింజూచి అయ్యా! తమయిష్ట ప్రకారంబు నన్నాతనికిచ్చి వివాహంబుజేయించుమని చెప్పిన తండ్రినమ్మతించిమంత్రిసామంత్రి పురోహిత బంధువర్గంబులఅనర్గళంబుగ రావించి తలంబ్రాలుచేయించి కొనవ్రేలిముద్దుటుంగరంబులుమొరయభూరి కాహళఘోషంబులుమొగయ గైవారంబులగు పారావారంబుతో శుభముహూర్తంబున లగ్నసన్నిధియందువారంగల్యమందిన మమ్మనినళినికంఠంబునసూత్రంబుదిగిచిన నంత అచ్చోట విజయంబు జేసిన బంధువర్గక్షత్రరాజన్యులును ఈముదిమినిగాంచి ఆహా! ఇదేటివింత యీరాజుయింతటిమాంద్యమును వహించి యింతసౌరూపవతిని యీముసలివానికిచ్చి వివాహంబు చేయించుట న్యాయమేయనియు, మరికొందరు వానియదృష్టమునునచ్చును యీరూపవతియితనిపత్నియగుట యీతనిదెభాగ్యమందురు. అందరుయితనియందు యేదోయొకవిధమైన దేవతాశక్తినిగాంచిరాజుభయంబుజెందితనకన్యకనిచ్చియుండును. అందులోకొందరు యితడు మహానిగనుక రాజును యేదోయొ విధంబున మోసబుచ్చియీకన్యను అంగీకరించుచున్నాడనిపలువిధంబులుగామాట్లాడుకొనసాగిరి.

అంత నాముసిపుంగవుండగు మహాత్మ్యమహాముని రాజుచేసెల

వందిబహుమతులుబొందితనవల్లియగునళినీదేవింగాంచిఓయింతీ, నీవు
నావెంటవచ్చెదవా యిందుండినీతండ్రిగారాబంబునపిల్లలతోఁగూడియా
డుచుపాడుచునున్నవాఁడనియడిగినభర్తంగాంచినమస్కరించి ఓస్వామీ
తామువచ్చుటవదలిపోయినపిమ్మట నేనిందుయుండుటచే నేమిప్రయో
జనంబునాకుఫలంబునిమ్ములందే; నానోఁపువృధాయగుచున్నదే; పాతివ్రత్య
మునకు భంగముగలుగుచున్నదేగాన నేను తమవెంటనడచివచ్చుటకు సంది
యంబులేదు. గావున నన్నుఁగైకొనుమని నమస్కరించినిలుచున్న తమప
త్నింగాంచిమిక్కలిసంతోషముతో అంతరంగంబునుండిఓమానవతీ, నీవు
నావెంబడివచ్చెదన నెదవు నేపోవునది అతి అఘోరమైన అరణ్యంబులే;
నీవుయందుసహించియుండదే; అందుకేమిచేయుదువుఅనిఅడిగినవది
అరణ్యంబు ఘోరమేయయినపతిభక్తిఘోరమహాన;ఓయింతీ, అట్టిఅరణ్య
మున భక్తులకువలయునవియేమియుచిక్కవే, చిక్కునా చిక్కకున్నానరే
ఓ చెలీ, యేనుపండుటాకులుతిని గాలిమ్రింగి నీళ్ళుత్రాగి కాయకసురుదిని
కాలంబు గడుపుచుందును నీవట్లుండనోపుదువా, తామేఅన్నివిధముల
నోపికగలిగియుండనేనెంతమాత్రంబు. అబలా, పెదయరణ్యమున సింహ
ములు, పులులు, పందులు, యెలుగుగొడ్లు, యేనుగులు మొదలగుగొప్ప
మృగంబులును, గండభేరుండాదిబోకలుమొదలగుగొప్పపక్షిసమూహ
ములును, నాగసార, చిలువ మొదలగు పెద్దసర్పంబులు నిండి నిబిడీకృతం
బైనవృక్షములచే చీకట్లుగ్రమ్మ లతలచేమూయబడిన భయంకరముగల
అరణ్యంబున నొకవైపునకూర్చుండి నామనంబునిశ్చింతగాని యీశ్వర
ధ్యానంబుమించిశాపంబుగానింపు నెడనీవచ్చుటనొంటరివైయెట్లుందువు.
ఆహా ప్రాణనాథా, తాము ఇవన్నియు నెడజూపి నన్నువిడచిపోవలయునని
నెంచియుండుటచే నేమిప్రయోజనంబు? మీరేదిచెప్పినను వినను? అడవి
భయమైనను సరే? మృగంబులుమ్రింగినను సరే? పక్షులుకీల్చినను సరే?
సర్పంబులుగరచినా సరే? భుజించుటకు అన్నంబులేకపోయినా సరే? త్రా
గనునీళ్ళింకిపోయినా సరే? యెదియెట్లయినను సమ్మతమే? మిమ్ములవదలి
నిమిషమైనను అటు యిటు చెదరను ఇది నిజమని పలికిన ఇంతింగాంచి
ఓసీ, ఇంకొకటిచెప్పెద వినుము నేనుపూజపునస్కారంబులందు ఆశక్తి
గలవాడను అందుకువలయుపుష్పంబులు దెచ్చియిచ్చి పాత్రంబులుశుద్ధి

పఱచి నాకు వలయునుపచర్యలుచేసి, రాత్రిళ్ళునిద్రమాని శైదీకభోజ నంబులు భుజించి మంచుగులయందుపవళించి అంతజాగ్రతగాయుండుట అది చాలాదుస్తరంబు నీవుపసిబాలవు నేనుముసలివాడను. నాతో నీకు కామోపేతులుచేరవు. నేనెందుండ్రోయుండినట్టే వెళ్ళేవాడను. అట్లు నే పోయినపిమ్మట అరణ్యంబున యొంటరిగాయెట్లుండువు యిట్టిదురవస్థల జెందుటకన్న యిప్పట్టణంబున తలితండ్రుల సమీపంబున అతిగారాబంబున సఖిజనమధ్యంబునను త్సాహంబుమీరి నందనవనంబున ఆడుచుపాడుచు వేడ్కలలరుచుయుండుటలుమాని నావెంబడిన చ్ఛాదననిబలాత్కారంబు చేయుట నీకుతగునా అందులకేమియని యడిగిన మగనింజూచి పతిని విడచియుండుయింతులకు వ్రతశీలులేదని చెప్పరిటీ మిమ్ములనువిడచిమీకు వ్రాడిగంబుచేయక పరమసార్థకంబు తెలియక సంసారమాంద్యమువదలి లోకమాయలోమునిగి మత్తురాలైయుండుట యేమిప్రయోజనంబుహే నాధా! లోకంబునందు జన్మంబులోమానుష్యజన్మంబు అతివుత్కృష్టంబనియు చెప్పంబడియున్నది.

అంత స్త్రీయైజన్మించుట అతి పాపమనియు, దానికి మగదుతప్ప యితరపరదైవంబులేదనియునదంతిగావునయింతియైన నేనునుమతినయి పతియందు భక్తియుశ్రద్ధయుగలిగిపతియేదైవమనియెంచి వారినామమే తిరుమంత్రమని ధ్యానించిచరించి రూపమేర్పాటుయందునిలిపినశీలమై పుట్టినింటికినిఅత్తయింటికినిఖ్యాతి దెప్పించి లోకమంతయు తనమేలు గప్పించి నొప్పకీర్తివహించిపతియందు యెడతెగనివ్రతమును ఎడబాయని విశ్వాసమునుగల్గి మెలంగవలయును. ఉట్లుండి తామమాత్రముఅడవికి వెళ్లితపముగావించి ముక్తిబొందుటలు నాకుఅంతకన్నఫలముమీకుండ నేనెట్లువదలియుందును. ఓనాధా! మునుపుశ్రీరాముడు అరణ్యమువెడలినప్పుడు సీత అతనివిడచి ఇంటనేయుండెనా, అడవికివెళ్లినహరిశ్చంద్రుని చంద్రమతి వెంబడించలేదా;వనములుదిరిగిననలునితోదమయంతిఘోరఅడవిలోతిరుగలేదా; కైలాసపతిహిమాద్రియందుతపముచేయబోయినప్పుడు పార్వతి యెడబాసియుండెనాయని మందలించినపలుకులు విని ఆనందముబ్బించి నయ్యింతింగాంచి ఓ మందయానా! ఇప్పుడు నీవు నా

వెంబడివచ్చుటకు సమ్మతించి యున్నదానవుగావున నాయట్లె నీవున్ను నారచీరలుధరించి ప్రమానినగలుబెట్టుకొని జడలుదాల్చి మునిపత్నివై వెంబడియుండుమని ఆజ్ఞాపించిన నంతనాయువతీరత్నము గత్నాభరణములు దీసి ప్రమానిభూషణములుధరించి జరీచీరలు పిడబెట్టి నారచీరలుగట్టి జడబెట్టుకొని మానిపత్నియై మునివెంటనిలువగానాతండు అతిసంతసంబంది ఆ మదవతింగూడి బహుదూరముచని గంగాతీరముగసి అందుతపముగావించెదమని మంచిప్రదేశమగుసంగు మునిరమ్యముగని అందునెలకొని తపమునకు తగునని యెంచి తనభార్యంగూడి తపంబు గావించుచుండెను.

అట్టి తపసియగు తనభర్తకు నలయుపచర్యలుతీర జేయుచు నారి మాటలకుమీరి రాకయున్న తనపత్నింగాంచి దీని పాతివ్రత్యశీలత్వము నుపరీక్షింప యెన్నికగొని సమ్మాని సుకతక్రీడలయందు యెప్పుడును పాలుమారగకయు సదా భక్తిపూర్వకంబుగాను ముసలితనముచేతను చాల ముగదుపుచున్న నాముని శరీరమంతయు పెద్దరోగంబు దెచ్చుకొని ప్రణాంబునచీముగారకిండలు ప్రేలిపడ, పురుగులు ప్రాల, దుర్గంధంబుచాలనీవు దగ్గరజేరగూడనిగబ్బుతోను, అసహ్యముతోను యున్న మగనింజూచి దుఃఖించి ఆహాదైవమా ఇది నాయదృష్టమా యనియేడ్చి తానే నూరార్చి మగని శిరస్సుపై యెత్తిమోసికొని తటాకంబునకువెళ్లి స్నానము జేయించి తనచీర చెరుగుచే శరీరమాద్యంతంబు తడియొత్త చీముదుడిచి తిన్నగ యెత్తి యెప్పటియట్లనెత్తిపైబెట్టుకొని తమవిడిదికిగొని తెచ్చి అడవులదిరిగి కాయగసరుల దెచ్చి మగనికితినిపించి మిగిలినశేషమును అసహ్యములేక తానుభుజించి శయ్యపైపరుండబెట్టి అతనికాళ్ళు మెల్లనయొత్తుచు నిద్రపుచ్చుచు అతనికిగలకష్టంబులు తనదిగాభావించి నారికి బాసయందు బుద్ధితోపనీయక హింతవులాడుచున్న తనపత్నింగాంచి ఆహా! ఇది చాలావుత్తమగుణశీల యనితలచి మఱియునాతముని తానుభుజించెడు పాత్రంబున తనపెద్దవ్రేలు తెగిపడునట్లుజేసెను ఆవ్రేలు వ్రేలాడుమాంసంబుతోనుఅతిదుర్గంధంబుతోను,పురుగులతోను,చీముతోను,రక్తముతోను, నానావిధ బీభత్సంగాపడెను అదిగాంచి నాయింతి ఆవ్రేలిని అటుపారద్రోచి ఆశేషాన్నమును తానుఅసహ్యమనితలచక నెమ్మదిగైకొని భుజించినదిగాంచి మునిశ్రేష్ఠుని మనంబు నెమ్మదిగొని ఇంతాచూచెద

మని నాయింతిని కాళ్ళతోఁదన్ని, మొండిచేతులచేఁగొట్టుటయు, కన్నట్టు దిట్టుటయు మొదలగు విపరీతంబులను చేయుచున్న తనభర్తయందు రోయింపులేక నెపంబులెంచక సంతోషంబుమిన్నక విశేషపుపచర్యలం దేలుచు విశ్వాసంబులు మించుచుయుండెను

ఇట్లు చేయుచున్న తనపత్నియగు నళినియనుదానిం జూచి ఓసీ! నిర్భాగ్యురాలా! నీవెంత పాపివో నే నెరుగను నాశరీరంబుపతిపన్నబంగారంబురీతి నుతికెక్కిన అందంబుఁబోఁడచిందులువారుచున్నది మానిరోగంబులుబలిసి ఇంద్రియవంబులుస్వాధీనంబుతప్పి నడలుమొందై అటునిటు చనుటకశక్తుడై యేమియుండోఁచక జేసిన నీవివాహంబు యెంతావహంబు. ఓసీనికృష్టవతీ! నిన్నంటివచ్చినయారోగంబు యెట్లుపోవును. నేనేమి సేయుదును యూరకుండక నిన్నేల పెండ్లాడితిని. అయ్యోయిది నాగ్రహచారమా, నాకు బ్రహ్మయిట్లని వ్రాసియుండెనేమో నేనెరుగనైతినేయని పలువిధంబుగా దూషించుచున్న మగనికాళ్ళపైబడి నమస్కరించి అయ్యోస్వామి నేనేమిచేయగలను నావల్లనయినంత శరీరకష్టంబు చేయగలను వానివ్యాధినివారణమగునా నన్ను మీరుయేవిధంబునఁ బల్కినా యేమి చేసినామీరుగాని నాకు వేరెవరున్నారు? గావున తాముయెందుయేగ నిచ్ఛయున్నదో ఆయాచోట్ల జెప్పదగేని యేను భయభక్తిశ్రద్ధలతో అచ్చోటికెత్తుకపోయెదనని చెప్పిన మాటలువిని మనస్సున సంతసంబంది నానుదతింగాంచి ఓభాగ్యురాలా! నీవు నన్నుయీఖండంబునంగల యెల్లపుణ్యతీర్థంబుల కెత్తుకపోయి అందు మజ్జనంబుగావించి తెమ్మని చెప్పినవిని అట్లే తనభర్తను భయంబుతో యెత్తి నెత్తిమీదయుంచుకొని రక్తంబులుగాగ చీములొలుక మాంసంబులుబడ దుర్గంధంబులు వీవ సీమె రోయింపులేక గొనిపోయెను. అట్లుపోగా చీకటిక్రమ్మవచ్చెను అంతనొకపట్టణంబుగని అందునివసించిపోదమని ఆపురంబు జొచ్చి వూరేగి యన్నము దెచ్చి మగనికిఁదినిపించి మిగిలిన శేషాన్నంబు తాను భుజించి శయ్యఁ జేర్చియున్న సమయంబున నాతడు ఖిన్నుడై ముఖంబుఁ వ్రేలవేసి చింతనొంది యున్నమగనింగాంచి ఓస్వామీ! తామేమి చింతగొనియున్నారు. నేచేసిన యపరాధమేమియునియడిగె. అందులకాతడు చిన్నదానా, నీవడిగినందున నేమిప్రయోజనంబు నాకోర్కెలీడేర్చవోయెదవాయని చెప్పినమాటలు

విని స్వామీ, నావల్లనయ్యెడు కార్యంబు యెంతకష్టమైనను నెరవేర్చెద
ను నాకనుజ్ఞ యివ్వుండని వేఁడెను. నందునాతఁడు ఓయియువతీ, సేనాకార్యంబు
ను నీతో చెప్పితినేని నీమనస్సునకు చాలా కష్టంబు కలుగునని తలంచుచు
న్నాను అని చెప్పఁగ స్వామీ, నాకు యిష్టమగు కార్యంబు యెవియో అ
వియెల్ల నాకున్ను యిష్టమగు కార్యంబులు తామగుర్తైన రా తమమన
స్సుప్రకారంబు నేను నడచుకొనెదను. కావున అనుజ్ఞ యియ్యండని వేడి
న తెనపత్నింగాంచి ఓలలనా, నేను నిరాకరించంబుగ జెప్పనోపుదునా
అందు నీకు కాంక్షలునోపవే నామనసట్ల జేసెదవా యిది నిజమేనా అని
ముమ్మారు అడిగి తెలిసికొని తనపత్నింగాంచి ఓమదవతీ, ఈపట్టణంబున
అతిరూపరేఖావిలాసవతియగు రంభయో; ఊర్వశియో; తిలోత్తమ
నో; హేమాంగియో యనఁగ నెప్పఁబడు సుందరాంగియగు యొకవేశ్యను
గంటి దాని గన్నమొదలు మనసు నెమ్మదిలేక కామోద్రేకత మీరి
తపించుచున్నవాఁడను ఓసఖీ, దానిసుఖము యెట్లునాకబ్బును దాని నా
కెట్లు పొందనగూడ జేయఁబోయెదవనెను.

అంత నాయువతీరత్నంబు అట్లేకానిమ్మని కొంతతడవు యోచిం
చియేమియు యోచన యొనర్పక ఉపాయంబు నెరయుచును మంచిదికాని
మ్మని తాను ప్రాతఃకాలంబున లేచి దంతశుద్ధిజేసి, తిలకంబుదిద్ది, నా
భోగముదాసి యింటికిఁబోయి దానివాకిట కళ్లాపుచల్లి ముగ్గులువైచి
హృదయంబున నమునుజీ తనవోటనేసికొండెను. ఇట్లు ప్రతిరోజున్ను అతి
అలంకారమగు చిత్రముగ్గులుబెట్టుచువచ్చుచుండెను. యివిదానిపనికత్తె
లుచూచి చిత్రముగ్గులనునిరీక్షించి తనసానియగు దాసితో తెలిపి యీ
బిడ్డను పట్టుటకు యత్నస్తులై యుండిరి కొంకనాడు యీబిడ్డ హృదయా
త్పూర్వంబు నాదాసియింటికేగి పెడసిల్లుచల్లి ముగ్గులచే అలంకరించున
మయంబున మకనగుదాగియున్న దాసి దాసీజనంబులు వేగిరంబునఁబోయి
తనయేలినయగు నాయికసానితో జెప్పిరి. అంత నాస్త్రీంతి అతివేగంబున
వచ్చి యాపతివ్రతాశీలను గాంచి అమ్మా, నీవెవరు? యెందుండియిందువ
చ్చెదవు? నిన్నుజూడ ఇంద్రాణివలెయున్నదే? నీవుచేయుకార్యంబు లుచి
తంబులుగావే మాకింకరులచే తినస్థలురావే నీవు చేయుపనికై ఇంతటి
అమానుష్యకృత్యంబులుగైకొంటివే నావల్లగు కార్యంబులేవే అదిదెల్ప

వేశ్యుని బహువిధంబుల వేడి నిలుచున్న దాసింగాంచి ఓ అమ్మా! సుందర
[illegible] ద్రూపవతీ! [illegible] అమ్మా! [illegible] యమ్మా నాకొకకలి చెప్పెద
నని నిజంబుగ ప్రతిజ్ఞ చేసి పవిత్ర నామంబులుగల మొక్కిక విన్నవించె
[illegible] అమ్మా [illegible] ముల్లె [illegible] చ్చె
[illegible] చేయగా నావల్లి [illegible] దాసింగాంచి తల్లీ! నా భర్త [illegible] వద్ద
[illegible] లవాడు, చతుర్వేదపారాయణుడు, వేదాంతాసికుడు, సకలశాస్త్ర
నిపుణుడు, తపోబలుడు అట్టిమహానుభావుని వివాహంబుగొన్న నా కర్మవశం
బున నాతనికి పెద్దరోగంబు కల్గి శరీరంబు క్షీణించి యున్నవారు. అట్టివారు
నిన్ను జూచిన మోహచిహ్నంబులో దగిలి మిక్కిలి అన్నపానంబులేమా
రి నన్ను జేరి నీరాకగోరి యున్నవారు గావున నాకు పతిభిక్షమిచ్చి పతిమ
చ్చికదీర్చి ఆదరించుట నాకు నలయు గొప్పవరంబు నాపతికిన్ని గతివేరులే
దు గావున అనాదరణ జేయక ఆదరించుమమ్మా యనివేడి నిలుచున్న నళి
నియను యింతింగాంచి అహో యిదేటిమాట యెంత ఆశ్చర్యంబు యీవిం
తయెందుం గానము ఇదే మోహితంబుగా యున్నది తపోమహిమగల సక
లసంపన్నుండగు వానికి పెద్దరోగము వలంబించునా అట్లుండిన నాతనిభా
ర్యతో జెప్పిబంపును నాతనికి కామోద్రేకంబున ఆశగలదా పరస్త్రీగమ
నంబుండునా జితేంద్రియులకది న్యాయమా యిందేమో రహస్యంబున్న
దని దీర్ఘాలోచన జేసి ఓ అమ్మా! నీవు నీ యిష్టప్రకారంబు నిభర్తను యిచ్చో
టికి దీసుక రమ్ము అట్లేగానిమ్మని చెప్పి బంపించెను. అంత నళిని శీఘ్రమున
తనచోటికి వెళ్లి తనభర్తను గంపలో నైచుకొని తలమీద మోసుకొని నా
భోగముదాని యింటివాకిట దింపగానే నామునీశుడు తనభార్యగాంచి
ఓ మడపతీ నివువీధిలో నేయుంకుము నేనునిన్ను పిలుచునపుడువచ్చి నన్ను
త్తుకొని పొమ్మని సెలవిచ్చిన అట్లేనాయునని తలవాకిటయునిలచిన యతం
డు మెల్లన జరిగి లోనికరిగి తలుపు మూసికొని మన్మధునిదలచి వానిరూప
యుగైకొని నవమన్మధాకారుండై భోగముదానియింటిలో ప్రవేశించెను.

అంతనాభోగముది యాసుందరాకారుని జూచి విస్మయంబంది ఆహా
ఇదేటి అందము యింపొందుగానని చంద్రంబు యాతడు ఇంద్రుడో, కుబేం
ద్రుడో, చంద్రుడో, అనిరుద్ధుడో, వెన్నుడో, మన్మధుడో, యను కనులల్లా
ర్పక విస్మయంబంది అట్లనిలచి పట్టువదలక గట్టిగ నతని చేయిపట్టిలాగి

తానశయనగృహంబున నింద్రభోగంబునకు సమమైన భోగావతంసంబ
గు హంసతల్పంబు శృంగారించి కీల్బొమ్మలచే చామరల సురటీలువీవ పల్లి
రంబున హారిగీతులు చెలఁగ తాంబూలంబునకు ద్వారపీఠంబులు నగుడింప
నిందువదనం గానవనమంబుతో నతనిశయ్యపై జేర్చి దృష్టితీసిముద్దిడికౌఁగ
లించి లాలించి ఆహా ఓరి మన్మథుండా నీకుట్టిరూప మిదివరలో నేనెందు
గానకపోతిని నాయదృష్టఫలమున బలాత్కారమునసియింతటిరూపవంతుని
పొందుచున్నాను నేనెంత పుణ్యంబుచేసితినో యనిబట్టి నాదవ్యపురు
షుంగాంచి అయ్యో యింతటి తేజస్వియగు నిన్ను కుష్ఠరోగియగుబల్లసిభా
ర్యకు మనసెట్లునచ్చెను అయినయింతటిజంటగాని నా చేతికొప్పించి దాని
మనసెట్లనెమ్మదినుంచి గాసియున్నది దానిప్రాణమున్న అది అనుభవించు
సుధామృతంబు నాచేతికొప్పగించి నన్ను తృప్తిపఱచిన ఆయింతికి నేనే
మిప్రతివుపకారంబు చేయబోవుచున్నానని బల్మి నయింతింజూచి నవ్వునిచి
రునగ వున్నన్నో శాలికా చినిపడుచున్నజూచుచున్న యీరహస్యము
నుయొవరికి చెప్పవలదు నేనొక కారణమునుబట్టి యిట్టిరూపంబుల నా
భార్యకంటికినమాత్రమగుపడుచున్నా నేగాని మరినేను లేను అట్లుచెప్పవు చెప్పి
తివేని నీతలసహస్రవంకలగునని భయముజూపి నారాత్రంతయు దాని
గూడి మన్మథావేశంబుదీరి తెల్లవారగనే వాకిటవద్దచేరి మునుపటియ
ట్లముసలివాఁడై రోగంబుమీరి హీనధ్వనితో తలుపుదీసి భార్యనుపిలువ
గా నే స్వామీ యిదిగోవచ్చితి హాజరైయున్నానని అతి జాగ్రతగవచ్చి
భర్తనెత్తి గంపలో బెట్టుకొని నెత్తిన మోసి తనచోటికేగెను.


ఇట్లు పూరెల్ల దిరుగుచుయుండు దినంబులందు సోమపురంబున
అధికారియను రాజు న్యాయాన్యాయంబుల గుర్తెరుగక కారణంబు
దెలియక విచారణలేక మాండవ్యమహామునియను పుణ్యాత్ముని పుక్కి
స్తంభమునారోపించి అందులో పీకనిదగిలించియుండిరి. వారు స్తంభమున
తగులుపడి ప్రాణముపోలేక యుండునపుడు యీపతివ్రతాశిఖామణి నా
పురముగుండా పోవుచున్నపుడు చీకటిక్రమ్మి నట్టంబుగ మేఘముగమ్ము
వురుములు మెరుములతో వర్షించ మార్గంబు దెలియక నాపతివ్రతతలయం
దు గంపయుంచుకొని పోవుచున్నపుడు వ్రేలాడుచున్న మాండవ్యమహా
మునిపాదంబులు యీబిడ్డ తలయందున్న గంపకుతగలగా నాలినికి స్తం

భయంబువల్ల ప్రశ్రవణంబు అధికమాయెను అప్పుడు మాండవ్యుడు చూచి ఆ
హా యీ మహాపతివ్రత మహిమ యెంతగలదియని కోపించి తెల్లవారగానే నీ ప్రా
ణము తెగిపోగాకయని శపించెను. అదివిని యీ బిడ్డ నీకులాంగన యీతడు
మహాత్ముడు గాబోలు మనము తెలియక చీకటిలో తత్తరబడి యీలాగు
చేయనైతిమి మనయందేమియు తప్పింపంబులేకుండగా, యిట్లుండ మునలనే
ల శపించనైతివి మంచిది కానిమ్ము నేను శుద్ధపతివ్రతనైతేనేని తెల్లవార
కాదని ప్రతిశాపమిచ్చెను ఇట్లిరువురు చేసిన ప్రతిజ్ఞవల్ల యెనిమిదిరోజులు
తెల్లవారక దిశలు తెలియక లోకము పెంచీకటి క్రమ్మియుండుటను గన్న దేవ
తలు మొదలుగాగల మానవులందరు భీతిల్లి యిదేమొ ముంచుకొనివచ్చెనని తెలి
సి మాండవ్యులవద్దకొచ్చి స్వామీ యీ ఆపదతీర్పుండని వేడిన వారు నా
యందేమియు నేరంబులేదు ఋషిపత్నివద్ద పొందగలవారు యీ పతివ్ర
తారత్నంబువద్ద చేరి అమ్మా త్రిమూర్తులు మొదలగు దేవతలందరున్ను దిశ
లు తెలియక తత్తరించెదరు తెల్లవారునట్లు అనుజ్ఞ యివ్వవమ్మా యని
వేడిన నామె ఓయింద్రాదిప్రభువులారా, యిదేటిమాటలు నేనయి నా
ప్రాణంబులుపోగొట్టుకొందునా ఈన్యాయమునీరెరుగరాయున అమ్మా
లోకంబున నొకరికి ఉపకారమైన యనేకులకు సుఖమయ్యెడు కార్యంబుచే
యుటే న్యాయమని తెలియనే అందరునువచ్చియున్నారము గావునమ్మా
నీకరుణరావమ్మా యనివేడిన దేవతలంగాంచి ఓయిహో యిదేటిమాటయిం
తులకు పతికన్నదైవంబు యిలగలదే అట్టిపతిని యెడబాసియుండుటకన్న
చచ్చుట మంచిమతిగాదే నేను నాపతిని విడచియుండలేనని చెప్పినవిని దే
వతలు మాంగల్యసౌజాతి ఓ స్వామీ తామైననుయిష్టంబులును దేవత
లగు మా మన్నింపగావలెనని వేడిన నాతడు నావల్లకానేరదు నాభార్యవలన
కావలయుగాని మరెవరివలన కానేరదనెను. దేవతలందరు గూడుకొని
మాంగల్యసౌడంబర చూపొని మహాపతివ్రతయగు నళినీదేవినిం దోడ్కొని
మాండవ్యునిసమీపము చేరి యీ యువతిమాంగళ్యసూత్రంబు నిరతంబుండు
నని ఆశీర్వచనంబులు బలుమనివేడిరి నంత నామాండవ్యుడు మనసుకరిగి
ఓయింతీ నీవునుమంగళిగాయై దీర్ఘాయువున వెలసిల్లుమని శాపంబునివర్తిం
చెను అంత నాబిడ్డ మునుపటియట్లు వుదయాస్తమానంబులు గావుగాక
యుని విముక్తంబుచేసిన యంత తెల్లవారవచ్చెను, లోకులందరు దిశలు

తెలిసి తమతమ యోగయాగ హోమాది తర్పణంబులు జేసి సంధ్యలు వార్చిరి

అంత మౌద్గల్యమహాముని తనసుందరియగు నళినీదేవింగాంచి యోసతీ యింతీ నీయంతటిపతివ్రత భక్తిశీలయగు యింతి నెందుంగాన నీకు గల కష్టంబులనియు దలంపక యోర్చి యున్న యోర్పు యెంత వెల గలదు గావున నేను నీయిచ్చ నెరవేర్చెదను నేను కుష్టురోగిని గాను ముసలివాడనుగాను నీకోరికె దెలుపుమన నాయింతి నంతసించి యోస్వామీ తాము నాయందు ప్రీతియుంచి ఐదురూపంబుగల నన్ను గూడి మరుకేళిసాడి సొంపులుమగు దుండవలయు యిదియుగాక నాకు మరుజన్మ మొచ్చెనేని తామే భర్తకావలయు యిదినాయభిప్రాయం బని వరంబులంది సుఖంబున పలుసంవత్సరంబులు సుఖం బనుభవించు చుండి దంపతు లిరువురు వైకుంఠపదవులందిరి. గావున యింతులు లోకంబున నళినీదేవి యుండిన పతివ్రతయు శుచియుశీలంబును భద్రం బును సత్యశౌచంబులుగలిగి ఖ్యాతులుజెంది పతివ్రతలని మెప్పించి మోక్షార్ధమగు కార్యంబులు జేయుచు పతిభక్తిగలిగి మగడేదైవమనినమ్మి జరుగవలయునని యీపుణ్యకథవలన తెలియుచున్నది సకలార్థకము.

నళినీదేవిప్రభావము – ముగిసెను.



శ్రీ ర స్తు.

మహాపతివ్రతామాహాత్మ్యంబను

# స్త్రీ భ క్త వి జ య ము.

## ౧౨. లోపాముద్రాదేవి ప్రభావము.

పూర్వకాలంబునను విదర్భదేశాధీశ్వరుపుత్రికయగు లోపాముద్ర యనుకన్యక మిక్కిలి చక్కనిదియు, సుగుణంబున కాటపట్టయినదియు మిక్కిలి శాంతిశమకంబులు గలదియు భూతదయాపశ్చాత్తాపంబు గలదియు నీతిశాస్త్రవిశారదియు, ధర్మశాస్త్రవిచారణియు, వేదవేదాంతార్థగోచరయునై యంతఃపురంబుననుండి పెద్దలవలన పతివ్రతాస్త్రీల ప్రభావంబు వినుచు తోడిచెలికత్తెలతో సత్కథావిశేషంబుల ప్రొద్దుపుచ్చుచుండెను.

ఇట్లుండగా నొకనాడా రాజసభకు కుంభసంభవుండగు అగస్త్యమహాముని వచ్చె. రాగా జూచి ప్రభువు సింహాసనముపైనుండి దిగి యెదురేగి యమ్మునిం దోడ్కొనివచ్చి యుచితపీఠంబుపై గూర్చుండబెట్టి అర్ఘ్యపాద్యాది విధులం బూజించి కుశలం బడిగి మునికులచంద్రా! మీదర్శనంబున యీదినము సుదినంబయ్యె. మాకు జన్మ పావనంబయ్యె. మా పాపంబు నశించె. మీరిచ్చటికి వచ్చిన కార్యంబెట్టిదో యెరుంగింపుడు మా చేత సాధ్యమైనంతమట్టుకు మీ మనోద్దేశంబు నెరవేర్చెదనని పలికె. పలుకగా నేమునీంద్రుండు భూపాలా! నీవు సత్యవ్రతుండవనియు మిక్కిలి యుదారగుణములు గలవాడవనియు విని నిన్ను నేనొక్క విషయమును యాచింపవచ్చితిని నీవన్నమాట తప్పవలదు, అదేమనగా, నాపితృదేవతలు లొక్కదినము ప్రత్యక్షంబై అన్నా నీవిట్లు అనేకదినంబులనుండి వివాహము నొల్ల బ్రహ్మచర్యాశ్రమమునం దేయుండుకతంబున మాకుం బుణ్యలోకంబు గలుగకున్నది 'అపుత్రస్య గతిర్నాస్తి' యను వేదవాక్యము ప్రకారము పుత్రులు లేనివానికి సద్గతి గలుగ నేరదు. వంశము లవిచ్ఛిన్నముగా నేడవతరమునందు బుత్రుకు పుట్టనిదిగాని మొదటితరము పురుషునికి పుణ్యలోకము కలుగదు. నీవు మా కేడవతరమువాడవు కావున వివాహంబొనర్చికొని

మమ్ముద్ధరింపుమని దీవించి యదృశ్యులైరి. అందుకై నేను వివాహంబు గావించికొని గృహస్థధర్మంబున నుండఁగోరి నీకూతు నడుగ వచ్చితిఁ గనుక దానినిచ్చి పెండ్లిసేసి వేసిన దొడ్డసుకృతంబు గలుగునని పలికె. పలుకఁగానే అట్టి మాటలా రాజు చెవులకు శూలంబులపోలె మూర్ఛాక్రాంతుఁడై భూమిం బడియె నంత మంత్రులు సామంతరాజులు నతనిమూర్ఛం దేలం గునటులు శైత్యోపచారంబు లొనర్చి పల్లకిలో నెత్తిగూర్చుండఁబెట్టి అంతఃపురమునకుం గొనిపోయిరి

పిమ్మట నరేంద్రుఁడు మూర్ఛందేరి యాశ్చర్యపడి వింతరా మంత్రి ప్రధానులారా! సిరుపేదయు వనవాసియు జడదాల్పరియు ముక్కాలికృశీ భూతుండునగు యీబికారి గుబాపడెక్కడ? నా ముద్దుల బిడ్డ యెక్కడ? నక్క యెక్కడ? నాగలోక మెక్కడ యన్నట్లు యీ గోచిబాపడట నా కూతురట పెండ్లి చేయుడనుట బాగుబాగు కొంచమైన తారతమ్యముంగానక యిట్టి వెంగలికూతంగూసె యిట్టివానికి నా కన్యనిచ్చి యేమి చేయవచ్చునని మిక్కిలి కోపోద్దీపితమానసుండై నేరెలుగెత్తి పలికె. ఇట్లు పలుకఁగా నారాజును జూచి నరేంద్రా, నీకిట్టి కోపంబును నిర్లక్ష్యంబగు వాక్యంబుం దగవు.

అతండు మేతిన్మాత్రుఁడైనవాఁడే; యట్టిమునీంద్రుని దివ్యప్రభావంబును జెప్పెదము వినుము. ఇంద్రద్యుమ్న మహారాజును నదగజంబుగాఁబుట్టునట్లు శపియించె సముద్రములోని నీటినెల్లం ద్రాగి యురచేతిలోనికి దెచ్చి గుటుక్కున ద్రావెను వింధ్యపర్వతము యొక్క గర్వమును జూపి సూర్యచంద్రులకు స్వేచ్ఛన సంచారము గలిగించె వాతాపి నానికిపుట్టెటు బుద్ధులన్నట్లు యింత గలిగినేని ముల్లోకంబులు గడగడవణకును. అట్టిమహామునినింత చులకనంబుగా పలుకం బాడిగాదని పలికెను. ఇట్లుండఁగా యీవర్తమానము నారాజపుత్రికయగు లోపాముద్ర విని యుపారంబగు భయంబున సంతోషంబు నుంబొంది తత్క్షణంబున తండ్రి వద్దకు వచ్చి అతనికి నమస్కరింపగా నారాజంబున నతని తొడలపై గూర్చుండి యతనివలన నమ్మునివృత్తాంతం బంతయు సవిస్తరంబుగా వినిఆవెనుక తండ్రీ, మనపూర్వజన్మమున జేసిన వశంబున నమ్మహామునిం బ్రార్థింపక యే మన గృహంబునకు వచ్చె నితండు సామాన్యుడుగాడు పరమతపోధనుడు. యిట్టిమహానీయుండలిగె నేని మనకు బుట్టగతులు గలుగదు. తనకుతానే కన్యార్థియై మనదనంబునకు వచ్చెగావున నతనికి

వన్నిచ్చి వివాహంబొనర్చుము సప్తసంతానంబులు ధరించుటయేగాకమ
నకు ఐహికాముష్మిక ఫలప్రాప్తియుంగల్గు నీవు మొదటి యెట్టికార్యము
నైనం జేతునంటివి ఆడినమాటతప్పితివేని మహారౌరవనరకంబునంబడుట
యేగాక ఇతండలిగి శపించెనేని ఘనవంశంబునిర్మూలంబగు కావున నిట్టి
సత్పాత్రునకిచ్చి పెండ్లిచేయుటకుచింతింపపలదని చెప్పెను. చెప్పగాఅమ్మా
నీవెన్నడు నిట్టి యజ్ఞానంబడవు ఇట్టివికారస్వరూపుండగు బనుగుబాపన
సన్న్యాసిని కాగాతలచితివే తల్లీ. యితడేనా నీకుమరియొవ్వడుం జిక్కడా
యమ్మా యితనిపైయాశవిడువుము నిమనంబునకింపగుచక్కనివరునిం దె
చ్చెదచూడుము అని పలుకగా నాలోపాముద్ర తండ్రీ! ఒక్క యితి
హాసంబుకలదు తొల్లి మాంధాతృమహారాజుకొద్దకు సౌబరియను మహా
మునీంద్రుండరుగుదెంచియారాజపుత్రికలలో నొకదానినితనకిచ్చివివా
హముగావింపుమనట్లు వేడెనంత నాభూపాలుండమునీశ్వరునే చింతాక్రాం
తుండై మునీంద్రా! నాకన్యకలంజూపెదజూడుము వారిలోనెవ్వతెన
నిన్నువరించునేని యాట్టిపుత్రికనిచ్చివివాహంబొనర్చెద వరింపకేనిచిదు
రదృష్టమని తలంచుమని నుడివె అంత నాజడదారి యందుకు సమ్మతించి
యాక్షణంబున నంతఃపురంబునకుంజని యచ్చోట కన్యకారత్నంబుల గను
లారంజూచెనప్పుడాకన్యకామణులు లేబసువు సమ్మునీయునివరించుటచే
మాంధాత తనయభిప్రాయము మేమియుంగొనసాగకుండుటకునగచి యా
పుత్రికారత్నంబుల లేబసువునకాఋషికిచ్చి వివాహంబొనర్చెనని పెద్ద
లవలన వింటిని గావున నేనతనిందప్ప మఱియొక్క డెట్టిమన్మథుండైన
వాని నొల్లనని దృఢచిత్తంబునం బలుకగా తత్క్షణంబున యారాజేం
ద్రుం డమ్మహామునికి పుత్రికారత్నమిచ్చి పాణిగ్రహణం బొనర్చె.

ఆవెనుక నగస్త్యమహర్షి సుగుణంబులు కాటపట్టగు భాగ్యంబుజూచి
మిగుల సంతోషంబునుంబొందె ఆకుమానసముల పర్యంతము నత్తవారిం
టనుండె. లోపాముద్రాదేవియు పెండ్లియైనదిమొదలుకొని తనమగని
భగవంతునిసమానముగా నెంచి పూజింపుచు విశిష్టశుశ్రూషలుం గావిం
చుచు శరీరపోషణంబునందైనను వస్త్రాభరణములు మొదలగు నలం
కారమునందైనను యుపేక్షంబెట్టక యితరసిద్ధమాటలాడక సర్వకాల
సర్వావస్థలయందును భర్తృపదారవింద చింతాతత్పరురాలైయుండె.

నట్లుండగా ఆమునీంద్రుఁడొక్కనాఁడు భాగ్యంబూచిమగువా నీవు నాకుం బాలిని నా యాఁకొను పాలు దాహము నిచ్చి వాయని యడిగె నపు గగా ప్రాణనాథా మీకుఁ ద్రాగుటకుఁ బాలినంతియ్యక మునియ్యా నాతరమే నేను మీపాదపరిచారికను దాననే యనుచు నొక్కని పాత్రంబుఁ దీసి దా నినిండ పాలుబోసి తెచ్చి దంతంబుల హృదయంబున నిడి పరమాత్మ ధ్యానము చేసి తెలచి మోక్షమును నతనిచేతి కిచ్చె నప్పుడమ్మునీంద్రుఁ డా పాలంబు ద్రావి నిత్యానంద నదియుత యంబున సంతసమున నుతులు కొనియాడంబడియె.

అట్లుండఁ గొన్నాళ్ళకు నమ్మునివనిత శీల్లాలింగని కాంతా మనము ప్రదేశంబునకుం బోయిన మునికల తెచ్చినచ్చిన వేనిగమ్మునిబిల చెలియమ్మయుయిదొకదేవా నచ్చెనని యతనితో నడవులకుం బోవ సమయం బయ్యె నట్టిసమయంబున నాజడదారి లోపాముద్రితో యత్తమాముల వద్దికిం జనితమ ప్రయాణం బెరింగించి వారిచే సెలవంది తనయాశ్రమంబునకు బోవు సమయంబున నాపతివ్రత మహాభాగ్యవంతుని పుత్రియై తులలేని భోగభాగ్యంబుల ననుభవించు సుందరియైనను మిక్కిలి జ్ఞానసంపత్తియగుటచే యామూల్యంబగు వస్త్రాభరణంబులం బాసి నారచీరలు గట్టియమ్మునీంద్రునితో నల్లనల్లన పుండ్లకూతురవలె జనెను. అంత కొన్నిదినంబులకు వెనుక నమ్మహర్షి యనుగ్రహంబున నాసురమపతివ్రత గర్భముదాల్చి మహాత్మజోదయుండగు నొక పుత్రునింగనియె. నంతనమ్మహర్షి బ్రహ్మానంద పరవశుండై భావా, యిట్టిపుత్రోత్సవంబునకు అనేక పేలబుషులరు దెంచెదరు. అట్టివారికెల్ల నగసపదార్థసంపన్నంబులగు నన్నము బెట్టితృప్తిపఱచవలయునని జెప్పి అట్లు చెప్పినమాత్రంబున నానా షడ్రసోపేతంబగు నన్నము సాయత్తము జేసి యట్టిమునులకెల్ల భిక్షము బెట్టితృప్తిపఱచె. నంతనమ్మునులందరు పొట్టలుపగులముక్కుల మోయును చక్కగా మెక్కి యాపతివ్రతాశిరోమణి ప్రభావంబునకు మెచ్చి యాశీర్వదించి తమతమ నెలవులకుం బోయి చేరిరి

మఱియొక్కనాఁడా మహామునియాశ్రమంబునకు విపులుండను మహాముని యతని భార్యయగు విమలాంగితో వచ్చె నానావేదవ్యాఖ్యావరులు అట్టిసతీపతుల పాదంబులపైబడి యర్ఘ్యపాద్యాదివిధులం బూజించి

యుచితపీఠంబులం గూర్చుండ బెట్టిరి అంత నావిప్రులాంగి లోపాముద్రం జూచి యోపుణ్యవతీ "లేనిలక్ష్మిలేదని నాకుఁ గాక కలిగినమ్మను అనుభవించుటకేమిచేయు" "క. నెఱి నగుసంపద కలిగియు | నెఱిఁ దాఁగుడువంగ గట్టనిచ్చేర నివానుజూం | డఱిమిఱిచేఁ కిగట్టిన | నెఱిబోమ్మయు కాఁపు నెన్నివిధముల జూడన్" అన్నట్లు శ్లాఘ్యశ్రేష్ఠునికు సుందరవై ఆవమానంబులగు భోగభాగ్యంబులు కలిగియుండియు నాటిరోల్లన దివ్యవస్త్రాభరణ ధనకనకవస్తు వాహనాదుల మరలనాకిచ్చియిట్లు నాగచీరలు గట్టి యలంకారహీనురాలై యుండెదు నాబోటివారికవెవ్వరైన వస్త్రాభరణంబులనిన్ను యడిగెరేని నాకేమి చ్చెదవుఅనిపల్కె పల్కగా నేనాయమ్మ అయ్యోతల్లీ నేనుసంసారహీనురాలై యున్నను మీవంటి పుణ్యాత్ములకృపాకటాక్షంబున నమూల్యవివిధ వస్త్రాభరణంబులు కలిగి యున్నదాన మీకెద్దియిష్టంబగు వాటిని కోరుము కోరిన నిచ్చెదననిపలికె నంతనావిప్రులాంగి పుణ్యవతీ నీసొమ్ములనెల్ల నాకిమ్మని యడిగె నడిగినమాత్రంబున తల్లీ, యిదుగో యీ చెట్టుకొమ్మల నాకున్న సొమ్ములనెల్లఁ దవిలించియుండెద రారమ్ము పుచ్చుకొమ్మని యొక్క చెట్టుంజూపెనంత నావిప్రులాంగి సర్వాభరణాభరితయగు నావృక్షముం జూచి యుబ్బుగపడి యాపరమపతివ్రతాశిరోమణి ననేక విధంబులం బొగడి భర్తలం గూడి తన యాశ్రమంబునకుం జనె.

కావున సత్యభామా, నివికన్నైనని శేశ్వరుని బ్రాణేశ్వరునిగా దలచి పలువిధములగు శుశ్రూషలచే నతనిమనసు మెప్పించియు తనమాటకెదురాడక మృదుమధుర హిత సల్లాపంబుల తననికి ప్రియంబుగావించుచుండువేనిపుడరాప్యత్తరపింతంబగు శాశ్వత బ్రహ్మానందపదవి నీముందుగాంగున ముడిచిన బంగారముపంటికగు లోకులచేసత్కీర్తింబడసి యిహపరలోక సుఖంబులు నొక్కింతయు కొదవలేక యనుభవింపగలదానవు అనిపలికె.

గావున యింతులు లోకమున లోపాముద్రయుండినపతివ్రతయు శుచియు శీలమును భద్రమును సత్యశౌచములు గలిగి ఖ్యాతులు శొంది పతివ్రతలని మెప్పించి మోక్షార్థమగు కార్యములు జేయుచు పతిభక్తి గలిగి మగడే దైవమనినమ్మి జరుగవలయునని యీపుణ్యకథవలన దెలియుచున్నది సకలసార్థకము.

లోపాముద్రాదేవి ప్రభావము - ముగిసెను.

శ్రీరస్తు.

మహాపతివ్రతామాహాత్మ్యంబను

# స్త్రీభక్తవిజయము.

## ౧౩. సావిత్రీదేవి ప్రభావము.

అనేక యుగంబుల క్రిందట మద్రదేశమును పరిపాలించుచుండిన సాళ్వపతియను నొక్కరాజుకలడు అతనికి అశ్వపతియని మఱియొక పేరుంగలదు. అతనికిభార్య మాళవి, అట్టిసాళ్వరాజు అనేక దినంబులనుండి బిడ్డలులేక చింతాక్రాంతుండై 'అపుత్రస్యగతిర్నాస్తి' అనుశ్రుతి వచనప్రకారము పుత్రులు లేనివారికి గతులు లేవుగదా! ఈశ్వరాయని తలంచి యొకనాడు మాళవీ సహితుండై వనంబునకుం జని సురాసురుల కాశ్రయంబగు దృఢమనస్కులై సావిత్రీదేవింగూర్చి తపంబుగావింపగా నాదేవి వారలనిశ్చలితోగ్రతపంబునకు మెచ్చి సంతసించి యాదంపతులారా! మీరిట్లు నిరాహారులై రాత్రింబగలనక యెండవానలకునోడక తపంబొనర్చుటకు కారణంబేమి యెఱింగింపుడనిపల్క, అంతవారలాదేవింగని నమస్కరించి పలువిధంబులుంబొగడి తల్లీ! మేమనేకదినంబులనుండి యనపత్యులై యుండుటంబట్టి నిన్నుగూర్చి యట్టితపంబు గావించెదము. కులశ్రేష్ఠుండును సత్యసంధుండునునగు నొక్కకుమారుని మాకుం దయసేయుమే. యని వేడిరి వేడగా నాదేవివారలంగని యోపుణ్యాత్ములారా! తొల్లియే మీకుపుత్రసంపత్తి లేకుండునట్లు బ్రహ్మదేవునిచే విధియింపంబడియుండ మీకెట్లు పుత్రవరంబిత్తు. కావున మీకుత్రిలోకసుందరియు శాంతశమదమాదిగుణప్రధానియు పతివ్రతాశిరోమణియు నగు నొక్క పుత్రికారత్నంబు గలుగునటుల వరంబిచ్చితి. అట్టి పుత్రికి పాతివ్రత్యప్రభావంబున మీకొక నూర్వురుకుమారులు బుట్టెదరని యానతిచ్చి యాసావిత్రీ యదృశ్యంబయ్యె. అంత కొన్నిదినంబులకు వెనుక మాళవీదేవి గర్భంబుదాల్చి సావిత్రీదేవిం గనియె.

అంతనప్పుత్రి సావిత్రీవరంబునం గలుగుటంజేసి యాశిశువునకు సావిత్రియని పేరిడిరి. సావిత్రి దేవి తలిదండ్రులకు ముద్దుచూపుచు సుకుమారియై జాబిల్లికళలంబోలె మనోహరంబుగ బెరుగుచు చిఱుప్రాయంబుననుండి సుగుణంబుల కాటపట్టగుచును మెలంగుచుండ నబ్బాలికామణి యవ్వనంబుపొడచూప నంత నారాజపుత్రికామణి యౌవనారూఢయై యుండుటకు మిక్కిలిచింతించి యీశ్వరా! అతిగారాబముతో నల్లారిముద్దుగాబెంచిన యీ నాబిడ్డకు తగినవరు నెవ్వ దెత్తునని డోలాయమానసుండై యుండగా నట్టి సమయంబున మునిశ్రేష్ఠుండగు నారదుం డారాజుకడకరుదెంచి యాతనిచే యర్ఘ్యపాద్యాది విధులంబూజలంది ఓ రాజా! యౌవనంబుమీరిన నీబాలామణిని తగినవరునకిచ్చి వివాహం బొనర్చిన సమయంబున సావిత్రియల్లనవచ్చి ప్రేమాతిశయంబులగు ముద్దులుచూపుచు తండ్రితోడపై గారాబంబున గూర్చుండె అట్లు కూర్చుండియున్న కుమార్తెంజూచి యల్లనతడవి శిరంబుమూర్కొని నాయమ్మా! నాబిడ్డా! నీకిక వివాహకాలం బాసన్నంబయ్యె లోకంబునంగల రాజశ్రేష్ఠులలో నేరాజపుత్రునివరించుట నీకభిమతంబు జెప్పుము యాక్షణంబునట్టివాడింద్రుండైనం దెచ్చి నీకు పెండ్లిచేసెద జెప్పవే నాతల్లి అనిఅడిగె అప్పుడారాజపుత్రి తనదాసీజనంబుచే సత్యవంతుండను రాజపుత్రునివృత్తాంతంబును సాకల్యంబుగా వినియుండె.

గావున తండ్రింజూచి నాయనా! సాళువదేశాధిపతియగు ద్యుమత్సేన మహారాజు దైవయోగంబున రాజ్యవిభవాతిశయంబుల నోడి యంధుండై దారాపుత్రసహితంబుగ పుణ్యారణ్యాతనంబున దినగూడును గట్టగుడ్డయు లేక కందమూలఫలంబుం దినుచు మిక్కిలి గష్టపడుచుండె అట్టిరాజశ్రేష్ఠునకు వయోరూపవిద్యామనోహరుండును సుగుణాలంకృతుండును సత్యభాషణుండును చిత్రాశ్వుండను నొకకుమారశ్రేష్ఠుండు గలడు. అట్టి చిత్రాశ్వుండు తనయౌవనప్రాయంబుననుండి సూనృతావ్రతానుష్ఠానంబు గలవాడగుటవలన నతనిసత్యవంతుండనుపేర లోకంబంతయు వాడుకగనుక తండ్రీ! నేనట్టియుత్తమవ్రతుండగుసత్యవంతునే వరింతు మఱియెట్టిగుణాతిశయుండైన నవమన్మథుండైన నేనట్టివానివరింపనని పలికె. అంత నారాజు మునీంద్రుంజూచి స్వామీ! మీదివ్యదృష్టి

వలన త్రిలోకంబులంగలవృత్తాంతంబులెల్ల మీకుకరతలామలకంబులై వెలయుచుండుటయేగాక నిమిషమాత్రంబైన నలకం దీర్చుకొన బ్రొద్దులేక అహోరాత్రంబులు త్రిలోకసంచారంబు చేయుచుండు మహానీయుం డగుటవలన మునీంద్రా! ఆసత్యవంతునివృత్తాంతంబును విస్తరంబుగా నాకానతిమ్మనివేడె. నంత కలహాశనుండారాజుంజూచి నరేంద్రా! వినుము. సత్యవంతునకు పరిణాయంబైన యొకసంవత్సరములోన మృతిబొందునది నిశ్చయంబనుమాయనిపలికె. పలుకగా నతండాకూతుంజూచినాముద్దులగుమ్మా! నాబంగరుబొమ్మా! నానోముపంటా అయ్యో! అతండల్పాయువు కడుదరిద్రుడు. వనంబులం గష్టములంబడుచుండువాడు. కావున నాతల్లీ యట్టివాని గోరందగదు సకలగుణోపేతుండగు మఱినొకని గోరుమనిపలికె.

పలుకగా నాయమ్మతండ్రీ! మనోవాక్కాయకర్మంబులనునిమాట మనంబేప్రధానముగుటవలనఅట్టిమనసున తొల్లియే నేనతనివలచి యుంటివాడెట్టివాడైనం గానగతలేనే కావున నేనట్టివానింగాక మఱినొకనిం బెండ్లియాడనని రాజశ్రేష్ఠునకనిపలికె. అంత నాభూపాలుండు రాచకులంబునంబుట్టు రాజస్త్రీలకు తొల్లియే నలువమోమునలువ స్వయంవరమనువ్యాజం బొకటిగల్పించె. అట్లు తమకు తామేపురుషుని వరింతురుగాకయను విధిలేకుండిన సర్వశుభలక్షణోపేతుండగు వరుం గూర్చి మహోత్సవంబుగ బెండ్లిసేయంగ నచ్చుగదా యీశ్వరాజ్ఞయని చింతించి తక్షణంబునదృఢమనస్కుండై కొన్నిదినంబులకు వెనుకనారాజశేఖరుండురథగజ తురగపదాతులను చతురంగబలములతోడను ధనకనకవస్తువాహనంబులతోడను అమూల్యంబులగు నవమణిమయ భూషణాంబరములతోడను, దాసదాసీజనంబులతోడను, శోభనద్రవ్యంబులతోడను, మంగళవాద్యవిశేషంబులతోడను భూరికాహాళ భేరీభాంకారాది ధ్వనులతోడను మిన్నుపిక్కటిల్ల సకలబంధుపురోహితవిద్వజ్జనగాయక పాఠకవందిమాగధులతోడను, పత్నిదోడ్కొని సావిత్రీసహితుడై యొకనాడు శుభముహూర్తంబునందలి పుణ్యారంబునకుం జని సాళువదేశ భూపాలుండగు అశ్వపతింగని నమస్కరించి కుశలమోదంబులనడిగి నరేంద్రా! యీకన్యకారత్నంబు నాపుత్రిక. దీని నీ కుమారుండగు చిత్రా

త్యాన కిచ్చి వివాహంబు సేయదలంచివచ్చితి. నరేంద్రా! నీయుద్దేశం బె
ట్టిదో యానతిం డనిపల్క. పలుకగా సాళ్వరాజు జనపాలా! రాజ్యవి
భవంబులం బాసి యిట్లడవులం గందమూలంబులం బడుచు, ఉపవాసంబులచే
గ్రుక్కుచు, వస్త్రహీనులమై యుండు మాబోటిదరిద్రులతో వియ్యమం
దుటకంటె భూమండలంబున మఱొవ్యర్థమీకు లేదే! మఱియు నవమణి
మయ విరాజితంబులగు సౌధంబులం దంతఃపుర వాసులై యమూల్యోపధా
నంబులగు బదార్థంబులం గుడిచి యమూల్య వస్త్రాభరణంబులం దాల్చి బంధు
సఖిజనంబులతోడ సుఖంబుగనుండు రాచకన్నియ మాబోటికి సంగూర్చిన
సహించి మాతోడం గలసి మెలసియుండునే యీదేటిమాట నీవెఱుంగని
ధర్మము గలదే యని మద్రపతి కెఱింగించె. అంతట నమ్మద్రపతి సాళ్వపతిం
జూచి భూపాలా, కలిమిలేములు కావడి కుండలవంటివి కావున యిప్పుడు
మీపదు బాములు తిరంబులై యుండునని తలవకుము యిట్టిశోభనోద్యో
గంబునకు యడ్డు సేయకుండని ప్రియవచనంబుల నాతని మోదింపంజేసి యొ
క్కనాడు శుభముహూర్తంబున సత్యవంతుండగు చిత్రాశ్వునకుం దన
కూఁతురు పుత్రియగు సావిత్రీదేవినిచ్చి వివాహంబొనర్చి కొన్నిదినంబులచ్చ
టనుండి యంతట నామద్రరాజు సన్నిహితుఁడై స్వదేశంబునకుం జనియెను.

అంత నాసావిత్రీదేవి వివాహంబైనది మొదలు ప్రతిదినము పతికి
మున్నలేచి జలంబులాడి శ్రీ[illegible] యింటంగల పనులెల్లం
దీర్చి పతిచరణారవిందంబులకు మ్రొక్కి పతియే దైవంబని భావించి వివి
ధోపచారంబుల నతనిమనంబునకు ప్రియంబు పుట్టించుచు రాత్రింబగలు
భర్తృపదారవింద ధ్యానంబున నే ప్రొద్దుబుచ్చుచు న[illegible] గలుగు
మునివరాంగనలా రాయగునం బతివ్రతాశిఖామణియై వెలసె. అటులొక్క
సంవత్సరకాలము వఱకు సతీపతులు నిరుపాలుం గలసిన చందంబున
గలసిమెలసి సరససల్లాపంబులనుండు నెడ నప్పరమపతివ్రతయగు సావిత్రీ
దేవి వివాహంబైన మొదలొక సంవత్సరమునకంతయు దన ప్రాణేశ్వరుం
డగు చిత్రాశ్వుండు నిలుగునని తొల్లి తనతండ్రికి నారదుండు చెప్పుచుండ
దానును వినుచుండె.

కావున నావాక్యము మదింబెట్టి పెండ్లిదినము మొదలు వరుసగా నె
న్నుచు నాదినంబునకు నాల్గవదినంబున పతిమరణంబని తలంచి యాదిన

ము మొదలు మూనాళ్ళు గుక్క నిరాహారవై నీరంబునైన గుటుక నిడక దృఢచిత్తంబున నుపవాసవ్రతంబుండసాగె నట్లుండుట సాళ్వపతి యెఱింగి సావిత్రింగాంచి తల్లీ నీవేల నన్నము నీరు నెంతమాత్రము ముట్టక యుపవాసంబొనర్చెదవు. ఆయోగ్యుల ట్లుపవసించి కడుస్సి మోము పెలవెలంబో యెగ దే కారణంబో చెప్పుమని యడిగె అనుగిగా దేవి యాడిన మొదలు మూనాళ్ళవఱకు నాకొక వ్రతంబు కలదు అట్టి వ్రతంబు శాంతము బగువఱకు గ్రుక్కెడు నుదకమునైన నారగించక నిశ్చలచిత్తంబున నుపవసించి త్రిరాత్రంబులుం గడిపినంత నిపారణ సేయుందగు నియుదియయ్యె వ్రతానుష్టానవిధాయకంబగు నియతనితో సావిత్రి నుడివె. నప్పుడత్తండ్రి కాంతామణింగని యీయనుమనోదృఢవ్రతంబు నచ్చెరునంది అమ్మా అట్లచేయుమని యానతిచ్చె. అట్లా వ్రతంబు కడచినంత నాల్గవదినంబున యానారీతత్నంబగు సావిత్రి యారగింపకుండుట యెరింగి యత్తంట్లో గుణాభూషణి యేతద్వ్రతంబయ్యెను నేను నన్నము నారగింపవు చెప్పుమనని యామెననుగ గానాసుజనమనోహారిణియు నత్తనింగని స్వామీ! వ్రతము ముగిసినను యీదిన సమునా యంత్రము ఉపవసించి రాత్రి పారణంబు సేయందగుననియాలికె. అట్లుండ నానాంబున సత్యవంతుండు వెన్నుడు వనవిహారంబొనర్పఁ బోవుగుట చేతల్లితండ్రుల చెంతకొంజని వారిపాదంబులకొరగి పుణ్యాత్ములారా! నేడ దేమో కోపవిహారంబొనర్చ చిత్తము ఉనితిలంపుచున్నది కావున నాకానతి యిరుంచుడు అనివేడ వేడుకంత్రి నాడను పుత్రా. అట్లే సుఖముగ జని శీఘ్రగా నరుగుదెమ్మని పలికిరి. పలుకగా నేసావిత్రీదేవియా దినసాయంబున కానితండు సీల్గు నిశ్చయంబని యెరింగియుండునది కావున తక్షణంబున ప్రాణవల్లభునింగని సత్యవ్రతా నేను నిన్నుకూడ వనవిహారంబుగా వింపనానకైనన్నదో డాకనిచనవేయని ప్రార్థించె. అంతనత్తండ్రా భావనాతిలకంబు నట్టె రమ్మని పలికి గరిడియుంజన బెట్టి యామెందోడ్కొని మనోహరాహంబున వనంబునకుం జనె.

చని యవ్వనంబునగల వృక్షలతాగుల్మాది శేషంబులగంటే శుకపికాదుల మనోహరస్వరంబులు వింటే ప్రాణసఖుని పలుకులు వివిధఫలవృక్షంబుపై నల్లిబిల్లిగ ప్రాకు పూఁదీగెల ముచ్చటుం జూపుచు, రాయంచల విహారరంబుతీరం జెన్నొందు కమలాకరంబులను మఱియనేక చిత్రంబుల నే

త్రోత్సవంబుగ చూపుచు, అల్లనల్లన నవ్వనంబంతయుం గలయం గ్రుమ్మరి యంతప్రియంబగు ఫలంబులం బూవులం గోసి పుటికలం బెట్టి యింధనమ్ములకొరకై యొక్క యెండినమ్రానిం గని చేగరిడియుచేగరిడియచే దానిం గొట్టి చీల్చుచుండె. అట్లుకొంతసేపు విదళనంబుసేయుచుండి బడలిన చేతనుండు పరసునుం దటాలున క్రిందపార వైచి యల్లనమ్రానిపైనుండి దిగి గడగడ వణకుచు అయ్యో ప్రాణేశ్వరీ నాయొడలెల్ల మిక్కిలి బరువై తోచుచున్నది కాళ్ళుండడపడసాగె తలయు నొవ్వం దొడగెను నిలువదయ్యె నేనేమి సేతు, యీవనంబున కేటికి వచ్చితి, నయ్యో నేనిన్నడు నిట్టిబాధపడి యెఱుగనె యీశ్వరా యని తటాలున భూమిపయిం బడబోయె. నట్టియెడ సావిత్రీదేవి ప్రాణనాథుం బట్టి కూర్చుండి యతని శిరంబును తనతొడలపై నిడుకొని ప్రాణేశ్వరా, భయపడకుము కొంతప్రొద్దు నిద్రించితివేని బడలికదీరి సుఖంబుగ నుందువు. అని ప్రియవచనంబుల నతని నిద్రపుచ్చె, అట్లతండు నెడతెఱంగక నిద్రబోవుచుండ సావిత్రీదేవి దైవునిచేతయు, సూర్యుం డస్తమించుటయు, ప్రాణేశ్వరు మరణంబునుం దలచి తలచి హా దైవమా, నన్నిట్లు చేసితివా, ప్రాణనాథా, నన్ను విడచిపోయితి అని పెరెలుఁగున నేడువదొడగె

అట్టియెడ దండధరుండగు యముండు కాలపాశంబులం గొని గర్భనిర్భేదంబులగు యరుపులతో పండ్లు పటపటం గొరుకుచు శూలంబులం జేబూని త్రిప్పుచు నచ్చటికి వచ్చి నిలచె. అట్లు నిలచియున్న ధర్మరాజుం గని భయముజెందియు ధైర్యంబువిడక దేవా, నీవెవ్వండవు భూతమో, ప్రేతమో, పిశాచమో, లేక నెట్టివాడవో యెఱింగింపుమని పలికె. పలుకునంతనతండా పతివ్రతం గని తల్లీ, కాలయముండ, సూర్యునిపుత్రుడ, జీవులకెల్లం బ్రాణాంతంబు నొదించుచు దక్షిణదిక్కు నేలువాడ నగుట వలన నితని కాలపాశంబులం గట్టి నాపురంబునకుం గొనిపోవ వచ్చితినని వానిలో జీవుని బట్టి గట్టుకొనిపోయె. అట్టిసమయంబున నాపతివ్రత యతని వెన్నంటిచనుచుండె. నంత అతడామెగువం జూచి తల్లీ, నీవేల యిటు నాతోటి వచ్చెదవు. రాదగదిక నిలువుము నేబోవుమార్గంబిక నీకదృశ్యంబు పొమ్ముపొమ్ము అని పలికె. పలుకగా దేవా, మీవంటిమహాత్ముల దర్శనంబు చేసిన సతులకు అదృశ్యంబగుమార్గంబు నొకటికలదే యనిపల్కె.

అంతట యముండు పతివ్రతాశిరోమణి ప్రియవాక్యంబుల కేనం తోషించితి నీవు వేగిరము పతివినా యేదైననొక్క వరంబడుగుముయిచ్చెదననియె అంతనానారీమణి దేవా, మామామసాళువప్రభుండు కనుగానకవసింబడియుండువాడు కావున అతనికిం గన్నులు దెలియునటులవరంబు ననుగ్రహింపుమని వేడగా అట్లే వరంబిచ్చితినని పల్కి నిలువక పోవుచుండె. ఆవరంబందిమాంగలసావిత్రీదేవి వానితోడం గొంతదూరంబునచనగా తల్లీ, యేల మరలవచ్చెద వికనిలువుము అనిపలికె పల్కగా ప్రేతప్రభో మిమ్ముబోటిమొకుకంగల మహాత్ములు మనోవాక్కాయకర్మంబులనెరింగి హింసచేయంబూనరు పసల మనోభీష్టంబుల నెరవేర్తురు. అంతియుకాక దేవాధర్మమార్గానువర్తిఅగుటవలన ధర్మదేవతఅనియుప్రాణుల నిరామింపవాడగుటచేసి యముండనియు పేర్కొంటివి కావుననీవెరుంగనికార్యంబొక్కటియుంగలదే అనిపలువిధంబుల ప్రార్థించుచుండె. అట్లుండు వనితారత్నముంగని అతండాపతివ్రతామణీమిక్కిలియాకటం డస్సినవానికి నన్నంబిడి నాడెట్లుసంతోషించునో అట్లునీమృదుమధురామృతవాక్యంబులునుగఅచె గావున నాయిందుముఖి మరినెద్దిఅనిన నీపతివినా యొక్కవరంబు వేడుము యిచ్చెదననిఅనగా దండధరాతొల్లిమామామపగతులచేనోటుపడినరాజ్యవిభవంబును మరలబొందునట్లువేడె. వేడగా నతండిచ్చితిననియె. అంత నాయిందుముఖి అట్టివరంబులు రెండుంగని రెండియు వైవస్వతు దోడంజనె జనునెడం జూచి భామా, నీవేల మరలనా వెన్నంటివచ్చెదవు నుర్గమంబును మిక్కిలిభయంకరంబునగు మార్గమున దాపమ్యా. యింకరావలదు నిలువుము అనిపల్కె. పలుకునంత శమనా ధర్మచరితులు తామునర్ఫు ధర్మక్రియలం దేజంబును మోహంబును విడువంగ గుదురుగాక అని ధర్మంబువిడువనగునే వృత్తమస్త్రీలకు ప్రాణముకంటె దీపగు భర్తృపదారవిపూజంబె పునరావృత్తిరహితశాశ్వత పరబ్రహ్మానంద సుఖంబుననుభవింప నాధారము అట్టినా ప్రాణేశ్వరు నీవు కట్టుకొనిపోప నయ్యో నామనంబెటులోర్చు నివెరుంగని నీతియుంగలదే అనిపలికె

అట్టులను నారీమణింగని యోకములముఖి, యాహా నీధర్మవా

క్యంబులకును పతి వచనంబులకును నా మనంబు బ్రహ్మానందం బయ్యె కావున గుణాభామణీ, నీపతివినా యొక్కవరం బెట్టిదియైనం గోరుమని చెప్పెను. చెప్పగా యమునాసహోదరా, నాతండ్రియగు మద్రభూవసునకు నూర్వురుపుత్రులు బుట్టునటులు వరంబిమ్మనివేడె వేడగా నట్టివరంబు నిచ్చితినని పోవుచుండె

అంత సాశీల అట్టివరంబునుం బడసి వెండియు నాతని వెనువెంట బోవసాగె. అట్లువిడునక తనవెంటవచ్చుచుండుదానింగని వనితా అలవిగాని యిమ్మార్గంబున నీవలెనింతదూరం బెక్కుడురాగూ. నీపాతివ్రత్యప్రభావం బెట్టిదో యెరుగ మిక్కిలి బడలితివి. తల్లీ యిక్కడనే నిలువుము. రాదగదు అని నుడివె. నుడువగా సావిత్రీదేవి అమ్మహాత్మునింగని యమపాలా, నా చిత్తంబు పతిచరణాంబుజంబులందు లీనమైయుండ, అట్టి భర్తయోగంబు నెటు సేతు. దేవా, యెవ్వరైన నేడుమాటలు నీతో నాడ నేర్చినట్టివారలు నీకుం జుట్టంబులు, ధరణీసురు లేడువరంబులును, క్షత్రియులు నాలుగువరంబులును, వైశ్యులు రెండువరంబులును, శూద్రుండొకవరంబు నడుగందగు కావున నంతకా నేనింకొకవరంబడుగందగుదానననిపల్క, పల్కనెడ అవురా, నీపతిభక్తికిమెచ్చితి త్రిలోకంబులం గొనియాడదగు నీసద్గుణాలాపంబునకు సంతసించితి యోభామామణి నీకిష్టంబగు మఱియొక వరంబడుగుము యిచ్చెదనని పలికె. పలుకగా నా ధర్మచారిణి శ్రార్ద దేవా, యింతకుమున్ను నా ప్రాణనాథుని జీవంబుతప్ప వేఱొక్కవరం బడుగుమన్నందువు. ఇదివఱకు నా పతి బ్రతుకువినా అన్నివరంబుల నిచ్చితివి యిప్పు డట్టి 'మగనుదక్క' అను మాటమఱచి యెట్టివరంబైన నడుగుచుంటివి ఇదినాభాగ్యము. సతులకు పురుషవిరహంబుకంటె దుస్సహంబగు కష్టంబొకటికలదే, పతినెడబాసినవెనుక యీ బ్రతుకేల కావున మహిషవాహనా భర్తవియోగచింతానలంబును నీకరుణామృతవృష్టింజల్లజేసి నా ప్రాణనాథుని లబ్జీవితునింజేసి నాకొసంగవె దేవా అని మృదుకిసలయంబుల నతనిపాదంబులం బట్టి, పట్టునెడనతండు కాంతామణి నీనాలాపంబులకుమనసుకరిగె యో పతివ్రతాశిరోమణీ వగవకుము. నీకు మోదంబలర నీమగని బ్రతికించితి.

యుదేచేకొమ్ము అని బింబినా ప్రేతపాశమును విడచి యతని సజీవునిం
చేసి తల్లీ వినుము. నీ ప్రాణేశ్వరుండగు సత్యవంతుడు నాలుగు వేలసంవ
త్సరములు బ్రతుకు. ఇతనికి నూర్వురు కుమారులు బుట్టగలరు. మరియు
వీడనేకయాగములం జేసి సకలభోగభాగ్యంబుల ననుభవించి కడకు సాయుజ్య
పదవిం బొందుననిచెప్పి తత్క్షణంబున నదృశ్యుండయ్యె. అంతలో సత్య
వంతుడు లేచి వనితా ఇంతసేపు నిద్రించితిగదే. నన్నేల నీవు లేపకపోయి
తివి అయ్యయ్యో. నేనెన్నడు నింతసేపు నిద్రింపను. నిండుచీకట్లు గ్రమ్మి
కండ్లుగానంబడవయ్యె. నికనేమిచేతు. ఇంటనా తలిదండ్రులు నావలన నెట్టి
పాటునకుగుందిరో యికనీవిషయంబై నజాగుసేయకుము భామా
రారమ్ము పోదామనిపలికె, పలుకగా నాయమయతని వీపు దువ్వి తమ్మిం
గని దేవా, మనసలము చిక్కులివన్న. ఇది యుగ్రమంబైన ఘోరప్రేత
పిశాచములుం బిందులుగట్టియున్నవంబు నెట్టెదల భయంకరంబగు నాట్య
టమును సేయుచుతిరుగులాడుచుండు కావున మనమీరాత్రియందే లేచి
వెళ్లిపోదము. ప్రాణనాథా నామాటలు వినుమని వేడ. నేడుగాదిప్రొద్దుంపెం
కొంతలలామా నాతలనొప్పియుం బాసె నాయొడలికీడయుం దొలంగె,
మేనినెత్తుపయుంబకసియుండువాడ. నికనేనెట్లు నిలువనోపనని కృశనచన
ములబలుకుచున్నట్టియసంభాషిలయులు దేరి నంతసావిత్రీదేవియు పట్టణకే
శ్వరుగూడియుల్లసిల్లననతనిం బట్టుకొని తనముకటీరమునకు పతిలనచ్చి దేరె.

అట్లుండ నిక్కడ సత్యవంతుని తలిదండ్రులగు ముసలిపులులు అక్క
టా పుట్టినాటనుండి యెన్నడు నిట్టి ప్రదేశమునకుం బోయి యెరుగని
నాబిడ్డలనేల యీదినంబున బోనిచ్చితి కీడుమే తెలియంగని నాపసిబిడ్డలగు
సత్యవంతుడును సావిత్రియు నడవులో నెట్టికష్టముల బొందుచుండిరో
క్రోనతస్పిరో, యెట్టియిడుములంబడెదరో, లేక యేమైరో యాదైవమాయని
తలచితలచి పొక్కుచుండు నెడ సాళ్వపతి కండ్లుదెలసి పత్నిసమేతుండై
వనమంతయు దిరిగి వారలవెతుకుచు (హాసత్యవంతా హాసావిత్రీయని)
పేరెలుంగల నేడ్చుచుండిరి. అంత సత్యవంతుడును, సావిత్రీదేవియువచ్చి
కన్నులకరుపుదీర ముదుసళులంజూచి వారిపాదారవిందములకెరగి వార
లంగూడి తమనిలయమునకుపోయి చేరిరి,

అంతనాయుగడు పూలబండ్లుంగోసిపుటికలంబెట్టి గరిడీయుంబూని

యింధనమునకై యొక యెండు మ్రానిం జీల్చుటయు జీల్చనెడ బడలి గడ
గడ వడంకుచు చేయున్న ననుపుం గ్రింద బాలుని నొంచి మ్రానునుండి దిగుటయు
నతని వనలోపల దలగడంగా పెంచి నిద్రపుచ్చ నెడ యముండు నచ్చి కాలపా
శముల జీవమును బట్టి గట్టి యమపురమునకుం గొనిపోవునెడ దానును
తనితోడం జని ప్రార్థించి తానడిగిన నాలుగు వరముల విధంబులను దెలిపె
తెలుపగా వారలు ఔరా నాతల్లి యెంతటి మహాత్కార్యము చేసితివి.
నీమహిమం గొనియాడ వేనోళ్ళుగల యాదిశేషునకైన నలవియే యని గొని
యాడుచుండు నెడ సత్యవంతుని తల్లి సావిత్రిం జేరదీసి తొడపై కూర్చుండ
బెట్టి చుంబించుచు జుబుకంబు పుణికి ముద్దిడి మేను నిమిరి నా కులదీపమా,
ఆపద్బాంధవులారా, నాతల్లి యెంతపని చేసితివని మెచ్చ అట్లుండు నెడ సాళ్వ
దేశమునుండి మంత్రులును, బంధువులును, పురజనులలో నగు వారు
చతురంగ బలములం గూడి పుణ్యారణ్యమునకు వచ్చి అశ్వపతింగని సవిన
యముతో దేవా, పగతుడు సర్వజనవిరోధమున వంశ
ముతోడ నశించి పదరాని బాములంబడి యమసదనంబున కరిగె. కావున
నీకుం బట్టముగట్ట వచ్చితిమి అని తెలిపి అశ్వపతిని బుత్రుడగు సత్యవంతుని
బట్టపుటేనుగపై నెక్కించి ప్రభుపత్నిసావిత్రుల నాందోళికలం గూర్చుండ
బెట్టి యరణ్యవాసులగు మునివరులను పత్నిసమేతులయి తోడరా టవలి
పటహకాహళభేరిభాంకారశంఖారవములును ఘణఘణోంకారములు ఘోరు
కొల్పు వేణువీణామృదంగ మద్దళాది వాద్యములును మనోహరములుగా
మ్రోయ మనోరమ్యములగు నృత్యగీతవాద్యములతోడను భూసుర
స్వస్తివాచనములతోడను మునివరుల దీవెనలతోడను భూసురాంగనా
శోభన గీతములతోడను సాళ్వదేశమునకుం జని రాజభవనము నొచ్చి
అశ్వపతికి పట్టముగట్టి సత్యవంతునికి యువరాజ్యపట్టముంగట్టి వారు
వారు తమతమ నెలవులకుం జనిరి. అంత వారలు సకలభోగభాగ్యముల
ననుభవింపుచు తుదకు సతీపతులిద్దరు పరమపదవి జెందిరి. కావున
సత్యస్త్రీలకు పతిపూజలే యిహపరసుఖంబుల కాధారము. నీవు నట్టి
పతివ్రతం త్రికరణశుద్ధిగా బూజించితివేని నీకొట్టి కొరతయుం గలుగదు
అని చెప్పెను.

సావిత్రీదేవి ప్రభావము - ముగిసెను.

శ్రీరస్తు.

మహాపతివ్రతామాహాత్మ్యంబను

# స్త్రీభక్తవిజయము.



## 14 చంద్రవదనాదేవి ప్రభావము.

పూర్వకాలమున కాశ్మీరదేశమునేలుచుండిన చంద్రశేఖరుడను రాజొక్కఁడుండెను, అతనిసుగుణంబుల కాటపట్టగుచంద్రవదనయనునొక్కకూతురుగలదు ఆపుత్రిక మిక్కిలిగారాబమునం బెరిగి చిరుతప్రాయమునయుండియే తనతొలిజన్మపుణ్య వశంబునలభించినజ్ఞానముచేత ప్రపంచమేకల్లయనియు ధనకనకవస్తువాహనాదిసంపదలెల్ల మెరుపుతీగెలవంటివనియు కాయంబశాశ్వతంబనియుపుత్రమిత్రబాంధవులు మొదలగువారందరు యనుభటులనియు యిట్టిమాయారూపకంబగుప్రపంచసుఖంబుపైనుంచు ఆశయేతనకు కాలపాశమనియు తలంచుచుసచ్చిదానందస్వరూపమునకాధారమగు పరమహంసను నిర్మలమనంబను కాసారమున నోలలాడించుచు శాంతిపదమాదిసద్గుణ భూషాంబర శోభితయైశుక్లపక్షమునగొనసాగుజాబిల్లి కోలెనానాట యౌవనమంకురింపతోడినెచ్చెలులంగూడి అట్టివారికి తత్వమార్గమున దేశించుచు సత్కథలంబ్రొద్దుపుచ్చుచుబంగారుమేడం దగుపసనుణోపయాంతఃపురమున వెలంగుచుండె

అట్లుండగా నొకనాడు తంత్రీపంపున భృగుమహర్షి యక్కన్ని
యయుండునంతట పురమునకువచ్చి యాబాలికామణిచే యర్ఘ్యపాద్యాది
విధులం బూజందిన పుచిలాసనముగూర్చుండి ఆయుపచారంబులకును మె
చ్చి దానింగని తోడిలప్పుడు గూర్చుండ బెట్టుకొని తల్లి నీయాతిథ్యోపచారము
లకు సంతసించితిని గాన నీ వెట్టిదానవగుదువో చెప్పుమని పలికె.
అంతనాకన్నియ మునీంద్రా ధర్మార్థకామమోక్షములను చతుర్విధపురు
షార్థములలో మోక్షమే ప్రధానము కావున సత్వరంబియ్యవేయని వేడ,
వేదగానలోల ఆకర్ణ్యకాంతలో యెట్టివారికైనలవిగాని మోక్షసామ్రాజ్య
మనుసిద్ధి హేమేంద్రాదులకు యుండకనలవిగాని పదవి మరిచేనింగో
రక మము క్షేమ మే ప్రధానంబగుటలవ సన్నిధిగతివి కావున చెప్పెదవిను
ముఖసి యమాత్రసయ మున్నగుటంబు బూదరేఖలుదిర్చి అంగన్యాస
కరన్యాసములం దెలిపి నంచభూతములగు పంచాక్షరములు మంత్ర
రాజముప్పి పంచవింశతతత్త్వములం గూడియుండుట యెన్ని వ్రతములకు
నాదిబిందు నాదబిందు కళాతత్త్వములం జెప్పి జీవాత్మకుంబర
మాత్మకుంగల భేదమునరసి ... బ్రహ్మము
సదా ... పంచభూతములసాక్షిగ ... చేసుకొన్న భర్తారుని
గాయమునంగుమనియు ద్రుక్కుల్ప్రకృతంబులొక్కటియగు భావమును దెలి
పిదనన్ని ... నిర్గుణము సంబుద్ధిరో పచారంబుల
నలంకరించి ... ధరదార వింధమునకాం్గగంచు
చుంటయను ... బంగారు ... 
గునని చెప్పయమ్మునీంద్రుడు నిజాశ్రమమునకుంజనె. అంతనా చంద్రముఖ
... దాయంత్రము జపియించుచుండె.
అట్లుండగా నొక్కనాడు చంద్రశేఖరుండను ప్రియంతపురము
... నానామునులతో ... భూమిం
గల రాజకన్యలలో నెవ్వరినెనవరింపదవు చెప్పుము. అట్టివారిందెచ్చెద
ననిపల్కగా యాకన్యకచంద్రికా, యవిద్యావంతుడు అను పెద్దలవచన ప్ర
కారము వరునిగనవలెనన్నధుండేమను విద్యలేనివాడు పశువుకుసమానుడు.
కావున నాస్వయంవరమునకు యొకభూమింగల రాచకుమారుల్ నందరిని
యుంటకిపోవు చూపింపుము. వారలలో నే ప్రశ్నించిన ప్రశ్నలకు సరిన

యుత్తరం బెవ్వఁడు వ్రాయునో అట్టివాని వరించెదనని యీ అయిదు ప్రశ్నలు వ్రాసి పత్రిక నిచ్చె. అట్టి ప్రశ్నలేవనగా, ౧ స్త్రీల భూషణంబేది ౨. స్త్రీలు పతివలన పుణ్యపదవి కెట్లు బోదురు ౩ లింగదేహంబేది ౪ మానవు లెట్టి కర్మములవలన వచ్చి ముక్తిఁ బొందు ౫ జీవాత్మకుం బరమాత్మకుం గల తారతమ్యంబేది. చంద్రశేఖరుఁడా ప్రశ్నలం జేకొని పత్రికా స్వయంవరమునకు రాజపుత్రులనందఱ రావించి వారికి ప్రశ్నంబుల నెఱింగించి సదుత్తరములం గోరిన పుత్రికకు మామె అంతట నాచంద్రవదన యామవదుత్తరలిఖితంబులం గని యందు మొదటి ప్రశ్నమునకు ౧ మానము ౨ పతివలన ౩ భగవంతుని ప్రత్యక్షరూపము ౪ ఫలముఁ గోరక జేయు పుణ్యకర్మములవలన ౫ జీవాత్మ తామసవాంఛలవలఁ జిక్కినది పరమాత్మ మాయామోహంబుల కంటకనుండునట్టిదనియు నా రాజపుత్రులు లిఖించెనో అట్టివాడే తనకు భర్తగా నెంచి తల్లిదండ్రులకు దెలిపెను నాకెఱిగింపుము. ఈతఁడే ప్రాణనాథుండగు వాడని తెలిసి మనంబున నిశ్చయించె ఉత్తరంబాం వ్రాసిన రాజపుత్రుండు యితని పేరు విందాఖ్యుఁడనియెను. పాంచాలరాజపుత్రియగు చిత్రాంగిదను వివాహముచేసికొనియున్నాఁడు. విభుఁడెంత బేదయైన వాని కుంగూర్తుననియు అందుకు కన్యకామణి సమ్మతించె. అంతటం చంద్రశేఖరుండట్టి విందాఖ్యునిం గౌగిలించి యతనికి నా చంద్రవదన నిచ్చి వివాహంబొనర్చె.

ఆ వెనుక చంద్రవదనవివాహంబై పదిదినములు విశ్రమించి తమున మిక్కిలి ప్రియముగాఁ గొని వివిధోపచారములం జేయుచుండుటకు మెచ్చి ఆపతి యీమెను తనలోకమునకుం గొనిపోవు తల్లిదండ్రులతో తమరాలుగా నుండుఁబోలునని తలంచి ఆ నూతనము లత్తవారింటనుండి పిమ్మట యత్తమామలకు నమస్కరించి వారిచే సెలవు బొంది చతురంగబలసమేతుండయి దాసదాసీజనబృందంబుతోడ చంద్రవదనం దోడ్కొని పాంచాలదేశమునకు వచ్చుటకొన్ని దినములుండి చిత్రాంగదుం దోడ్కొని యయోధ్యనుండి బయలుదేరి తనదేశమునకు వచ్చుచుండు మార్గమున నొకయరణ్యప్రదేశమునం బ్రొద్దుగుంకగా నంతరాత్రి యచ్చట నివసించిరి.

అట్లుండఁగా నా నాటిరాత్రి దేవవేశ్యలగు రంభ, ఊర్వశి, మేనక, తిలోత్తమలు ఆ మార్గమునం బోవుచు నీరాజన చంద్రవదనం దవి యాశ్చర్యపడి ఔరా, భూలోకమున నిన్నాళ్ళు జనించిన యింత చక్కని

స్త్రీలు గలరే యని చిన్నబోయిన మనంబులతో నొప్పులంబారిన నెమ్మొ
గంబులతో మనమీ రాజకన్యకని మనయూరికిం గొనిపోదుమేని యి
మ్మనుష్య స్త్రీ నెమ్మొగము కళాహీనమై చిన్నబోయి దెందంబునం దాలి
పతివిరహమున గుందుగాక యని యీర్ష్య లేనితనంబున అందరును బోవు
సమయమునకుం గొనిపోయి వారివారి నిరయ కాలములయం దతనిం దోతని
విడిక భోగించుచుండిరి. అట్లుండఁ బుటవిందాఖ్యుఁడెఱింగి అయ్యో ఇదియేమి
మాయా, ఈ దేవ స్త్రీలు నన్ను మోసపుచ్చి మాయోపాయమున నాతని
లయములకుం దెచ్చుకొని నే పతివ్రతాశిరోమణియగు చంద్రవదనయేమ
గునో విచారము నెంతగుందుచుండునో యనుకొనుచుండె.

పిమ్మట చంద్రవదనయు చిత్రాంగదయు నంత్యరాత్రమున లేచి
యింటివెదుకాచి తనభర్తను గానక చింతించి చిత్రాంగద చంద్రవదనం
జూచి చెల్లెలా, అయ్యో, ప్రాణనాథుడిప్పుడు మనపొంతనుండి యింతలో
నేమయ్యెనోయని మిక్కిలి విచారమునొంది నిద్రాహారములేక పతివిర
హాలాపమున మానమానసులయి నెవ్వగం గుందుచు మూడుదినములయ్యె
ననివసించియుండి అంతట నా చిత్రాంగద చంద్రవదనం జూచి ముద్దుగుమ్మా
మనమిట్లుండిగాని పతివిరహమున సహించ నేల నాపుట్టినిల్లు యిదుగో సమీ
పమున నేయున్నది. జాగుసేయక మన యచ్చటికిం బోయి నాతండ్రికి వర్త
మానంబు జెప్పితిమేని యతడు పదిదిక్కులకుం జారులబంపి మనప్రాణ
నాథుని వెదకి తెప్పించును గనుక రాకమ్ము పోద మనియె.

అనగానే చంద్రవదన అక్కా, మనప్రాణనాథుం డిట లేనితఱి
మనమెట్టికారమునయిన స్వేచ్ఛ జేయరాదు, మనయెడల పతివ్రతాధర్మ
ము చెడకుండునే? ప్రాణేశ్వరుం డేలరాడు త్ర్యాల్లి వరుణదేవు కూతురు
త్రిలోకమోహినియనుదాని మగని సవతిం గొనిపోగా నట్టివాని తన
పాతివ్రత్యప్రభావమున నామె తెచ్చుకొనలేదా నాబుద్ధి నూహింపగా
మన ప్రాణనాయకుడు స్వర్గలోకమున యున్నట్లు తెలియవచ్చుచున్నది.
నీకిష్టమయిన యెడ పుట్టింటికిబొమ్మని పలికె పలుకగా నాచిత్రాంగద యా
చంద్రవదనం జూచి యక్కా, నినునే విడచి యొంటరిగాబోను కాళ్లు వచ్చునే
యని పలికి తక్షణమున కాశ్మీరపాంచాలాంధ్ర దేశమునకు జని జరిగిన
వర్తమానమంతయు చారునిచే చెప్పి పంపె.

అట్టిసమయమున చంద్రవదన సమాధినిష్ఠంబూని పంచేంద్రియ వ్యాపారములుడిచి పతిపదారవిందములు డెందమున నిడి తన్మయత్వము జెంది ముప్పదియొనిమిదిదినము లుండునంత నాయువతి పాతివ్రత్యప్రభావమున ప్రళయకాలానలంబునగిది జాజ్వల్యమానమున సప్రజ్వరిల్లి దశదిశలుం బొగలెగచి దేవలోకంబంటి తరిగొనసాగె. అప్పుడు దేవతలెల్లనాయనలజ్వాలలకోర్వలేక దేవేంద్రుని మొఱబెట్టగా యింద్రుండంతట ఆహా, సుదర్శనమున కేమో మోసమువచ్చె. అక్కటా, ఈయగ్నితాపమునకోర్వలేనే యీశ్వరాయని దివ్యదృష్టింగనుగొనునంత యిది భూలోకమునందగు నొకపతివ్రతా ప్రభావమువంగలిగె నయ్యెనని యెఱింగి దేవవేశ్యల తక్షణము పిలిచి వారలం దండింపబిందాఖ్యుని పుష్పక విమానమున కూర్చుండబెట్టుకొని అష్టదిక్పాలకుల తోడం గూడి ఆయరణ్యమునకువచ్చి బిందాఖ్యునిచేసిపు చంద్రవదనకునమస్కరించి తల్లీ యిదునో ఘతకగొన్నివృత్తి యికేనమాధనిష్ఠ చాలించి నీ కృపాకటాక్షముంగని మాయగ్నితాపముజల్లార్పవేయని పలువిధములం పొగడి అంతనాచంద్రవదనాదేవి సమాధినిష్ఠ జాలించికనుగనంజెఱచి బిందాఖ్యుని గని పాదపద్మములకు మ్రొక్కి అర్ఘ్యపాద్యాదివిధులు బూజించె వారు యీ పతివ్రతాప్రభావమునకును ఆమెచేయు నుపచారములకు యీ పతివ్రత ననేకవిధముల బొగడి నాటిదాని మోదముకుబోయిచేరిరి.

అట్టిసమయమున రంభ, ఊర్వశి, మేనక, తిలోత్తమ యను వేల్పువెలయాండ్రు ఆపుణ్యవతిపదములపయిబడి మనోస్త్రైయంబెఱుగక నిట్లుచేసితిమి, మా యపరాధములు మదింబెట్టి మమ్ము క్షమింతువేమో యనిదిగులుజెందెదము తల్లి. మానేరమునసయిచి కృపాకటాక్షమున చూడవేయని పలువిధముల ప్రార్థించి యామె సెలవుపుచ్చుకొని స్వర్గమునకుపోయిచేరిరి అటుపెనక బిందాఖ్యుడు చిత్రాంగదను, చంద్రవదనం దోడ్కొని చతురంగబలసమేతుడయి కోలాహలమున నాంధ్రదేశమునకు జని తండ్రిచే నయ్యాంధ్రదేశమునకును పట్టాభిషిక్తుడై చాలాకాలము నేలుచు అష్టయిశ్వర్యములం దులదూగి యంతట పతివ్రతులు మోక్షసామ్రాజ్యము బొందిరని ద్రౌపతిసత్యభామకుంజెప్పె

అంతసత్యభామవదినా, వింతటిమాహాత్మ్యురాలవని నేనెఱుగ పౌరాణీను హిమం గొనియూర బ్రహ్మాండభాండకంబునం దనేకపు బుట్టినపతివ్రత తాచరిత్రను శ్రవణానందముగ వినుటకే మోక్షమనుమనది అటనేటి యుసిరికెకాయవంటిది అనుటకు నెంతమాత్రము సందేహము లేదు యుం తకంటె మించిన జన్మసాఫల్యము మఱియొకటి గలదా.

అనగా యువతులు తమ పతులను దయివమునుగా దలచి వారికెన్న రొక్కనక వృచితముగ జేయుదు హితంబులుబలుకుచు గారవములు బచూ పుచుయుండుటే పతివ్రతలకు సూటియని యెఱుంగవలయును.

చంద్రవదనాదేవి ప్రభావము - ముగిసెను.

శ్రీరస్తు.

మహాపతివ్రతామాహాత్మ్యంబను

# శ్రీ భక్త విజయము.

## 15 సుమతీదేవి ప్రభావము.

అనేకదినములక్రిందట అవస్థానపురమున కౌశికుండను నొక్క బ్రాహ్మణుడుకలడు అతడు బాల్యమునందె త్రిలోకసుందరియు సుగుణంబుల కాటపట్టయినది యగు సుమతియనుకన్యను వివాహము చేసుకొని యామెతో కలసి ప్రేమంబులగు మాటలాడక సంభోగంబుచేయక నెల్లకాలము అసుగుణాల కుష్ఠురోగము దురాచారుడయి మంచిగుణంబునొక్కటియులేక స్త్రీలోలుండయి యెల్లవారలచే దూషింపబడుచున దాపాపకృత్యములనే జేయుచు సాధుసజ్జనుల గోరంతయుపసచేయకుండు రావ్యాపారములపిత్రార్జితముసంతయు వృథావ్యయముసేయుచునొక్క నాడుతండ్రిశ్రాద్ధముచేసిననాడయినను ఆచారపరుండై యుండక శ్రాద్ధ మయుకాకమునుపేయన్నమునయిసంజక్కగ గుడువక నొకభోగముదాని

యింటికింబోవుదు వోవునప్పుడు ఓసీ! నేనిదో భోజనము చేసియింటికిపో యెదను. నీవు జ్ఞాపకముతో చాలినంత గారెలు, అరిసెలు, వారిరెండు ఝాములకుసరిగాదానియింటికిఁ బ్రవేశించెను. ఆ మెభర్తయుత్తరవు ప్రకారము భక్ష్యంబులను దినఁబెట్టుకొని పతిచరణారవిందంబులు స్మ మనంబున ధ్యానించుచు యథాశాస్త్రంబున మిసిమిసిచీకటిలోనే యిం టికినొంటరిగావచ్చి దేవా! ఇదే తెచ్చితి నారగింపుమని యనుచున్నదా అంతనతండు సయ్యాటలతో వేశ్యయుండానునుభుజించి పిమ్మట ఓసీ! యధికప్రసంగీ, నిన్ను నేనుమఱిరెండు రొక్కమడిగినంతే యేలతేకపోతివి తొత్తా కొని భక్ష్యములగంప నెత్తి యామెతలయోరగొట్టి ఛీ నామోము టనిలువకుమని. కాళ్ళంబట్టి బిరబిరనీడ్చుకొనిపోయి దానియింటికి వెలుపల బోర్లపడద్రోసి పొమ్మనియె.

పిమ్మట సుమతి కొంచమైన మదింగోపంబు విచారంబునొందక నాయదృష్టంబని తలచి పతిచరణారవిందధ్యానంబు సేయక యింటికివ చ్చునపుడు దారిలోనొకపెనుపాముదీనింగని బుసలుకొట్టుచుండగా సుమతీదేవి యీపాము వాతపైనంబడి జన్మము విడిచి పుణ్యలోకమునకుం బోయెదనని తలచి యాసర్పముం బట్టుకొనబోయెను, ఆ సర్పముభయపడి యచ్చోటనిలువక బరుగెత్తిపోవుచుండె. అట్లుపోవు సర్పంబునకష్టముగా పోయి అపుడుండగా తటాలుననదిదివ్యదేవతయై యమ్మా! నీమనోరథంబును యెఱింగితి, నీవు మహాపతివ్రతవు నీపతివలనబడరాని బాధలంబడిమిక్కిలి కృశించుచున్నావు భగవద్ధ్యానముజేయుమనియామెకునమస్కరించి నిలువగా సుమతియతనింజూచి నీవనాపాలిటి పరమాత్మస్వరూప కుండవయి దర్శనమాత్రాననుసంభాషణుండవగుటవలన నిన్ను దివ్యదేవతయనుటకు సందియంబులేదు. కావున దేవా! సంసారదావానలంబు నంబడిపరితపించుచు యీజీవునకు పునరావృత్తిరహితంబగు నిర్వాణపదసుఖం బెట్లుగలుగు దానిం జెప్పవేయనివేడ నతండిట్లనియె.

ఓసుమతీ! వ్యక్తుండుగాక గుణంబులేక ప్రకృతింగూడనకభావంబుల వదయకపరమాత్మస్వతంత్రమాయవలనగుణ బంధనేత్రిందిభావ్య భార కత్వంబులనొందు నతండుగుణరహితుండు. సత్వరజస్తమంబులుప్రకృతి గుణంబులు. ఆగుణంబులకు నొక్కసమయంబున హానిస్పర్శలు గావు,

సూర్యుండు పెక్కుడలంగానంబడియు నొక్కఁడయిన తెరంగు ననంతుండు
సర్వగతుండయ్యును ఛిన్నుండుగాఁడు. తత్వవిదులయిన పెద్దలుతమలోన
పరమాత్మస్వరూపంబుననున్న యీశ్వరుని యిచ్ఛాభేదంబున నెఱుంగుదురు
జీవాత్మకుపరుండయిన సర్వజ్ఞుండు తనమాయచే విశ్వంబుసృజియిం
పఁగోరి రజంబునఁగ్రీడింపంగోరి సత్వంబుననిద్రింపఁగోరి తమంబునుత్పాదిం
చిచరమయినకాలంబునసృజియింపుచునట్టికాలమున నీశ్వరుండుసర్వసర్వ
నుండయిదాలాహ్వయుండయిసాత్వికస్వభావులగుసాధుజనబృందములకు
సాయుజ్యపదవియు రజస్తమోగుణంబుల నావేశించుదుష్టజనులకు హిం
సయుంజేయుచుండు దూషణభూషణతిరస్కారంబులు శరీరంబునకుగాని
పరమాత్మకు లేవు. శరీరాభిమానంబునుంజేసిదండకావాక్పారుష్యంబులు
హింసమొనర్చు తెరంగున నేనునాయదియనియెడు వైషమ్యంబుభూతం
బులకు శరీరంబునం దేసంభవించు నభిమానంబుబంధంబునిరభిమానం
డయిపథించినపథంబుగాదు. కర్తృత్వమ్మునివారికిహింసయుసిద్ధింపమున
ర్వభూతాత్మకుండగు నీశ్వరునివయిషమ్యంబులేదు. ఈశ్వరమూర్తియైన
కాలంబునం జేసి వృక్షంబుగలుగుచుండ ఫలంబునకు జన్మసంస్థానపక్వనా
క్షీణత్వపరిపాకనాశనంబులు ప్రాప్తంబులయిన తెరంగున షడ్భావవికారం
బులు దేహంబునకేగాని యాత్మకు లేవు. ఆత్మనిత్యుండు. క్షయరహితుండు
శుద్ధుండు. క్షేత్రుండు. గగనాదులకాశ్రయుండు క్రియాశూన్యుండు-స్వ
ప్రకాశుండు. వృష్టిహేతువు. వ్యాపకుండు నిస్సంగుడు. పరిపూర్ణుండు
చొక్కండుయని యాత్మలక్షణంబులు పండ్రెండు నెఱుంగుచు దేహాదులం
దు మోహజనకంబులగుఅహంకారమమకారములవిడిచి పసిండిగనులుగల
నెలవునవిభ్రాజమానంబులగుగసకలేశంబులపాషాణములయందు ఘట్టం
బుపెట్టితప్పినయోగంబు సంగరనూది హేమకారకుండు పాటవంబున
బంగారముంబడియుచందంబున నాప్రకృతకార్యకారణంబుల నెఱింగినే
ర్పరదేహంబునందాత్మసిద్ధికొఱకునైనం యుపాయంబునం జేసి బ్రహ్మ
ప్రధానంబునవడయు మూలప్రకృతియు మహదహంకారంబును పంచ
తన్మాత్రలయివియెనిమిదియును ప్రకృతిగుణంబులనియు, కర్మేంద్రియం
బులయినవాక్పాణిపాదపాయూపస్థలును జ్ఞానేంద్రియంబులయినశ్రవణ
స్పర్శనరసనాత్వఘ్రాణంబులును మనంబును మహీసలిలతేజోవాయుగగ

నములును నివిపదాథును వికారంబు నియు సాక్షిత్వంబు వీని నిరువయి యేకింటిని నాత్మకూడియుండు వెక్కింటి కూటుచ దేహము అదియును జంగమస్థావరంబులును రెండుకూటంబులు మూలప్రకృతి మొదలయిన వర్గంబులజావేరయినణిగణములంగూడియున్న సంగళసూత్రమునందం బున అత్మయిన్నిటియందుజొచ్చి జీవించు ఆత్మ జన్మస్థితిలయములుగల వనిమిధ్యాతత్వపుషులుగాక పలేకశుద్ధమైనమనమువిచారించి దేహం మునందాత్మ వెదకవలయు. యాత్మకు నవనలు కలిగినట్టుండుగాని యనవన లేమాత్రము లేవు. జాగరణ, స్వప్న, సుషుప్తులును వృత్తిభేదంబుచేత నెరుంగంబడునో అతడుఆత్మయనిచెప్పుదురు. కుసుమధర్మములైన గ్రం ధములచేతగంధాశ్రయుండయిన వాయువునెటింగెను భంగిత్రిగుణాత్మక ములయికర్మజన్మములయిన బుద్ధిభేదములు నాత్మమెఱుంగందగు. ఈసం సారముబుద్ధిసాధ్యముగుణకర్మగుణబద్ధము అజ్ఞానమునకుయాదరణముసంసా రమునకుకలసంటిదిగాని నిక్కముగాదు సర్వార్థజనములు మనస్సువలన బుట్టునని స్వప్నజాగరములుసమములు గుణశూన్యంబగుపరమాత్మకు గుణసంయోగమువలన జననమరణములుపాటిల్లినట్లుంటు పట్టిచూచిన నేమాత్రము లేదు. త్రిగుణాత్మకములయిన కర్మములకుజనకమయివచ్చు చుండు. అజ్ఞానముఅనుమాటవి జ్ఞానమును వహ్నిచేగాల్చి కర్మవిరహి తులయి పరమాత్మంగనుట మేలు,

రాగాది యుక్తమనస్కుండయి శరీరికి సంసారనివర్తకంబయిన పరమాత్మధ్యానముబ్రహ్మాంబంకలినిర్వాణసుఖ మహానియులందగుభగవ ధ్యానంబుమగేజమముగాదు పరమాత్మకు సకలహృదయములందును అంతర్యామియై ఆకాశమువగిదినుండు విషయార్జనమువలన నయ్యేడ యొక్కటియు లేదు .నిమిషభంగురప్రాణులరై నమర్త్యులకుమహోత్పాత ములగుచు బలములయిన పుత్రమిత్రకళత్రపశుభృత్య బలబంధురాజ్య కోశమణిమందిరమంత్రిసామంతగజహయప్రముఖ విభవంబులునునిరర్థక ములుయాగప్రముఖపుణ్యలబ్ధములయిన స్వర్గాదిలోకభోగములుక్షీణం బులుఅవినిత్యముకావు నతండువిద్వాంసుండునని యభిమానించికర్మం బులుగోరక చేయునలయు గోరిచేసిదుఃఖఫలములు సంప్రాప్తములగు చుండు దేహముకొఱకుభోగమునపేక్షించు దేహమునిత్యముగాదు

తోడరాదు. మృతుడయిన దేహమును శునకాదులుభక్షించు దేహార్థ ములాచరించి కర్మబద్ధుండయి మరలగర్భానుకూలములైన దేహము దాల్చు అజ్ఞానముజేసి పురుషుండు కర్మదేహములని స్మరించుధర్మార్థకామములు జ్ఞానతంత్రములు జ్ఞానలభ్యము మోక్షము మోక్షప్రదాతయగు సకలభూతములగు నాత్మస్వరూపుండు ప్రియుండు తనచేతనయిన మహాభూతములతోడ జీవసృష్టుండయియుండుసహ్యములయి హృదయగతుండై నపరబ్రహ్మమునునిజభక్తింభజింపనగును. యువతులకుపురుషులకుఅట్టి పరమాత్మస్వరూపుండు స్త్రీలకుభర్తృరూపినావయినం నాస్తినాస్తి నసింశయః అను సద్వచనముచొప్పున పతినే దైవముగభావించినస్త్రీశుశ్రూషయు సర్వలాభసమర్పణమును సాధుజనసంగమమును నిశ్చలప్రతిమాసమారాధనమును భర్తృత్వమును పతియందలి ప్రేమయు భర్తృగుణకర్మకథానామసంకీర్తనమును, పతిపాదకమలధ్యానమును పతిపాలోకనపూజనములును మొదలునునవి మోక్షహేతువులు. జ్ఞానవయిరాగ్యలాభసాధనములయిన సాధుజనసుపయిరతిగలిగిన. సదాభర్తృపదారవిందధ్యానము మోక్షసాధనంబనియెంచి భక్తిచేయుచుండుదువేనిప్పున రాన్ని స్త్రీరహిత శాశ్వతపుణ్యలోకంగను కయివల్యమునిర్ధంచుమనని జెప్పి యతిందంత్రీహీణాండయ్యె,

అంతటనాసుమతీదేవి బ్రహ్మానందపరవశురాలయి యింటికివచ్చి సదాభర్తృపదారవిందధ్యానముసేయుచుండగా కౌశికుం డనేకదినంబున లంజగృహమునందుండి యింటికివచ్చి దురాచారుండయి పురుషార్థపరుండెంతయుంగాక కొన్నిదినములుండి కడకుతినుటకన్నము కట్టుటకుబట్టయును లేక మిక్కిలివిచారముపొంది యొక్కనాడుభార్యంజూచి యోసీ! దుష్టురాలా, ఎల్లకాలము అతిథియభ్యాగతులకుపెట్టి కొంపకొల్లబెట్టితివిపొకుం నన్నిగతిచేసితివి. యికనేనయూరకయుండను గాన నీ సీమబోయిబిచ్చమెత్తిజీవించెదను. నీవెక్కడికింబోక భద్రముగానేయుండుమని చెప్పె. చెప్పగా నామెప్రాణేశ్వరా! మీరునన్నువిడిచిచనిన నేయుంటనెట్లుండ మనసుబుట్టు కటకటా! ప్రాణనాథా! దినదినపు పాపముల పాఱంబుచ్చి నేను ప్రేమసుఖముగనింటనుండి యిది నొకజన్మమే కష్టసుఖములుభయమాధీనములు, పట్టింకట్టుయుండగపలదే దేవా! మీరలిట్లుపోవదు. యెట్టి

విచారమును లేక సుఖముగ మీయింటనుండుము. ఉంఛవృత్తిచే మీకెట్టి కొరతయు లేక పోషించెద నామాటవినుమనుచు స్త్రీలకు పురుషపరిగ్రహముచ గష్టపడుటకంటె చచ్చుటమేలుఅనివిపకె పల్కగా నతండు ఛీఛీ! నిర్భాగ్యురాలా, నామాటకడ్డంబాడి నాయుద్దేశ్యమును జెరచి నా ప్రయాణము జాడుచేసెదవని దుర్భాషలం గట్టి యిక నామాటపెడత్రోతివేని నిన్ను జంపుటకు నిక్కమని చెప్పి యారాత్రి యామెతో జెప్పకుండా యిల్లువిడిచి పయనమయి యో ప్రాణేశ్వరా యని దుఃఖించుచు దేశాంతరముబోయె. రాత్రిని మధ్య ప్రాణేశ్వరునింటం గానక అక్కటా, ప్రాణనాథుం డిట్లుమోసగించి నన్నుబాసి యొంటరిగాచనుచేయునని వ్యసనపడుచు అడవింబడి మగని వెదకుచుంబోయె,

కొశిసుండు టంజని యాకలిదప్పులకోర్వలేక వన్యఫలంబులును ఆకులుకాయలును తిని విధింపలచుచు భార్య వచ్చుచున్నదేమోయని వెనుకతిరిగితిరిగిచూచుచుపోవుచుండగా భగవంతుని ప్రేరేపకత్వంబున మిక్కిలి ప్రఖ్యాతులగు నాయ్యవదొంగలునచ్చి యతనినడ్డగించి యోరీ నీవెవ్వడవు యొంటరివిట్లొంటరిపాటున ధీరుండవయియున్నావు అరణ్యంబునం జనేవు నీవుమాతోడ దొంగిలించరమ్ము. రావయితివేని నిన్నుజంపుదుమని బెదరించిరి. ఆ బ్రాహ్మణుండును వారికి అడ్డుచెప్పవేక వారితో కూడ వెనుకకు వచ్చుచుండెను.

ఇట్లుండగా సుమతియట్లడవింబడి పతిని యన్వేషించుచు యిడిచుండగా తస్కరులతో గూడివచ్చువాని గనింగని నమస్కరించి యిది కారణంబని చింతించి యంతనామ్మనస్సులం బ్రాక్కించి యతని వెంటం బెట్టుకొనిపోవుచు ప్రాణేశ్వరా! నిన్నునమ్మి నేనిట్లు చనినాట ప్రాణస్వామి యటయేపాడి యేనన్నుంగటాక్షించి యికనయినను నాతోనింటికిరమ్ము నగవంబని లేదని పిలిచె, పెనిమిటిగాని ఆతడు గ్రొత్తవారలతో కలిసి సంవయి నోటరాని మాటలందిట్టి అనేకపనులుచేసి రక్తముగారునట్లు కొట్టియొక్కచెట్టున కంటగట్టి మఱియు నెత్తిన గొడ్డవేసుకొనిపోవుచుండెను, ఆయువతి అప్పుడు నయితేము భర్తయందువనురాగమునైనను, కోపమునైనను, విచారమునైనను బొందకముసలా త్రమే యోనిన్నుకష్టముండనుచున్నానే చేయువదేమియు లేక నిశ్చేష్టితయై పతిపదాంబుజంబులు భక్తియుం దవిలియుండె.

ఇట్లుండగా ననసూయ పతివ్రతాప్రభావమున భగవంతుండా యడవి లోని చెంచువారల ప్రేరేపింపగా వారు ఆటవికినివచ్చి యగాధమైన త్రమూనం శాల్మలింగితుంతనావిప్రుని యరణ్యమున వెదకినట్టి యతని బెదరించి వానిచే నామెకట్లువిప్పించి యికనయిననీభార్యను యింటికి వెంటబెట్టుకొనిపోయి సుఖముననుండుము, లేనియెడల నిన్నుచంపుదుమని తర్జనగర్జనములనత్య వదలించి స్వేచ్ఛలబోయిరి. అంతనాఘోరనుండు దొంగలచేతను చెంచు వాండ్రచేతను సవమానితుడయినను మటివారలను దలంచుచు చింతాక్రాం తుడయి చెనుతలంపున భార్యనువిడిచిపోనెంచె, అట్లుతలచియు తనయత్నం బేమియు కొనసాగకపోయినందున మిక్కిలివిచారమునొంది యెంతవిచా రము బొందెనో అంత తెలివిపుట్టి ఛీఛీ! గూజన్మమెందుకని తనలోదాను గోసి గతిలేనివానికి పెండ్లామేలంట యనుసామెతననుసరించి మఱల భా ర్యవద్దకిపోయి యిదిసాధారణమైనదికాదు. పతివ్రతాశిరోమణియైయుండ వచ్చునని తలచి ప్రియురాలా! రాక్షసాకారమని మిక్కిలి నేస్త్రముతో దే బట్టి మెందునయ్యాటలలో నామొదోడాని యొక బ్రాహ్మణఅగ్రహార మునకుబోయి నచ్చట కొన్నిదినములుండి పిమ్మట ప్రియులారా, ఇచ్చ టనుండి మరి నెంపయిన పోనమునిచుంటి మేని భోజనమునకు యేమిగతి యనియడిగె అనుగగా దేవా! బ్రాహ్మణ వగపంబనిలేదు. మీకెట్టికొఱత లేకమిక్కిలిగాను దయిరత్నమునుగనుండునని తృప్తిబలచి నొక బ్రాహ్మణు నంటమునకి తేసుకొని అగ్రహారముకంగర బ్రాహ్మణగృహముల పచన మొదలగు పనులం జేయుచు మిక్కిలి విశ్వాసభూతయయి తానుభర్తయు సుఖముగ కాలము గడుపుచుండిరి,

అట్లుండగా నొక్కనాటిరాత్రి యావిప్రుండు, క॥ కనకపు సింహా సనమున । శునకముగూర్చుండబెట్టి శుభలగ్నమునం । దొనరగ బట్టముగట్టి న । వెనుకటి గుణమేలమాను వినరా సుమతీ॥ అన్నట్టుగా తనతోంటిగుణము మాననకనాయగ్రహారమునను డిపేకుదోసెడు వరహాలనుపోయి ప్రియు రాలా రెండుమూడు దినములలో నేనుదోసెడు వరహాలిత్తునని గోజారిగడ్డ ముంబట్టియేమో నీపుణ్యమని ఆరాత్రిదానితో గూడి తెల్లవారుటకు ముందు యెవరెరుగకుండ దుస్సుగడి తిన్నగానింటికివచ్చెను. వచ్చినదిన ము మొదలు చలిజ్వరము, చేతులుకాళ్లుపట్టుకొనుట మొదలగు వ్యాధు

ళ్లచే లేవశక్తిలేక సతీసంస్తుతయి పద్మాసనకతో నుండెను,

అట్లుండు మగనిం గాంచి యామె మిక్కిలివిచారపడినదయి కన్నులచే మంచుకప్పించి మంత్రములను నెయించియు స్వప్నపడియుండెను. అట్లుండియు నొకవాడా బాపనమ్మాలిం గాంచి ప్రాణనాయకీ, నాకొక్క కోరిక కలదు దానిం దీర్చితివేని యికనే నెన్నడు పరస్త్రీగమనము జేయను. నేమున యా యగ్రహారమునకు నాలుగుకోసుల దూరమున నుండు పట్టణములో రాజ నగరికివెనుక రాజవీధియున్నది. ఆవీథికడపట దక్షిణపుదిక్కున నుండు యింట కామకమనోహారిణియను నొక వేశ్యారత్నము సింహసాగసుగ నున్నది దానివయి నాశపడియుంటిని సట్టిముద్దులమూటం దెచ్చి యీరాత్రి కూర్చితివేని రేపటినుండి నీయిష్టప్రకారము అనన్యభావముగా నీతోం సిమెలసియుండెద. మఱియెక్కడికి పోనని చెప్పెను.

తర్వాతనాపతివ్రతాశిరోమణి యామె యొంట్రవీథికిం బోయి కామక మనోహారిణియింటం బొచ్చి యామెంగాంచి యక్కా, యీరాత్రి నీవలె నీసౌందర్య కారగుణములను నామగని వల్లవిని నిన్నుజూడవచ్చితిని యనెను. ఆవేశ్య దానితో ముచ్చటించుచుండగా కొంతసేపటికి ప్రియవచనములాడి దానితలంటుకొని స్నానము చేయించి వస్త్రభూషణాద్యలంకారములం బొందించి ముద్దుగుమ్మా, ఇక నీవు పుట్టెడుదున నాగసుందరివలె యున్నావని పలికె. పల్కగా నదియు నీకు యిందుకు శృంగారముగని తనకుదాచుకొనిన బాపనమ్మా, నీవింతచేసిన దానికి యెట్టి నీసామర్థ్యమున కేమిచ్చెదను. నీవేమిటికిచ్చుటకు వచ్చితివి. నీకేమి కావలసినది నిశ్చయముగ చెప్పుమనగా యోప్రియురాలా, వినుము, నా పురుషుడెన్నడును పరస్త్రీగమనము జేసిరవాలుకాదు. అట్టివారదేమోనిపయిభ్రమనొంది యీరాత్రి నిన్నుగూడ కోరించినీకెట్టిం చియెట్టుల యుంటినన్నెనుకూరా పరుప నియోపకు పంపగావచ్చితి. అంతయుయామము పూర్ణ్యంబుగట్టవలెను నాత్మీయుని చెప్పెను. అంతనాకోమలి బాపనమ్మా అట్లాగే నీయిష్టము నెరవేర్చెదనని యీపనికుత్తురమునిరన్నవి పలికె. పలుకగా నా బ్రాహ్మణిసీపేరానందంబున వాయువునోవేగంబుగ నింటికిపోయి నాథా, మీమనసుమతిప్రకారంబు భోగదానియింటికి బని నీయభిప్రాయ మెఱింగింపగా నదియునంగీకరించి యి రాత్రి నవ్వటికిదోడ్కొనిరమ్మనిచెప్పె ననిపలుకగా నతడును బ్రహ్మానందపరవశుడయి యుండెను.

అంత నాసుమతి రోగియు నష్టసర్వాంగుఁడగు మగనికి నోరూరింపఁగ పథ్యముగా వండిపోసి రుచ్యములగు భక్ష్యములఁ గొన్ని చేసి దాచిఁగొని ఒక గంపలో మగనిఁ గూర్చుండఁబెట్టి దానిని తలమీఁద నెత్తుకొని కనుగానక కటికచీఁకటిలో బయలుదేరి అపనిమార్గమున నంబడి నడ్చి యాగణికయింట నాగంపను దింపి తల్లీ, ఇదో నా ప్రాణనాథుఁడని దానికి సమర్పించి తెచ్చిన భక్ష్యములను ప్రియముగ దానికిచ్చె.

పిమ్మట నా వేశ్య యతనిఁ జూచి అందుకు నోచే అగు నాయదృష్టమే యన్నటుల నేటిరాత్రి కితఁడు సంప్రాప్తమాయెనా యీశ్వరా యని తన మనస్సునకు ప్రియముగ నటించి యతనికోరిక దీర్చెను. అంతట సుమతి దానియనుమతిని మఱల మగనిఁ గంపలో గూర్చుండఁబెట్టి యాగంపను నెత్తిన బెట్టుకొని యా యరణ్యమున వచ్చుచుండఁగా దారితప్పి నడుమ యొక త్రోవను బోవుచు మాండవ్యమహాముని దారిన యుండిన దెరుగక యాగంపను నాదనికి దగులునటుల వచ్చె. ఆమునీశ్వరుం డాయుపద్రవంబుఁ జూచి ఓహో మగని నెత్తుకొనిపోవు సంభ్రమమున నింత వాఁడను తెలియక పోయెడనూ అని శపించె- అంత సుమతి వ్యసనాక్రాంతచిత్తయయి మునివరా, చీకటిలో కనులు కానక గంపనీకుం దగిలె. దైవఘటనచే మీకట్టి యుపద్రవము ప్రాప్తించెంగాని బుద్ధిపూర్వకముగ నేనటుల చేయుదాననంగాను దారితప్పి వచ్చితి. అట్లుండఁగా యేపాటి నేరము లేని నాబోటి పాటింపక నీపాటి శాపంబు లిత్తువే. దేవా: నేనే పతిభక్తిగలదాననయితినేని సూర్యోదయము గాకనుండుఁ గాక యని ప్రతిశాపం బిచ్చి యింటికిఁబోయి ప్రాణేశ్వరా, మాండవ్యుని శాపమున సూర్యోదయమున మీకుం బంచత్వము సంప్రాప్తమౌనని దుఃఖింపవలదు. ధైర్యముగ నుండుఁ బాదలుడని మగనికి ధైర్యము చెప్పెను.

అట్లిచ్చియు నతఁడు విశ్వసింపక తానుండు యింటిభాగమును జూచి అయ్యో, నేటివరకు మీయింట సుఖముగ నుండి కాలంబు గడిపితిమి. నేను నా గ్రహచారంబు మునిశాపంబు వల్ల రాత్రి తెల్లవారినంతనె శాపంబు చెప్పుదు ఇదినా భార్యదీనికింతవరకు సుఖభోగముం బెట్టినదే గాని యొక్క నాఁడయినను దీనికి కూడు గుడ్డ నిచ్చి దీనితో నవ్వ నవ్వుగాయుండి భోగించి యెఱఁగ, ఇంతకాలంబు యిటికాబట్టి నా మనోవ్యధలు [illegible] యుండె నీసుతి యొక తెమ్మవ్వ తెయుం[illegible]. అయ్యో, [illegible]

కూడి యొలుగను యీశ్వరాయని స్వామీ! ఇన్నాళ్ళుబ్రతికి తుదనుడిసి నొంటరిగా విడచి చావవలసినన్నను. ఇది యెక్కుతేనపసిది. దీనికినాగే తండ్రి నావెనుక దీనిపుత్రికలలో నొక్కతెగాభావించి పోషింపుడు గుభారముమీదవేసి పొరలుంగుచున్నప్పుడు. అటుల వాపోవుచుండగ నింజూచిప్రాణేశ్వరా! భయపడవలదని ధైర్యముజెప్పి ఆయింటి గృహస్థు లనిజూచి తండ్రీ! సూర్యోదయము గాకుండునటుల మునిశాపమునకు ప్రతిశాపమిచ్చియున్నాను. భయపడవలదు. అటు నాశపథములు ప్రప హితమగునేని మిన్నువిఱిగిబడు. చుక్కలుటపటపరాలు. భూమియుగడ గడవణకు. త్రిమూర్తులు మొదలగు దేవతలు చీకాకుపడుదురు. మహా ప్రళయము వెంటనేకలుగు. దృష్టాంతముచూడుము. నాపాతివ్రత్యము హిమయనిచెప్పె, చెప్పినంతలనా బ్రాహ్మణుడును యింటివారునుఆహా! లోకమునట్టిపతివ్రతా శిరోమణియుంగలదాయని యాశ్చర్యపడి ప్రొద్దు నుజూచుచుండిరి, సూర్యుం డస్త్రమాశాపముననొడి యమదినమునొ వరకు వుదయముగాకయుండె.

అంతట ముముక్షులును, దేవతలు, మహర్షులు మొదలగు ప్రాణులందఱు సర్వకష్టాలబడె యీ స్త్రీమానవతిప్రతిజ్ఞకువచ్చి తల్లీ! నీపాతి వ్రత్యప్రభావమునకుమెచ్చితిమి. మానసులోకములక్షోభించి సూర్యోదయము లేకుండుటకై అయ్యో. ప్రళయమువచ్చునేయని దేవతలు వినుకొనుచున్నవి. మృగములును పక్షులును యేమియు దోచక గ్రోశించు చున్నవి. సర్వజీవులునుత్కంఠించుచున్నయవిగనుక తల్లీ యికనైననగిన జించిసూర్యోదయమగునటులచేసి మమ్ము రక్షింపుమనుచు ప్రార్థించిరి. ఆ సుమతియు నట్టివారల వాదముల కెఱిగి ఆహా, నేడు నాపాతివ్రత్యధర్మ మంబున మీదర్శనమయ్యె నింతకంటె నాకేమిభాగ్యముకావలెను. నా నోముఫలించి నా శేముపావనమయ్యె నమస్కారముగా మాంగల్యము హాని పతికిరానిమిచ్చుటంజేసి నేమును ప్రతిశాపమిచ్చితి. అందువలన నట్టియపధ్యలవృష్టి అయినను మీకట్టిభయములపుట్టిన పతివాదము ధ్యానించి సూర్యోదయమగుగాకయనిపలికె. పలుకునంతలో సూర్యోద యమునయ్యె, అంతె నాత్రిమూర్తులు నామె ప్రభావము ననేకవిధములు బొగడి యాప్రహ్మాదులనదిగ్గాయిపుదు, సుమమూరిటప్పెను. ...

శ్వర్యములును గలుగునటుల దీవించి యంతర్ధానమైరి.

తరువాత నాయగ్రహారీకులు మొదలగు లోకులందరు నీమెపతిభక్తికి మెచ్చి యనేకవిధముల నామెం బొగడిరి. అది మొదలా సుమతి ప్రాణనాథుడగు కౌశికునిగూడి ధనకనకవస్తువాహనములు మొదలగు సంపదలంగొఱవడక ననుభవించుచు ననేకదినములకు వెనుక భర్తతోడ మోక్షసామ్రాజ్యపదవిం బొందె గావున సత్యా ఒకపతివ్రతకంటె మఱియొక్కపతివ్రతామహాత్మ్యమెట్లున్నది. చూచితే కావున నీకనైన నిన్నుగనిగౌరవించి త్రికరణశుద్ధిగా బూజించి యతనిమాట కడ్డమాడక సంతోషముం బొందునటుల మెలగియుండుదేని నీకెట్టిగొదువయుం గలుగదని చెప్పె. అనగా యింతులు తమపతులను దైవముగాదలచి వారికెపుడు సత్కృతములే జేయుచు హితములుబల్కుచు గౌరవములు జూపుచుయుండు స్త్రీ పతివ్రతలకు సాటియని యెఱుంగవలయును,

సుమతీదేవి ప్రభావము - ముగిసెను.

---

శ్రీరస్తు.

మహాపతివ్రతామహాత్మ్యములను

# శ్రీ భక్తవిజయము.

## 15 సురభీదేవి ప్రభావము.

అనేకదినముల క్రిందట కనకపురియను పేరుగలయొక పట్టణముండెను. అందొక బ్రాహ్మణుండుండె. అతనికి సద్గుణాలంకారిణియు వివిధవిద్యావిశారదయునగు సురభియను నొకపుత్రికయుండె. ఆ బాలికయొకనాడు తండ్రింజూచి నాయనా! లోకమున స్త్రీలు యేవిధమున పుణ్యలోకముం బడయుదురు. నాకెఱిగింపవేయని యడుగగా నతండాపుత్రింజూచి తల్లీ! లోకమునంగల వ్రతములన్నిటిలో భర్తృవ్రతమే దొడ్డవ్రతము. అటు

పంటిప్రతానుష్ఠానమున నే నతులకు పుణ్యలోకముకలుగును అనిపలికె. పలుకగా తండ్రీ! యేవిధమున పాతివ్రత్యము సంపాదింపనగు దానినియు మమెటువంటిది, సంసారతాపత్రయమునంబడి వేదనజెందు నీజీవునకు జననమరణములులేని మోక్షపదవి యెవ్విధమున సంప్రాప్తంబగు. దానిం జెప్పవేయని యామె యడిగెను.

అడుగగా నతండాపుత్రింజూచి అమ్మా! నీమనంబును దేనియందు చలింపనీయక దృఢచిత్తురాలవై వినుము. యోగమునందు మృదుమధ్యమధికములనియూడు విధములు. ఈమృదుమధ్యసాధకము లొకటికంటె యొకటి విశేషముగానుండు. ఈశ్వరోపాసకులు విధిహితంబగు కర్మములాచరించి భక్తితో నీశ్వరార్పణమునిచేతురేని త్వరలోనటువంటివారికి యోగముసిద్ధించు. అవిద్యాదిక్లేశములు, పుణ్యపాపమిశ్రకర్మములు, పాత్యాయుర్భోగములు, చిత్తమునందు వాసనారూపములుగనుండు సంస్కారములు వీటిచేతనున్ను కాలత్రయములచేతనున్ను బాధపడనివాడెవడో అటువంటివాడే యీశ్వరుడనబడును. ఆయీశ్వరుడు సర్వజ్ఞుడనుటకు హేతువకలడు కావున యీశ్వరుడొకడున్నాడని జెప్పుటకు ముఖ్యప్రమాణమున్నది. ఆయీశ్వరుడు త్రికాలములచే బాధింపబడనివాడగుటవలన బ్రహ్మాదులగువారికిగూడ గురువై యున్నాడు. అటువంటియీశ్వరునకు ఓంకారమే ప్రణవము, నామధేయము మూడక్షరమాత్రముగల ఓంకారముయొక్కజపము సేయుటయును, దానియర్థమును భావించుటయు నుపాసనమనబడును. మూడక్షరమాత్రయనగా, అ.ఉ.మ.అర్ధమాత్రయు గూడిన ఓంకారమును పదేపదే చింతించుట జపమనబడును, దానియర్థముభావించుట యనగా ఓంకారార్థప్రతిపాద్యుడైన యీశ్వరుని ధ్యానించుట యనబడును. కర్మములు, విహితము, వేదాభ్యాసము, పురాణయితిహాసముల పఠనము, సాధుజనపూజనము మొదలగునవి, నిషిద్ధకర్మములనగా పరహింసాస్పదములగు కార్యములజేయుట మొదలయినవి. మూఢకర్మమనగా మిశ్రకర్మ పుణ్యపాపములతోడ సంబంధించినవి. ఈశ్వరుని జెప్పెడు ఓంకారజపమువలన చిన్మాత్రుడయిన పురుషునియొక్క విఘ్నములు తొలగును. జ్ఞానములభించును. తనకంటె నేరయిన యీశ్వరుని ధ్యానించుటవలన ఆత్మసాక్షాత్కార మెటులకలు

గాని గుణాత్మక స్వరూపమైనది ఆత్మస్వరూపమునయి యుండుటంబట్టి గుణాత్మకోపాసనమువలన ఆత్మస్వరూపము తెలియబడును.

అని యోచించి మహాత్ముండిట్లనియె. అమ్మా? పతివ్రతాధర్మము సమస్తలోకవిదితము, నీవు కుశాగ్రబుద్ధియగుటవలన జెప్పెద వినుము. స్త్రీలకు భర్తయే ప్రత్యక్షదైవము గనుక అట్టిపతిని పరబ్రహ్మస్వరూపముగా భావించి వివిధములగు షోడశోపచారములం బూజింపవలెను అట్టి పతికిం జేయు నుపచారమును దేవోపచారముగ భావించి సర్వకాలసర్వావస్థలయందును పతిపాదాంబుజములనే నిత్యము భక్తితో ధ్యానించుచుండ వలెను స్త్రీ సౌభాగ్యవతులగుదురు. ఈ ప్రపంచమునకు కర్తలాముఖకము ... ఆహా, పతివ్రతా ధర్మము ... చేయవలెనని యాజ్ఞాపించె. అంతనాసుర ... ప్రవేశమునకని బ్రహ్మాండపురి ప్రవేశము చేయుచు బహువిధ ... పాదాంబుజములు హృదయమునందుంచి ... ధ్యానమున మెలగుచుండె.

అట్టియెడ నొక బ్రాహ్మణుండు ... యజ్ఞోపవీతము ... నాకు ... అకలిగొనుచున్నది. నాకింత అన్నము ... యనెను. అంతట పతివ్రతయగు నామె ... అన్నము ... అతడు ... భుజించి భార్యను జూచి ... బ్రాహ్మణుడు, అధ్యయనవంతుడు, శాస్త్రవేత్త, మహానుభావుడు, ఆచారవంతుడు ... వివాహము జేసికొని ... సత్యము. ... నున్న గనుక నీవేమి చెప్పెదవని యడిగెను

అడుగగా ఆమెయు ... పతి ... అంతట నా బ్రాహ్మణుడు ... బ్రాహ్మణుడని తెలుపగా ... స్వామీ! ... నాకు వివాహము చేసెదనని ... నేనొక ... నా భర్తయు సద్గుణములు ... సదాచారపరుండును విద్యాసంపన్నుడగు భర్త ... ధర్మము. ... అట్టివానికి బాధ చేయ ... నీవు ... వాయుసం ... సుస్వరూపం

జతేప్రష్టా నారీహ్యాదినపశ్యతి' అను నీతివచనమునందలంబునను, అర
పరాసి ఆలినికట్టుకొని మురిగిచచ్చె రాముండాకొడుకు అన్నిటులస్త్రీల
హృదయమునందుంకు మర్మముదెలియ హరిహరాదులకైన నలవిగాదు
కావున నేనొకకన్యకను మూడుప్రశ్నలడిగెదను దానికి తగిన ప్రత్యుత్తర
మిడియిచ్చునేని అవశ్యము దానిం బెండ్లియాడెదనని పలికె.

పలుకగా బ్రాహ్మణుడు తనపుత్రికినతనిమానము జెప్పి దానినా బ్రహ్మచారియాసురభీదేవిచక్కదనమును శోభనరేఖావిలసితమగు నమ్మొగమునుజూచి యంతఃపుటాంతరంగుండై స్త్రీలకు (నీచబెద్ది? శ్రేష్ఠమేది? భూషణమెయ్యది?) యని యాకన్యనడిగె. అడుగగా నాసురభి స్త్రీలకు తుచ్ఛములను రొంతనూన్నువంటిదియగు నుపాలోచనమునం గలుగు భోగమె నీచము. జ్ఞానంకమే శ్రేష్ఠంబు. పాతివ్రత్య ధర్మభూషణంబని పల్కె. అంతనత్తడు మెచ్చి దీనివలన మనకమ్మకీయుంగలుగునని యోచించి దానిని వివాహము చేసుకొని యత్తవారింటనే యనేకదినంబులుండగా సురభిదేవి పెండ్లికాగానే పతినిపరబ్రహ్మస్వరూపునిగా నెంచి త్రికరణశుద్ధిగాభావించుచు అతనిమనస్సుకు సంతోషము గలుగునటుల విశేషోపచారములనాదరించుచు సదాభర్తృచరణారవిందసేవయే తరింపు మంటెను.

అట్లుండగా సముద్రస్నానకూతుహలైన సరసయనుక ప్రాణనాథుపవ వాంఛాపరవశురాలయి తనచెలికత్తెలగు మకరములను నొప్పమత్స్యముల జూచి చెలులారా! వేదాంతవిచారుండును సకలశాస్త్రగోచరుండును, బ్రహ్మజ్ఞానియు నగుమానవునకు, దూరమందుండునగు నొక్కపురుషునిగనికొంకు చంద్రగ్రహముచ్చుచున్నదియని యాజ్ఞాపించె. అవి అమ్మా! చిత్తంబునని సముద్రతీరంబులంతంతట గనిపెట్టుకొనియుండె. అంత నొకనాడాకగ్నిదత్తుడు చంద్రగ్రహణంబునాడు స్నానము చేయుటకై భార్యాతోడబంధువులంగూడి సముద్రతీరంబునకుజని భార్యయుదానుం గొంగుముళ్ళతోటి సముద్రంబునందు మునిగిరి. మునుగగానే నొకమొసలివేగిరంబువచ్చి యాదంపతులకొంగుముళ్ళు తెగకొరికి యాబ్రాహ్మణునిం దీసుకొనిపోయి నరసముందు బెట్టి అమ్మా, ఇతడు వేదాంతసారజ్ఞుడును బ్రహ్మచారియగు ... పక్కగా నాసరస ... రేఖావిలాసంబులకుమెచ్చి గాంధర్వవివాహంబున, నానినివరించి వినతనాభో

సమస్తభోగంబుల ననుభవింపుచుండెను. అక్కడ సురభీదేవి నీటిలోనుండి యొత్తుకుపచ్చినోత్తొగూడదంబునిండగా భర్తయుంగానక కొంగుముళ్ళువ్రేం చియుండుటంగని అయ్యో, నామగనికి నీళ్ళలో మొసలియో, మత్స్యమో యూత్కొని పోయెనో యీశ్వరా నేనేమి చేతునని యేడ్చుచుండెను. అటులయేడ్చుచుండు సురభింగని బంధువులందఱు ఆహాకారంబులతో గుంపులుగూడివచ్చి యూరడించి యామెం జేర్చిపట్టి దుఃఖోపశమనంబుగా ధైర్యంబు జెప్పుచు అమ్మా దైవయత్నంబున కేమిచేతము. ఇంటికిపోదము రమ్మనిపిలువగా ఆయమ్మ వ్యసనాక్రాంతురాలై యుండియు ధైర్యంబువిడు వక యోబంధువులారా! నాప్రాణనాయకుని సముద్రునిపాలుజేసి నేనె టులయింటికివత్తును. ఈసముద్రునిపొగరణచి సముద్రమందున్న జంతువులనెల్ల పలుకోణంబుల గాసిపెట్టి నాప్రాణనాధునిరప్పించుకొని మరి నేనువత్తునుగాని అటునిటుపోను. ఇదివరలో నాకిం[illegible]నొక్కటి చెప్పియున్నారు. యేమనగా, అనేకదినంబులక్రిందట సత్కుంత్రిపరింబున నీకుండనుభోగయోగము. అతనికి నీలాంబరియను భార్యకలదు. అది పతిని పరమాత్మస్వరూపునిగాభావించుచు అనేకవిధంబులగు నుపచారంబుల సతతనిష్ఠనుస్సకనంతోషంబు పుట్టింపుచు బంధువర్గంబులకు అలక్ష్యపరు పఱచినదియై పుత్రపౌత్రులతో సుఖంబున నుండగనుండెను.

అట్లుండగా నాభర్తయుమొక్కనాడు పడవనెక్కి సముద్రజంతువుల చేతనుజిక్కి యుండవొక్క తిమింగలముచే నొప్పు పెట్టబడి మింగబడియె. ఈసంగతి నీలాంబరి బంధువులవలన తెలిసికొని తత్క్షణం యతని బాధాప్రమాణములెరింగిన సముద్రంబుగట్టునకు వచ్చియుండి ధైర్యమునుధాన్యనించి పాతివ్రత్యప్రభావంబున నగ్నిభట్టారకుని దేవతాస్తోత్రంబుల ద్వారా లేపి పిక్కంటంబెట్టుకొని అటువంటి అగ్నిచే సముద్రంబునీరునంతయు బీల్చివెక్కిటింబెట్టింపంచాగ్నుల త్రావ నపతివ్రతా ప్రభావమునుయగ్నిం గూర్చి [illegible] జంతువులచే ప్రయోగింపగా నాయగ్ని యీజంతువులనెల్ల సాములమ మాడ్చివేసినవిధిగక అంతరిక్షంబున నెగసి స్వర్గలోకంబునకు జని దేవతలను బరిపింపజేయుచుండె. అంత నా దేవతలు నిప్పుమంటలకోర్వలేక దేవేంద్రుని ముందుకొని త్వరితంబుగను త్రిమూర్తులందఱుచగా త్రిమూర్తులుని పతివ్రతాగ్నింబట్టినచ్చి నమ్ముచుల్లగజూచుచు. నీపాతివ్రత్యంబునకు మెచ్చి

తమని పెక్కువిధంబుల నామెనుం బొగడి యాజిస్తవాని బ్రతికించి యా
సముద్రంబును మొప్పటివలె జేసి జలజంతువులం బ్రతికింపుమని ప్రార్థించిరి.
ప్రార్థింపగా నాపతివ్రత సముద్రుని మొప్పటివలెనే జేసి నీటిజంతువులనుం
బ్రతికించె. అంతత్రిమూర్తులు ఆమెప్రభావంబునకు నాశ్చర్యపడి దేవత
లతోటి తమతమ నెలవులకుంబోయిచేరిరి. కావున నేడునుఅటునాగనీ
బ్రతికించి తెచ్చుకొనుటయొండె. లేక నేనైన ప్రాణంబులవిడుచుటయొం
డెయనిరలవాకుం దెల్పి యాక్షణంబున పద్మాసీనయై యాచనసంబుజేసి
పతిపదారవిందంబులు చిత్తంబుననిడి త్రేతాగ్నులనొక్కటింజేసి వానితో
టితనపతివ్రతా యోగాగ్నింగూర్చి విస్తరిల్లజేసి యట్టియగ్నులచే సము
ద్రజలమంతయుంబీల్చి జలచరంబులకు వుపద్రవంబు కలిగించుచుండె.

అట్లుండగా యాదేశపురాజు యాసంగతివిని సముద్రతీరంబునకు
వచ్చిసురభీదేవింజూచి యాశ్చర్యపడి ఆమెకు యెండతగులకుండపందిళ్ళు
వేయించి కొందఱుభటులను ఆమెకుకాపలియుంచి అప్పటికప్పటికనూ
చారంబునప్పుడప్పుడు రాపించుకొనుచుండెను ఇట్లుండగా ఆదేవిపతి
వ్రతాగ్నిపెనుమంటలతో పయికెగసిపిడుపటుశబ్దంబులతో సముద్రంబు
పయిబడిసముద్రజలంబునంతయు శోషింపజేయుచుండె. అంతసముద్రుం
డాయగ్నివేడనకోర్వలేక తనబుడుచు చావులవలన జరిగిన నవమానంబం
తయుమరచి స్త్రీరూపంబుగా యొకరిగితనపుత్రికయగు సరసయుండునొద్దంబునకుం
బోయి తల్లీ! నీవుచేసినకార్యంబువలన ప్రమాదంబుకలిగె లోకులందరు
చిందఱవంకరకులయయగ్నితాపంబున పరితపించుచున్నారు. ఆశ అందల
మొక్కపలెనననియున్నది అన్నటులు తల్లి నీవేసాటి. సురభీదేవి యేపాటి.
ఆమెపతివ్రతాశిరోమణియె. అట్టిదానినుగనినీవుచేపట్టతగునా ఆమ్మా,
చేపట్టినా అతడునీకబ్బునా బంగరుబొమ్మా ఇంతవట్టుకుఅనుభవించినది
చాలును యింక ననినివిడిచిపెట్టుయమ్మాయని ప్రార్థింపగా యాసరస
సముద్రునింజూచి తండ్రీ! నాప్రాణప్రియ నేనిత్తునేగాని ఈనాభర్తను నే
నెంతమాత్రంబువిడువను అని పట్టినపట్టువదలకుండె. అట్టిపుత్రినిసామవ
చనంబున సమాధానపఱచి అతనినవిడిచిపెట్టుమమ్మాయని వేడగానాయ
నా నన్నుగూడతోడ్కొనిచని యాసురభీదేవినిస్వాధీనపఱుపుము లేకుం
టే నేనెంతమాత్రమిచ్చబ్బా విడువనని పలికె, పలుకగానేసముద్రుడంత

నట్టియగ్నిదత్తునితోడ సరసనుం దోడ్కొని సముద్రవు గట్టునకువచ్చి సమాధి నిష్ఠనుండు సురభీదేవింజూచి నమస్కరించి పలువిధంబులం బొగడి తల్లీ! యిదిగో నీభర్త. కనుదెరచి చూడుము. కోపాగ్నిచల్లార్చి నీకృపాకటాక్షంబుల మమ్మాదరింపుమవే తల్లీ! యని ప్రార్థింపగా యామెనిష్ఠం జాలించి కనులు దెరచిచూచె.

అంత నాసముద్రుండు తనకూతురగు సరసను యామెపాదంబులకు మ్రొక్కించి అమ్మా ఇదిగో భర్త ఇమ్మగో యిది నాపుత్రిక దీని పేరుసరస దీనిని స్వాధీనపఱచితిని. దీనిని నీతోగూడబుట్టిన చెల్లెలుగా నెంచి మన్నింపుము అని యనేకదివ్యరత్నంబులతో నామెను పూజించి దివ్యవాద్యంబులతో మహోత్సవంబు సేయించి తననెలవునకుంబోయె.

అంతలో నీవృత్తాంతంబును చారులచే నాయూరి రాజువినిమంగళవాద్యంబులతోడవచ్చి యాపతివ్రతకు నమస్కరించి అనేకవిధంబులం బొగడి అగ్నిదత్తుని పట్టపుటేనుగపైనెక్కించి అందలంబున సురభీదేవిని సరసనుం గూర్చుండజేసి మహోత్సవంబుతో తనపట్టణంబునకు గొనిపోయితన చెంతబెట్టుకొని ధనకనక వస్తువాహనాది భోగభాగ్యంబుల వారల దేలించుచుండె.

అంత నాసురభీదేవియు సరసయుంను మిక్కిలి విశ్వాసంబుగలిగి తనతోబుట్టిన చెల్లెలకంటె నధికగారాబంబున ప్రేమించుచు ననేకదినంబులుభూలోకమందుండి అష్టయిశ్వర్యంబులనుభవించి తుదకుతనభర్తయుదాను మోక్షసామ్రాజ్యపదవికంబోయి చేరిరి.

సరసయు తనతండ్రియగు సముద్రునిచెంతంబోయిచేరి పూర్వంబువలెనే మెలగుచుండె అనగా యింతులు తమపతులను దైవంబుగా దలచి వారికెపుడొక్కనక వుచితంబులే జేయుచు హితంబులుపల్కుచు గారవంబులు చూపుచుయుండుట పతివ్రతులకు సూటియని యెఱుంగవలయును.

సురభీదేవి ప్రభావము - ముగిసెను.

—( )—

శ్రీ ర స్తు.

మహాపతివ్రతామాహాత్మ్యంబను

# స్త్రీభక్తవిజయము.

## 17. ప్రభావతీదేవి ప్రభావము.

పూర్వము పాటలిపురమును ధర్మమార్గమున నేలుచుండిన చంద్రశేఖరుండను సూర్యవంశపురాజొక్కఁడుగలఁడు. అతనికి ప్రభావతియను నొకపుత్రికామణికలదు. ఆమె తన బాల్యప్రాయమునుండి సహజంబగు జ్ఞానసంపత్తికలదియు, వేదశాస్త్ర పురాణేతిహాసధర్మములను పతివ్రతాధర్మమును ఆదిసద్గ్రంథములుగ నెఱింగి జగజ్జేగీయమానంబగు సుగుణముల కాటపట్టయి రూపురేఖా లావణ్య సౌందర్యాది విభవముల నతిశయించియుండె.

ఇట్లుండఁగా కొన్నిదినముల కాప్రభావతికి యౌవనము ప్రాప్తమయ్యె. అంత నాచంద్రశేఖరుండు దానియౌవనం జూచి నాతల్లీ యింక నీకు వివాహము సేయవలసిన యావశ్యకము గనుక యెట్టి గుణాఢ్యుండగువాని నీవు వరింపనిష్టపడెదవో యాసత్పాత్రుం బెఱింగించిన నేను అట్టివానినియుదె కొనితెచ్చి మహోత్సవముగా నీకు పెండ్లిజేసెదనని పలికె. పలుకఁగానే ప్రభావతి తండ్రీ, లోకములో సతికితగినపతియును, పతికితగినసతియును సమకూడుట మిక్కిలిదుర్లభము కావున నాకువివాహమే అక్కఱలేదు. సదాకాలమును నేను పురాణేతిహాసశ్రవణ పరనామస్మరణతోను, పతివ్రతాప్రభావకథాశ్రవణానందముతోడను బ్రొద్దుపుచ్చుచు పునరావృత్తిరహితమగు మోక్షపదవికిం బోయెదనని దృఢముగఁబల్కె. అంత నారాజశేఖరుండా వచనములు తనప్రాణనాయికకుం దెల్పి అదిమొదలు అయ్యో, నాకుబిడ్డలులేకయుండి యున్నాళ్ళకు భగవంతునియనుగ్రహమున నిట్టి పుత్రికపుట్టె. పుట్టినప్పటినుండి మహోన్నతపదవి బొందినటుల నేనేమోబ్రహ్మానందపరవశుండనై వంశమునకుకొఱఁతగా నున్నదే కూఁతురైననిదే చాలునని మిగులగారాబముగా బెంచి నేటికాలానికి దక్కకపోయెననుచునిం

గూర్చియిప్పటివఱకుదీనికి వివాహముచేసినసంతోషముబొందుదుమని యెంతో ఆశకలిగియుండగా నాకుపెండ్లియే యక్కఱలేదని వైరాగ్యమున్నదే. ఇకనేమిచేయవచ్చు నీశ్వరాయని అన్నమునీరు నంటక అహోరాత్రములు మిగుల మనోవ్యాకులమున గృశించుచుండె.

అట్లుండగా నొకనాడు మునిశ్రేష్ఠుండగు నారదుడుచంద్రశేఖరుండున్నయెడకువచ్చి యతనిచే సత్కారములువడసి యుచితాసనమున గూర్చుండి యోరాజా, కుశలమేమియనియడిగె నడుగగారాజు మునివరా, ముల్లోకములుగల వర్తమానములెల్లను మీకు మనోగోచరములయియుండ నేనేమనిచెప్పందగువాడనని విశేష చింతాక్రాంతచిత్తుండై కరకమలములు ముకుళించి యూరకనిలిచియుండె. అట్లుండు భూపతింజూచి నరేంద్రా, నీపుత్రినివ్వివాహమునకనయిసం భర్తృవాంఛగలదానిం జేసెద. ధైర్యమునసుండుమని పల్కి ప్రభావతియున్న సౌధమునకుం జని యామెచేయర్ఘ్యపాద్యాదివిధులంపూజలంది తగిన పీఠమునంగూర్చుండి ప్రభావతీ, చతురాశ్రమములలోగృహస్థాశ్రమమే శ్రేష్ఠము. అట్టియాశ్రమముననుండి పతిని దైవస్వరూపముగ భావించి మనోవాక్కాయకర్మముల నొక్కరీతిగా పతిని వివిధోపచారముల పూజింపుచు సదాపతిపదారవిందముల భక్తియే యిహపరలోకసుఖములం బొందుటకు మార్గమనితలచి అట్టిపురుషునిచే మహత్తత్త్వరములనెఱిగి పతిచరణారవిందస్మరణమునంబొన్నవృత్తురేని అట్టివారికి మోక్షపదవి ముంగొంగు బంగారమువంటిది యగునే గాక మఱియొకవిధమున నెంతమాత్రము గడతేరలేరు. కావుననీవువివాహము చేసుకొని అట్టిపురుషునివలన సద్గతినిం బొందగలదానవు అని పలికి యంత నన్నారదమునుని స్వేచ్ఛం జనె. అంత నారాజపుత్రి యున్నయెడకుం జని అమ్మా, మహానీయుండగు అరివీరంపు తపసిపలుకులువింటికదా. ఇకనయిన నట్టివైరాగ్యమునుమాని పెండ్లిచేసుకొన సమ్మతించుము అని పలికె. పలుకగా ప్రభావతి యతనింజూచి తండ్రీ, వేదశాస్త్రపురాణేతిహాసధర్మములను, మహత్తత్త్వరములను నెఱింగి మిక్కిలివివేకపరుడై శాంతిదమాది గుణంబులతో సదా దేశాటనము సలుపుచుండువాడెవడో అట్టివానిం దప్ప మఱియొకని నేపెండ్లియాడనని వాక్రుచ్చె.

అట్లుండగా మగధదేశ రాజపుత్రుండగు చిత్రకరుం డనువాడు సకల శృతిస్మృతిపురాణేతిహాసధర్మముల నెఱుగుచు యౌవ్వనప్రాయమున నుండి దేశదేశములు దిరిగి మార్గవశమున నాపాటలీపురమునకువచ్చి అచ్చటి వారిచే ప్రభావతి సకలావధానసమర్థయు నెన్నవిని సంతోషించి యా రాజమందిరమునకుం జని యాతనిచే గౌరవింపబడి యంత తన వర్తమానమునుం దనమనమునందున్న యభిప్రాయమును నెఱింగించె. పిదప నారాజు చిత్రకరుని సద్గుణరూపలావణ్య విద్యాప్రభావమును నతని శుభలక్షణములును గని సంతసించి యావర్తమానమును విపరముగ ప్రభావతి కెఱింగించె.

ఇట్లుండ ప్రభావతి యంతయు నతనివర్తమానమువిని సమ్మతించె. అంత నారాజు శుభముహూర్తమున ప్రభావతి నతని కిచ్చి సంతోషముగా పెండ్లిచేసె. పెండ్లియైనపిదప మొదలు ప్రభావతియు పతిని బ్రహ్మస్వరూపముగాభావించి షోడశోపచారముల నతనిం బూజింపుచు నతనిచే సకలధర్మమార్గముల నెఱుంగుచు రాత్రింబగలును పతిపదారవిందధ్యానము సేయుచుండె, చిత్రకరుండును ప్రభావతిదేవియొక్క గుణాతిశయంబులకు భక్తివిశ్వాసములకును మెచ్చి కొన్నిదినములు అత్తవారింటనుండి పిమ్మట ప్రభావతిదేవియొక్క పతిభక్తియెట్టిదియో పరీక్షింపదలచి యొక్కనాడు భార్యం జూచి ప్రాణకాంతా! ఇకను దేశమునకుపోదము రమ్మని పల్కి అత్తమామలకు నమస్కరించి వారిచే సెలవుపుచ్చుకొని ప్రభావతి నొకగుఱ్ఱమై నెక్కి తానునొకయశ్వముపై నెక్కి మగధదేశమునకుపోవుచు మార్గమునందగు నరణ్యములయందు వినోదముగా మృగముల వేటాడుచు, కమలాకరములం జలక్రీడలాడుచు నట్టివనప్రదేశముల వివిధసుఖములనుభవింపుచు అచ్చటిపుష్పఫలవృక్షంబులమెచ్చుటయు, పక్షివిశేషముల శ్రవణానందకరములగు స్వరములను “గంటేవింటే” యని ప్రియముగలిగించును. ఒకనాటిరాత్రియవ్వనమున నొకవృక్షము క్రిందసుఖముగాపరుండి యొడలెఱుంగని నిదురం జెందిరి. అంతనాచిత్రకరుండర్ధరాత్రంబున లేచి ప్రభావతిగాఢముగనిదురపోవుట యెఱింగియొక నిమిషమునందు ప్రభావతీప్రభావతీయని మూడుపర్యాయములు పిలిచి ఆమెపలుకకుండిన దానినొకశరముగానెంచి యిదేసమయమని తలచి

బాహానిక్కి వాయువేగమనోవేగంబున మగధదేశంబునకుం బోయిచేరె.

ఇక్కడ ప్రభావతి చిత్రకరుండు తన్ను విడిచిపోయిన ముహూర్త మాత్రంబున లేచి తనప్రక్కఁ బరుండిన నాథుంగానక చింతించి అప్పనమంతయు నిక్కఁగా వెతకి యెందును అతఁడు కానకయుండుటకు మిగుల వగచి హా ప్రాణనాథా, యెందరిగితివో, యేమైతివో యని పెద్దధ్వని వాపోయి కొంతసేపటికి ధైర్యమవలంబించి అతఁడు మగధదేశంబునకయి పోయియుండ వచ్చునని యోచించి తత్తడి నెక్కి భర్తృచరణసరసీరుహంబులకు స్మరింపుచు మగధదేశంబునకు పోవుచుండె. అట్లు పోవుచుండగా కొందరు దొంగలు హా. యెవతెయో జగన్మోహినీ దేవతవలె నీయరణ్యంబున సర్వాభరణభూషితురాలయి యొంటరిపాటున నిర్భయంబుగా పోవుచున్నది, ఇది వనదేవతయో, దేవతాస్త్రీయో, కిన్నరస్త్రీయో, అప్సరసయో లేక మనుష్యస్త్రీయో యని యామెచెంగటికరుదెంచి యో మానిని, నీ వెవ్వతెవు? యీ యర్ధరాత్రంబున ననాథయయి గుఱ్ఱము నెక్కి పోవుటకు కారణంబేదియని యడుగగా యామె వారలఁ జూచి భయపడి గడగడవణకుచు హా ప్రాణనాథా! యేమిసేతునని పతిపదాంబుజంబుల దలచి ప్రణవధ్యానంబు జేసి తటాలున వసమంగళసూత్రంబును దారిపయి విసరివేసె, వేయునంత నది పతివ్రతా ప్రభావాగ్ని యగుటచే ప్రళయకాలాగ్నివలె వారిపయిబడి వారందఱును భస్మీకృతమొనర్చెను. ప్రభావతి చెంతకువచ్చి చేరె. అంతనామంగళ్యమును గట్టుకొని అశ్వారోహయయి యనేక వనంబులు చేసిచని యొక్క ప్రదేశంబునం జని నొక్క మహాఋషి యాశ్రమంబునకుంబోయి యమునికి నమస్కరించి తాబడు బాధలన్ని తార్కాణముగా నతనికి వివరించి నిలువగా నమ్మహాదేవిఁ గని దివ్యదృష్టిచేఁ జిత్రకరుని వర్తమానంబును నామె విషాదంబునకు గారణంబు నెఱిఁగి తల్లీ! భయపడకుము. నీప్రాణనాథుండగు చిత్రకరుండు మగధదేశంబున సురక్షితంబుగ నున్నవాఁడు. నీవునుం బతివ్రతాశిరోమణివి. నీమనోధర్మంబె రుంగరంసలచి నీప్రాణేశ్వరుం డిట్లు నిన్నలయించిచనియె దయిర్యంబున నుండుము. పతిభక్తి నేమఱకుము. మానభూషిణీ! అని జీవనుక్తికి వుపాయంబు జెప్పి మునికన్యలచే నామెకు వివిధోపచారంబులం జేయించుచు తన యాశ్రమంబునం బెట్టుకొనియుండె,

అట్లు చిత్రకరుండు తనపురము చేరి తనతల్లిదండ్రులకు తానుచారియగు భూమి చుట్టివచ్చుచు జరిగినవిధము మొదలుగా జరిగినసంగతులనెల్ల విశదముగా దెల్పె. తెలుపగా వారతనిం జూచి నీదుర్గుడా ఆహా, ఇట్టిమానవతియు గుణభూషణియు పరమపతివ్రతయునగు ప్రభావతిని యిట్లు యడవిపాలు జేసి యొంటరిగా విడచి రాదగునా, ఇట్టి ఘోరకృత్యంబు నెవరయినను నిదివరకు జేసిరా, ఇట్టి లోకనిందను మనమెట్లుభరింపగానవచ్చు. యని మిక్కిలి వ్యసనాక్రాంతచిత్తులై యుండిరి. చిత్రకరుండును దానుం జేసిన యన్యాయకృత్యమునకయి తలపోసి తలపోసి బుద్ధిభ్రమచే పిచ్చివాడయి తిరుగుచుండెను.

అంత నక్కడ ప్రభావతి ఆమునీంద్రునిచెంత కొన్నిదినంబులుండి. మహా తత్వజ్ఞాన పరిపాకంబునుం బొంది యంతట నొక్కనాడు తనదివ్యవస్త్రాభరణాదులనెల్ల నమ్మునిపాదపద్మంబునకు సమర్పణజేసి మునీంద్రా! లోకంబున నెట్టివారికయిన ధనకనకవస్తువాహనంబులేవియు కలిగించుట కాధారమయియున్నది. యట్టిధనాపేక్షను విడిచినవారికట్టి భయముగలుగదు. కావున యికనే భయంబు లేక మగధదేశంబునకుం బోయివచ్చెద, నాయందనుగ్రహంబుంచి సెలవిండనిపలికె. పలుకగానె యోగసద్గుణాలంకారిణి, సర్వసంగపరిత్యాగులమైయుండువారలకేల యిట్టియడవుంలో చెట్లపుట్టలచెంత వసించి జీవనమ్ముకయి తపంబుగావించు మాబోటిమునులకు యిట్టివస్త్రాభరణంబులతో పనియేల? ఇవియమ్మచెంతనుంచుకొన్నయెడల మానిలువలకును హానిగలుగు గావున యోచంద్రముఖీ! భయపడకుమయని యామెకు రక్షకరకయి స్వహస్తమంత్రంబులుబోధించి దానినికెట్టి భయంబులుగలుగక సుఖంబుగ మీయూరికిపోయి చేరుదువు గాకయని దీవించి యామెనంత తనయాశ్రమంబున నుండి వెడలనంపె.

అంత ప్రభావతి యమ్మునివరునిచే ననుజ్ఞాతయై అశ్వంబునెక్కి సురక్షితంబుగ మగధదేశంబునకుంబోయి యూరు వెలపల అశ్వంబుడిగ్గి మగలవస్త్రాభరణంబుల నలంకరించుకొని యాపట్టణంబులనున్నవారల నాయూరివర్తమానంబు విచారింపగా శత్రువులుజొచ్చి తమదేశంబును పట్టుకొని యేలుచుండుటయును, చిత్రకరుండు బుద్ధిభ్రమణంబున పిచ్చివాడయి తిరుగుచున్నాడనియు తనవిని తత్క్షణంబున పతిచరణారవిందంబులజెం

దంబునందిడి ప్రణవాంగంబునకు పంచాక్షరంబు నొక్క [illegible] స్మరించినమాత్రంబునఁ గోట్లకొలది రథగజతురగపదాతులును, పట్టిసగదా ముసలఖడ్గశక్తితోమర కోదండాదిశస్త్రాయుధంబులును సృష్టి యయ్యె నంత శత్రురాజు అట్టివాహినులం బోలువాహినులం గని బలవంతుడైనను తనపురంబునకుఁ దండెత్తివచ్చునని తలంచి కాలుసేతులు తడబడ వెక్కిలి భయాక్రాంతచిత్తుండై యాక్షణంబున సపత్నీపుత్రమిత్రబాంధవులతోఁ గలుములన్నిం బాసి పరాజితుండై చనియె.


అంతట ప్రభావతి నిర్భయంబుగా పురంబులోనికిం జొచ్చి రాజమాతయుండు మేడకుం బోయి ఆమెకు నమస్కరించి తనవర్తమానంబును దన ప్రాణనాథునికిం దెలియం జెప్పె. చెప్పినంత యామె ప్రభావతిం జేరదీసి శాంతవాక్యంబులం బట్టుకొని ముద్దిడుచుండు వెత్తల్లి, మాకులదీపమా, పతివ్రతారత్నమా, విచారపడవలదని ధైర్యంబు జెప్పి పరదేశరాజుచే తన పట్టణము గోల్పోయి తాముపడరాని బాములపడుచుండుటయు చిత్రకరుండు తాచేసిన దుష్కృత్యంబు తలంచి తలంచి ఖిన్నుండయి పిచ్చిపట్టినవాడై తిరుగుచుండుటయు మొదలగు తమకష్టంబులనెల్ల జెప్పె. చెప్పగానే ప్రభావతి తక్షణంబున చిత్రకరుండున్నయెడకుం జని యతని చరణారవిందంబులకు మ్రొక్కిడి పాతివ్రత్యప్రభావంబున నతని మతిభ్రమణంబుకు బోగొట్టి యామెచే నతనికి పట్టముగట్టించి వివిధోపచారంబుల నతని సంతోషపెట్టుచు త్రిలోకంబుల నిట్టి పతివ్రతాతిలకంబు నుం గలదాయని కీర్తి వహించి పెక్కువేలసంవత్సరంబులు ధనకనక వస్తువాహనంబులు మొదలగు అష్టైశ్వర్యంబులం దులతూగి తుదకు భర్తసహగమనంబు గావించి యెట్టివారికి నందరాని కైవల్యపదవిం బొందెను.

అనఘా యింతులు తమతమపతులును దైవంబుగా దలచి వారికెవ్వరొక్కనకుచితంబులే చేయుచు హితంబులు బల్కుచు గౌరవంబులు జూపుచుయుండులేటి పతివ్రతలగు సూటియని యెఱుంగవలయును.

ప్రభావతీదేవి ప్రభావము - ముగిసెను.

శ్రీ ర స్తు.

మహాపతివ్రతామాహాత్మ్యము



# శ్రీ భ క్త వి జ య ము.

## 18 సుముఖీదేవి ప్రభావము.

పూర్వంబు సింహపురికిఁ బశ్చిమప్రాంతంబున కుమ్మరపల్లెయొకటి కలదు, అందు శుద్ధసాధుండను కుమ్మరియొక్కఁడుకలఁడు. అతనికి అనేక దినంబులనుండి బిడ్డలు లేక లేక ముదుసలిప్రాయంబున నొక పుత్త్రికజని యించె. దానిముఖంబున శోభనరేఖయొప్పియుండుటం జేసి యాబిడ్డకు సుముఖియను పేరుబెట్టి మిక్కిలి గారాబంబుతోఁ బెంచుచునుండిరి, ఆ సుముఖి చిఱుతప్రాయంబునుండి తలిదండ్రులకు ముద్దునూపుచు శాంత శమదమాదిసుగుణంబుల నభ్యసింపుచు వారిమాటలజవదాటక తన యీడుబాలికలతో నాటపాటలబ్రొద్దుపుచ్చక గృహకృత్యంబులనెల్ల నొప్పునజేయుచు శుద్ధసాధునిపుత్త్రి లోకంబులోనబిడ్డవలె తన యీడు వారలంగలసిమాట్లాడదు యెవరితోముద్దుముద్దుగ మాట్లాడకయున్మా దంబుపట్టినదానివలెనున్నదంటా రని. ఇన్నాళ్ళకు సెలవుగా మంచిముదిమి ప్రాయంబునఁబుట్టక నేటికాలని! అతనికిటువంటిబిడ్డ పుట్టవలెనా? ఇట్టి

బిడ్డయుండియేమి లేకయేమి దీనినెవరు పెండ్లి జేసుకొందురు మని యూరి వారందరు జెప్పుకొనుచుండిరి.

అట్లు చెప్పుకొనుచుండు మాటలనాసక్తివిని యీపుత్రికచేష్ట యునట్లుండుటంగని చింతాక్రాంతచిత్తుడయియీశ్వరా, యిట్టిమొద్దుపిల్ల మనకుపుట్టవలెనా, యిట్టిదానికి నాప్రాణమున్నపుడే పెండ్లి చేయుటమంచిది. నావెనుక దీని నెవడు పెండ్లి జేసికొనడని తలచి తనబంధువులలో చక్కనివాని నొకనిదెచ్చి యాకుమారుని నతనికిచ్చి వివాహంబొనర్చి తనకు మొగబిడ్డలు లేనందున వానినే పుత్రునిగాభావించి తను యింట
తనకు మొగబిడ్డలు లేనందున వానినే పుత్రునిగాభావించి తను యింట
బెట్టుకొని ప్రేమతో పోషించి కులవిద్యయగు కులాలకవృత్తి నేర్పుచునుండి కొన్నిదినములకు శుద్ధసాధుండు మృతిబొందె, అంతట సుముఖి భర్తకాయగు మందప్రజ్ఞుని భార్యజూచి యోసీ' మీతండ్రియున్నంతవరకు మనకేమివిచారము లేక నతనిసంరక్షణవల్ల మిక్కిలి గారాబముగా కాలము గడుపుచుంటిమి. అతడు మనదురదృష్టంబున కాలగతిబొందె. నీవు మందబుద్ధివి. నేను మందప్రజ్ఞుడను. యేపనిపాటు లేక మనము యిటులనె మన యూరకయుంటిమేని మనలపోషించువారొక్కరులేరు గనుక నీవు నలుగురితోపాటు మనబంధువులతోడంజని పూరిపెలుపలనుండు మంచిజిగటమన్నుగంపలనెత్తుకొనివచ్చితివేని నేనీకుండలు మొదలుగునవి చేసి వాటినివిక్రయించి దానిచే మనసంసారకృత్యము జరుపుకొనవచ్చునని పల్క పలుకగానే సుముఖి భర్తయనుమతిచొప్పున బంధువులతోడంజని మంచి జిగటమన్నుగంపలనెత్తుకొని ప్రతిదినము తెచ్చి యిచ్చుచుండగా మందప్రజ్ఞుడు భాండాదులంగావించి దానివల్ల జీవించుచుండెను. అట్లుండగా నొక్కనాడాసుముఖి మట్టిగంపనెత్తికొనివచ్చునెడ బరువుమోయలేక తటాలున క్రిందపడవయిచి యత్యంతం గూర్చుండి యీశ్వరా, యింత బరువు నేమోయలేనే యీనట్టిపోనిదిగాని యింట నతనిపని జరుగదే యని యేడ్చుచుండెను. అట్లు యేడ్చుచుండు దానిని కూడవచ్చిన బంధువులయినను నాదరింపరయిరి, తిరిగిచూడకనుంబోయిరి.

ఇట్లుండగా సుముఖి దైవవశంబున నకస్మాత్తుగా యాదారిని గౌతమమహర్షి వచ్చుచుండి యావిశ్వదాంగనాది యేలయేడ్చెదవు నా

తల్లీ! తెలుపవేయవమ్మా యని యడిగెను. అడుగగా సుముఖి యామునికి నమస్కరించి తనమునుపటి వృత్తాంతంబును, తనవర్తమానంబును, తను యుంటంగల కష్టసుఖంబులు నతని కెఱింగించె. అంత నా గౌతముం డకాంతామణింగని బాలా, తొలిజన్మమున నిప్పుడునాయుండు ముని శ్రేష్ఠులకు నుపచారంబులు జేయుచుంటివి అట్లుండియు వారివలనజన్మ సాఫల్యంబులగు సద్విషయంబులుం గ్రహింపవయితివి అందువలననీకిట్టి జన్మముకలిగి మిక్కిలికష్టమొసంగెదవని పలికె. పలుకునంత నాసుముఖి మునీంద్రా! ఇట్టి జననమరణంబులేక జీవన్ముక్తి కలుగు నుపాయంబెద్ది యో వాని నెఱింగించి నన్నుం గృతార్థురాలం జేయవేయని ప్రార్థింప గా నతండామెకు నష్టాంగయోగము తెలిపి యాకులాగ్రమతీ, నీవు ని ష్టుపతినే నయునమని భావించి అతని ననేకవిధములబూజింపుము పతిపదార విందభజనమే మోక్షసాధనమని యెంచి అట్టిచరణకమలంబుల ధ్యానము నందుచు త్తమును సిరముగానిలుపుదువేని నీకట్టిసంకటములంటబోవు. అదియునుంగాక పరమహంసస్వరూపునగు పరబ్రహ్మమును నిష్కళం లామలకమువంటిదియగు అంతఃపిండబ్రహ్మాండములను విమానమును నీ సంకల్పముననుంచుము. నీవే శుద్ధబ్రహ్మస్వరూపంబగుదువు అని పల్కి-దీవించి యదృశ్యుండాయె.

అంత నాసుముఖి యమ్మహాముని యుపదేశమువడసి పతిచరణ సరసీరుహమ్ముల హృదయమున నిలిపి యోగాభ్యాస నంతె తృణప్రాయముగా నెత్తినంబెట్టుకొనియింటికివచ్చుచుండగా తలస్నానముం గంపతలకుతగలక తలకుసరిగాపడియున్నవచ్చుచుండె. అట్టి గంపతోడ సుముఖి యింటికివచ్చి దానింబట్టిఅనాయాసముగా దిగువంబెట్టి దారిలోజరిగినవర్తమానం బంతయుపతికెఱింగించి పతిపదములకుమ్రొక్కి యతనిచే సెలవుబుచ్చు కొని వంటశాలకరిగి నిమిషమాత్రమున షడ్రసోపేతముగ నన్నము నా యత్నఅధిపతికారగింపంజేసి పతిభుక్తాన్నశేషమును తానుంగుడిచియు తనకిప్రియముగనడచుచు ప్రతిదినముచాలినంతమున్న దేశ్చి భాండముల కనుకూలంబగు పిసికియిచ్చి యతిథిభాండంబులంగావించినంతట దాని నావమునంబెట్టి మూడుపిడకలావంబునంబెట్టి ప్రతాపభాస్వచే దావింపహించి తానాభాండములంగట్టుకొని యాలోనికింబోయి దానిని

విగ్రహించి వేగముగనింటికివచ్చి పచనముగావించి మగనికన్నంబిడిగో తిపుమునీంద్రుండానతిచ్చిన తారోగాసనముల నభ్యసింపుచు పతిపదార రవిందముల భగవన్నామస్మరణముతో జపించి పిదపపతిభుక్తాన్నశేషం బుగుడిచి యతనికనుకూలముగు పనుల జేయుచునుండెను.

ఒక్కనాడట్టిసుముఖి యెప్పటివలె స్వజాతిస్త్రీలంగూడిమన్నదె చ్చుటకుబోగా దారిననొకపెన్నేటిప్రవాహంబడ్డంబై వీరలంబోనియక నడ్డపడగాకుమ్మరస్త్రీలందరు విచారగ్రస్తులై ఓయక్కా! ఓచెల్లె! ఓపిల్లా! ఓపదినా! ఈవేళచీకటిలోలేచి ఎవరిముఖముచూచితిమో వారిమొఖాన మొస్తులుపెట్టాయని తిట్టుకొనుచు మఱలతమతమయిండ్లకుబోవ నుద్య మమైరి. అట్లుండగా నాసుముఖియట్టివారింజూచి అక్కలారా! మీరేల విచారపడెదరు. నాతోటి నిర్భయముగరండని పతివ్రతాప్రభావమున నాయేటివెల్లువలలోదిగానంతలో యీయమమహాత్వమునకుమెచ్చి యా సేటివెల్లువరెండుప్రక్కల ప్రత్యేకంబుగనిలిచి నడుమనిళ్ళలోకిబోవ దా రినిచ్చె. అంతనాస్త్రీలు సుముఖితోడంగూడి చని బంకమట్టి నెత్తుకొని యీయమెపాతివ్రత్యప్రభావంబున కాశ్చర్యపడి అనేకవిధంబులం బొగడు చునిండ్లవచ్చిచేరి యీవర్తమానమును యూరివారలకుం దెల్పగావారం దఱునౌరా! సుముఖిచిన్ననాటనుండి అంతమొద్దుగా, మూగగానుండె గదా, అట్టిదాని కెట్టిసామర్థ్యముగలిగెనని చోద్యపడుచుండగా నా వర్తమానము కులాలకులమునకొక పెత్తనగాడగు పెద్దశెట్టికిం దెల్ప యతడు తనభార్యయు మిక్కిలి యాశ్చర్యపడి ఆమె ప్రభావము పరీ క్షింపం దలచి యీపెద్దశెట్టి యొక్కనాడు కొందరు కుమ్మరస్త్రీలను సుముఖియింటికిబంపి ఆ యూరిదేవునికి ఉత్సవంబు జరుగుచున్నది దే వునిచూచివత్తము కొల్లవేడుకగానున్నది. పోయిచూచివత్తమురమ్మ అని పిలుపమని పల్క పలుకగా వారలామెను అట్లు పిలచిరి. అట్టిసమ యంబున నామె తన పురుషునికి యుపచారముచేయుచుండి తల్లులారా! నాకు రాదీరదు. నాదేవుడు నాయింటనేయున్నాడని వారినివెడలనంపె. వారు మఱలజని యీవర్తమానమునతనికెఱుంగింపగా ఆ శెట్టి మిగుల యాశ్చర్యంబొందె.

అట్లుండగా మఱియొకనాడు ఆయూరిరాజు యీసుముఖిదేవతి

కుండలు తెచ్చియిచ్చు కుమ్మరిదిరాగా నీ కుండలు నిరూకలనియ్యక దానితో నీమాట ఆమాట మాట్లాడి మూ...నుములవరకు ప్రొద్దుపుచ్చుచుండుమని ప్రభువు తనకతిలంగింపకని పలికినట్లు జెప్పె. అంత నాపట్టపుదొరసాని మరునాడుదయమున నాకుమ్మరిదికుండలు తేగా బేరమాడి భాండములం గొన్నిపుచ్చుకొని వాటిక్రయమియ్యక నా సుముఖింజూచి తల్లీ! నిన్ను లోకులందరు చిన్ననాటనుండి మిక్కిలి మందమతియనియు, మూగయనియు వాడుకొనుచుండిరిగదా! అంతంతవరదేవతలలోలె అనేకయద్భుతకార్యములం జేయుచుండెదవు. నీకట్టిమహిమ యేవిధమునగలిగెనో చెప్పుమని యనేకవిధములనామెను పొగడుచు ఆ సుముఖివలన పతివ్రతాధర్మము లెరుంగుచు ననేక విషయంబుల మాటరాడుచు ప్రొద్దుపుచ్చుచుండె.

అట్లుండగా సుముఖియారాణింజూచి తల్లీ! చాలాప్రొద్దెక్కినది? ఝామున్నరప్రొద్దాయె నాభర్తయింటియందు మిక్కిలి యాకలిగొనియుండు. త్వరగా నేనింటికింజని వచనముగావించి యతనికన్నమారగించవలెకావున నాభాండములమూల్యంబునిచ్చి నన్ను వెడలనంపవమ్మా యనిపలికె. అట్లడిగియు నాదేవి యిదోనిచ్చెదయిచ్చెదనని కాలయాపనమొనర్చుటంగని నేడు ఝామున్నరకు సరిగా నింటికిపోవలెనని తలచి యాక్షణంబున నాతి పదారవిందముల నాత్మందలచి సూర్యుని ప్రతిదినమట్లుసంచరింపనీక నిలిపె. నట్టిసమయమున నాభూమియందు ఘటకాయంత్రము దాపునంబెట్టుకొని ఘడియలు లెక్కపెట్టుకొనుచుండగ నవ్వాచు మూడున్నరఝామంబు ప్రొద్దెక్కె అట్లుప్రొద్దెక్కియు సూర్యుని నీడ ఝామున్నరకాలముననేయుండె. ఉండగా రాజు అట్టి యద్భుతంబుగని నామె పతివ్రతాప్రభావమునకు సంతోషించి సూర్యనియిటువటుకదలనియ్యకుండుటకయిమెచ్చియామె కేవలముశుద్ధబ్రహ్మస్వరూపంబని భావించి యాక్షణంబున నవమణిమయంబులగు పల్లకిలోనం గూర్చుండబెట్టి భేరీభాంకారాది ధ్వనులు మిన్నుపిక్కటిల్ల మ్రోయుచుగా మహోత్సవంబున నాపట్టణవీథి యూరేగింపు గావించి ధనకనకవస్తువాహనంబులు మొదలగు కానుకలతో నామెను తనయింటవదలి మండప్రదక్షిణాలింగనము చేసికొని. యనేకవిధములం గొనియాడి యానాటినుండి మొదలు జీవిత

శ్రీ భ

కాలమువరకు వారల కెట్టి కొరతయు లేక నన్ను-
చుండెను.

అంతనాసుముఖీదేవి మందప్రజ్ఞంగూడి అనేకదినములు భూలోకమున సకలభోగభాగ్యములనుభవించి ప్రాణావసానకాలమున పరమపదవింబొందె. గావున సాత్రాజితీ, నీవు నట్టిపతిభక్తిసేమరకసతిప్రియతని మనంబునకు ప్రియంబును సంతోషమును కలిగించుచుందువేని నీవు సుముఖీదేవిప్రభావముకంటె నతిశయించిన ప్రభావముగలదానవై యిహలోకమునవెల్లవారిచే సత్కీర్తివడసి పరలోకమున శాశ్వతబ్రహ్మసందపదవింబొంది మహాత్మ్యసుఖాంబుధినోలలాడుచుండెదవనిపలికె. పలుకగా సత్యభామ పాంచాలింజూచి వదినా! నీవు పాలిటిపరబ్రహ్మస్వరూపము గాకుందువేని యిట్టి పరమపతివ్రతాప్రభావములనెల్ల నెరుంగనేర్తునే, ఆహా, నీమహిమ నేమందును. తల్లి, యట్టిపుణ్యకథాశ్రవణంబున నా చెవులకింపుపుట్టించె. నాచిత్తమునకు పరమానందంబయ్యె నాయాశాపాశము లనుభవబంధములును యొకటొకటిగనూడి పరమపదవికింబోవుట కొక్క సోపానపుమెట్లు ప్రాప్తమయ్యె. నే నింతకంటె మించిన నమృతంబును మఱియొకటి సంపాదించవలెనేని నాయమ్మా, ఇకనవ్వలి కథావృత్తాంతమును సాంగోపాంగముగ నెరిగించి నా యజ్ఞానంబుడిసి ధన్యురాలం జేయవేయని వేడుటయు.

అనగా యింతులు తమతమ పతులను దైవముగాదలచి వారికేమ రొక్కనక వుచితము లేజేయుచు హింసలు లుకుచు గారవములు చూపుచుయుండుటే పతివ్రతలకు నూటియని యెఱుంగవలయు.

సు ము ఖీ దే వి ప్ర భా వ ము.

ము గి సె ను.

శ్రీరస్తు.

మహాపతివ్రతామాహాత్మ్యంబును

# స్త్రీభక్తవిజయము.

## 19. పుష్పవేణీదేవి ప్రభావము.

సత్యా! పుష్పవేణీప్రభావము జెప్పెదవినుము. ఇదికడుపటికథ. దీనిని అనన్యచింతాసక్తురాలవై వినుము. పూర్వకాలమందు చోళదేశమునకు ముఖ్యమగుపట్టణంబొకటికలదు. దానికిగాంచీపురమనిపలుకుదురు, అమ్మహాపురంబును పుష్పరథుండనుజనపాలుండు పాలించుచు అట్టిపుష్పరథునకు చిరకాలమునుండి బిడ్డలులేక తద్దయుంజింతించిఅట్టి పురమున శ్రీమత్కామాక్షీ సమేతుడయి నెలకొనియుండు యేకాంబరనాథస్వామిగూర్చిస్వధర్మపత్నీసహితుడయి దీర్ఘతపంబొనర్చుచుండెనట్లుండగానాదంపతులతపప్రభావమునకుమెచ్చి యొక్కనాడేకాంబరనాథుండు కామాక్షీసమేతంబుగ వృషభవాహనారూఢుండై వారిముంగల ప్రత్యక్షమైవచ్చి నిలిచి ఓపుణ్యశీలులారా, మీమీతప ప్రభావంబునకెమెచ్చితి. ఇక తపముచాలింపుడు. మీకేవరమువలసినవారయి తపంబుంజేసిరి దానినెఱింగింపుడు. మీ మనోరథం బవశ్యంబె దీర్తునని తత్కరుణాలోకనసేయుతామృతబిందుసందోహములన తాపవహ్నిం జల్లార్పుచుంబలికె పలుకగానవ్వధూవరులు ఆపద్బాంధవులకు సాష్టాంగదండప్రణామములాచరించి నానావిధముల బొగడి యంజలిబద్ధులైనిలిచి ఓ వేల్పులారా! పెద్దకాలమునుండి మే మనపత్యమయియుండుటంజేసి మాకొక పుత్రునిం దయసేయుండని ప్రార్థింపగా పరమేశ్వరుం డాసతీపతులంగని మీకొక్క పుత్రిక పుట్టునని పల్కి నత్తోడ నీశ్వరీసహితముగ నదృశ్యుండయ్యె. అంత నయ్యేకాంబరనాథు ననుగ్రహమున వారలకొకపుత్రిక జనియించె. దానికి పుష్పవేణియనిపేరిడిమిక్కిలి గారాబమునబెంచుచు వేదశాస్త్రపురాణేతిహాసధర్మములనేర్పింపుచు నత్యంతప్రేమాతిశయంబున బెంచుచుండగా ఆకన్యకకుయావనమంకురించి అంతఃపురమునుండె.

అట్లుండగా నొక్కనాడు ఆరాజు కడకు .
ఋషి వచ్చి యతనిచే సత్కారమువడసి యుచితపీఠమునం గూ
రాజు నందీవించి కుశలమే యని యడుగగా నతండు మునీంద్రా! మీవంటి
తపోధనుల యనుగ్రహముండ కొదువయేమి యని వచించి, ఆమ్మునీంద్రుని తన
చెంత కొన్నినాళ్ళుండ కోరి యొకనాడు తనపుత్రియుం దా నంతఃపుర
మునకుం బంపె. బంపగా నక్కుమారి కేయుపహారింగని మ్రొక్కి వినుతి
గావించి మధురాయమానములగు పదార్థముల నతనికి బుట్టబెట్టి వివి
ధోపచారముల నతనికి ప్రీతిపుట్టించుచు మహాత్మా! పామరులగు స్త్రీలకుం
యెవ్విధమున బతిప్రతా ప్రభావం బలవడియుండును. ఆత్మజ్ఞానోదయం
బెవ్విధమునం గలుగు. దానిని తెలుపంగంబలుకవే మహాత్మా యని ప్రా
ర్థింపగా నతండిట్లనియె.

వినవే గుణభూషణీ! లోకమునందు గుణవతులకు పతిమతియు భర్తయే దైవ
సమానులు కావున నోయువతీ, ప్రతిదినము తెల్లవారకమున్నె మేల్కొని
లేచి భర్తృచరణసరోరుహముల ధ్యానించి జలకములాడి శుద్ధమగు వలు
వంగట్టుకొనియై బతిచరణము నర్చించి నూత్నకోరికల నోర్చుకొని యంతనింటం గలపా
చిపనులెల్లం దీర్చి మరల ప్రాణేశ్వరుపాలికేగి యంతమేల్కొనునంత మ్రొ
క్కుచు నర్ఘ్యపాద్యాదివిధులబూని యతనియనుమతిగొని వంటశా
లకుబోయి యతనిమనసునకు ప్రియమగు భోజనపదార్థముల నాయత్త
పఱచి వేళతప్పక నతనికన్నమిడి వారిమాటకెదురాడక ప్రీతిబుట్టించుచు
సదా భర్తృచరణారవింద ధ్యానము చేయుచుండునేని అట్టియువతికి ఆత్మ
జ్ఞానోదయము గలుగు. సాధ్వీ అట్టి యాత్మజ్ఞానోదయ లక్షణం బానతిత్తు
వినుము. మానవులకు జీవితకాల మత్యల్ప ధనకనక వస్తువాహన పుత్ర
మిత్రకళత్రాది సంసార యోగమువలనుండుటంబట్టి మోక్షసాధనమున
కనేకవిఘ్నములు పొసగుచుండు అని మోక్షసాధనం బెఱింగించె.

అంతటనొక్కనాడు పుష్పరథుండు పుష్పవేణికి వివాహము సేయం
దలచినానాదేశ రాజపుత్రులరూపపటములం దెప్పించి ప్రకటింజూపె.
జూపగానాకన్నియ పటములనన్నిటి జక్కగాజూచి నిసేనియనరోయుచు
కడకుమాళవదేశరాజకుమారుని పటముపిలకించి బ్రహ్మానందపరవశయై
సిగ్గుపడి మోహుని వాంఛిచి తెప్పుబానస్మరబోలె యూరకుండ. అప్పుడతడు

. ఎంత పురమునకరిగి పేరోలగంబుండి పురో
...యతనింగని నమస్కరించి భూసురోత్తమా! నాపుత్రి
...పుష్పవతి యౌవనారూఢయై యుండుటం జేసి యిక నింట బెట్టుకో
నుటపాడిగాదు. దానం జేసి యక్కన్నియకు దానాంబొనర్పదలచియుం
డుదాన. సుముహూర్తంబొక్కటినిరయింపుడుఅనిపలికి అట్టిశుభరేఖను
దక్షిణమున సకలవిద్యావిశారదుఁడగు నొక్కపారునిచే మాళవదేశపా
మినికినంపె. అంతనామాళవదేశాధీశుండా శుభపత్రికంగొనిపురోహితుఁడగు
సుప్రకాశునకుచూపి వివాహమునకుం దగిన వస్తువులం గూర్చుచుండె.

అట్లుండఁగా సుప్రకాశుం డానరేంద్రునిజూచి తండ్రీ! త్రిమూర్తు
లగు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు నంతము తమ యిల్లాండ్ర నెట్టులొసి
యుంటిమేనివారెట్టి యపఖ్యాతి దెచ్చురోయను భయముచే శ్వరుసుజటా
జూటమునందును, విష్ణువక్షమందునను, బ్రహ్మనాల్కనందును బెట్టుకొని
యుండెదరు. లోకమునపతివ్రతాశిరోమణియునగు సతిలభించుటదుష్క
రము కావుననాకుపెండ్లియక్కఱలేదనిపలికి పట్టినపట్టువదలక తమమం
త్రికుమారుఁడగు సునీతిందోడ్కొని యుత్తరదిశంగూర్చి నమినవెళ్ళబోవుచు
పోవుమార్గమున మృగములవేటాడుచు కందమూలఫలసస్యములం దిను
చుమహాతపోధనులందర్శించుచు అట్టిమహాత్ములచెంతజని మునులారా!
నన్ను మీశిష్యులలోనొక్కనిగాగయికొనరేయని వేడుచు, తుదకు అచ
లుండురు నొక్కమహాముని నిలయమునకుంజని యతనింగాంచినమస్క
రించి యనేకవిధముల నుపచారములొనర్చుచు మంత్రికుమారుంగూడి
అనేకదినములు శిష్యత్వముచేసకుండని తన్మునివరుండుమెచ్చుకొనునట్లు
నటించి అతనిచే వేదవేదాంతాది పరతత్త్వము లెఱుంగుచుండె,

అట్లుండఁగా నిచట పుష్పరథమహారాజు మాళవదేశాధీశ్వరుండు
తనకంపిన ప్రత్యుత్తరమునుజూచి విచారపరుఁడై పుత్రింజూచితల్లీ! మన
మంపినవివాహపత్రిక చేరకమువ్వదే సుప్రకాశుఁడుతనకువివాహముక్కర
లేదనివిరక్తిబొంది మంత్రికుమారుఁడగు సునీతితోడ గూడి చాంద్రా
యణముచరింప బోయెనని మనకవ్వార్తవచ్చెననిపల్కి యాకవ్రాసుపత్రిక జే
నిచ్చె. ఇయ్యెడగా నాకన్నె గూరికన్నెజదివి తెలిసికొనుచుఁగ జూచి ఓజనని
జనకులారా, నేనిక నా భర్తయగు సుప్రకాశునివెదకి ఉండెదనునన్న

పోవుచుండిరి. అట్లుండగా నా రాత్రి నాలుగ
ఝాములు గొట్టుచు విషము గ్రక్కుచు అతి వేగంబున వింధ్య
కుమారుండా పాపజేరం జూచి రాజపుత్రుని శీఘ్రముగ లేపి, అన్నా! ఆ
ముదిపాము మంటలతో మనపైకి వచ్చుచున్నది. లెమ్ము లెమ్మని లేపి తమ తమ
విల్లులం బట్టి అమ్ములం గూర్చి యా సర్పమునం గొట్టిరి. ఆ పాము వింటి దెబ్బ
కు తప్పించుకొని క్రోధాకారుడై మెఱుపుతీగవలె ధగధగయను కాంతులతో
గండ్లు మిఱుమిట్లుగొలుపగా వారిరువురు గనులు మూసికొనిరి. ఆ క్షణమున
నది యా రాజపుత్రునిం గఱచి మాయమాయెను. అంత నా సుప్రకా
శుండు ఆ పాము కాటువలన భూమిమీద బడి మూర్ఛ క్రమ్మి గుండె పగిలి ప్రాణ
ము విడిచె. అప్పుడా మంత్రికుమారుండు తన స్నేహితుడీ అన్నా! ఇట్టి నిర్జనస్థలం
బున మృతిబొందితివే యని గోలుమని విలపింపం దొడంగె.

అట్లుండగా పుష్పవతి అనేక సైన్యంబులతో నానాదేశములం దిరిగి తిరి
గి యా వటవృక్షము దాపునకుం జని పేరెలుంగున నేడ్చుచుండు మంత్రికుమా
రుని జూచి విచారించి పెను దుఃఖముతో నా రాజపుత్రుని జూచి బడి ప్రాణనాథా
యని గొంతెత్తి ఏడ్చుచుండె. అట్లు ఏడ్చుచుండు పుష్పవేణిం జూచి మంత్రికు
మారుండు తల్లీ భగవత్సంకల్పంబు సంభవించగు కీడు మేలు రెండును మానవుల
కు సమంబులు కావున వగపంబనిలేదు, అని దుఃఖోపశమనము చేయుచు పుణ్యా
వతి అట్లు వగచుటకు కారణంబెట్టిదనిన ఆ నాగంబు గఱచి ఆరాటంబు
ననిట్టి వైరాగ్యముగల స్త్రీలుండుదురా యని మెచ్చదగిన యామెకు ననుస-
రించి తల్లీ వగవంబనిలేదు ఇకమీదట గలపని కార్యంబులకై యాలోచింపు
ము, అనిపల్కె. అప్పుడా పుష్పవేణి అంతకంతకు వ్యసనం పొడమి నిర్ధైర్యము
నవలంబించి అగ్నిగుండము నొక్కటి గావించి అందున రాజపుత్రుం బట్టి చి
తానుం బడబోవు సమయమున ఆ మహాపతివ్రతా ప్రభావంబునకు మెచ్చి త్రి
మూర్తులును, ఇంద్రాది దేవతలును అచ్చోటకు వచ్చి ఆ పుష్పవేణిం జూచి
కోమలీ! నీ మనోధైర్యము పతిభక్తి. నీ వైరాగ్యంబునకు మేము మిక్కిలి
సంతోషించితిమి అని పలికి తత్క్షణంబున నా రాజపుత్రుం బ్రతికించిరి. అం
తనా రాజపుత్రుండు నిద్రనుండి లేచినవానివలె లేచి త్రిమూర్తులను దర్శించి
వారికి నమస్కరించి యనేకవిధంబుల స్తోత్రంబు సేయగా నా త్రిమూర్తులు ప్రసన్నులై
ప్రకాశుని పుష్పవేణిని దీవించి వారిరువురును అనేకదినంబులు భూలోకంబున
నష్టైశ్వర్యముల ననుభవించి పిమ్మట పరబ్రహ్మసంపదను బొందుదురని దీవిం

ప్రకాశుఁడు పుష్పవేణిని, మంత్రికుమారుండగు సునీతిని, నలభైనమర సైన్యంబులతో అచలగురువు చెంతకున్ జని యతనికి నమస్కరించి జరిగిన వర్తమానంబంతయు నాదిమధ్యాంతంబులుగ యతనికి దెలియంగించి అతనిచే సెలవంది అచ్చటనుండి కదలిన ప్రకాశుండును, పుష్పవేణియు, సునీతియు కోలాహలంబున సకల సైన్యములతో వచ్చుచుండిరి. అట్లు వచ్చుచుండు వారల వర్తమానమును చోళదేశపురాజు చారులచే విని భూరి భాంకారాదిగొప్పధ్వనులతో రథగజతురగపదాతులతో నెదుర్కొని బ్రహ్మానందంబున తనపురంబునకుం దోడ్కొనివచ్చి పుత్రికననేకవిధంబులం గొనియాడి యామెమహాత్మ్యంబునకు మెచ్చి బ్రహ్మానంద పరవశుండై యుండె.

అట్లుండగా మాళవదేశాధిపతి తనపుత్రుండగు సుప్రకాశుని క్షేత్రోడచోళభూపాలుచెంత నుండుట నెఱింగి చతురంగబలములతో వేణువీణాపన్నవాదిక వాద్యవిశేషంబులతో సకలబన్ధుపురోహితవిద్వజ్జనకవిగాయక వందిమాగధులతో చోళదేశంబులకు జని సుప్రకాశుంగని యానందించి అతనివలన పుష్పవేణి వర్తమానంబును దూరాన నతిసన్నికోడలిని చేరదీసి దీవించి తల్లీ ఇంతచిన్నప్రాయంబున నేనీట్టి పతిభక్తి గలిగియుండుట మేము చేసిన పుణ్యము "భళిభళి" పుష్పవేణీ పతివ్రతాశిరోమణి? సుగుణభూషణి? మా తల్లి! మావంశము నిల్పియుద్ధరించితివి. ఇట్టి ప్రభావముగల నిన్ను మాకు కోడలగుటయే మాభాగ్యము. జన్మ పావనంబయ్యె. అని యనేకవిధముల గొనియాడి చోళభూపాలుని కౌగలించి పరమానందమున ప్రియవచనంబులాడి భూపాలా? ఇక శోభనోద్యోగంబు సేయింపుము అని యానతిచ్చె.

అంత నామాళవరాజు పురమునలంకరింపజేసి సుముహూర్తమున పుష్పవేణిని సుప్రకాశునకిచ్చి వివాహంబొనర్చి కొన్నిదినంబులు కూతునల్లుని దమయింట బెట్టుకొని వెనుక అల్లునకు చతురంగబల ధనకనక వస్తువాహనాదుల అరణంబొసంగి పుత్రికారత్నంబును నసర్ఘ్యంబులగు వివిధపదార్థంబుల గంతపెట్టి భూరిమంగళవాద్యంబులతో విప్రాశీరవంబులతో నృత్యగీతవాద్యవిశేషంబుల వారల నెడలనంపె. అంతనా సుప్రకాశుండు పుష్పవేణితోడ తనపురంబునకుం జేరి కొన్నిదినములకు వెనుక పట్టాభిషిక్తుండై యనేకదినంబులవరకు రాజ్యపరిపాలనం బొనర్చి అష్టైశ్వర్యంబుల ననుభవింపుచుండె. పుష్పవేణియు పతిపూజాదురం